సాహితీ గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
3-9-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 214, పేజీలు : 10+6 వెల : 6.50

బ్రిటన్ ప్రధానిగా లిజ్‌ట్రస్‌కే చాన్స్! 5లో
800 విమానాలు రద్దు.. ప్రయాణికుల గగ్గోలు

# 'విక్రాంత్' విక్రమం జాతికి అంకితం

## 'బాహుబలి' యుద్ధ వాహక నౌకను ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఇండోపసిఫిక్ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయిలో భారత్ రక్షణ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందని శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మరోవైపు హిందూమహాసముద్రం చైనా దక్షిణ ప్రాంతంవైపు చైనా మిలిటరీ, నౌకాదళం కదలికలపై భారత్ దృష్టి సారిస్తుందని ఆయన పేర్కొన్నారు. పూర్తి స్వదేశీ పరికరాలతో రూపొందిన విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను కోచిలో ప్రారంభించిన ప్రధాని మోడీ మాట్లాడుతూ ఇండోపసిఫిక్ ప్రాంతంలో రక్షణ విషయంలో గతంలో ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. హిందూమహాసముద్రంలో రక్షణకు సంబంధించి నిర్ల క్ష్యంగా వ్యవహరించారన్నారు. రక్షణ పరంగా నౌకాదళానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఈ రంగానికి భారీ బడ్జెట్‌ను కేటాయించి నేవీ సామర్థ్యాని మరింత పెంచుకునేలా చేశామన్నారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో అన్ని రకాల ప్రతిపాదనలతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో దేశీయ ఉత్పత్తుల వాణిజ్యం ప్రపంచస్థాయిలో 40నుండి 60 శాతం ఉందన్నారు. ఇండియన్ ఓషియన్‌లో ముడిచమురు ప్రపంచ అవసరాలకు తగినట్లు 80 శాతం ఉత్పత్తి చేస్తుందన్నారు. విక్రాంత్ రూపకల్పనతో 40 వేల టన్నుల యుద్ధవాహకాలు ఉన్న దేశాలలో భారత్ ఆరో స్థానంలో నిలిచిందన్నారు. 2023 సంవత్సరం ≫2



శుక్రవారం కోచిలో జాతికి అంకితం చేసిన ఐఎన్ఎస్ విక్రాంత్ బాహుబలి నౌకపై ప్రధాని మోడీ

# ఏసి బస్సుల్లో ఛార్జీల తగ్గింపు

## ఏపిఎస్ఆర్టీసి ఆదేశాలు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణీకులకు ఏసీ బస్సు చార్జీల తగ్గించడం ద్వారా కొంత ఊరటనిస్తోంది. ఏసీ బస్సు ఛార్జీలో 20శాతం వరకు తగ్గిస్తూ ఆర్టీసీ యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. ఛార్జీలు తగ్గింపు ఈ నెల 30వరకు అమలులో ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. ఏయే రూట్లలో బస్సు చార్జీలు ఎంత వరకు తగ్గించాలనే నిర్ణయాధికారాన్ని ఆర్టీసీరీజినల్ మేనేజర్(ఆర్ఎం)లకు అప్పగించింది. అంటే చార్జీల తగ్గింపుపై జిల్లాల ఆర్టీసీ అధికారులు ప్రకటనలు జారీ చేస్తున్నారు. విజయవాడ-హైదరాబాద్ మార్గంలో ఎక్కువగా ≫2




# అణుబాంబుల్లా పేలిన గ్యాస్ సిలిండర్లు

## ప్రకాశం జిల్లాలో ఘోరప్రమాదం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా కొమరోలు మండలం దద్దవాడ గ్రామ సమీపంలో గురువారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కర్నూలు నుంచి ఉలవపాడు గ్యాస్ సిలిండర్ లోడ్‌తో వెళ్తున్న ఏపీ 21పీవై 3476 లారీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. లారీ డ్రైవర్ మోహనరాజు అప్రమత్తమై దద్దావాడ గ్రామం దాటిన తర్వాత లారీని నిలిపివేశాడు. మంటలు దావాలంగా వ్యాపించడంతో డ్రైవర్ మోహనరాజు తన ప్రాణాలు రక్షించుకునేందుకు లారీకి దూరంగా పరుగులు పెట్టి పోలీసులకు సమాచారం అందించాడు. కానీ మంటలు అప్పటికే వ్యాప్తి చెందాయి. లారీలో మొత్తం 306 గ్యాస్ సిలిండర్లు ఉండగా అందులో 24 కమర్షియల్ సిలిండర్లు ఉన్నాయి. 306 సిలిండర్లలో 100 సిలిండర్లకు పైగా అగ్నిప్రమాదంలో పేలిపోయాయి. ఈ సంఘటనతో స్థానిక గ్రామ ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. రంగంలోకి దిగిన పోలీసు, అగ్నిమాపకశాఖ అధికారులు దాదాపు ఐదుగంటలకు పైగా శ్రమించి ≫2

# జనసేన అధికార ప్రతినిధి అరెస్ట్

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ వన్‌టౌన్‌లో జనసేన పార్టీ దిమ్మె విషయంలో వివాదం తలెత్తింది. వన్‌టౌన్‌లోని రాయల హోటల్ సెంటరు దగ్గర పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఒక జెండా దిమ్మెకు రంగులేసారు. ఆ దిమ్మె తమ దంటూ వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభ్యంతరం తెలిపారు. దీంతో రెండు పార్టీల కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. అక్కడ పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీస్తున్న నేపథ్యంలో పోలీసులు అక్కడకి చేరుకున్నారు. ఇరు వర్గాలను చెదంగొడుతున్న దశలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్ అక్కడికి చేరుకున్నారు. పోలీసులతో ఆయన గొడవకు దిగారు. ఆయనను చూసి జనసేన పార్టీ కార్యకర్తలు పోలీసులపై దూసుకుని వెళ్ళారు. ఈ దశలో మహేష్‌ను అదుపులోకి ≫2



## కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 60.89 కోట్లు |
| మరణాలు | 64.99 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 6,168 |
| మరణాలు | 21 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 177 |
| మృతులు | 0 |

# నదుల అనుసంధానానికి పూర్తి స్థాయి చర్యలు



## గోదావరి- కృష్ణా- పెన్నా నదుల అనుసంధాన ప్రక్రియకు కార్యాచరణ

### సాగు, మంచినీటి ప్రాజెక్టులు నిర్దిష్ట వ్యవధిలో పూర్తి: సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు2, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్‌ను సత్వరం పూర్తి చేసేందుకు ఏపీ ప్రభుత్వం కార్యచరణకు సన్నద్ధమగుతుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను కృష్ణా నదితో అనుసంధానం చేస్తోంది. ఈ క్రమంలోనే గోదావరి-, కృష్ణా- పెన్నా నదులను అనుసంధానం ప్రతిపాదనపై ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర సాగు, మంచినీటి అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది. ఇందులో భాగంగా నదుల అనుసంధానంపై వచ్చిన ప్రతిపాదనలను ప్రణాళికాయుతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. దిశలో కార్యచరణను రూపొందించింది. ఆ విషయంలో పనులు అత్యంత వేగవంతంగా జరగాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా అధికారయంత్రాంగం కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తుంది. గోదావరి నది మిగుల జలాలు వృధా సముద్రంలో కలిసిపోకుండా సద్వినియోగం చేసుకునే క్రమంలో కృష్ణా, పెన్నా నదులతో గోదారమ్మను అనుసంధానం చేయాలనే ప్రతిపాదన సుదీర్ఘకాలం నుంచి ఉంది. ఈ ప్రతిపాదన ద్వారా గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని సాగు, మంచినీటి కరువు ఏరుగని ప్రాంతంగా చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ కార్యరంగంం సిద్ధం చేసారు,. ప్రభుత్వ చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాల్లో ఏటువంటి పోరపాట్లుకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రా ష్ట్రంలోని వివిధ శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆయా శాఖల కీలకాధికారులతో ముఖ్యమంత్రి జగన్ పలు అంశాలపై మార్గదర్శ కాలు జారీ చేసారు. ఆయా అభివృద్ధి సంక్షేమ పనులు, సాగునీటి ప్రాజెక్టులు తదితర కీలకంశాలపై ఆయన అధికారులనుంచి సమాచారాన్ని స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మంచి పనులను చూసి విపక్షనేత చంద్రబాబు ఓర్వలేక పోతున్నారన్నారు. అటువంటి వారు సంక్షేమ పథకాల విషయంలో ఎటువంటి చిన్న పొరపాటు జరిగినా, అవినీతి, అన్యాయం జరిగిపోయిందంటూ అనేక విధాలుగా మాట్లాడి విష ప్రచారం చేస్తారన్నారు. వ్యవసాయం తదితరంశాలపై అధికారులకు సూచనలను ఇస్తూ. పురుగు మందులు, ఎరువులు సరఫరా, దుకాణాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో వర్షపాతం, వ్యవసాయం, విత్తనాల పంపిణీ, గ్రామాల్లో ఏర్పాటు కానున్న వర్క్‌షాపులు గురించి సిఎం జగన్ ఆరా తీశారు. ప్రతి జిల్లాకు ఒక టోల్‌ఫ్రీ నంబరును రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. పంటలపై వచ్చే సమస్యలను నివేదించటానికి గ్రామ పరిధిలో యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు. క్వాలిటీ పరీక్షలు చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు లభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలన్ని ప్రజలకు అందుబాటులోకి రావాలన్నారు. వాటి ప్రయోజనం వారికి అందాలన్నారు. ప్రభుత్వమిచ్చిన వాగ్దానాన్ని అధికారులు అమలు చేయటమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నేరవేర్చి తిరిగి అధికారంలోకి రావటమే ఒక మైలు రాయిగా నిలవాలన్నారు. ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నేరవేరాలంటే ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఇచ్చిన వాగ్దానాలన్ని నేరవేరాలన్నారు. నిధుల వినియోగంప్రణాళికాబద్దంగా జరగాలన్నారు. ప్రతిపథకం విజయవంతంగా ≫2



శుక్రవారం వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్‌విజయమ్మ, వైఎస్ షర్మిళ, సిఎం వైఎస్ జగన్

# వైఎస్‌కు ఘన నివాళులు

## కుటుంబసభ్యులతో కలిసి ఇడుపులపాయలో సిఎం జగన్

**వేంపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయకు విచ్చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 8.40గంటలకు డాక్టర్ వైఎస్ఆర్ ఘాట్ వద్దకు సీఎం జగన్ చేరుకుని తల్లి వైఎస్ విజయమ్మ, భార్య భారతి, సోదరి షర్మిళ, కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ సమాధికి పూలమాలలు వేసి ప్రార్థనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర బీసీ, ఐఅండ్‌పీఆర్ శాఖ మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పోతుల సునీత, గంగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ అకెపాటి అమర్ నాథ్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, డాక్టర్ సుధ, పార్థసారధి, జితేంద్రనాథరెడ్డి, ఏపీ ఎస్ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, తదితరులు వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అలాగే వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసరెడ్డి, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు పులి సునీల్‌కుమార్, మల్లేల ఝాన్సీ, రాజంపేట యానాదయ్య, జింకా విజయలక్ష్మి, తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం ఇడుపుల పాయ ఎస్టేట్‌లో పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి పనులపై నాయకులు, అధికారులతో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు.

**మండలాల వారీగా సీఎం సమీక్ష:**

వేంపల్లె, చక్రా యపేట మండలాల్లోని ప్రజాప్రతి నిధులు, వైఎస్ ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఇడుపుల పాయలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. మండలాల వారిగా నాయకులతో సమావేశమై వారి నుంచి వినతులు స్వీకరించారు. వారి సమ స్యలను ఓపికతో విని సమస్యలను పరిష్కరి స్తామని తెలిపారు.

# జగన్ సర్కార్ వైఫల్యాలపై ప్రజాపోరు సభలు



## బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు

### సభలు నిర్వహణకు ప్రత్యేక కమిటీ

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజాపోరు సభలు నిర్వహి స్తామని భారతీయ జనతా పార్టీ ఏపీ విభాగం అధ్యక్షుడు సోము వీర్రాజు తెలిపారు. శుక్రవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా మోసగిస్తోందన్నారు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు వేటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా 5వేల చోట్ల భారతీయ జనతా పార్టీ ప్రజాపోరు సభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సభలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సభల నిర్వాహణకు స్టేట్ ఇంచార్జ్‌గా పార్టీ ప్రధాన కార్యదర్శిగా విష్ణువర్ధన్‌రెడ్డి నియమించామన్నారు. ప్రాంతాల వారిగా ఉత్త రాంధ్ర కమిటీకి పరుశురాంరాజు, కోస్తాంధ్రకు కోలా ఆనంద్, గోదావరికి తపనా చౌదరి, రా యలసీమకు పనతల సురేష్‌లు నియమితుల య్యారు, ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానిక ఇచ్చిన రూ.వేల కోట్ల అభివృద్ధి నిధుల గురించి ప్రజలకు వివరిస్తామన్నారు. కుటుంబ వారసత్వ, అవినీతి, కులతత్వ పార్టీలను రాష్ట్ర ప్రజలు బహి ష్కరించాలన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో వారికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు కావాల్సిన అవశ్యకత గురించి ప్రజలకు వివరి స్తామన్నారు. బహిరంగ సభల్లో కేంద్రమం త్రులు, ఎంపీలు, జాతీయ నేతలు, రాష్ట్ర స్థాయి జిలా ్ల స్థాయి నేతలు పాల్గొంటారన్నారు. సీఎం వైఎస్ జగన్ సాగిస్తున్న అవినీతి, బంధు ప్రీతి, మోసపూరిత రాజకీయాలను ఎండగడతామ న్నారు. జగన్ ప్రభుత్వ విధానాలపై తమ ప్రభు త్వ పూర్తిస్థాయిలో పోరాట వైఖరిలో వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వాన్ని ఎక్కడిక్కడ నిలదీస్తోందన్నారు.

జగన్ ప్రభుత్వానికి భారతీయ జన తాపార్టీ మాత్రమే సరైన ప్రత్యామ్నయం అన్నారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాలపై తమ పార్టీ అనేక ఉద ్యమాలను నిర్వహించిందన్నారు. సీఎం జగన్ ప్రభుత్వం ప్రచారానికిచ్చిన ప్రాధాన్యత ప్రజా సంక్షేమానికి ఇవ్వడంలేదన్నారు. రాష్ట్రంలో తమ పార్టీ గ్రామీణ స్థాయి నుంచి అనుహ్యంగా బలపడిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృ త్వంలో కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానా లను ప్రజలు గమనిస్తున్నారన్నారు. బిజెపి మాత్రమే కేంద్రంలోను, రాష్ట్రంలోను సమర్థవం తమైన పాలన అందిస్తోందని ప్రజలు భావిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తోందన్నారు.



మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటి సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

జగన్ అక్రమాలకు అన్ని సాక్ష్యాలున్నాయి
రాష్ట్రంపై విజన్ పోయి పాయిజన్‌గా తయారైంది
కేసులు, దాడులపై న్యాయపోరాటం
టిడిపి రాష్ట్ర కమిటీ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు

# టిడిపి అధికారంతోనే రాష్ట్ర పునర్నిర్మాణం

**గుంటూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర పునఃనిర్మాణం సాధ్యపడుతుందని టిడిపిజాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో జగన్ అక్రమాలు పెరిగిపోతున్నాయని, వాటి అన్నింటికి సాక్ష్యాలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు మంగళగిరి శివారులోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం టిడిపి రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. తొలుత చంద్రబాబునాయుడు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొవిడ్ సమయంలో అనేక సవాళ్లు వచ్చాయి. ఏదో ఒక రూపంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహించాం. ప్రస్తుతం టిడిపి 40 ఏళ్లు పూర్తి చేసుకొంది. ఎన్‌టీఆర్ శత జయంతి కార్యక్రమం కూడా ఉంది. నేను సీఎం పదవి చేపట్టి 27 ఏళ్లు అయ్యింది. ఈ కాలంలో మనం చేసిన మంచి ఎప్పుడూ గుర్తు ఉంటుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమం అనేది మొదట పరిచయం చేసింది ఎన్‌టీఆర్. పేద పిల్లల కోసం ఆయన గురుకుల రెసిడెన్సియల్ పాఠశాలలను ఏర్పాటు చేశారు. పేదలకు పక్కా గృహాలను నిర్మించారు. తెదేపా జాతీయ భావాలు కలిగిన పార్టీ. ఆత్మగౌరవంతో పాటుగా ఆత్మవిశ్వాసం కూడా అవసరం అని చాటిచెప్పామని అన్నారు. నేడు రాష్ట్రంలో పరిస్థితులను గమనిస్తున్నాం. పాలకులకు ఉండాల్సినవి విజన్..అంతేకాని విద్వేషంకాదు. నేడు పాలకులకు విజన్ పోయి పాయిజన్‌గా తయారైందని, అనంతపురంలో ఒక కానిస్టేబుల్ తనకు రావాల్సిన బకాయిలపై ప్లకార్డు ≫2



దసరా ఉత్సవాల ఏర్పాట్లపై మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కొట్టు సత్యనారాయణ. చిత్రంలో కలెక్టర్, నగర సిపి, ఇఓ డి భ్రమరాంబ

# పకడ్బందీగా దసరా ఉత్సవాలు

## విఐపిల క్రమబద్ధీకరణ, సామాన్యులకు పెద్దపీట: మంత్రి కొట్టు సత్యనారాయణ

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఈ యేడాది జరగబోయే దసరా ఉత్సవాలకు సంబంధించి కీలక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, నగర సిపి క్రాంతిరాణా టాటా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఈ మారు దసరా ఉత్సవాల్లో విఐపిలను క్రమబద్ధీకరించి సామాన్యులకు దుర్గమ్మ దర్శనం పెద్ద ఎత్తున జరిగేలా ఏర్పాట్లు చేయడానికి సమావేశంలో చర్చించామన్నారు. ఈ సందర్భంగా ≫2

3-09Pg2exHMNWJQE:Layout 1 9/3/22 12:28 AM Page 1





# మంత్రి విశ్వరూప్‌కి అస్వస్థత

## హైదరాబాద్‌కు తరలింపు

**అమలాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటీన ఆయనను రాజమహేంద్రవరం బొల్లినేని ఆసుపత్రికి తరలించారు. వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న మంత్రికి ఒక కార్యక్రమంలో చెయ్యి లాగుతుండటంతో నాయకులు ఆయనను వెంటనే రాజమహేంద్రరంకు తీసుకు వెళ్లారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు మంత్రి విశ్వరూప్‌ని తరలించారు.

రాజమహేంద్రవరంలో బొల్లినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయ నను అక్కడ నుండి ప్రత్యేక వైద్యుని సహాయంతో వైద్య బృందంతో హైదరాబాద్‌కు తరలించారు. రెం దురోజులు చికిత్స, అబ్జర్వేషన్ నిమిత్తం హైదరా బాద్ 'సిటీ న్యూరో హాస్పిటల్‌లో ఉంచనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కాగా మంత్రి విశ్వ రూప్‌ను రాజమహేంద్రవరం బొల్లినేని హాస్పటల్లో పలువురు ప్రముఖులు పరామర్శించారు. వారిలో రాజమహేంద్రవరం ఎంపి మార్గాని భరత్‌రామ్, అమలాపురం మాజీ ఎంపి జివి హర్షకుమార్, హర్షకుమార్ తనయుడు, డిసిసి చైర్మన్ ఆకుల వీర్రాజు, అమలాపురం మున్సిపల్ చైర్మన్, కమిషనర్, ఎంపిపి, పలువురు తాజా, మాజీ సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఇంకా పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# నదుల అనుసంధానానికి పూర్తి స్థాయి చర్యలు

≫ అమలు కావటానికి వీలుగా నిధులు వెచ్చించాలన్నారు. అందుకు అనుగుణంగా నిధులు సంతృప్తికరంగా సమకూర్చుకోవాలన్నారు. నిధులను ఇక్కడ కొంత అక్కడ కొంత వ్యయం చేయటం వలన ప్రయోజనం ఉండ దన్నారు. ప్రభుత్వ ప్రణాళిక ఖచ్చితంగా అధికారుల వద్ద ఉండాలం టున్నామన్నారు. ఎందుకంటున్నామంటే, ప్రజల మధ్య తిరిగి వారి విజ్ఞ ప్తులకు అనుగుణంగా ప్రణాళికా రచన జరిగిందన్నారు. ప్రణాళికలోని ప్రతి వాగ్దానం వెనుక క్షేత్రస్థాయిలో స్వయం పరిశీలనతో రూపొందించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర అణగారిన, వెనుబడిన, బలహీన వర్గాల కష్టాలను స్వయంగా చూసి రూపొందించామన్నారు. ప్రభుత్వం ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టిందంటే అది కార్యచరణలోకి వెంటనే రావాలన్నారు. ఏ పనికైనా శంకుస్థాపన చేస్తే నాలుగువారాల్లోగా ఆ పనులు ప్రారంభం చేసి తీరాలన్నారు. ముందుగా ప్రకటించే నిర్దేశిత గడువులో అవి పూర్తి కావాలన్నారు. నవరత్నాలు పరిధిలో ప్రతిపథకం పరిధిలో లబ్దిదారుల ఎంపిక అనేది నిరంతరం ప్రకియగా సాగుతుందన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రతి సంక్షేమ పథకం అమలుకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. తనకు జిల్లా కలెక్టరులే రెండు కళ్ళలాంటి వారని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఏ అభివృద్ధి కార్యక్రమైన విజయవంతం కావాలంటే గ్రాస్‌రూట్ లెవెల్‌లో ఆ పథకం సక్రమంగా అమలు కావాలన్నారు. ఆ దిశలో కలెక్టరుల ఆలోచన సాగాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి సంబంధించి తక్షణ పరిష్కారానికి ఆయా జిల్లా కలెక్టరులకు రూ.కోటిని కేటాయించిన విషయాన్ని దృష్టిలో ఉంచ. ప్రభుత్వం ఏ పనిచేపట్టినా అది ప్రయోజనకరంగా సాగాలన్నారు. అందుకు అధికారులు బాధ్యతగా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. మంత్రులు తమ శాఖలో పరిధిలో ఏమీ జరుగుతుంది. అధికారుల వ్యవహార సరళీ, ఆయా పథకాల అమలుపై సమగ్ర అవగాహన కలిగివుండాలని ఆదేశించారు. అధికారులు బాగా పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరువస్తుందని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు. ఆ ప్రభుత్వం రూ.వేల కోట్లు బిల్లులను పెండింగ్‌లో పెట్టిందనా న్నరు. తద్వారా ఏర్పడిన ఆర్థిక ఇబ్బందులను అధిగమించటం అత్యవసరమన్నారు. ఆ దిశలో గత కొన్నినెలలుగా దృష్టి పెట్టామన్నారు. అధికారులు అనవసర వ్యయాన్ని తగ్గించడానికి అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనన్ని ఎక్కువగా నిధులు తెచ్చుకోవాలన్నారు. అందుకోసం ఢిల్లీలోని అధికారుల సేవలను వినియోగించేకోవాలన్నారు. తమ ప్రభుత్వం ఏమీ చేసినా ప్రజలకు సంతృప్తకరమైన స్థాయిలో చేస్తుందనేది నిర్వివాదాంశం కావాలన్నారు.

జిల్లాల కలెక్టర్లు అంతా అంకితభావంతో పనిచేసే వారేనని, అయితే మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కలెక్టర్లు నెలలో 15రోజులు క్షేత్రస్థాయికి వెళ్ళడం వలన నేరుగా ప్రజా సమస్యలను తెలుసుకోవచ్చునన్నారు. అంతేకాకుండా వాటిలో అత్యధిక భాగం అప్పటికప్పుడు పరిష్కరించటానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అంతేకాకుండా అన్ని స్థాయిల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి విధి నిర్వాహణలో సక్రమంగా వ్యవహరిస్తారన్నారు. ఇదే సందర్భంలో ప్రభుత్వం చేపట్టిన పనులకు సంబంధించి ప్రజల అభిప్రాయం, అమలులో అనుసరిస్తున్న విధానాలు, ప్రభుత్వ పనితీరుపై కీలక సమాచారాన్ని రాబట్టడానికి వీలు ఏర్పడుతుందన్నారు. ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి పర్యటనలు, ఆయా సందర్భాల్లో వివిధ కార్యాలయాలపై ఆకస్మిక తనిఖీలు సహకరిస్తాయని కలెక్టర్లుకు ముఖ్యమంత్రి వివరించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సంక్షేమ పథకాల అమలుకు చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. రహదారుల నిర్మాణం, మరమ్మత్తులు, నిర్వహణ కార్యక్రమాలు ముందుకు సాగాలన్నారు.

# టిడిపి అధికారంతోనే రాష్ట్ర పునర్నిర్మాణం

≫ పట్టుకున్నాడు. దీంతో ఆయనను టార్గెట్ చేశారని అన్నారు. ఉద్యోగం నుంచి తొలగించారు. కానిస్టేబుల్ తనను వేధించలేదని చెప్పిన శ్రీలక్ష్మి వేధిస్తున్నారు. కానిస్టేబుల్ ప్రకాష్ ఇప్పుడు కన్పించడం లేదు. సమస్యలను ప్రస్తావిస్తే దాడులకు పాల్పడుతున్నారు. 27 ఏళ్ల క్రితం మనం చేసిన పనులు ఇప్పుడు ఫలితాలు ఇస్తున్నాయి. అమెరికాలో ఉండే అమెరికన్‌ల ఆదాయం 65వేలడాలర్లు, అక్కడ ఉన్న మన ఇండియన్స్ ఆదాయం మాత్రం 1.25 డాలర్లు. ఇది మన వారి సత్తా. రాష్ట్ర విభజన వల్ల నష్టం జరిగింది. అయినా నాడు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాం. రూ.200ల పెన్షన్‌ను రూ.2వేలకు పెంచాం. ఉద్యోగులకు 42 శాతం ఫిట్మెంట్ ఇచ్చాం. సీఎం జగన్‌మోహనరెడ్డి ఒక్కో కుటుంబంపై మూడేళ్లలో రూ.3.25లక్షల కోట్ల భారం వేశారు. దేశంలో ఎక్కువ పెట్రోలు ధరలు ఉన్న రాష్ట్రం ఏపీనే. వృత్తిపన్ను, ఆస్తి పన్ను, చెత్త పన్ను అంటూ ఇష్టం వచ్చినట్లు పన్నులు వేశారు. టిడిపి పెట్టిన అన్న క్యాంటిన్లు రద్దు చేశారు. ఇప్పుడు అన్నదానం చేస్తున్నవారిపై దాడులు చేస్తున్నారు. నందిగామలో కోర్టుకు వెళ్లి అన్న క్యాంటిన్ నిర్వహణకు అనుమతులు తెచ్చుకున్నాం. ఎస్సీలకు ఉన్న 26 పథకాలు రద్దు చేశారు. సబ్ ప్లాన్ తొలగించారు. వరద ప్రాంతంలో దోమల నివారణకు ఎందుకు చర్యలు తీసుకోలేదు. విదేశీ విద్య ఆపేశారు. బీసీలకు ఒక్క పథకం లేదు. కాపు కార్పొరేషన్‌కు నిధులు లేవు. కనీసం ధాన్యం డబ్బులు కూడా రైతులకు చెల్లించడం లేదు. రా ష్ట్రంలో ఇసుక దొరక్క భవన నిర్మాణ కార్మికులు రోడ్డును పడుతున్నారు. చేనేత, గీత, మత్స్యకారులు, ఆటో డ్రైవర్లు ఇలా అన్ని వర్గాల వారు సీఎం జగన్ పాలనలో దెబ్బతిన్నారని అన్నారు.

**సిపిఎస్ ఉద్యోగులకు చెక్‌పోస్ట్‌లా? :** పక్క రాష్ట్రం నుంచి మద్యం, గంజాయి తెచ్చేవారికి చెక్‌పోస్టులు లేదు. సిపిఎస్ ఉద్యోగులకు మాత్రం చెక్‌పోస్టులు పెడుతున్నారని చంద్రబాబునాయుడు మండి పడ్డారు. ఎన్నికలముందు ప్రత్యేక హోదా అన్నారు. పోలవరం, అమరావతి పూర్తి చేస్తాం అన్నారు. మద్యపాన నిషేదం అని చివరకు మద్యం అమ్మకాలపైనే అప్పులు తెచ్చారని ఎద్దేవా చేశారు. నేషనల్ క్రైం బ్యూరో నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఆడబిడ్డలపై 31శాతం దాడులు పెరిగాయి. ప్రజల జీవనప్రమాణాలు పెరగలేదు.. వైకాపా ఆదాయం మాత్రం భారీగా పెరిగింది. సీఎం జగన్ ఈ మూడేళ్లలో రూ.లక్షల కోట్లు అర్జించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారు. పార్టీ బలోపేతం పై దృష్టిసారించాలి. గ్రామస్థాయి వరకు కమిటీలు పూర్తి చేయాలి. రాష్ట్రంలో అరాచకాలు జరుగుతుంటే కొన్ని టీవీలు మనల్నే విమర్శిస్తున్నాయి. అందుకే నీలిమీడియాగా ఉన్న రెండు ఛానళ్లను దూరంగా పెట్టాలి. జగన్‌కు నిద్రలో కూడా టిడిపి నేతలే గుర్తుకు వస్తున్నారని అన్నారు.

**పోలీసుల లేకుండా వైసీపీ వాళ్లు వస్తే తేలిపోతుంది?:** పోలీసులు లేకుండా వైకాపా నాయకులు, కార్యకర్తలు బయటకు వస్తే... ఒక్క నిమిషంలో వారి పని తేలిపోతుందని చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మన సవాల్. కేసులు, దాడులపై న్యాయపరంగా పోరాడతాం. ఎవరినీ వదిలి పెట్టం. ఇప్పటికి నాపై కేసులు పెట్టేందుకు వెతుకుతున్నారు. మన పేరు చెప్పమని కేసులు పెట్టి బాధితులను ఒత్తిడి చేస్తున్నారు. ఎన్నికలకు 18 నెలల సమయం ఉంది. సీఎం జగన్ ఇంకా ముందుగా ఎన్నికలు వెళితే రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుంది. నియోజక వర్గం ఇన్‌ఛార్జులు 10రోజులు నియోజక వర్గంలో ఉండాలి. పరిశీలకులు 8 రోజులు ఉండాలి. భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, కంచర్ల శ్రీకాంత్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులుగా ఉంటారు. వారిని గెలిపించే బాధ్యత పార్టీ నేతలు తీసుకోవాలి. నేను సైతం నన్ను సరిచేసుకుంటున్నాను. క్విట్ జగన్...సేవ్ ఆంధ్రప్రదేశ్ అనే నినాదం అమల్లోకి తేవాలి. అక్టోబరునాటికి అన్ని నియోజక వర్గాల్లో, గ్రామాల్లో 100 శాతం బాదుడే బాదుడు కార్యక్రమం పూర్తి చేయాలని చంద్రబాబునాయుడు తన ప్రసంగాన్ని ముగించారు.

**ఎన్నికలు ఎప్పుడొచ్చినా 175 స్థానాల్లో టిడిపి విజయం: అచ్చెన్నాయుడు ధీమా:** టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఎన్నికలు ఎపుడు వచ్చినా 175 నియోజక వర్గాల్లో తెదేపా విజయం సాధిస్తుందన్నారు. మూడేళ్ల జగన్‌మోహనరెడ్డి పాలనలో రా ష్ట్రం సర్వనాశనమైనదన్నారు. ఏపీలో తన పార్టీ ఒక్కటే ఉండాలని జగన్‌మోహనరెడ్డి కుట్రలు చేస్తున్నారు. 40 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం. ప్రతి రెండేళ్లకు ఒక సారి పార్టీ సభ్యత్వ కార్యక్రమాలను చేపడుతున్నాం. ప్రస్తుతం 60 లక్షల కుటుంబ సభ్యులను తయారు చేశాం. రేపు అధికారంలోకి రావాలంటే ఓటర్ల జాబితా ముఖ్యం. చంద్రబాబునాయుడు సీఎం అవుతారని సర్వేలు చెప్పడంతో జగన్‌లో భయం పట్టుకుంది. తనకు ఓటమి తప్పదని తెలుసుకున్న జగన్ ఉన్మాదిలా వ్యవహరిస్తున్నారని అన్నారు. మొన్న నిర్వహించిన ఒంగోలు మహానాడు అద్భుతంగా జరిగింది. క్యాడర్‌లో నూతనోత్సాహం వచి ్చంది. తన నేతలు జిల్లాలకు వెళితే ప్రభుత్వం అడ్డుకొంటుంది. ఇటీవల లోకేష్ శ్రీకాకుళం జిల్లా వెళితే ఆయన పర్యటనకు అడ్డంకులు సృష్టించారు. పట్టభద్రలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన అభ్యర్థులను గెలిపించుకోవాలి. మీకు ఏ సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకురండి. వెంటనే పరిష్కారం చేస్తాం. నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహనరెడ్డి తన స్వార్థం కోసమే రూ.కోట్ల అప్పులు చేశారన్నారు. రాజధాని అమరావతిని విధ్వంసం చేసి రాష్ట్రాన్ని అనాధను చేశారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి మాటలకు కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజలు నమ్మి మోసపోయారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని యువతని మోసంచేశాడని, పెద్దిరెడ్డి, జగన్‌రెడ్డి ఇద్దరూ ఒక్కటయ్యి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. సభలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి పార్టీ నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:02/09/22

DAY - SINGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 375296
2nd Prize Rs.7000/- 14095
3rd Prize Rs.3500/-
06840 15368 15668 31869 33262
80174 85460 88626 89180 93576
4th Prize Rs.200/-
0034 1080 1899 3255 6887 8267 8935
9322 9411 9481
5th Prize Rs.100/-
1154 2858 3150 4895 7382 7454 7855
7948 8327 9975
6th Prize Rs.50/-
0114 1198 2556 3974 5853 7055 9063
0180 1222 2575 4156 5959 7418 9098
0219 1422 2635 4333 6005 7620 9166
0315 1455 2689 4357 6053 7763 9249
0376 1908 2897 4455 6136 8034 9333
0390 1922 3017 4456 6333 8059 9414
0573 1934 3083 4842 6496 8105 9634
0683 2024 3176 4923 6504 8163 9774
0689 2027 3260 5282 6517 8201 9801
0812 2065 3300 5390 6545 8262 9920
0839 2208 3587 5543 6583 8301
0948 2224 3674 5573 6665 8477
1091 2307 3736 5621 6789 8576
1146 2337 3767 5676 6806 8720
1191 2405 3799 5846 7031 8727

DAY - KUIL SERIES Dr No:150
1st Prize Rs.100000/- 824859
2nd Prize Rs.7000/- 94111
3rd Prize Rs.3500/-
17727 45853 48721 59716 63811
63831 83443 92869 93162 96641
4th Prize Rs.200/-
0113 0420 1179 2333 5602 6656 7404
7556 8854 9745
5th Prize Rs.100/-
2340 4459 4643 4747 5148 6566 6712
6954 8002 8684
6th Prize Rs.50/-
0022 1369 2681 4303 5663 6865 8506
0191 1419 2696 4369 5692 6907 8668
0452 1618 2854 4472 5708 6929 8672
0576 1627 2896 4725 5718 6940 8785
0610 1665 3168 4764 5727 7104 9052
0807 1713 3461 4863 5739 7156 9209
0962 2005 3463 5071 5871 7281 9402
1061 2020 3556 5168 5910 7874 9408
1066 2046 3857 5175 6242 7943 9927
1114 2174 3993 5257 6263 8010 9962
1165 2609 4001 5300 6331 8199
1174 2618 4059 5313 6621 8248
1177 2642 4083 5340 6659 8251
1270 2657 4106 5342 6750 8397
1326 2672 4143 5523 6757 8487

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:02/09/22

DAY - ROSA SERIES Dr No:150
1st Prize Rs.100000/- 435947
2nd Prize Rs.7000/- 50131
3rd Prize Rs.3500/-
05402 07898 21499 28524 34502
40221 42268 58120 59099 64657
4th Prize Rs.200/-
0583 1209 1430 2237 3055 4579 5158
6885 9585 9635
5th Prize Rs.100/-
1735 2796 3092 3711 4626 4931 5036
5852 8212 8723
6th Prize Rs.50/-
0039 2622 4147 6077 6918 8001 8842
0122 2770 4201 6147 7053 8092 8854
0178 2807 4221 6161 7150 8116 8873
0400 2842 4563 6163 7294 8130 8960
0498 3292 4595 6195 7441 8272 9000
0684 3312 4691 6309 7452 8298 9005
0971 3398 4751 6355 7486 8349 9125
0990 3461 4762 6454 7504 8355 9398
1035 3551 5161 6529 7621 8412 9718
1216 3558 5277 6530 7672 8514 9774
1259 3807 5295 6629 7713 8587
1261 3810 5704 6667 7844 8619
1605 3812 5949 6737 7849 8649
1860 3826 6022 6833 7853 8748
2357 3835 6061 6914 7926 8787

DAY - DEER SERIES Dr No:150
1st Prize Rs.100000/- 925671
2nd Prize Rs.7000/- 54070
3rd Prize Rs.3500/-
07333 19005 26658 39719 43415
74606 75894 79527 90798 95674
4th Prize Rs.200/-
1625 2022 2172 2713 3832 3937 5079
5086 6457 9176
5th Prize Rs.100/-
0739 2299 3273 3782 5098 6583 6787
7681 8143 9925
6th Prize Rs.50/-
0004 1896 3208 4299 5411 6776 8910
0214 2053 3251 4306 5881 6869 9051
0296 2407 3381 4324 5888 6998 9200
0327 2408 3428 4330 5911 7055 9322
0477 2501 3440 4379 5916 7121 9510
0685 2512 3467 4451 5934 7509 9513
0861 2559 3514 4582 6145 7657 9602
0939 2583 3623 4585 6146 7759 9778
1118 2627 3720 4598 6211 8005 9872
1249 2650 3753 4609 6233 8414 9882
1312 2712 3772 4661 6283 8756
1367 2721 3792 4841 6500 8759
1536 3006 4007 5014 6506 8841
1563 3082 4092 5064 6629 8851
1804 3146 4114 5289 6641 8886

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:02/09/22

DAY - THANGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 574864
2nd Prize Rs.7000/- 21632
3rd Prize Rs.3500/-
02642 18388 39051 40316 45034
46169 51969 77294 81710 82449
4th Prize Rs.200/-
2493 3790 4628 4793 5030 5658 6618
7146 8925 9886
5th Prize Rs.100/-
0891 3457 5399 6218 6793 7460 7813
7829 8122 9787
6th Prize Rs.50/-
0030 1583 3571 5035 6531 8310 9310
0153 1820 3659 5040 6816 8371 9371
0228 2027 3678 5277 6873 8593 9597
0248 2233 3708 5644 6995 8751 9634
0522 2521 3757 5675 7169 8786 9688
0544 2705 3847 5996 7249 8832 9739
0623 2812 3875 6013 7402 8869 9805
0769 2925 4077 6067 7538 8891 9806
0822 3153 4226 6263 7668 8915 9823
0883 3205 4248 6304 7682 8991 9854
0910 3219 4371 6418 7759 9002
0998 3363 4541 6448 7828 9017
1174 3364 4836 6477 7836 9048
1350 3529 4845 6493 7888 9241
1454 3533 4971 6505 8112 9292

DAY - VAIRAM SERIES Dr No:9
1st Prize Rs.50000/- 117132
2nd Prize Rs.7000/- 19217
3rd Prize Rs.3500/-
07285 16063 21080 39815 52115
66735 72397 76331 79112 82603
4th Prize Rs.200/-
0552 2609 3525 4012 4406 7047 8109
8447 9139 9180
5th Prize Rs.100/-
0280 2116 2709 3140 3213 5231 6148
6689 6934 8806
6th Prize Rs.50/-
0002 1388 3144 4516 5687 7432 9186
0083 1465 3465 4530 5836 7476 9300
0105 1535 3488 4647 5867 8001 9316
0192 1626 3688 4677 6198 8063 9526
0299 1864 3738 4735 6381 8064 9546
0428 1876 3758 4766 6522 8152 9679
0477 2159 3803 4869 6723 8364 9692
0603 2358 4018 4870 6813 8456 9743
0698 2399 4074 4879 6829 8494 9811
0703 2434 4090 4905 6950 8836 9999
0766 2659 4143 5060 6977 8862
0951 2750 4182 5177 7079 8922
1165 2883 4197 5217 7263 8941
1250 2969 4216 5248 7291 9105
1269 3073 4320 5553 7369 9179

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:02/09/22

DAY - NALLANERAM SERIES Dr No:150
1st Prize Rs.50000/- 411770
2nd Prize Rs.7000/- 73959
3rd Prize Rs.3500/-
16572 32358 41754 47559 50421
66154 68950 86333 89719 94723
4th Prize Rs.200/-
0873 1062 1356 3248 3377 3560 6270
7956 9220 9717
5th Prize Rs.100/-
1389 2451 2731 3600 5056 5422 6605
6758 7200 8116
6th Prize Rs.50/-
0076 1105 2869 4256 5740 8111 9194
0172 1140 2932 4260 5759 8139 9213
0300 1241 3104 4270 5856 8283 9362
0369 1289 3173 4458 5964 8290 9396
0529 1332 3177 4485 5971 8471 9528
0634 1390 3411 4814 6168 8630 9580
0665 1440 3582 4909 6406 8658 9644
0705 1499 3719 4920 6789 8731 9670
0718 1657 3835 4967 6845 8749 9733
0756 1687 3954 5316 7403 8751 9937
0886 2109 4000 5346 7541 8762
0922 2378 4007 5478 7555 8779
0945 2392 4136 5608 7621 8833
1084 2842 4185 5653 7680 8994
1096 2866 4191 5667 8026 9072

DAY - MANI SERIES Dr No:9
1st Prize Rs.50000/- 664396
2nd Prize Rs.7000/- 88160
3rd Prize Rs.3500/-
12143 13496 20530 21603 35814
50130 79124 83570 88933 89037
4th Prize Rs.200/-
0702 2440 2886 3565 4003 4075 7218
8343 8832 9474
5th Prize Rs.100/-
1248 1883 2561 4067 6388 7761 7893
8133 9214 9439
6th Prize Rs.50/-
0087 1480 2816 4275 6423 7574 8990
0109 1622 2855 4456 6641 7752 9232
0191 2003 2948 4707 6707 7784 9269
0266 2028 2977 4913 6716 7795 9279
0416 2154 3147 4948 6737 7845 9473
0571 2161 3285 4952 6883 7974 9514
0637 2185 3319 5059 6892 8047 9578
0732 2191 3566 5195 6971 8064 9617
0787 2202 3766 5366 7290 8227 9932
0864 2235 3767 5653 7371 8446 9950
0916 2379 3854 5669 7477 8689
1079 2433 3885 5681 7480 8757
1174 2495 3983 5893 7482 8824
1338 2601 4261 6006 7511 8844
1438 2698 4262 6051 7572 8988

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:02/09/22

DAY - KUMARAN SERIES Dr No:150
1st Prize Rs.50000/- 145306
2nd Prize Rs.7000/- 55883
3rd Prize Rs.3500/-
15519 21539 24528 25704 30556
38559 48426 55355 58715 64947
4th Prize Rs.200/-
1018 1116 2449 3403 3895 4007 5185
5407 5957 6337
5th Prize Rs.100/-
0003 0810 1176 3358 5252 5499 6484
7792 9332 9895
6th Prize Rs.50/-
0055 1400 2594 4491 6470 7628 8847
0305 1482 2659 4514 6495 7654 8908
0350 1536 2933 4644 6567 7655 8924
0471 1692 2965 4838 6691 7675 8965
0579 1765 3114 4839 6745 7734 9157
0743 1883 3277 5112 6785 7738 9221
0789 1903 3306 5122 6971 7788 9588
0829 1972 3352 5303 7025 7897 9595
0850 2194 3464 5638 7053 7943 9732
0917 2296 3560 5679 7224 8042 9733
1086 2339 3719 5808 7276 8235
1227 2400 3796 5877 7280 8313
1249 2428 3837 6103 7341 8454
1316 2524 3984 6299 7398 8615
1395 2590 4239 6426 7407 8660

DAY - VISHNU SERIES Dr No:150
1st Prize Rs.50000/- 935338
2nd Prize Rs.7000/- 72269
3rd Prize Rs.3500/-
13090 23320 32664 44552 47466
48088 50755 69032 71386 77091
4th Prize Rs.200/-
0061 0172 1377 3228 3433 4732 5001
5698 8395 8737
5th Prize Rs.100/-
1020 2267 3200 5668 5845 7000 8386
8788 9495 9784
6th Prize Rs.50/-
0033 1281 2805 4019 5399 7190 9010
0281 1327 2874 4099 5551 7209 9046
0287 1390 3061 4221 5605 7357 9080
0300 1480 3131 4294 5674 7432 9161
0310 1529 3213 4315 5767 7597 9169
0314 1820 3251 4334 5814 7719 9304
0320 1883 3371 4400 5849 7912 9388
0332 1936 3473 4431 5924 8003 9489
0404 1989 3608 4487 5929 8310 9564
0406 2018 3630 4735 6072 8678 9709
0546 2237 3688 4840 6166 8704
0595 2268 3757 4960 6309 8741
0847 2380 3777 5099 6359 8798
0944 2455 3941 5240 6987 8846
1086 2674 3987 5261 7116 8886

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:02/09/22

SWARNALAXMI SERIES Dr No:150
1st Prize Rs.50000/- 514752
2nd Prize Rs.7000/- 47362
3rd Prize Rs.3500/-
14459 25295 25981 36322 47688
58835 69404 71727 82506 93105
4th Prize Rs.200/-
1899 2039 2049 3650 4577 6041 7859
8775 9041 9361
5th Prize Rs.100/-
0830 1386 2389 3183 4755 4802 5717
6217 8192 9016
6th Prize Rs.50/-
0106 1039 3362 4852 5995 7487 9005
0122 1069 3531 4895 6220 7562 9260
0285 1330 3591 4978 6358 7742 9340
0312 1373 3819 4985 6361 7759 9357
0353 1459 3848 5131 6469 7915 9386
0384 1837 4319 5413 6496 7932 9427
0471 1886 4364 5427 6685 8203 9497
0602 2374 4492 5543 6965 8287 9548
0670 2468 4496 5627 7145 8312 9781
0679 2534 4508 5685 7162 8359 9839
0734 2593 4552 5708 7170 8482
0758 2754 4655 5895 7266 8485
0902 2946 4705 5935 7370 8519
0910 3072 4769 5952 7446 8682
0925 3234 4828 5985 7454 8854

DAY - LION SERIES Dr No:9
1st Prize Rs.50000/- 357136
2nd Prize Rs.7000/- 92737
3rd Prize Rs.3500/-
13766 24630 35599 46261 57443
68334 79129 79829 81430 92388
4th Prize Rs.200/-
0556 0833 1895 3063 4805 5053 6632
8389 9446 9820
5th Prize Rs.100/-
0226 0744 0930 2468 2485 4663 6271
7868 9363 9781
6th Prize Rs.50/-
0054 1313 3181 4139 5927 7686 8969
0116 1319 3606 4222 6032 7719 9514
0181 1349 3615 4267 6054 7749 9531
0377 1372 3638 4472 6257 7761 9549
0430 1635 3679 4766 6280 7768 9580
0459 1667 3849 5082 6318 7840 9703
0583 1700 3881 5087 6601 7987 9786
0708 1724 3905 5147 6605 8154 9805
0886 1824 3912 5211 6629 8453 9911
0889 1964 3915 5450 6717 8555 9957
0895 2140 3934 5471 6935 8566
1038 2179 3958 5641 6989 8646
1039 2698 3979 5677 7176 8655
1220 2922 3981 5707 7216 8778
1228 2991 4128 5844 7412 8808

# ఛార్జీల తగ్గింపు

≫ తిరిగే అమరావతి, గరుడ, వెన్నెల ఏసీ బస్సు టిక్కెట్ ధరల్లో 10శాతం మేర తగ్గించినట్లు అధికారులు వెల్లడించారు. విజయవాడ- విశాఖ డాల్ఫిన్ క్రూజ్, విజయవాడ నుంచి చెన్నయి. బెంగుళూరు వెళ్ళే వాటిలో 20శాతం చార్జీలు తగ్గించారు. అయితే శుక్రవారం, ఆదివారం మినహా మిగిలిన రోజుల్లో మాత్రమే ఛార్జీల తగ్గింపు వర్తిస్తుందని ఆర్టీసీ స్పష్టం చేసారు.



శుక్రవారం ఇడుపులపాయలో వైఎస్ఆర్ సమాధి వద్ద పూలమాల వేస్తున్న సీఎం జగన్

# పేలిన గ్యాస్ సిలిండర్లు

≫ మంటలను అదుపు చేశారు. నలుగురు ఎస్సైలు, ఇద్దరు సీఐలు, డీఎస్పీ ఏడు గంటలకు పైగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. ముందస్తు జాగ్రత్తగా ట్రాఫిక్‌ను పోలీసులు ఇతర మార్గాల నుంచి మళ్లించారు. రెస్క్యూ ఆపరేషన్‌లో డీఎస్పీ కిషోర్ కుమార్, గిద్దలూరు సీఐ ఫిరోజ్, కంభం సీఐ రాజేష్ కుమార్, కొమరోలు ఎస్సై సాంబశివయ్య, గిద్దలూరు ఎస్సై బ్రహ్మానాయుడు, బేస్తవారిపేట ఎస్సై మాధవరావు, కంభం ఎస్సై నాగమల్లేశ్వరరావు, అగ్నిమాపక శాఖ అధికారి జి.ఆంజనేయులు, పోలీసు, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ రెస్క్యూ భారీ ప్రాణనష్టం నుంచి రక్షించిన లారీ డ్రైవర్‌ని, పోలీసులను స్థానిక గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

# రాజశేఖరరెడ్డికి గవర్నర్ నివాళి

**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ నివాళులర్పించారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. ఆ మహానేత తన జీవితాన్ని ప్రజల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108అంబులెన్స్, 104 ఆరోగ్యసేవల నుండి ఇతర రాష్ట్రాలు కూడ స్ఫూర్తి పొందాయని గవర్నర్ ట్వీట్ చేశారు. ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలకు పూర్తి స్థాయి సంక్షేమానికి రాజశేఖరరెడ్డి చేసిన కృషి అభినందనీయమన్నారు. ఏపీ ప్రజల్లో ఆయన చారిత్రాత్మక నేతగా నిలవడం మరువలేని విషయం అన్నారు. నాయకులు ఎప్పుడు మంచి చేస్తే ప్రజలు మరచిపోరన్నారు.



శుక్రవారం కోచిలో జాతికి అంకితం చేసిన ఐఎన్ఎస్ విక్రాంత్ సిబ్బందితో ప్రధాని మోడీ

# జాతికి అంకితం

≫ ఆగస్టు కల్లా 42,800 టన్నుల యుద్ధవాహకాల నిర్మాణంతో విమానవాహకాలతో కలిసి పూర్తిస్థాయి యుద్ధనౌకలను తయారుచేసే సామర్థ్యాన్ని సాధిస్తామన్నారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌తో ప్రధానమైన గుర్తింపును సాధిం చామన్నారు. ఇది ఒక యుద్ధానికి సంబంధించినది మాత్రమే కాదు, 21వ శతాబ్దంలో భారత్ అంకితభావంతో చేసిన సమర్ధవంతమైన విజయమని మోడీ స్పష్టం చేశారు. ప్రపంచశాంతి, సుస్థిరతకు భారత్ దృఢసంకల్పంతో ఉందని ప్రధాని పేర్కొన్నారు.

# జనసేన అధికార ప్రతినిధి అరెస్ట్

≫ తీసుకున్న పోలీసులు ఆయనను భవానీపురం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌పై మండిపడ్డారు. ఆయన ఉద్దేశ పూర్వకంగా జనసేన పార్టీ దిమ్మెలను తొలిగింపచేయడం, లేకుంటే తమ పార్టీ రంగులు వేయిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రభుత్వం స్పందించకుంటే తమ పార్టీ కార్యకర్తలు తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తోందని తెలిపారు. మహేష్‌ను భవానిపురంలో ఉన్నారనడంతో జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసారు. అనంతర పరిణామాల్లో మహేష్‌ను వ్యక్తిగత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేసినట్లు సమాచారం.

# పకడ్బందీగా దసరా ఉత్సవాలు

≫ మంత్రి, కలెక్టర్, నగర సిపి, ఆలయ ఇఒ డి భ్రమరాంబలు ఆలయ ప్రాంగణమంతా పర్యటించి భక్తులకు ఎక్కడ ఎటువంటి సౌకర్యాలు కల్పించాలో చర్చించుకున్నారు.

**వైభవంగా పూర్ణాహుతి:** దుర్గమ్మ ఆలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలకు శుక్రవారం పూర్ణాహుతి నిర్వహించి స్వస్తి పలికారు.

**కనుల పండువగా శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య కల్యాణోత్సవం:** దుర్గమ్మ ఆలయంలో బాద్రపద శుద్ద షష్టి సందర్భంగా శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ స్వామివార్ల కళ్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ అర్చకస్వాములు కళ్యాణోత్సవాన్ని జరిపించారు. భక్తులకు కళ్యాణోత్సవం అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

# తెలంగాణలో కొత్తగా 177 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు2:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 177 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,34,814 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెంది నట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 14,271 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,73, 93,350మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు కరోనా నుంచి 8,29,410 మంది కోలుకోగా (99.35శాతం)శుక్రవారం 290మంది కోలుకున్నారు,

## వారం - వర్జ్యం

3-9-2022 శనివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ

సప్తమి ఉ.9-25; అనూరాధ రా.9-04

వర్జ్యం రా.2-20 ల 3-50

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు శుభ యోగం.

**వృషభం:** వృధా ఖర్చులను నియంత్రించడంలో విఫలం. చర్చలు వాయిదా.

**మిథునం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి లాభం.

**కర్కాటకం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**సింహం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**కన్య:** సమయ పాలన పాటిస్తారు. సామాన్య ధన లాభాలు పొందుతారు.

**తుల:** విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండండి. స్త్రీలకు శుభ యోగం.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారులకు సామాన్యం. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** ధర్మ రక్షణకై పాటు పడతారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

**మకరం:** దేవాలయాలు సందర్శిస్తారు. స్త్రీలు స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** ఎదురు చూస్తున్న వర్తమానం ఆలస్యంగా అందుకుంటారు.

**మీనం:** ప్రయాణ సూచనలున్నాయి. క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అధునాతన టెక్నాలజీతో నూతన పరకామణి భవనం!

## 28న ముఖ్యమంత్రిచే ప్రారంభం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వడ్డీకాసులవెంకన్నకు లక్షలామంది ప్రియభక్తులు నిత్యం సమర్పించే కానుకల లెక్కింపుకు అధునాతన టెక్నాలజీతో తిరుమల తిరుపతి దేవస్థానం నూతన పరకామణి భవనం నిర్మిస్తోంది. ఈ భవన నిర్మాణం పనులు దాదాపు పూర్తికావచ్చాయి. సుమారు 25కోట్లు రూపాయలు వ్యయంతో కర్నాటక బెంగుళూరుకు చెందిన దాత మురళీకృష్ణ విరాళాలతో నాలుగుబ్లాకుల్లో కొత్త భవనం నిర్మాణం అన్ని హంగులతో పూర్తికావస్తుండటంతో ఈనెల 27న తిరుమలకు వస్తున్న రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా 28వతేదీ ఉదయం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ భవనం నిర్మాణంలో ముందుభాగంలో పనులు చురుగ్గా చేపట్టి రంగులు వేయనున్నారు. తిరుమలలో మాతృశ్రీతరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం ఎదురుగా ఈ పరకామణి భవనాన్ని టిటిడి గత రెండేళ్ళుగా నిర్మిస్తోంది. ఈ పరకామణి భవనం ముందుభాగంలో కానుకలు లెక్కించే ప్రక్రియను భక్తులు వీక్షించేలా బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు అమర్చుతున్నారు. ఏడుకొండల శ్రీవేంకటేశ్వ రస్వామిని ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు దర్శించుకుంటున్నారు. దర్శనానంతరం ఆలయంలోపల విమానప్రదక్షణప్రాకారంలో హుండీలో మొక్కుబడుల కానుకలు సమర్పిస్తారు. ఈ కానుకలు రోజువారీగా సరాసరి 4కోట్ల రూపాయలు వరకు చేకూరుతున్నాయి. ఈ కానుకల బంగారు నగలు,నగదును లెక్కించేందుకు టిటిడి అధునాతన టెక్నాలజీని అందుబాటులోకి తీసుకవస్తోంది. ఈ భవనంలో ఉదయం నుంచి రాత్రి వరకు



జరిగే హుండీ కానుకల లెక్కింపు పరకామణిలో అటు టిటిడి ఉద్యోగులు ఇటు శ్రీవారిసేవకులు చేపట్టే కార్యక్రమాన్ని ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు కూడా వీక్షించేందేకు వీలుగా నూతన భవన నిర్మాణమై అన్ని హంగులు సంతరించుకుంటోంది. ఏటా స్వామివారి హుండీ ఆదాయం ద్వారా వెయ్యికోట్ల రూపాయలుపైగానే ఆదాయంసమకూరుతుంది. ఈ కానుకల్లో బంగారు. వెండి ఆభరణాలతోబాటు కరెన్సీ నోట్లు, చిల్లర నాణేలు, విదేశాలకు చెందిన నోట్లు, నాణేలు వస్తున్నాయి. వీటన్నిటినీ ఏరోజుకారోజు వేరు చేసి ఖజానాకు తరలిస్తుంటారు. ఇప్పుడు తిరుమల ఆలయంలోపల స్వామివారి కానుకల లెక్కింపు పరకామణి జరుగుతుంది. అనాదికాలం నుంచి ఆలయంలోపల పరకామణి వుంది. ఇక్కడ సిబ్బంది కూడా భక్తితో ఈ నాణేల లెక్కింపు చేస్తుంటారు. ఈ పరకామణి భవనాన్ని ఆలయం వెలుపలకు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో రెండు సంవత్సరాల క్రిందట నిర్ణయించారు. ఈ భవనం ఈనెల 28వతేదీ ప్రారంభమైతే నూతన భవనంలో పరకామణి లెక్కింపును భక్తులు కూడా ప్రత్యక్షంగా వీక్షించేలా బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు అమర్చుతున్నారు. ఈ భవనంలోనే నిఘా భద్రత సిబ్బంది ,విశ్రాంతి హాలు, పదిస్ట్రాంగ్ గదులు, దాతల విభాగం విశ్రాంత హాలుకూడా నిర్మించింది.

**నిరంతరాయమంగా పరకామణి లెక్కింపు:** తిరుమలేశుని రోజుకు సరాసరి 90వేలమంది వరకు భక్తులు దర్శనం చేసుకుంటుంటారు. సామాన్యభక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిన రోజుల్లో ఏడుకొండలవాడికి భక్తులు ముడుపు కట్టి చెల్లించే కానుకలు హుండీకి భారీగానే చేకూరుతాయి. దీంతో ఆలయంలోపల ఉన్న ప్రధాన హుండీ కానుకలతో నిండిపోతుంటుంది. సరాసరి రోజుకు 9దఫాలుగా హుండీలోని కానుకలు పరకామణికి తరలించి లెక్కిస్తుంటారు.

అనాదికాలం నుంచి ఇప్పటివరకు తిరుమలకు చేరుకుని తమ మొక్కుబడులుగా ముడుపుకట్టిన కానుకలను ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శించుకుని తమ కష్టాలు తీర్చాలని వేడుకుంటూ హుండీలో సమర్పిస్తుంటారు. ఇలా రోజువారీగా సమర్పించిన కానుకలను మరుసటిరోజు లెక్కిస్తారు. ఇదివరకు ఆలయంలోపల పరాకమణి లెక్కింపు ఉండటంతో దర్శనానికి వెళ్ళిన భక్తులు మాత్రం ఆనందనిలయుడిని దర్శించుకున్న తరువాత వెలుపలకు వచ్చేసమయంలో వీక్షించే అవకాశం కలుగుతుంది. లేకుంటే పరకామణి వీక్షించలేరు. అలాంటిది ఇప్పుడు అధునాతనంగా నూతన టెక్నాలజీతో ప్రారంభమవుతున్న పరకామణి భవనం నుంచి భక్తులు ప్రత్యక్షంగా వీక్షించేలా ఏర్పాట్లుచే పట్టారు. నూతన పరకామణి భవనం చుట్టూ కట్టుది ట్టమైన భద్రత కూడా ఏర్పాటుకానుంది. ఆలయం నుంచి హుండీ గంగాళాలను టవర్‌క్రేన్ల సహాయంతో వెలుపలకు తీసుకువచ్చి బ్యాటరీ వాహనాల ద్వారా నూతన పరకామణి భవనంలోకి తరలించనున్నారు.

## బ్రహ్మోత్సవాల్లో భక్తులకు విస్తృత ఏర్పాట్లు

### వాహనసేవలు వీక్షించేలా సకల సౌకర్యాలు :టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి



**తిరుమల,సెప్టెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** రెండు సంవత్సరాల తరువాత తిరుమలలో ఈనెల 27వతేదీ నుంచి మొదలుకానున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సంతృప్తికరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ ఏడాది భక్తుల మధ్య ఆలయ మాఢవీధుల్లో స్వామివారి వాహనసేవలు నిర్వహించేందుకు సమాయత్తమయ్యామన్నారు. రెండేళ్ళు కరోనాతో ఆలయంలోపల స్వామివారి బ్రహ్మోత్సవాలను ఏకాంతంగా జరిపించామని అయితే ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఉదయం,రాత్రి వాహనసేవలు ప్రశాంతంగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనెల 27వతేదీ సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి 9గంటలకు తొలివాహనంగా పెద్దశేషవాహనసేవ ఉంటుందన్నారు. అదేరోజు దేవదేవునికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారన్నారు. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిరోజూ ఉదయం 8గంటలకు రాత్రి 7గంటలకు వాహనసేవలు ఉంటాయన్నారు. ఈనెల 27వతేదీ నుంచి అక్టోబర్ 5వతేదీ వరకు వాహనసేవలు జరుగుతాయన్నారు. బ్రహ్మోత్సవాల్లో తొలిఘట్టంగా ఈనెల 20వతేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం, 26వతేదీ సాయంత్రం అంకురార్పణ చేపడతామన్నారు. భక్తులు ఈ ఏడాది ప్రశాంతంగా తిరుమలకు చేరుకుని అటు మూలవర్లను ఇటు వాహనసేవలను వీక్షించేలా చూస్తామన్నారు. శుక్రవారం వేకువ జామున ఆలయంలో జరిగిన వెంకన్న అభిషేకసేవలో పాల్గొన్న ఛైర్మన్ సుబ్బారెడ్డి ఆలయం వెలుపల మీడియాప్రతినిధులతో మాట్లాడారు.



సాంప్రదాయ దుస్తుల్లో తెలుగు ఆడపడుచులా అందాలనటి జాన్వీకపూర్

## రైల్వే జోన్ పరిధిలో విద్యుత్ విభాగం ఉన్నతాధికారుల బదలీలు

### గుంతకల్లు సీనియర్ డిఇఇ టిఆర్‌డిగా కె.సుదర్శన్‌రెడ్డి

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని విద్యుత్ విభాగంలో పనిచేస్తున్న పలువురు ఉన్నతాధికారులకు పదోన్నతులు కల్పించడంతోపాటు ఇంకొందరి స్థాన చలనం కల్పిస్తూ సంబంధిత అధికారులు గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఇఇ (టిఆర్‌డి)గా, సమర్థవంతంగా పనిచేస్తున్న ఆర్.మల్లికార్జునను, నాదేండ్ డివిజన్‌కు సీనియర్ డిఎస్‌ఓగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం విజయవాడ విద్యుత్ లోకోషెడ్‌లో డిఇఇగా పనిచేస్తున్న కె.సుదర్శన్‌రెడ్డిని జ్యేఎ పదోననతి కల్పించి, గుంతకల్లు డివిజన్ సీనియర్ డిఇఇ(టిఆర్డఇ)గా పోస్టింగ్ కల్పించారు. అలాగే విజయవాడ సీనియర్ డిఇఇ (నిర్వహణ)గా నపిచేస్తున్న ఎస్.మునిరెడ్డిని, జోనల్‌లోకో, డిప్యూటీ సిఇఇగా, జోనల్ ప్రధాన కేంద్రంలో సీనియర్ డిఇఇ/టిఆర్‌డిగా నపిచేస్తున్న టి.సురేష్‌బాబును, విజయవాడ సీనియర్ డిఇఇ (నిర్వహణ)గా, నాందేడ్ డివిజన్‌లో సీనియర్ డిఎస్ఓగా నపిచేస్తున్న కె.సూర్యనారాయణను జోనల్ ప్రధాన కేంద్రంలో డిప్యూటీ సిఇఇగా, సికింద్రాబాద్ డివిజన్‌లో సీనియర్ డిఇఇ టిఆర్‌డిగా పనిచేస్తున్న ఎ.సురేష్‌ను సికింద్రాబాద్ సీనియర్ డిఎస్‌ఓగాను, ఇక్కడ పని చేస్తున్న రాజీవ్ కుమార్‌ను సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డిఇఇ (టిఆర్‌డి)గాను బదిలీ చేశారు. ఖాజీపేట విద్యుత్ లోకోషెడ్‌లో, సీనియర్ డిఇఇగా పనిచేస్తున్న కె.కిరణ్ కుమార్‌ను, హైదరాబాద్ డివిజన్‌లో సీనియర్ డిఇఇ (నిర్వహణ)గా నియమించారు. ప్రస్తుతం నాందేడ్ డివిజన్‌లో సీనియర్ డిఇఇ (నిర్వహణ)గా పనిచేస్తున్న టి.నాగరాజును సికింద్రాబాద్‌లోని భారతీయ రైల్వే సిగ్నల్ భూక్యా హేమనాయక్‌కు జెఎ పదోన్నతి కల్పించి నాందేడ్ డివిజన్‌కు సీనియర్ డిఇఇ (నిర్వహణ)కు, ఖాజీపేట విద్యుత్ లోకోషెడ్‌లో డిఇఇగా పనిచేస్తున్న వశీం పాషాను జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి అక్కడే సీనియర్ డిఇఇగా సర్దుబాటు చేశారు.

## బంగారు నెమలి వాహనంపై విహరించిన పార్వతీ పుత్రుడు

### కోటి రూపాయలతో నూతన నెమలివాహనం ఏర్పాటు



**కాణిపాకం, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి ఉభయదేవేరులతో కలసి పార్వతీ సుతుడు గణనాధుడు బంగారు నెమలి వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చాడు. స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారికి నెమలివాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ అర్చకులు అలంకరించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం వివిధరకాల పుష్పాలతో అలంకరించిన బంగారు నెమలివాహనంపై స్వామి అమ్మవార్లను వుంచి మంగళవాయిద్యాల నడుమ ఘనంగా గ్రామ పురవీధుల గుండా ఘనంగా నిర్వ హించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ. మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెం కట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓలు విద్యా సాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమా ధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండ పాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డిలతో పాటు ఉభయదారులైన రెడ్డి వంశస్థులు పాల్గొన్నారు.కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఊరేగిం దుకు ఉభయదారులైన రెడ్డి వంశస్థులు నూతనంగా తయారు చేసిన బంగారు నెమలివాహనంకు శుక్ర వారం కరిగోల పూజను అత్యంత ఘనంగా శాస్త్రో క్తంగా నిర్వహించారు. నెమలివాహన ఉభయ దారులైన రెడ్డి వంశస్థులు సుమారు కోటి రూపా యల వ్యయంతో నూతన బంగారు నెమలివా హనంను ప్రత్యేకంగా తయారు చేయించారు.

## తెగిపోయిన బ్రిడ్జి స్థానంలో వెంటనే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించండి: సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్



**అనంతపురం అర్బన్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** శింగనమల నియోజకవర్గ పరిధిలోని యల్లనూరుమండల కేంద్రం సమీపంలో చిత్రావతి నదిపై తెగిపోయిన బ్రిడ్జిను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని రహదారిలో ప్రజల రాకపోకలకు ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు చిత్రావతి నదిపై నిర్మించిన బ్రిడ్జి పూర్తిగా దెబ్బతినడంతో యల్లనూరు మండల కేంద్రం నుంచి ప్రజల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు శుక్రవారం చిత్రావతి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లా డుతూ ఇటీవల కురిసిన వర్షాలకు యల్లనూరు మండల కేంద్రం సమీపంలోని చిత్రావతి నదిపై నిర్మించిన బ్రిడ్జి కొట్టుకుపోయిందని దీంతోనది ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తోందని విచారం వ్యక్తం చేశారు. 10 రోజులుగా యల్లనూరు మం డల కేంద్రానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంత జరుగుతున్నా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు సైతం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నదిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. యల్లనూరు ప్రజలు తాడి పత్రికి వెళ్లాలంటే రైల్వే కొం డాపురం మీదుగా వెళ్లాల్సి వస్తోందని, అనంతపుంర రావాలంటే పార్నపల్లి మీదు గా రావాల్సి వస్తోందని అసహనం వ్యక్తం చేశారు. గతంలో పాలకులు చిత్రావతి పరివాహక ప్రాంతంలో ఇసు కను అక్రమంగా త్రవ్వి కర్ణాటకకు తరలించడంతోనే ఈ దుస్థితి ఏర్పడిందని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గం సిపిఐ కార్యదర్శినారాయణ స్వామి, స్థానిక రైతులు రామచంద్రారెడ్డి, రమేష్, సుబహాన్, వెంకటనారాయణ, శ్రీరా ములు, కృష్ణయ్య, ఓబులేసు, ప్రసాద్, రామాంజి, మోహన్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భద్రతకు ప్రాధాన్యత

### శ్రీవారి అభిషేకసేవలో డిజిపి రాజేంద్రనాధరెడ్డి

**తిరుమల,సెప్టెంబరు 2ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామికి ఈనెల 27నుంచి మొదలుకా నున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రణాళిక బద్దంగా భద్రతకు ప్రాధాన్యత నిస్తున్నామని, పోలీసుశాఖా పరంగా తీసుకోవాల్సి న అన్ని రకాల చర్యలు చర్చించినట్లు రాష్ట్ర డిజిపి కెవి రాజేం ద్రనాధరెడ్డి తెలిపారు. ఈ ఏడాది జరిగే దేవుని బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అసౌ కర్యం కలగకుండా పోలీసు పరంగా అనుసరించాల్సి న వ్యూహం, గ్యాలరీల ప్రవేశ నిష్క్రమణ మార్గాలు వంటివాటితోబాటు ప్రముఖుల భద్రతకు మరింత పటిష్టంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. అంతేగాక వాహనసేవలు జరిగే రోజులు భారీగా తరలివచ్చే భక్తుల వాహనాలకు సరైన పార్కింగ్ సౌకర్యం కల్పించేందుకు కూడా స్థలాలు ప్రతి ఏడాదిలాగే ఈ సారి బ్రహ్మోత్సవాల సమయంలో చిన్నపిల్లలు, వృద్ధుల రక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్ర తలు భేష్‌గా వున్నాయన్నారు. రోడ్డుప్రమాదాల నివారణ, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డిజిపి రాజేంద్రనాధరెడ్డి తెలిపారు. కుటుంబసభ్యులతో కలసి శుక్రవారం తెల్లవారు జామున తిరుమలేశుని ఆలయం వద్దకు చేరుకున్నారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్ మార్గంలో కుటుంబసభ్యులతో కలసి ఆలయం లోనికి చేరుకున్న డిజిపి రాజేంద్ర నాధరెడ్డి వేకువజామున శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఆలయంలోపల రంగనాయ కుల మండపంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. డిజిపి వెంట అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్, తిరుపతి జిల్లా ఎస్పీ పరమే శ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్పీ ముని రా మయ్య, సిఐలు జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్ ఉన్నారు.

## మద్దిలో గర్భాలయం మూసివేత

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గుర వాయిగూడెంలోని ప్రసిద్ధ దేవాలయం శ్రీమద్ది ఆంజనేయస్వామివారి వారి దేవస్థా నంలో ఈ నెల 4వ తేదీ 1గంట నుంచి 7వ తేదీ మధ్యాహ్నం 1 గంటల రవకు గర్భాలయాన్ని నిలిపివేస్తున్నామని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్‌పర్సన్ కీసరి సరితా విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. భక్తులు ఈ సమాచారం ప్రకారం పవిత్రోత్సవాలు అనంతరం శ్రీస్వామివారిని గర్భాలయంలో దర్శించుకోవచ్చని వారు తెలిపారు.



## కూలి పనికోసం వచ్చి మృత్యుఒడిలోకి!

### విద్యుత్ షాక్‌తో ఇద్దరు కార్మికులు మృతి మృతులు శ్రీకాకుళం జిల్లాకు చెందిన మేనమామ, మేనల్లుడు

**రావులపాలెం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో శుక్రవారం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. రావులపాలెం సిఆర్సీ రోడ్డులో నిర్మాణంలో ఉన్న వసంత విహార్ అపార్ట్మెంట్ భవనాల్లో విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు కార్మికులు మృతి చెందారు. ఈ భవనంలో తాపి పని చేసేందుకు వచ్చిన శ్రీకాకుళం జిల్లా పాలకొండ మండలం తంపట పల్లికి చెందిన గుడ్డు వెంకట రమణ (35), టి.కే రాజాపురంకు చెందిన గుడబా అర్లెప్ప (48) అక్కడికక్కడే మృతిచెందారు. శుక్రవారం ఉదయం భవనంలో సిమ్మెంటు కబోర్డుల నిర్మాణంలో భాగంగా వాటిని కటింగ్ మిషన్‌తో కట్ చేసేందుకు ప్రయత్నిస్తు_ండగా విద్యుత్ షాక్‌కు గురయ్యారు. వెంకటరమణ ప్లగ్ పెట్టి స్విచ్ వెయ్యగానే మిషన్‌కు వెళ్లే వైరు కట్ అయ్యి ఉన్న చోట చూసుకోకుండా అర్లెప్ప పట్టుకోవడంతో షాక్‌కు గురయ్యాడు. అది చూసిన వెంకటరమణ కంగారులో స్విచ్ఛాఫ్ చెయ్యకుండా వచ్చి అతన్ని పట్టుకోవడంతో అతను కూడా షాక్‌కు గురయ్యాడు. ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. వీరి ద్దరూ మేనమామ, మేనల్లుడు కావడంతో వారి బంధువులు శోక సంద్రం లో మునిగిపోయారు. ఆర్ఐ రవికుమార్, విఆర్వో లక్ష్మీపతి, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలనను పోస్టుమార్ట ం నిమిత్తం కొత్తపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంటి తెలిపారు. పొట్టకూటి కోసం జిల్లాలు దాటి వచ్చి ఇలా విద్యుత్ షాక్‌కు గురైబంధు వులు, ఇతర కార్మికులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

ఆ.క.నెం. B1/26/2022- 30/08/2022

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)వారి కార్యలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు
రాజమహేంద్రవరం

### ఫారం నెం.VII

(2013 సంవత్సరం 30వ చట్టంలోని పేరిడి భూసేకరణ పునరావాసలో ప్రతిస్థానలో నష్టపరిహారం పాలసీ హక్కు పారదర్శకత చట్టం సెక్షన్19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్1ప్లాన్ ,ఒక రూల్ (1) వెలువడింది)

### రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన భూములను మరియు విస్తర్ణం యు॥1.85 సెంట్లు ను ప్రజాప్రయోజనాముకై అనగా పోలవరం ఇరిగేషన్ నిర్మాణం వలన నిర్వాసితులై ఇందుకూరు -1 పునరావాస కొలనీలో వుంటున్న నిర్వాసితులకు శ్మశాన వాటిక ఏర్పాటు కొరకు లోతుపాలెం గ్రామ సర్వే నెం.289-4 లో యు॥ 1.85 సెంట్లు భూమి అవసరమైనట్లు స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెకు రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ భావించినందున 2013వ సంవత్సరం, 30 వ చట్టంలోని 15 వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ అనేసిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తిచెంది ఈ దిగుపషెడ్యూ లు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం30 వ చట్టంలోని 19 (1)విభాగమునకనుసరించి చేయబడినది.

### రూఢి ప్రకటన

స్పెషల్ కలక్టరు ( భూసేకరణ ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం,తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈదిగువేసుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం యు.1.85 సెంట్లులను ప్రజా ప్రయోజనముకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం వలననిర్వాసితులై ఇందుకూరు-1 పునరావాస కాలనీలో వుంటున్నా నిర్వాసితులకు శ్మశానవాటిక ఏర్పాటు నిమిత్తం అవసరమైనవని ఇందుమూలముగా ప్రకటనచేయున్నారు.

### షెడ్యూలు

జిల్లా:అల్లూరి సీతారా    మండలం: దేవిపట్నం    గ్రామం:లోతుపాలెం

| క్రమ సంఖ్య | సర్వే నెం/ స.డి. నెం. | పట్టీ కరణము | మొత్తం విస్తీర్ణం ఎ.సెం. | భూ సేకరణ క్రింద విస్తీర్ణం ఎ. సెంట్లు | ఎ-రిజిస్టర్ ప్రకారం సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా | వెబ్‌ల్యాండు ప్రకారం సంబంధిత ఆసామిపేరు మరియు చిరునామా | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు/ కట్టడములు వగైరా వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) | (12) |
| 1 | 289-4 | AWD/ D.Patta | 1.85 | 1.85 | .. | శ్రీ మడకం భీమన్నదొర (తండ్రి) సంకురు దొర | స.నెం. 289-2 | స.నెం. 289-5 | స.నెం. 291 | స.నెం. 263 | జీడిమామిడి-8 వేప-3 టేకు-1 |
| మొత్తం | | | | 1.85 | | | | | | | |

ఈ భూముల ప్లానులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరం వారి కార్యలయం నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టములోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు వారిచే తయారుచేయబడిన నివేదిక ఆధారముగా ఈ భూసేకరణ వలన ప్రాజెక్టు ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరు.

బొగ్గు గనులు , ఇనుపరాయి, పలకరాయి, లేదా ఇతర ఖనిజ సంపద సదురు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో ఉంటే అటువంటి భూములలోప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గాని-చేయవలెను.

ఆమోదించడమైనది

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు
రాజమహేంద్రవరం.

భూసేకరణా అధికారి మరియు స్పెషల్
డిప్యూటీ కలెక్టరు (భూ.సే.),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
ఎల్. ఎం.సి.-1, రాజమహేంద్రవరం.

వార్త

పనిచేసేతత్త్వమూ, పనిపట్ల విశ్వాసమూ విజయానికి మూలకారణాలు.

-హెన్రీఫోర్ట్

# 'అర్థం' మూరెడు, 'వ్యర్థం' బారెడు

శక్తికి మించిన సహకారం కానీ, సహాయం కానీ, చివరకు కార్యక్రమాలు చేయడం అంతమంచిదికాదంటారు. మోయలేనిభారం తలకెత్తుకుంటే అసలుకే మోసం వచ్చే విషయం విస్మరించకూడదు. ఏదో ఒకటి, రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. అభినందించవచ్చు. కానీ అదేపనిగా, ధ్యేయంగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పుతెచ్చి ఇష్టానుసారంగా వెచ్చిస్తుంటే అది వ్యక్తికి కానీ, సంస్థకు కానీ, ప్రభుత్వానికి కానీ ఒకనాటికి చేతులెత్తక తప్పదు. దివాలాబాట పట్టక తప్పించుకోలేం.ఇదేమీ కొత్తవిషయం కాదు. ఎన్నో సంస్థలు, వ్యక్తులు, చివరకు ప్రభుత్వాలు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది ఆబాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. అంతెందుకు పొరుగునున్న శ్రీలంక దేశాన్ని కూడా తాజా ఉదాహరణగా పేర్కొనవచ్చు. దివాలాకు సంకేతం ఆస్తులు అమ్ముకోవడం. అదొక దశ. అవికూడా ఆవిరైపోయిన తర్వాత చివరి అంకమే దివాలా. దివాలా అనేది వ్యక్తి విషయంలో తీవ్రంగా పరిగణిస్తారు. ఒకరకంగా సమాజ బహిష్కరణకు గురైనట్లే. దివాలాతీసిన వ్యక్తినికానీ, కుటుంబాన్ని కానీ సమాజం ఎలా చూస్తుందో వేరే చెప్పక్కర్లేదు. దేశంలో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలు, ఎన్నికలప్పుడు చేస్తున్న వాగ్దానాలు, వాటి అమలుకు వెచ్చిస్తున్న నిధులు, వస్తున్న ఆదాయం, చేస్తున్న అప్పులు, ఆ అప్పులకు కడుతున్న వడ్డీలను పరిగణనలోకి తీసుకుంటే ఆందోళన కలగకతప్పదని ఆర్థికనిపుణులే అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానాల్లో కూడా చర్చకు వచ్చింది. వాదనలు, ప్రతివాదనలు జరుగుతున్నాయి. ఏది ఉచితం, ఏది అనుచితం అనే మీమాంస కొనసాగుతున్నది. మనది సంక్షేమ ప్రభుత్వం. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువనున్న లక్షలాది నిరుపేద, బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్నిరకాల సహకారాలు అందించాల్సిందే. అందులో ప్రధానంగా విద్య, వైద్యం లాంటివి పూర్తిగా అందుబాటులో ఉంచాలి. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. ప్రజాస్వామ్యవాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు, వ్యతిరేకించరు కూడా. కానీ వారిపేరుమీద దోపిడీ మాటేమిటి? వారిని చూపి అనర్హులకు దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు అప్పనంగా అప్పగించడం ఎంతవరకు సమంజసం? వేలాది కోట్ల రూపాయలు వడ్డీకి తెచ్చుకుంటున్న డబ్బును ఇలాదుర్వినియోగం చేయడం ఎంతవరకు న్యాయమో ఒక్కసారి పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి.


ఉదా హరణకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో గ్రామీణాభివృద్ధిశాఖ దేశవ్యాప్తంగా కొన్ని లక్షల కోట్ల రూపాయలను నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించారో? ఏ పద్దుకింద ఎన్నివేల కోట్ల రూపాయలు వెచ్చించారో అధికారులకే లెక్కలు దొరకని పరిస్థితి. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాది కుటుంబాలను ఆదుకొని వారిని ఆ దుర్భర పరిస్థితి నుంచి దాటించామని అంకెలతోసహా ఆశాఖ లెక్కలు చెప్తున్నాయి. వారి లెక్కల ప్రకారం దేశంలో పేదరికాన్ని బాగా తగ్గించగలిగామని చెప్పుకుంటున్నారు. కానీ దేశవ్యాప్తంగా దారిద్ర్యరేఖకు దిగువనున్న వారికి అందించే తెల్లరేషన్‌కార్డుల సంఖ్య పెరిగిపోతున్నది. ఇంకా అనేక రాష్ట్రాల్లో లక్షలాది కుటుంబాలు ఈ కార్డుల కోసం ఏళ్లతరబడి ఎదురు చూస్తున్నాయి. అంటే ఈశాఖ లెక్కల ప్రకారం పేదల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. గ్రామీణాభివృద్ధి శాఖ చెప్తున్న లెక్కలు కానీ, పౌరసరఫరాల శాఖ చెప్తున్న లెక్కలు రెండూ రికార్డుపరంగానే అందిస్తున్నాయి. అన్నీ ప్రభుత్వ విభాగాలే.ఇందులో ఏది సత్యం? ఏదిఅసత్యం? అనేది పాలకులకు తెలియందికాదు. ఈ కార్యక్రమం, ఆ కార్యక్రమం కాదు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో రాను రాను దళారుల పాత్ర పెరుగుతున్నది. దాన్ని నియంత్రించేందుకు పాలకులు కొన్ని ప్రయత్నాలు చేస్తున్నా నేరుగా లబ్ధి దారులకు అందే ఏర్పాట్లు చేస్తున్నా శత కోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు రకరకాల మార్గాల్లో దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. ఇక పథకాల మీద పథకాలు ప్రకటించడం, వాటిని అమలు చేసేందుకు ఖర్చులు పెరిగిపోతున్నాయి. మరొకపక్క పొదుపు అనేది చాలా ప్రభుత్వాలు మరిచిపోయాయి. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితి పిట్టనుకొట్టా పొయ్యిలో పెట్టా అన్నట్లుగా తయారైంది. పైకి ఎన్ని చెప్పుకున్నా, మరెంత గంభీరంగా ఉన్నా చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. పన్నుల మీద పన్నులు పెంచు తున్నారు. అయినా పాలకులు చేస్తున్న వాగ్దానాలను అమలు చేయాలంటే ఇవేమీ సరిపోవడం లేదు. మరొకపక్క నిర్మాణాత్మక పథకాలకు నిధుల కొరత ఏర్పడి పనులు నత్తనడక నడుస్తున్నాయి. గతంలో కూడా ఆలోచనా రహితంగా ప్రవేశపెట్టిన పథకాలు ప్రయోజనం కంటే అప్పుల భారాన్ని పెంచాయి. ఇప్పటికైనా పాలకపెద్దలు కళ్లుతెరవాలి. అనర్హులను ఏరివేయగలిగి, దళారులను దరిచేరనివ్వకుండా ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని ఇదేడబ్బుతో మరింత మంది నిరుపేదలకు సహాయ సహకారాలు అందించవచ్చు. అలాగే అవకతవ కలను అరికట్టకుండా ఎన్నివేల కోట్ల రూపాయలు అప్పుతెచ్చినా మరెన్ని వేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో ప్రజలపై భారం వేసినా ఈ అప్పుల ఊబి నుండి బయటపడడం కష్టం.

పట్టణాల శోభ ఎక్కడైనా ఒక్కటే. ప్రకృతి అందాలే పల్లెకో విధంగా పరిమళిస్తుంటాయి.



తిరుక్కురళ్

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.



సెయింట్ థెరిస్సా

## ప్రజావాక్కు

### అక్రమార్కులకు గుణపాఠం!

**నోయిడా** జంట సౌధాల కూల్చివేత అక్రమ నిర్మాణదారులకు గుణపాఠం కావాలి. స్థానిక పౌరులు పట్టువదలని న్యాయ పోరాటంఫలితంగా సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఈబహుళ అంతస్తుల భవనాలు నేలమట్టమయ్యాయి. గ్రామాల నుంచి నగరాల వరకు అక్రమార్కులు చెరువులను, పంట కాలువలను, రహదారులను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన కట్టడాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా వీటిపైకంటితుడుపు చర్యలుమాత్రమే తీసుకుంటున్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రాథమిక దశలోనే కట్టడి చేయాలి. భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనను నేరంగా పరిగణించాలి. నోయిడా స్ఫూర్తిని అందిపుచ్చుకుంటే జనావళికి మేలు జరుగుతుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నాగరికత లేని నగర ప్రజలు

**భారతదేశంలో** విద్యార్థులకు ఎంసెట్, ఐఐటీలలో ర్యాంకులు రాక అటు తల్లిదండ్రుల ఒత్తిడి,సమాజంలో తలెత్తుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యార్థులు చాలా ఉన్నారు. ప్రతి మనిషి ఉన్నత హోదా, ఉన్నత ఉద్యోగం కొరకు ప్రయత్నించి విఫలం చెందితే మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలు నాశనం కాబడుతున్నాయి. విదేశీ నాగరికతకు అలవాటుపడి పబ్బులలో ఆడ,మగ, తేడా లేకుండా ప్రవర్తించడం మత్తులో స్త్రీలపై అఘాయిత్యాలకు పాల్పడటం జరుగుతుంది. చలన చిత్రాలు, టీవీ సీరియల్స్‌లలో నటించాలని కోరికతో నగరాలు చేరుకోవడం, అదృష్టం బాగుంటే నటిగా ఎదగడం లేకపోతే వ్యభిచార కూపంలో చేరి జీవితాలను పాడు చేసుకున్నవారు కూడాఉన్నారు.నేరప్రవృత్తి కలిగిచిత్రాలు,సీరియల్స్ చూడడం, శారీరక వాంఛాలు తీర్చుకోవడం కోసం చెడుదారుల వైపు ప్రయాణిస్తున్న నగర జీవితాల్లో మార్పులు రావాలంటే ప్రజలు ధనవ్యామోహంలో పడకుండా ఆర్థిక అసమానతలు లేని వ్యవస్థ కోసం ప్రయత్నించాలి.

-లాకవత్ చిరంజీవి నాయక్, వరంగల్

### ప్రభుత్వ వైఖరి సరికాదు

**రాష్ట్రవ్యాప్తంగా** తెలుగుదేశంపార్టీనిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లను ఏదో ఒకసాకుతో ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గమని చెప్పాలి.క్యాంటీన్లను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం పేదల నోటికాడి కూడుతీసినట్లే. పేదల కడుపుకొట్టి పాలకులు చరిత్రహీనులవుతారు.ఇలాంటి చేష్టలతోఏమి సాధించదలుచుకున్నారో పాలకులుఆత్మవిమర్శ చేసుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### సమాజంలో మార్పు రావాలి

**మన నాయకులు** సామాజిక, ఆర్థిక, సాంకేతిక అంశాలపై అధ్యయనం చేసేందుకు అమెరికా,ఫ్రాన్సు,బ్రిటన్‌లు వంటి అభివృద్ధి చెందిన దేశాలకు విమానయానం చేస్తూ వినోదిస్తున్నారే తప్ప ఆయా దేశాలు తమ అభివృద్ధికి అనుసరిస్తున్న విధానాలను గ్రహించకుండా వక్రభాష్యం చెప్పుతూ అవి తమ సంస్కృతికి సరిపడవంటూ నెపంవేస్తూ తమ రాజకీయ ప్రయోజనాల రక్షణకై వాటిని వ్యవస్థీకరించడానికి విముఖత చూపిస్తున్నారు. లింగవివక్షత లేని ఆయా దేశాలలో స్త్రీలు ఎంతో స్వేచ్ఛగా, స్వతంత్రులుగాపురుషులతో సమానంగా గౌరవప్రదంగా ప్రశాంతమైన జీవనాన్ని సాగిస్తున్నారు. తోడుగా ఆయా ప్రభుత్వాలు స్త్రీలను చిన్నచూపు చూసే వారికి కఠినమైన జైలుశిక్షలు విధించడం ద్వారా వారికి రక్షణ కల్పిస్తున్నారు కూడా. అందుకు భిన్నంగా అభివృద్ధి చెందుతున్నామని భావించే మన దేశంలో స్త్రీలు అస్వతంత్రులు.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### విఫల నేతకు పగ్గాలా!

**రాహుల్‌గాంధీ** అధ్యక్షుడిగా ఉండగా కాంగ్రెస్‌పార్టీ చాలా రాష్ట్రాల్లో ఓటమి పాలైంది. గెలిచిన కొన్నిరాష్ట్రాలలో కూడా స్థానిక నాయకుల వల్లనే కాని రాహుల్‌గాంధీ ప్రచారం చేయడం వల్ల కాదు.ఇవికాక అసమ్మతి నేతలకారణంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు పతనమవుతున్నా రాహుల్‌గాంధీ ఏమీ చేయలేకపోయారు. అసమ్మతి నాయకులను బుజ్జగించి దారిలోకి తెచ్చుకోలేకపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు పడకుండా ఆపలేకపోయారు. 2019 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్‌ని గెలిపించలేకపోయారు. దాంతో ఈఅధ్యక్ష పదవికి రాజీనామాచేశారు. రాజకీయ నాయకుడిగా విఫలమైన రాహుల్‌గాంధీని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మరోసారి ఎన్నుకుంటే కాంగ్రెస్ మరింతగా పతనమవుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్లాస్టిక్‌పై ఉక్కుపాదం మోపాలి

**ప్లాస్టిక్** కవర్‌లపై పూర్తిస్థాయిలో ఉక్కుపాదం మోపవలసిన అవసరం ఉంది. ప్రస్తుతం ప్లాస్టిక్ కవర్‌ల వాడకం కొంత వరకు తగ్గినప్పటికీ కొన్ని షాపులలో ఇంకా ప్లాస్టిక్ కవర్‌లను యధేచ్ఛగా వినియోగిస్తున్నారు. పలుషాపులలో మా దగ్గర కవర్‌లు లేవు, మీరే ఇంటినుంచి సంచి తెచ్చుకోండి అని బోర్డు పెడుతున్నారు. ప్రజలు సైతం ప్లాస్టిక్ కవర్‌ల స్థానంలో బట్టబ్యాగులు, జ్యూట్ బ్యాగులను వినియోగిస్తే ప్లాస్టిక్ కవర్ వాడకం తగ్గుతుంది.

-షేక్‌అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'మత్తు'ను ఉపేక్షిస్తే ఉపద్రవమే!

**ఈ మత్తు వ్యాపారం చేసేవారు కానీ, వినియోగించేవారు కానీ చట్టం నుంచి తప్పించుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే విషయంలో సంబంధిత అధికారులకు శిక్షణ ఇప్పించాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో మత్తుపై ఉక్కుపాదం మోపేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా జాతి భారీమూల్యం చెల్లించక తప్పదు. ఈ యజ్ఞంలో బాధ్యతంతా పాలకులపైనే వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, రాజకీయ పార్టీలు అందరూ కలిసికట్టుగా నడుంబిగించాల్సిన తరుణమిది.**

దామెర్ల సాయిబాబ

రాజకీయ నాయకులు వచ్చే ఎన్నికల గూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల గురించి మథనపడుతుంటారు. కాలానుగుణంగా చోటుచేసుకుంటున్న మార్పులు, అవసరాలను ఎదుర్కొని పరిష్కారాలవైపు ఎలా అడుగులు వేయాలని రాజనీతిజ్ఞులు ఆలోచిస్తుంటే, పరిష్కారంవైపు చూస్తూనే రాజకీయపరంగా ఎలా ప్రయోజనం పొందాలని రాజకీయనాయకులు తపన పడుతుంటారు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభమైందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో ఉన్నా తమ వ్యూహాలు, అభిప్రాయాలను అప్పటి రాజకీయ నేతలు తమ అంతరంగాల్లోనే దాచుకొని విశాలహృదయంతో సమస్యల పరిష్కారం వైపు అడుగులిడుతున్నట్లు కన్పించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అధికారపక్షంలో ఉన్నవారిని ఇబ్బంది పెట్టేందుకు ప్రతిపక్షనేతలు ప్రయత్నిస్తుంటే, అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలో ఉన్నవారిని ఇరుకునపెట్టేందుకు ఏ అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. తెలంగాణలోనే కాదు, దేశవ్యాప్తంగా ఆమాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా మత్తుపదార్థాల వ్యాపారం రోజురోజుకు శృతిమించిపోతున్నది. ఈ వ్యాపారం, వినియోగాన్ని ఎలా ఉపయోగించుకోవాలని ఎవరికి వారు రాజకీయ కోణంలో ప్రయత్నం చేయడం దురదృష్టకరం. వాస్తవంగా చూసినా మాదకద్రవ్యాల వ్యాపారం ఇప్పటికిప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరంభం కాలేదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. కానీ రోజురోజుకు పెరిగిపోతున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు పదకొండు, పన్నెండు వందల కోట్ల టన్నుల వరకు ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. లక్షలాది కోట్ల వ్యాపారానికి ఎగబాకింది,ఇంకా విస్తరిస్తూనే ఉంది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అమ్మకాలు జోరందుకుంటున్నాయి. తాజాగా హైదరాబాద్ పోలీసులకు పెద్ద ముఠానే పట్టుబడింది. హైదరాబాద్ పోలీసు కమిషనర్ గురువారం విలేకరుల సమావేశం పెట్టి వివరాలు వెల్లడించారు.డార్క్‌నెట్ ద్వారా డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాలోని ఇద్దరు సరఫరాదారులతోపాటు ఆరుగురు ఏజెంట్లను ముప్పై మంది వినియోగదారులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు.డార్క్‌వెబ్ ద్వారా దేశవ్యాప్తంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని ఆర్డర్లు తీసుకొని క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్నారు. పోలీసులకు చిక్కకుండా విక్కర్ మీ యాప్, హోలిషాప్ లాంటి రకరకాల పేర్లతో డ్రగ్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. డ్రగ్స్ వినియోగంలో విద్యార్థులే ఎక్కువగా ఉన్నారని కమీషనర్ వెల్లడించారు. కొరియర్ ద్వారా వస్తున్న కవర్లను తల్లిదండ్రులు పరిశీలించాలని ఆయన కోరారు. ఇప్పుడే కాదు గతంలో కూడా డ్రగ్స్ భారీఎత్తున కొన్ని కొరియర్ సంస్థల ద్వారా సరఫరా అవుతున్న విషయం బయటపడింది.ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా అకున్ సబర్వాల్ ఉన్నప్పుడు వెలుగు చూసింది. కొరియర్ సంస్థలు ఖచ్చితంగా స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేసి కవర్లలలో డ్రగ్స్ ఉంటే గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఆదేశాలు పాటించకపోతే వారిపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. చాలా సంస్థలు నేటికీ వాటిని పాటించే పరిస్థితుల్లో లేవు. రోజూ హైదరాబాద్ నగరానికి సరాసరి పదిలక్షల కొరియర్లు వస్తుంటాయని వాటిన్నింటిని స్కానింగ్ చేయడం ఆచరణ సాధ్యమయ్యే పనికాదనే వాదననుకొట్టివేయలేం. ఒక్క హైదరాబాద్‌కో లేక తెలంగాణాకే కాదు ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ వ్యాపారం ఈ కొరియర్ల ద్వారా విస్తరించింది. మత్తుపదార్థాల నేరాలకు సంబంధించి ఐక్యరాజ్యసమితి కార్యాలయం (యుఎన్ఓడీసీ) ఇటీవల వెలువరించిన నివేదిక ప్రకారం డార్క్‌నెట్ విపణుల్లో తొంభైశాతంపైగా విక్రయాలు డ్రగ్స్‌కు సంబంధించినవే. డార్క్‌నెట్‌లో మాదకద్రవ్యాల కొనుగోళ్ల దక్షిణాసియా అంతటా విస్తరించగా భారత్‌లో అంతకుమించి ఉన్నట్లు యుఎన్ఓడీసీ వెల్లడించింది. ఇటీవల కాలంలో ఆకాశమార్గాన తీసుకురావడంలో కొన్ని ఇబ్బందులు ఎదురుకావడం, పెద్దఎత్తున తరలించడం సాధ్యం కాకపోవడంతో సముద్రాలు, డార్క్‌నెట్ ద్వారా మత్తు

## ఒక్క మాట

పదార్థాల అక్రమరవాణా పెరిగినట్లు ఎన్‌సీఐబీ డైరెక్టర్ జనరల్ ఇటీవల వెల్లడించారు. ప్రభుత్వం నుంచి దాడులు, నిఘా పెరిగే కొద్దీ వారి నుంచి తప్పించుకునేందుకు ఈ మత్తుపదార్థాల వ్యాపారులు డార్క్‌నెట్‌ను ఆశ్రయిస్తున్నారు. అమెరికా, నెదర్లాండ్స్, పోలాండ్, ఇజ్రాయిల్, యునైటెడ్ కింగ్‌డమ్ తదితర దేశాల నుంచి డ్రగ్స్‌ను కొనుగోలు చేసి కొరియర్ సర్వీసులు, ఇండియన్ పోస్టల్ ద్వారా భారతదేశానికి రప్పిస్తున్నారు. వాటి కొనుగోలు కోసం బిట్‌కాయిన్‌లు వంటివాటిని ఉపయోగిస్తున్నారు. డార్క్‌వెబ్‌లో హెరాయిన్,ఎల్ఎస్‌డి వంటి సింథటిక్ డ్రగ్స్‌ను అధికంగా కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. వాటిని అంత సులభంగా గుర్తించకుండా గుళికలు,పూసలు, బిళ్లలుగా మార్చి పాలపొడి, పౌడర్ డబ్బాల ద్వారా వాటిని భారత్‌కు తరలిస్తున్నారు.ఇతర దేశాల్లో ఎలాఉన్నా మన దేశంలో డ్రగ్స్ వ్యాపారం,వినియోగం చేస్తూ పట్టుబడినప్పుడు చేసే హడావిడి, శ్రద్ధ ఆ తర్వాత కేసును పరిశీలించి పరిశోధించి పటిష్టమైన సాక్ష్యాలతో కోర్టుల్లో రుజువు చేసి శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు విఫలమౌతున్నారు.అందుకే పట్టుబడి నామమాత్రపు శిక్షలతో జైలుకు వెళ్లిన వారు సైతం బయటకువచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఇప్పుడే కాదు గతంలో కూడా ఎన్నోసార్లు పెద్దఎత్తునే డ్రగ్స్‌పట్టుబడింది. అప్పటిపోలీసు కమిషనర్ విలేకరుల సమావేశం పెట్టి కొందరిని అరెస్టు చేశామని, మరికొందరి ప్రముఖుల పేర్లు ఉన్నాయని, దర్యాప్తు జరుగుతుంది కనుక ఆధారాలు లభిస్తే వారిని కూడా వదిలిపెట్టబోమని ప్రకటించారు. అప్పుడు చాలామంది రాజకీయ నాయకుల పుత్రరత్నాల పేర్లు సినీప్రముఖులు, వారి సన్నిహితుల పేర్లు ప్రచారం జరిగాయి. మళ్లీ 2017లో బయటకు వచ్చిన డ్రగ్స్ వ్యాపారంలో పలువురు సినీ ప్రముఖుల పేర్లు బయట ప్రచారం జరిగింది. వారిలో కొందరు సెలబ్రెటీలు ఉండడంతో దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. కొందరిని విచారణకు పిలిపించారు. అయితే వారు డ్రగ్స్‌వ్యాపారం చేస్తున్నట్లు కానీ, వినియోగానికి పాల్పడుతున్నట్లు కానీ తేలితే వారిపై కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. కానీ ఆ కేసులు ఏమయ్యాయి?ఏమేరకు ఎవరిపై చర్యలు తీసుకున్నారు? తదితర ప్రశ్నలకు జవాబు లేదనే చెప్పొచ్చు. ఇప్పుడు ఈ రక్కసి సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు కూడా విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొత్తం మీద ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీ యువకులే. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుతున్న బాలబాలికలను ఒకవ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారంటే ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. వాస్తవంగా చూస్తే ఈ పరిస్థితి ఇంత తీవ్రంకావడానికి, పొగమంచులా విస్తరించడా నికి కారకులు ఎవరు? కారణాలు ఏమిటి? ముందుగా ఇందులో తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది కేంద్ర పాలకులను,ఆ తర్వాత రాష్ట్ర పాలకులనే. రెండు, మూడు దశాబ్దాలుగా ఈ రక్కసి దేశం లో విస్తరిస్తుంటే నిఘావిభాగం అధికారులు ఏం చేస్తున్నట్లు? అసలు ఈ మత్తుమందుల నివారణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం సంగతి దేవుడెరుగు, కనీసం రాష్ట్రాల్లో ఉన్న సంబంధిత శాఖల మధ్య కూడా పరస్పర సమన్వయ,సహకారాల లోపం కూడా డ్రగ్స్ వ్యాపారులకు కలిసివస్తున్నది. అందుకే ఈ రక్కసిని కట్టడి చేసేందుకు రాష్ట్రాల సమన్వయంతో కేంద్రప్రభు త్వం నడుం బిగించాలి. ముఖ్యంగా డార్క్‌నెట్‌లో ఈ మత్తు వ్యాపా రానికి అడ్డుకట్టవేసేందుకు సాంకేతిక మార్గాలను అన్వేషించాలి. వీటన్నింటికంటే మించి చట్టంలో ఉన్న లోటుపాట్లను, లొసుగులను సవరించి అవసరమైతే చట్టానికి మరింత పదునుపెట్టాలి. ఈ మత్తు వ్యాపారం చేసేవారు కానీ, వినియోగించేవారు కానీ చట్టం నుంచి తప్పించుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే విషయంలో సంబంధిత అధికారులకు శిక్షణ ఇప్పించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో మత్తుపై ఉక్కుపాదం మోపేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా జాతి భారీమూల్యం చెల్లించక తప్పదు.ఈ యజ్ఞంలో బాధ్యతంతా పాలకులపైనే వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, రాజకీయ పార్టీలు అందరూ కలిసికట్టుగా నడుంబిగించాల్సిన తరుణమిది.

# పంట పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలి

బి.బి.రామకృష్ణారావు

ప్రధాన మంత్రి కిసాను యోజన పథకం కింద ఆరు వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలలో వేయాలంటే ఇ.కె.వై.సి చేయించుకోవాలని నెలలతరబడి రైతులకు వ్యవసాయాధికారులు చెబుతున్నారు. అయినా నమోదు నత్తనడక నడుస్తోంది. ఇంతవరకు కొన్ని మండలాలో 40 శాతం, మరికొన్ని మండలాలలో 50శాతం, ఇంకొన్ని మండలాల్లో 60 శాతం నమోదు అయినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.జులై నెలాఖరుకు నమోదు కార్యక్రమం పూర్తి కావాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. అతి తక్కువ మంది రైతులు నమోదు చేసుకోవడంతో వారం, వారం గడువు పెంచుకుంటూ వస్తున్నారు. రైతు భరోసా కేంద్రాలలో పి.ఎమ్ కిసాను యోజన పథకం కింద ఇ.కె.వై.సి నమోదు చేయడం లేదు. సర్వరు పని చేయడం లేదని చెప్తున్నారు. దీంతో మీ సేవా కేంద్రాల్లో చేయించుకోమని రైతులకు అధికారులు సలహా ఇస్తున్నారు. మీ సేవా కేంద్రాలలో ఎప్పుడు సర్వరు పనిచేస్తుందో తెలియడం లేదు. మీ సేవా కేంద్రాలకు అనేక సార్లు రైతులు వెళ్లినా పనికావడం లేదు. గ్రామ, వార్డు సచివాలయాలు వచ్చిన తర్వాత మీసేవా కేంద్రాలు చాలా వరకు మూసివేశారు. కొంత మంది రైతులకు మీసేవా కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో కూడా తెలియదు. చిన్న గ్రామాలలో అయితే సాధారణంగా మీ సేవాకేంద్రాలు ఉండవు. ఒకవేళ సర్వరు పనిచేస్తే 15 రూపాయలు రశీదు ఇస్తూ 50 రూపాయల నుండి 200 రూపాయల వరకు మీసేవా కేంద్రాల వారు తీసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. సర్వర్ పని



చేయక రైతులు అష్టకష్టాలుపడుతున్నారు. ఆగస్టులో నమోదు గడువును వారం, వారం పెంచినా నమోదు చురుకుగా సాగడం లేదు. అందువల్ల ఆగస్టు నెలాఖరు వరకు వ్యవసాయ శాఖ గడువు పెంచిందని అధికారులు అంటున్నారు. అయినా సర్వరు సక్రమంగా పనిచేయనందున రైతులందరూ నమోదు చేయించుకొనే అవకాశం లేదు. దీంతో గత ఏడాది పంట నష్టపోయిన వారికి ఈ క్రాప్ నమోదు చేయించుకుంటేనే ఉచిత పంట బీమా పథకం వచ్చింది.అలాగే పి.ఎమ్ కిసాను యోజన పథకం రాదేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇ.కె.వై.సి కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎందుకు పెట్టిందో రైతులకు అర్థంకావడం లేదు. భూమి లేని వారికి కాకుండా భూమి ఉన్న నిజమైన అర్హులు లబ్ధి పొందడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు చెప్తున్నారు. రైతు భరోసా కేంద్రాలలో కూడా ఇ.కె.వై.సి చేసి అర్హులైన రైతు లందరూ లబ్ధిపొందేలా చూడాలని రైతు సంఘ నాయకులు కోరుతున్నారు. ప్రస్తుతం భరోసా కేంద్రాలలో ఈ క్రాప్ నమోదు జరుగుతోంది. ఈ కేంద్రాలలో తగినంత సిబ్బంది లేనందున అన్ని కార్యక్రమాలు చేయడానికి వారు ఒత్తిడికి గురవుతున్నారు. గత ఏడాది కరోనా వల్ల, కొత్తగా ప్రవేశ పెట్టిన ఈ క్రాప్ కార్యక్రమం రైతులందరికీ తెలియనందున పంట నష్టపోయిన చాలా మంది రైతులకు ఉచిత పంట బీమా పథకం పొందలేకపోయారు. అందువల్ల బీమా పథకం మాదిరిగా పి.ఎమ్ కిసాను యోజన పథకం కాకూడదని రైతులు ఆశిస్తున్నారు. అందువల్ల అర్హులైన రైతులు నమోదు ప్రక్రియ పూర్తి అయ్యేవరకు గడువు పొడిగించవలసి ఉంది.

# కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు మోక్షమెప్పుడు?

రామ కిష్టయ్య సంగనభట్ల

భారీ వరదనీరు తట్టుకునేలా, వరద తాకిడి నుండి కడెం ప్రాజెక్టును కాపాడుకునేలా శాశ్వత పరిష్కారం కోసం రంగం సిద్ధం అయింది. ఇటీవల ఇంజినీర్ ఇన్ చీఫ్ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్, స్టేట్ డ్యాంసేఫ్టీ ఆఫీసర్లు ప్రాజెక్టును సందర్శించి ఆధునికీకరణకు సంబంధించి సూచనలు చేశారు. వరద వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించి పలు సిఫార్సులు చేశారు. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్(సింప్) పరిధిలోకి చేర్చి రూ. 225 కోట్లతో 36 ప్రతిపాదనలు తయారు చేశారు. ప్రతిపాదనలకు ఆమోదం లభించి నిధులు మంజూరై కార్యాచరణ ప్రణాళిక అమలైతే, కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు మోక్షం లభించనుంది. ఆదిలాబాద్ జిల్లాలోని 25వేల హెక్టార్ల వ్యవసాయభూమికి నీరందించే లక్ష్యంతో అవిభక్త ఆదిలాబాద్ జిల్లా, ప్రస్తుత విభక్త నిర్మల్ జిల్లాలో గోదావరి నది ఉపనది అయిన కడెం, గోదావరి నదిలో కలిసే ప్రదేశంలో నిర్మల్ పట్టణం నుండి 40కి.మీ దూరంలో పెద్దూరు గ్రామం వద్ద కడెం ప్రాజెక్టు నిర్మించారు.1944లో నిజాం ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు తయారు చేయగా 1949 నుంచి 1952 మధ్యకాలంలో ప్రాజెక్టును నిర్మితమైంది.ఆ ప్రాంత నాయకుడు కడెం నారాయణ రెడ్డి జ్ఞాపకార్థం కడెం నారాయణ రెడ్డి ప్రాజెక్టుగా అధికారికంగా నామాంకితమైంది. ఆదిలాబాద్ జిల్లా బోర్డు సమీపంలోనిపొచ్చెర, ఇచ్చోడ వద్ద ఉన్న కుంటాల జలపాతం వరదనీరు ప్రాజెక్టులోకి చేరడంతోనే మొదలవుతోంది. కడెం ప్రాజెక్టు మొదట 5.5-టిఎంసిల సామర్థ్యంతో కొన్ని గేట్లు 2.50 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జి కెపాసిటీతో నిర్మించారు. ఇది ఎడమ, కుడి కాలువల ద్వారా అనేక మండలాలకు నీరును అందిస్తుంది. ఎడమకాలువ ద్వారా పెద్ద బెల్లాల్, చిన్న బెల్లాల్, చిట్యాల్, కొండుకూర్, కన్నాపూర్, మోరిగూడెం, పాత కొండుకూర్, ఉప్పరగూడెం, చిన్నా శిబిరం, పెర్కపల్లి, కడెం మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది. కుడికాలువ ద్వారా జన్నారం, దండేపల్లి, తాళ్లపల్లి, మ్యాదార్‌పేట్, లక్సెట్టిపేట మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది. 1984లో శ్రీరాంసాగర్ నార్తు కెనల్ సరస్వతీ కాలువ నుండి కడెం ప్రాజెక్టుకు లింకు చేశారు. దీంతో మొత్తం 68వేలఎకరాల ఆయకట్టుకు కడెం ప్రాజెక్టు నుండి నీరు అందుతుంది.ఈ కడెం ప్రాజెక్టు దిగువన ఐదారు కిలోమీటర్ల దూరంలో కడెం నది గోదావరిలో కలుస్తుంది. అలా ప్రస్తుతం ఈ డ్యామ్ 68వేల హెక్టార్ల వ్యవసాయానికి సాగునీటి అవసరాలను తీరుస్తుంది. 1958 ఆగస్టు 30, 31న వచ్చిన వరదకు ప్రాజెక్టు కొట్టుకుపోయింది. 5.19 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి ఉంటుందని అప్పటి అధికారులు అంచనావేశారు.తర్వాత ప్రాజెక్టు ఎత్తును 1.20 మీటర్ల పాతవి,కొత్తవి కలిపి 18గేట్ల 3.28లక్షల క్యూ



సెక్కుల డిశ్చార్జ్ కెపాసిటీతో ప్రాజెక్టును 1959నాటికి పునర్నిర్మాణం చేశారు. మళ్లీ 1995లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వరద తాకిడికి కడెం ప్రాజెక్టు రెండు గేట్లు కొట్టుకుపోయాయి. పొచ్చెర, కుంటాల, బజార్ హత్నూర్ ప్రాంతాల్లో గుట్టలపై నుండి వచ్చే వరద నీరు చేరుతుండటం, ఇసుకమేటలు వేస్తున్న కారణంగా యేటా మామూలు రుతుపవన వర్షాలకే ప్రాజెక్టు నిండుకుండగా మారుతున్నది. ప్రస్తుతం కడెం ప్రాజెక్టు గరిష్ట ఎత్తు 700అడుగులు. కాగా ఇటీవల కురిసినభారీ వర్షాలకు పై నుండి వరద నీరుచేరింది. గతంలో గరిష్ఠంగా 2.90లక్షల క్యూసెక్కుల వరద రాగా,ఈసారి ఒకేసారి ఐదు లక్షల క్యూసెక్కులపైన వచ్చిన కారణంగా అధికమైన నీరు గేట్లపై నుండి పారిన నేపథ్యంలో అధికారులు చేతులెత్తక తప్పని పరిస్థితి ఏర్పడింది. ప్రాజెక్టు ఎడమ కాలువకు గండి పడటంతో భారీగా వరద నీరు బయటకు వెళ్లిపోయి, ఊపిరిపీల్చుకునేలా చేసింది. అయితే గేట్లలో చెట్లు,కొమ్మలు, చెత్తాచెదారం ఇరుక్కుపోయి మూసివేయలేని స్థితి తయారైంది. మొత్తం ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 7.6 టిఎంసిలు కాగా, మొత్తంగేట్లు కిందికి దిగని కారణంగా 40 టిఎంసిలకు పైగా వరదనీరు గోదావరి పాలైంది. ప్రాజెక్టు రెండో గేటు, మూడో గేటుకు సంబంధించి కౌంటర్వేటర్లు వరద ఉధృతికి పూర్తిగా దెబ్బతిన్నాయి. వరదనీటిలో మునిగి 9జర్మనీ గేట్లకు నష్టం కలిగింది.ఏడు స్వదేశీ గేట్లు చెడిపోయాయి.దాదాపు రూ.7 కోట్ల మేర నష్టం వాటిల్లింది. రిజర్వాయర్లో ప్రస్తుతం నీటి నిల్వ అసాధ్యమైంది.అయితే జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ప్రాజెక్టు గేట్ల పరిస్థితిని పరిశీలించిన ప్రత్యేక నిపుణుల బృందం తక్షణం చర్యలు చేపట్టింది.ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ నిధులతో యుద్ధ ప్రాతిపదికన 15 మందితో కూడిన టెక్నికల్ బృందం మరమ్మతులు చేపట్టి, గేట్లను మూసేసి తక్షణ చర్యలు తీసుకున్నారు. మళ్లీ వరదలొస్తే ప్రమాదం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ నిపుణులు పలు ప్రతిపాదనలు చేశారు. వరద వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించి పలు సిఫార్సులు చేశారు. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ (సింప్) పరిధిలోకి చేర్చి రూ. 225 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు.కొత్తగా ఐదు వరద గేట్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. 9 జర్మనీ గేట్లు ప్రతిసారీ ఇబ్బందులకు గురి చేస్తుండడంతో తొలగించి ఇండియన్ గేట్లు ఏర్పాటు చేయాలని, కొత్తగా మరో ఐదు గేట్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీంతో మొత్తం 23 గేట్ల ద్వారా వరదనీటిని వేగంగా దిగువకు వదిలే అవకాశం కలుగనుంది. సెంట్రల్ వాటర్ కమిసన్ ఆధ్వర్యంలో అమలవుతున్న సపోర్ట్‌ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ కింద కడెం ప్రాజెక్టును ఎంపిక చేశారు. ఈ స్కీము ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థికసహకారం లభించనుంది.ప్రతిపాదనలకు ఆమోదంలభిస్తే రూ.225కోట్లు మంజూరవుతాయి. ప్రధాన కాలువ పూర్తి స్థాయిలో మరమ్మతు చేయడంవల్ల వరదనీరు వేగంగాకిందికివెళ్తుంది.దీంతోపాటు డిస్ట్రిబ్యూటరీలు, కాలువల లైనిర్ పనులు కూడా చేపట్టనున్నారు.

03-09Pg5:Layout 1 9/3/22 12:32 AM Page 1



# 800 విమానాలు రద్దు
## ప్రయాణికులు గగ్గోలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** జర్మనీ విమానయాన సంస్థ లుఫ్తాన్సాకు పైలట్ల మెరుపు సమ్మె సెగ తగిలింది. లుఫ్తాన్సా పైలటర్ల యూనియన్ సమ్మెకు పిలుపునివ్వడంతో దాదాపు అన్ని ప్రయాణికుల కార్గో విమానాలను రద్దు చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది. దీంతో టిక్కెట్లు బుక్ చేసుకున్న వారు ప్రపంచవ్యాప్తంగా ఇబ్బందుల్లో పడిపోయారు. దాదాపు 800 విమానాలు రద్దు కానున్నాయని లుఫ్తాన్సా వెల్లడించింది. వేసవి సెలవుల ముగింపు తర్వాత తిరిగొచ్చే అనేక మంచి ప్రయాణికులపై ప్రభావం చూపుతోంది. అయితే తన బడ్జెట్ క్యారియర్ యూరోవింగ్స్ ప్రభావితం కాదని లుఫ్తాన్సా పేర్కొంది. పైలట్ల సమ్మె ప్రభావాలను తగ్గించడానికి సాధ్యమైనదంతా చేస్తున్నట్లు ఎయిర్‌లైన్ ప్రకటించినా ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. ముఖ్యంగా న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ 3 డిపార్చర్ గేట్ 1 వద్ద దాదాపు 150 మంది ప్రయాణీకులు ఆందోళనకు దిగారు. ఫ్రాంక్‌ఫర్ట్, మ్యూనిచ్ నుంచి రెండు లుఫ్తాన్సా విమానాలు ఢిల్లీలో ల్యాండ్ కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాణీకుల బంధువులు ఆందోళనలో పడిపోయారు. డబ్బు వాపసు ఇవ్వండి లేదా తమ వారికి ప్రత్యామ్నాయ విమాన ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. ఇతర విమానయాన సంస్థల ద్వారా ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులు చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది. కాగా వేతనాల పెంపును కోరుతూ లుఫ్తాన్సా ఆకస్మాత్తుగా భారీ సమ్మెకు దిగారు. తమ డిమాండ్లను యాజమాన్యం తిరస్కరించిన కారణంగా సమ్మె తప్పలేదని పైలట్ల సంఘం వెల్లడించింది. అయితే కంపెనీ ఇప్పటికే ఉద్యోగుల జీతాలను 900 యూరోలు ఒక్కసారిగా పెంచింది. సీనియర్ పైలట్‌లకు 5శాతం, కొత్తవారికి 18శాతం పెంపును ప్రకటించింది. కానీ 2023లో అధిక ద్రవ్యోల్బణం అంచనాల నేపథ్యంలో ఈ సంవత్సరం 5.5శాతం పెంచాలని పైలట్లు యూనియన్ డిమాండ్ చేస్తోంది.




# ఖాదీ నిబంధనలకు విరుద్ధంగా గవర్నర్ కుమార్తెకు కాంట్రాక్టు
## ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌పై ఆమ్ ఆద్మీ ధ్వజం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా కెవిఐసి ఛైర్మన్‌గా తన పదవిని అధికారాన్ని, హోదాను దుర్వినియోగంచేసారని ఆమ్ ఆద్మీపార్టీ ఆరోపించింది. ముంబయిలోని ఒక ఖాదీ లాంజ్ ఇంటీరియర్ డిజైనింగ్ కాంట్రాక్టు తన కుమార్తెకు కేటాయించారని సక్సేనా కెవిఐసి ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనే ఈ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని ప్రధాని నరేంద్రమోడీ వెంటనే సక్సేనానాను గవర్నర్‌పదవినుంచి తొలగించాలని డిమాండ్‌చేసారు. ఆప్ జాతీయ ప్రతినిధి రాజ్యసభ ఎంపి సంజయ్‌సింగ్ కూడా వెంటనే న్యాయపరమైన విచారణజరిపించాలని, తన కుమార్తె శివాంగి సక్సేనాకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు.లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా కెవిఐసి ఛైర్మన్‌గా ఉన్న కాలంలో తన హోదాను దుర్వినియోగంచేసి ఈ కాంట్రాక్టు తనకుమార్తెకే ఇచ్చారన్నారు. ఈ కేటాయింపు ద్వారా కవిఐసి చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించారని సింగ్ ఆరోపించారు. ప్రధాని ఇపుడు వెంటనే ఆయన్ను తొలగించి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్‌చేసారు. అంతే కాకుండా ఆప్ పార్టీ నేతలు సీనియర్ న్యాయవాదులతో సంప్రదింపులు కూడా జరుపుతున్నారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తన నిబందనల ఉల్లంఘన నుంచి తప్పించుకోలేరని, సత్వరమే మేం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కాంట్రాక్టు కేటాయింపులో నిబంధనలు పాటించాలేదని సింగ్ ఆరోపించారు. కెవిఐసి ఛైర్మన్ తన బంధువుకు ఎలా కాంట్రాక్టు ఇస్తారని ఆరోపించారు. ఎలాంటి టెండర్లు లేకుండా కాంట్రాక్టును తన కుమార్తెకు ఎలా కేటాయిస్తారని కెవిఐసి చీఫ్ అయినా నిబంధనలు పాటించాల్సిందేనని పట్టుబట్టారు. అయితే సింగ్ ఆరోపణలపై రాజ్‌నివాస్ స్పందిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ కుమార్తె ఈ కాంట్రాక్టును ఉచితంగాచేసి ఇచ్చారని, ఎవ్వరూ ముందుకు రాకపోవడంవల్ల కూడా కెవిఐసికి లక్షల రూపాయలు ఆదాచేసారని వివరణ ఇచ్చింది. అయితే దీనిపైనా సంజయ్‌సింగ్ స్పందిస్తూ కెవిఐసి నిబంధనల ప్రకారం పదవిలో ఉన్న వారి బంధువులు, కుటుంబీకులకు కాంట్రాక్టులు, ఎలాంటిపనులు ఇవ్వకూడదని గుర్తుచేసారు. ముంబయి లాంజ్ ఇంటీరియర్ డిజైనింగ్ చేయించడంతోపాటు ప్రారంబోత్సవ ఫలకంపై ఆమెపేరును కూడా వేసారని, దీనివల్ల ఆమె వృత్తిరీత్యా మరింత ప్రచారంపొందారని ఆప్ ఆరోపించింది.

# వంటింట్లో తవ్వితే బయటపడిన బంగారునాణేలు

**నార్త్ యార్క్‌షైర్, సెప్టెంబరు 2:** ప్రాచీనకాలంలో రాజులు, జమీందారులు భద్రపరిచిన నిధినిక్షేపాలు ఇప్పటికీ అక్కడక్కడా బయటపడుతున్నాయి. బ్రిటన్‌లో ఓ జంటకు చెందిన ఇంట్లోకూడా ఇలాంటి నిధులే బయటపడ్డాయి. వంటగదిలో తవ్విచూస్తే ఏకంగా 264 బంగారునాణేలు కనిపించాయి. వాటి విలువ ఇప్పటిక మార్కెట్‌ధరల ప్రకారం 2.3 కోట్లు ఉంటుందని అంచనా. ఈ నాణేలు 400 ఏళ్లనాటివని భావిస్తున్నారు. నార్త్‌యార్క్‌షైర్‌కు చెందిన ఈజంట త్వరలోనే తమ ఇంట్లో దొరికిన నాణేలను విక్రయించనుంది. అందుకోసం వారు ఓ వేలం సంస్థను కూడా సంప్రదించారు. ఆ దంపతులు తమ పేర్లను వెల్లడించేందుకు నిరాకరించారు. ఇదే ఇంటిలో తాము గత పదేళ్లుగా ఉంటున్నట్లు చెప్పారు. ఎల్లర్బీ గ్రామంలో ఈజంటకు ఓ ఇల్లు ఉంది. ఇదిచాలా పాత ఇల్లుకావడంతో వారు ఆధునీకరణపనులుచేపట్టారు. ఈ క్రమంలో కిచెన్‌లో ఫ్లోర్ బోర్డు తొలగించగా ఓ లోహపుక్యాన్‌లోభద్రంగా ఉన్న బంగారునాణేలు బయటపడ్డాయి. కిచెన్‌లో తవ్వుతున్న సమయంలో గట్టిగా తగలడంతో ఏదైనా విద్యుత్‌వైర్లపైపు అయి ఉంటుందని దంపతులు భావించారు. మరికొంత తవ్వగా ఒక లోహపు క్యాన్ కనిపించింది దాంట్లో బంగారునాణెలు ఉండటంతో ఆ జంట ఆనందానికి హద్దులేకుండా ఉంది. ఆనాణేలపై 1610:1727 నాటిముద్రలున్నాయి. ఇవి ఒకటో జేమ్స్, ఒకటో చార్లెస్‌రాజుల కాలంనాటివని అంచనావేసారు. అప్పట్లో ఎవరైనా వాణిజ్యప్రముఖుడి కుటుంబానికిచెందినవయి ఉంటాయని స్థానిక మీడియా వెల్లడించింది.



# పంజాబ్‌లో అందరి ముందు ఎమ్మెల్యేను కొట్టిన భర్త
## ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

**చండీగఢ్, సెప్టెంబరు 2:** దేశంలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయని నివేదికలు చెబుతూనే ఉన్నాయి. తాజాగా పంజాబ్‌లో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేకే అలాంటి అనుభవం ఎదురైంది. అందరూ చూస్తుండగానే ఆప్ ఎమ్మెల్యే బల్జిందర్ కౌర్‌పై ఆమె భర్త చేయి చేసుకున్నారు. పంజాబ్‌లోని తన నివాసంలో రెండు నెలల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పంజాబ్‌లోని తాల్వండి సాబో నియోజకవర్గ ఎమ్మెల్యే బల్జిందర్‌కౌర్ ఆమె భర్త సుఖ్‌రాజ్‌సింగ్ మధ్య ఏదో కారణంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఆవేశానికి లోనైన సుఖ్‌రాజ్ అందరూ చూస్తుండగానే బల్జిందర్‌పై చేయిచేసుకున్నారు. దీంతో పక్కనున్నవారు వెంటనే అడ్డుకుని ఆయనను అక్కడి నుండి లోపలికి తీసుకెళ్లారు. జులై 10న ఈ ఘటన చోటుచేసుకోగా ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. పంజాబ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బ్రిందర్ ఈ వీడియో ట్విటర్‌లో పోస్ట్ చేస్తూ విచారం వ్యక్తం చేశారు. ఆమెపై చేయి చేసుకోవడం దిగ్భ్రాంతికరమని, ఇకనైనా పురుషుల ఆలోచనాధోరణి మారాలని ఆకాంక్షించారు.



ఈ ఘటనపై పంజాబ్ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజా సమస్యలను లేవనెత్తే మహిళలు ఇంట్లోనే వేధింపులు ఎదుర్కోవడం దారుణమని పేర్కొంది. ఈ ఘటనను సుమోటోగా పరిగణిస్తూ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. అయితే దీనిపై బల్జిందర్‌కౌర్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పోలీసులకు కూడా ఆమె నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదని సమాచారం. పంజాబ్‌లోని మఝా ప్రాంతంలో ఆప్ యూత్ విభాగ కన్వీనర్ అయిన సుఖ్‌రాజ్‌తో బల్జిందర్ కౌర్‌కు 2019 ఫిబ్రవరిలో వివాహమైంది. పాటియాలాలోని పంజాబ్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్ పూర్తి చేసిన కౌర్ రాజకీయాల్లోకి రాకముందు ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. తాల్వండి సాబో నుంచి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

### కెజిఎఫ్ స్ఫూర్తితో
# సీరియల్ హత్యలు

**భోపాల్, సెప్టెంబరు 2:** కెజిఎఫ్ సినిమాను స్ఫూర్తిగా తీసుకుని తాను కూడా అంతగా ప్రచారం పొందాలని నిద్రిస్తున్న సెక్యూరిటీ గార్డులనే లక్ష్యంగాచేసుకుని వారిని హతమారుస్తూ వస్తున్నాడు ఒక నూగుమీసాల యువకుడు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఈ తరహాలో నిద్రిస్తున్న సెక్యూరిటీ గార్డులు నలుగురిని హతమార్చాడు. అయితే నిందితుడు ఎక్కడో ఒక తప్పుచేసి దొరికిపోతాడన్న చందంగా హంతకుడు తాను హత్యచేసిన ఒక సెక్యూరిటీ గార్డునుంచి తస్కరించిన ఫోన్ ఆతడిని పట్టిచ్చిటంది. వరుసగా సాగర్‌లో మూడు హత్యలు, భోపాల్‌లో ఒక సెక్యూరిటీ గార్డును హత్యచేసిన ఈ యువకుడిని ఎట్టకేలకు పోలీసులు ఛేదించి పట్టుకున్నారు. సెల్‌ఫోన్ లొకేషన్ సిగ్నల్ ఆధారంగా ఈతడిని పట్టుకోగలిగారు. పైగా ఇంటరాగేషన్‌లో ఆతడి టార్గెట్‌కూడా తర్వాత పోలీసులేనని చెప్పి మరీ షాకిచ్చాడు. 19 ఏళ్ల శివప్రసాద్ అనే ఈ యువకుడు ఎవ్వరికీ అనుమానం రాకుండా షార్ట్స్ టీషర్టులుధరించి ఎలాంటి ఆయుధాలు లేకుండా వచ్చి అక్కడికక్కడే చంపేస్తున్నాడు. స్టోన్‌మాన్ సీరియల్ కిల్లర్‌గా పేరుతెచ్చుకోవాలనుకుంటున్న శివప్రసాద్ హత్యలుచేసిన తీరు అందరికీ ఆశ్చర్యం కలిగించింది. మే నెలలోనే ఒక వంతెన నిర్మాణస్థలంలో వాచ్‌మాన్ హత్యకు గురయ్యాడు. గురువారం రాత్రి సోనువర్మ అనే 23 ఏళ్ల సెక్యూరిటీ గార్డును మార్బుల్‌రాడ్‌తో బాది చంపేసాడు. పైగా తలముఖం బండరాళ్లతో ఛిద్రంచేయడం ఆతని పైశాచిక ప్రవృత్తి. సాగర్‌నుంచి శివప్రసాద్ ఇలా సెక్యూరిటీ గార్డులనే హత్యలుచేయడం ప్రవృత్తిగా పెట్టుకున్నాడు. ఒక ఫ్యాక్టరీ గార్డు కళ్యాన్‌లోథిని సుత్తితో కొట్టి హత్యచేసాడు. ఆ తర్వాత 60 ఏళ్ల శంభునారాయణ్‌దూబేను ఒక కళాశాలలో డ్యూటీలో ఉండగానే చంపివేసాడు. ఆతడిని ఒక బండరాయితో మోది చంపాడు. ఆ తర్వాతరోజు ఒక ఇంటి వాచ్‌మాన్ మంగల్ అహిర్వార్‌ను ఇదే రీతిలో కొట్టిచంపాడు. పైగా ఎవ్వరికీ అనుమానం రాకుండా హత్యలుచేసిన తర్వాత తాపీగా కొంతదూరం వెళ్లి ఆపై పరుగులు తీసుకుంటూ వెళ్లిపోతుండటం కూడా సిసిటివిల్లో రికార్డయింది.



# మయన్మార్‌లో మరో సంచలనం
## సూకీకి జైలు శిక్ష ఖరారు

**మయన్మార్, సెప్టెంబరు 2:** ఇండియాతో సరహద్దు పంచుకునే మయన్మార్ దేశంలో మరో సంచలనం చోటు చేసుకుంది. కొన్నేళ్లుగా అంతర్గత కలహాలతో అట్టుడుకుతూ ప్రస్తుతం సైనిక పాలనలో ఉన్న మయన్మార్‌లో మాజీ నాయకురాలు, హక్కుల కార్యకర్త, నోబెల్ శాంతి పురస్కార గ్రహీత ఆంగ్ సాన్ సూకీకి ఎన్నికల్లో ఫ్రాడ్‌కేసులో మూడేళ్ల జైలు శిక్షను విధిస్తూ శుక్రవారం మయన్మార్ కోర్టు తీర్పు వెలువరించింది. అయితే ఇప్పటికే పలు కేసుల్లో ఆమెకు 17యేళ్ల జైలు శిక్ష ఖరారు కాగా, శుక్రవారం విధించిన శిక్ష దానికి అదనం. సూకీ వయసు ప్రస్తుతం 76 సంవత్సరాలు. నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ పార్టీ చైర్ పర్సన్‌గా ఉన్న ప్రజానేత ఆంగ్ సాన్ సూకీ, 1989 నుంచి 2010 మధ్య 15యేళ్లపాటు హౌస్ అరెస్ట్‌లో ఉన్న విషయం విదితమే. ఆమె మయన్మార్‌లో సైనిక పాలన నిర్మూలన కోసం పోరాటం చేసింది. స్వేచ్ఛం, ప్రజాస్వామ్యం కోసం సుదీర్ఘపోరాటం జరిపిన ఆంగ్ సాన్ సూకీకి 1991లో నోబెల్ శాంతి బహుమతి లభించింది. సైనిక పాలనకు వ్యతిరేకంగా సుదీర్ఘ హక్కుల ఉద్యమం జరిపిన సూకీ ప్రజల మద్దతుతో 2016లో మయన్మార్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తెలిసిందే. 2020 నవంబర్‌లో మయన్మార్‌లో జరిగిన జనరల్ ఎలక్షన్‌లో సూకీ నేతృత్వంలోని నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ పార్టీ విజయం సాధించింది. అయితే 2021, ఫిబ్రవరి 1న సూకీ పార్టీ నుంచి అధికారాన్ని మిలిటరీ లాగేసుకుంది. ఎన్నికల సమయంలో హెచ్చుస్థాయిలో ఫ్రాడ్ జరిగినట్లు సూకీపై ఆరోపణలు వచ్చాయి. దీంతో సూకీతో పాటు ఆమెతో పనిచేసిన మాజీ సీనియర్ సభ్యుల్ని కూడా ఈ కేసులో మిలిటరీ అరెస్టు చేసింది. కాగా 2013లో మయన్మార్‌లో ఎన్నికలు నిర్వహిస్తామ స్పష్టమవుతోంది.

# ప్రపంచదేశాల్లో ఉధృతమవుతున్న మహమ్మారి వైరస్
### *60.89 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు- 64.99 లక్షలకు చేరుకున్న మృతులు*

**జెనీవా, సెప్టెంబరు 2:** ప్రపంచదేశాల్లో కరోనా మహమ్మారి రోజురోజుకూ పెరుగుతూ పోతోంది. రోజురోజుకూ లక్షల్లోనే కేసులు నమోదవుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 78,127 మందికి కరోనాసోకి 834 మంది చనిపోతున్నారు. శుక్రవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 60.89 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.99 లక్షలమంది చనిపోయారు. మరో 42,763 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.53కోట్లకుపైగా నమోదుకాగా 1.72 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.19 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.03 లక్షలమంది చనిపోయారు. మరో 9151 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 21.58 కోట్లవరకూ ఉంటే మరో 42.79 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.45 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.25 లక్షలమంది చనిపోయారు. మరో 9333 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 10.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.69 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.41 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.67 లక్షలమంది చనిపోయారు. మరో 12,609 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 68.42 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.37 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.25 లక్షలమంది చనిపోయారు. మరో 10,518 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.79 లక్షలమంది ఇప్పటికీ ఆందోళనగానే ఉన్నారు.

# బ్రిటన్ ప్రధానిగా లిజ్‌ట్రస్‌కే ఎక్కువ ఛాన్స్

**లండన్,సెప్టెంబరు 2:** బ్రిటన్ కొత్తప్రధానమంత్రిగా ఇప్పటివరకూ పనిచేసిన విదేశాంగమంత్రి లిజ్‌ట్రస్‌కు అత్యధిక ఆదరణ లభిస్తోంది. తదుపరి ప్రధానిగా లిజ్‌ట్రస్ విజయం ఖాయం అని అధికార కన్సర్వేటివ్‌పార్టీ సభ్యులు పేర్కొంటున్నారు. వేసవి మొత్తం ప్రచారం జరిగిన ఈ ప్రధాని పదవి ఎన్నిక అత్యంత ఉత్కంఠ భరితంగా కొనసాగుతోంది. విదేశాంగ మంత్రి లిజ్‌ట్రస్‌పై అప్పటి ఆర్థిక మంత్రి రిషి సునక్ గట్టిపోటీతో కొనసాగారు. ప్రధాన మంత్రిగా కొనసాగుతున్న బోరిస్ జాన్సన్ తన రాజీనామాను ఎలిజబెత్‌రాణికి అందచేసినప్పటి నుంచి ఈ ఇద్దరిమధ్యనే ఎక్కువ పోటీ కొనసాగింది. రెండులక్షలమంది టోరీ సభ్యులు వేసిన ఓటింగ్‌లో అత్యధికంగా లిజ్‌ట్రస్‌కే చెందాయి. పోస్టల్, ఆన్‌లైన్ ఓటింగ్‌విధానం మాజీ విదేశాంగమంత్రికి ఎంతో లాభించింది. స్కాటిష్ హైలాండ్స్‌లోని ఎలిజబెత్‌రాణిని కలుసుకున్న తర్వాత కూడా వారి ఎన్నికపై పోటీ కొంతమేర కొనసాగుతుందని అంచనా. దేశంలో పౌరులజీవన వ్యయం భారీగాపెరిగింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడి అనంతరం ఈ వ్యయభారం మరింతపెరిగింది. పోటీలో ఉన్న లిజ్‌ట్రస్ పన్నుల్లో కోత పెడతామని చెపుతున్నా నిరుపేదలకు ఎంతమాత్రం లాభించదని చెపుతున్నారు. దేశంలో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న ఇంధన ధరల భారంపై దృష్టిపెడతామని లిజ్‌ట్రస్ హామీ ఇస్తున్నారు. టోరీ ఎంపిలు బ్రెగ్జిట్ హీరో జాన్సన్ కుంభకోణంలో ఇరుక్కున్న తర్వాత ఆర్థిక మంత్రి సునక్‌కే ఎక్కువ ప్రాధాన్యంఇచ్చారు. 2025 జనవరిలో సాధారణ ఎన్నికలు జరిగేంతవరకూ బ్రిటన్‌పార్లమెంటును సునక్ నడిపించగలరన్న విశ్వాసం వ్యక్తంచేసారు. సంక్షోభం సమయంలో అధికారపార్టీ ఇపుడుప్రధానిపదవిపై కొట్టుకుంటున్నారని విపక్షం లేబర్‌పార్టీ ఆరోపణలు గుప్పిస్తోంది. అభిప్రాయ సేకరణలో టోరీపార్టీకంటే లేబర్‌పార్టీకి రెండంకెల జోరు కనిపించింది.




# అన్నాడిఎంకె పన్నీర్ సెల్వంకు భారీ షాక్

**ముంబై, సెప్టెంబరు 2:** మద్రాస్ హైకోర్టులో అన్నా డిఎంకే తాత్కాలిక జనరల్ సెక్రటరీ పళనిస్వామికి ఊరట లభించింది. మరోవైపు ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, అన్నా డిఎంకే నేత పన్నీర్‌సెల్వంకు మద్రాసు హైకోర్టు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అన్నా డిఎంకే తాత్కాలిక జనరల్ సెక్రటరీగా పళనిస్వామి కొనసాగవచ్చని ఇద్దరు సభ్యుల ధర్మాసనం తీర్పునిచ్చింది. సింగిల్‌బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను మద్రాస్ హైకోర్టు కొట్టేసింది. కోర్టు తీర్పు అనుకూలంగా రావడంతో పళనిస్వామి వర్గీయులు సంబురాలు చేసుకుంటున్నారు. అన్నా డిఎంకె తాత్కాలిక జనరల్ సెక్రటరీగా పళనిస్వామి ఎన్నికను సవాల్ చేస్తూ పన్నీర్ సెల్వం గతంలో హైకోర్టును ఆశ్రయించారు. సింగిల్‌బెంచ్ తీర్పు పన్నీర్‌సెల్వంకు అనుకూలంగా వచ్చింది. దీనిని సవాల్ చేస్తూ పళనిస్వామి ద్విసభ్య ధర్మాసనాన్ని ఆశ్రయించారు. జస్టిస్ ఎం దురైస్వామి, సుందర్ మోహన్‌లతో కూడిన డివిజన్ బెంచ్, పళనిస్వామి అప్పీల్‌ను అనుమతిస్తూ, ఆగస్టు 17న జస్టిస్ జి జయచంద్రన్‌తో కూడిన సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను పక్కన పెట్టింది. ఈ క్రమంలో జూన్ 23న జరిగిన సమావేశం చట్టవిరుద్ధమని పేర్కొంటూ యధాతథ స్థితిని కొనసాగించాలని ఇరువర్గాలను ఆదేశించింది.



# సర్వైకల్ క్యాన్సర్‌కు దేశీయ టీకా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ఎదుర్కొనే తొలి దేశీయ టీకా త్వరలోనే అందుబాటులోకి రానుంది. సామాన్యులకు అందుబాటులోనే టీకా ధర ఉండనున్నట్లు తయారీ సంస్థ వెల్లడించింది. మార్కెట్‌లో దీని ధర రూ.200 నుంచి 400 మధ్య ఉండవచ్చని సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సిఇఒ అదర్ పూనావాలా వెల్లడించారు. అయితే కేంద్ర ప్రభుత్వంతో చర్చించిన తర్వాత తుది ధర నిర్ణయిస్తామన్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు ప్రస్తుతం రెండు, మూడు విదేశీ టీకాలు భారత్ మార్కెట్లో ఉన్నప్పటికీ తొలి దేశీయ టీకా మాత్రం ఇదే. ఈ యేడాది చివరిలోగా అందుబాటులోకి రానుంది. సర్వైకల్ క్యాన్సర్‌ను ఎదుర్కొనే క్యూహెచ్‌పివి టీకాను డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ భాగస్వామ్యంతో సీరం ఇన్‌స్టిట్యూట్‌దేశీయంగా అభివృద్ధి చేసింది. ఇప్పటికే ఈ టీకా ప్రయోగాలు పూర్తికాగా భారత ఔషధ నియంత్రణ సంస్థ కూడా ఈ టీకా మార్కెట్‌కు జులైలోనే ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించిన శాస్త్రీయ ప్రక్రియను పూర్తిచేసుకుని త్వరలో మార్కెట్‌లోకి వచ్చేందుకు సిద్ధమైంది. తాజాగా ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో కేంద్ర శాస్త్ర, సాంకేతికశాఖ మంత్రి జితేంద్రసింగ్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా సీరం చీఫ్‌అదర్ పూనావాలా మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్‌కు ప్రస్తుతం వినియోగిస్తున్న టీకాలతో పోలిస్తే దీని ధర చాలా తక్కువ అన్నారు. సుమారు రూ.200 నుంచి రూ.400 మధ్య ఉంటుందన్న ఆయన ప్రభుత్వంతో చర్చించిన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. యేడాది చివర్లో అందుబాటులోకి వస్తోందని 20 కోట్ల డోసులను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళిక వేస్తున్నట్లు చెప్పారు. తొలుత దేశంలోనే ఈ వ్యాక్సిన్ అందిస్తామని దేశీయ అవసరాలు తీరిన తర్వాతే విదేశాలకు ఎగుమతి చేసే అంశాన్ని పరిశీలిస్తామని వెల్లడించారు. ఇదిలాఉంటే, దేశంలో అత్యధికంగా వెలుగు చూస్తోన్న క్యాన్సర్‌లలో సర్వైకల్ క్యాన్సర్ రెండో స్థానంలో ఉంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ వల్ల వచ్చే ఈ క్యాన్సర్ 15 నుంచి 44 యేళ్ల మహిళల్లో అధికంగా కనిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతిఏటా దాదాపు 6 లక్షల కేసులు నమోదవుతుండగా అందులో 3 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. భారత్‌లో ఈ క్యాన్సర్ ప్రాబల్యం అధికంగా ఉంది. ప్రస్తుతం దీనికి రెండు, మూడు విదేశీ టీకాలు అందుబాటులో ఉండగా వాటి ధర దాదాపు రూ.4 వేల వరకు ఉంది. దేశీయంగా తయారుచేసిన టీకాను కేవలం రూ.200 నుంచి రూ.400ల్లోపే ఉండడం ఊరట కలిగించే విషయం.



# నాలుగురోజుల పోలీసు కస్టడీకి మురుగా మఠాధిపతి
## స్వామీజిపై లైంగిక వేధింపుల ఆరోపణలు

**బెంగళూరు, సెప్టెంబరు 2:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్ణాటక స్వామి శివమూర్తి మురుఘా శరణారును పోలీసులు శుక్రవారం కోర్టులో హాజరుపరచగా స్వామికి నాలుగురోజులపాటు పోలీస్ కస్టడీకి ఆదేశించారు. లింగాయత్ మఠాల్లో అత్యంత ప్రముఖమైన ఈ మఠాధిపతి తమపై లైంగిక దాడి జరిపాడని ఇద్దరు మైనర్ బాలికలు ఆరోపించారు. ఆరురోజులక్రితమే ఇందుకు సంబంధించిన కేసును నమోదుచేసారు. స్థానిక కోర్టులో హాజరుపరచగా సామీజీని తమ కస్టడీకి అప్పగించాలని పోలీసులు అభ్యర్థించడంతో నాలుగురోజుల కస్టడీకి ఆదేశించారు. వీల్‌చెయిర్‌లో ఆయన్ను కోర్టుకు తీసుకువెళ్లారు. బెంగళూరుకు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిత్రదుర్గ ఆసుపత్రిలోని ఐసియునుంచి ఆయన్ను వీల్‌ఛైర్‌లో తీసుకెళ్లినట్లు తేలింది. స్వామీజిని జైలునుంచి ఆసుపత్రికి తరలించిన సమాచారం తమకు చెప్పకపోవడంపై కోర్టు పోలీసులను మందలించింది. కస్టడీలోకూడా స్వామీజీకి వైద్య వసతులు ఏర్పాటుచేయాలని ఆదేశించింది. ఆయన ఆరోగ్యస్థితి విషమిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలనికూడా కోర్టు ఆదేశించింది. మరో నిందితుడు రష్మిని కూడా అరెస్టుచేసిన పోలీసులు మరో ముగ్గురుకోసం పోలీసులు గాలింపు జరుపుతున్నారు. మురుగమఠాన్ని శివమూర్తి మురుఘశరణారు పర్యవేక్షణలో ఉంచారు. లింగాయత్ మఠాల్లో అత్యంత ప్రముఖమైన మఠ:గా గుర్తింపుపొందింది. స్వామీజీపై పోక్సో చట్టం కింద, ఎస్‌సిఎస్టీ అత్యాచారనిరోధక చట్టం కింద కేసులునమోదుచేసారు. ముందురోజు రాత్రి 10.15 గంటలకు స్వామీజీ అరెస్టుసందర్భంగా పెద్ద ఎత్తున పురజనులు ఆందోళనకు దిగారు. చిత్రదుర్గ, మైసూరు జిల్లాల్లో భారీ నిరసనలు వెల్లువెత్తాయి. స్వామీజిని అరెస్టుచేసేందుకు మఠం ప్రధాన ద్వారం వద్ద బారికేడ్లు ఏర్పాటుచేసి స్వామిని వెనుకవైపు గుమ్మంనుంచి అరెస్టుచేసి పోలీసులు తరలించారు. న్యాయవాదుల బృందం కర్ణాటక హైకోర్టు రిజిస్ట్రారుకు లేఖరాస్తూ పక్షపాత ధోరణితో విచారణ చేయకూడదన్నారు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 6,168 మృతులు 21 మంది

**దేశంలో మొత్తం కరోనా బాధితులు4,44,39,930**

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు2: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6,168కసులు నమోదయ్యాయి. 21మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,39,930కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38, 55,365 మంది కోలుకున్నారు.

## జాతీయ భాషగా సంస్కృతం - పిల్ తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** జాతీయ భాషగా సంస్కృతాన్ని ప్రకటించాలంటూ దాఖలైన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని ధర్మాసనం ఇది పార్లమెంటు పరిధిలోని అంశమని, రాజ్యాంగం, విధానపరమైన మార్పులు దీనికి అవసరమని తేల్చిచెప్పింది. ఇందులో సుప్రీంకోర్టు ఏమీ చేయలేదని తెలిపింది. ప్రస్తుతం భారత్‌లో జాతీయ భాషగా హిందీ ఉంది. అయితే మిగతా భాషల్ని కూడా జాతీయ భాషలుగా ప్రకటించాలనే డిమాండ్లు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఇదే క్రమంలో సంస్కృతాన్ని జాతీయ భాషగా గుర్తించాలనే డిమాండ్లు కూడా వినిపిస్తుంటాయి. ఇదే క్రమంలో సంస్కృతాన్ని జాతీయ భాషగా గుర్తించాలనే డిమాండ్లు కూడా వినిపిస్తుంటాయి. ఇదే డిమాండ్‌తో సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. అయితే దీన్ని విచారించిన సుప్రీంకోర్టు ప్రచారం కోసం దాఖలయ్యే ఇలాంటి పిటిషన్‌పై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. మీరు సంస్కృతంలో మీ ప్రార్థనను రూపొందించారని, ప్రచారం కోసం మేం ఎందుకు నోటీసు జారీచేయాలి లేదా ప్రకటించాలని సుప్రీంకోర్టు పిటిషనర్‌ను ప్రశ్నించింది.

# ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం - ముగ్గురిపై కేసు నమోదు



**తిరుమల,సెప్టెంబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూవితరణశాలలో లడ్డూకౌంటర్లలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసంచేస్తున్న ముగ్గురిపై టిటిడి పోలీసు కేసు నమోదు చేయించింది. తిరుమలలో లడ్డూకౌంటర్లను కెవిఎం ఇన్ఫోకామ్ సంస్థకు చెందిన ముగ్గురు సిబ్బందిపై టిటిడి విజిలెన్స్‌కు అందిన ఫిర్యాదుతో తిరుమల 2టౌన్‌లో శుక్రవారం2టౌన్ పోలీసులు నిందితులపై 151/2022 ,420రెడ్‌విత్ 34ఐపిసి క్రింద కేసు నమోదైంది. అనంతపురం జిల్లా కొత్తపేటకు చెందిన జె.బబ్లూ యువకుడితో బాటు మరికొందరిని కెవిఎం ఇన్ఫోకామ్ సంస్థ ఉద్యోగులు శాశ్వత ఉద్యోగాలిస్తామని ఒక్కొక్కరినుంచి లక్షరూపాయలు వసూలుచేశారు. సంస్థ ఉద్యోగులు లడ్డూకౌంటర్ బాయ్ మేకల సురేష్, కోఆర్డినేటర్ చందు, మేనేజర్ గణేష్‌లు కొందరు యువకులకు కౌంటర్లలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు కూడా ఇచ్చారు. అయితే అవి శాశ్వత టిటిడి ఉద్యోగాలు కాకపోవడంతో బాధితులు విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయడంతో బాగోతం వెలుగుచూసింది. దీనిపై ముగ్గురు సిబ్బందిని ఏవిఎస్ఓ పద్మనాభమ్ ఆధ్వర్యంలో తిరుమల 2టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

# నాడు తండ్రి, నేడు తనయుని జనరంజక పాలన ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం: ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** నాడు తండ్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి నిరుపేదలు,ఉద్యోగుల పాలిట దేవుడుగా పరిపాలించగా నేడు ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి కోరకనే వరాలిచ్చే దేవుడుగా జనం హృదయాల్లో శాశ్వత స్థానం సాధించారని ఈ ప్రేమానురాగాల ప్రజల గుండెల్లోంచి మరో పాతికేళ్ల చిరస్థాయిగా ఉంటాయని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తిలోని పలు చోట్ల డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అర్బన్ పోలీసు స్టేషన్ సర్కిల్ వద్ద డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వర్థంతి కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముఖ్యఅతిదిగా విచ్చేసారు.ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అలాగే ఇట్టే ఆకట్టుకునే రీతిలో పూల ముస్తాబులు చేసారు. శాసనసభ్యుడు పూల మాలల వేసి నివాళులర్పించారు.శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరూ పూజించే దేవుడు మన స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నిరుపేదల ముఖాల్లో చిరునవ్వు చూడటం కోసం చివరి శ్వాస వరకు పని చేసిన మహానేత ఆయన అన్నారు.అయన వారసుడు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో తండ్రికి మించిన తనయుడు అని పించుకున్నారని ఆయన వారసత్వాన్ని పునికి పుచ్చుకొని పని చేస్తున్నారని వివరించారు.శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలన నిరుపమానం అన్నారు. జన హృదయ నేత బిడ్డగా డాక్టర్ వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆయన ఆశయాలకు ఊపిరి పోస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల సంక్షేమ ప్రదాతగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి అని కొనియాడారు.అలాగే పలు చోట్ల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. ప్రతి కార్యక్రమాల్లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముఖ్యఅతిదిగా పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమాల్లో పాలకమండలి సభ్యులు సాధన మునస్వామి, జయశ్యాం రాయల్, ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు,పవన్, పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, మాజీ స్కిట్ చైర్మెన్ గురుదశరధన్, ఎపి సీడ్స్ చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి, చంద్రరాజు,వడ్ల తాంగళ్ బాలాజి ప్రసాద్‌రెడ్డి, సిరాజ్ బాషా, గోరా,తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జనంలో అనంత జిల్లా ఎస్‌పి పక్కీరప్ప డ్యాన్స్

**అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం బోడాయిపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన వినాయక నిమజ్జనంలో జిల్లా ఎస్పి డాక్టర్ పక్కీరప్ప గ్రామస్తులు, డిఎస్పి, సిఐతో కలిసి ఆనందంగా నృత్యం చేయడం విశేషం. ఇది చర్చనీయాంశంగా మారింది. సామాజిక మాధ్యమాల్లో ఎస్‌పి నృత్యం చేసిన వీడియో వైరల్ అయింది. వినాయక నిమజ్జనం అంటేనే పిల్లలు, పెద్దలు చిందులు వేస్తూ సంబరాలు చేసుకునే పండుగ. అలాంటి పండుగలో జిల్లా పోలీసు అధికారులు గ్రామస్తులతో కలిసి డప్పు వాయిద్యాలకు అనుగుణంగా చిందులు వేయడం బోడాయిపల్లి గ్రామస్తుల ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. జిల్లా ఎస్పి పక్కీరప్ప తాడిపత్రి నియోజకవర్గంలో జరుగుతున్న పలు గణేష్ నిమజ్జనాలను శుక్రవారం పరిశీలించారు.

# రైల్వే పర్సనల్ విభాగంలో భారీగా బదలీలు గుంతకల్లు సీనియర్ డిపిఒగా జయశంకర్ చౌహాన్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో కార్మిక, సిబ్బంది (పర్సనల్) విభాగంలో పనిచేస్తున్న పలువురు అధికారులకు పదోన్నతులు కల్పించడంతోపాటు, ఖాళీల ప్రతిపాదికన ఆయా డివిజన్లలో వారితో భర్తీ చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం నాందేడ్ డివిజన్‌లో డిపిఒ కోఆర్డినేషన్‌గా పనిచేస్తున్న ఎస్.జయశంకర్ చౌహాన్‌ను, జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి గుంతకలుల రైల్వే డివిజన్ సీనియర్ డిపిఒగా నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న అనురాగ్ వాధ్య డిప్యూటేషన్‌పై క్రిస్ విభాగం హెచ్ఆర్ అధికారిగా నియమితులైన విషయం విధితమే. గుంటూరు డిపిఒ కోఆర్డినేషన్ పనిచేస్తున్న ఎ.సీతాశ్రీనివాస్‌కు సైతం జెఎ పదోన్నతి కల్పించి అక్కడే కొనసాగిస్తున్నట్లు అధికారులు తమ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. హైదరాబాద్ డివిజన్ డిపిఒగా పనిచేస్తున్న రవికుమార్‌ను, నాందేడ్ డివిజన్ డిపిఒ కోఆర్డినేషన్‌గా, పిసిపిఒ కార్యదర్శిగా పనిచేస్తున్న ఎజెవి ప్రకాష్‌కుమార్‌ను, హైదరాబాద్ డిపిఒ కోఆర్డినేషన్‌గా, సికింద్రాబాద్ డివిజన్‌లో డిపిఒగా పనిచేస్తున్న లక్ష్మణ రావును పిసిపిఒ కార్యదర్శిగా నియమించారు. పిసిపిఒ కార్యాలయంలో, ఎస్‌పిఒ క్యాడర్‌గా పనిచేస్తున్న కె.రసనదేవిని సికింద్రాబాద్ డివిజన్ డిపిఒ-1గా సర్దుబాటు చేశారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌లో డిపిఒగా పనిచేస్తున్న సయ్యద్ నూర్ ఉల్ హక్‌ను పిసిపిఒ కార్యాలయంలో ఎస్‌పిఒ క్యాడర్ అధికారిగా బదిలీ చేశారు. విజయవాడ డివిజన్‌లో ఎపిఒ/టిగా పనిచేస్తున్న షేక్ షమేబాజ్ హునూర్‌ను సీనియర్ స్కేల్ పదోన్నతి కల్పించి విజయవాడలోనే డిపిఒగాను, గుంతకల్లు ఎపిఒ/ ఇంజినీరింగ్‌గా పనిచేస్తున్న సెల్వకుమార్‌ను, సీనియర్ స్కేల్ పదోన్నతి కల్పించి, సయ్యద్ నూర్ ఉల్ హక్ స్థానంలో గుంతకల్లు డిపిఒగా సర్దుబాటు చేశారు. సికింద్రాబాద్ డివిజన్‌లో ఎపిఒ-1గా పనిచేస్తున్న కట్టా ఆనంద్‌ను సైతం సీనియర్ స్కేల్ పదోన్నతి కల్పించి డిపిఒ-2గా నియమించారు.

# రైతులకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న వ్యవసాయ మిషన్ ఏలూరులో రైతులతో ముఖాముఖి జరిపిన నాగిరెడ్డి

**ప్రభాతవార్త-ఏలూరు** ంతులకు ప్రభుత్వానికి వారధిగా రాష్ట్ర వ్యవసాయ మిషన్ పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవిఎస్.నాగిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏలూరు జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావుతో కలిసి వ్యవసాయం అనుబంధ రంగాల భాగస్వామ్య పక్షాలతో నాగిరెడ్డి ముఖాముఃః కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వ్యవసాయ స్థితిగతులు, ప్రకృతి సేద్యం, ఇతర అంశాలపై నేరుగా రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ సంస్థల ద్వార గత 3 ఏళ్ళలో రూ.83 వేల కోట్లు అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి సిఎం జగన్ అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో వినూత్న కార్యక్రమాలను తీసుకువచ్చారన్నారు. ఈ నేపధ్యంలో గత మూడేళ్ళలో రాష్ట్రంలో కరువు మండలాలు నమోదు కాలేదన్నారు. లాభదాయకమైన పంటల సాగుపై రైతాంగం మొగ్గు చూపాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతంలో బోర్ల క్రింద మొక్కజొన్న, జొన్న పంటల సాగు లాభసాటన్నారు. చేపల మేతకు ఆక్వా రంగంలో కూడా మొక్కజొన్నకు డిమాండ్ పెరిగిందన్నారు. ప్రభుత్వం వ్యవసాయ రంగంపై తీసుకున్న వ్యవసాయ ఖర్చులను తగ్గించి రైతుల ఆదాయం పెంచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రస్తుతం వ్యవసాయానికి అనుకూలంగా వర్షాలు కురుస్తున్నందున అధిక ఉత్పత్తి సాధించేలా ప్రభుత్వం ఇస్తున్న సూచనలు, సలహాలు పాటించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పాడి-పంట రెండింటిపై ప్రత్యేక దృష్టితో రైతులకు మేలు జరిగేలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించిన రైతులు, శాస్త్రవేత్తలు సమన్వయంతో కలిసి పనిచేస్తే వ్యవసాయ రంగంలో అనూహ్యమైన ఫలితాలు సాధించవచ్చని నాగిరెడ్డి చెప్పారు. రైతులకు ఇన్సూరెన్స్ పంటల బీమా పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. సిఎం జగన్ పాదయాత్రలో రైతాంగానికి ఇచ్చిన హామీల అమలుపై పూర్తి దృష్టి పెట్టారని, ఆ దిశగా అమలు



చేసిన కార్యక్రమాల అమలుతీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకే ఈ ముఖాముఃః కార్యక్రమమని వివరించారు. డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి గత ప్రభుత్వం పెట్టిన 1000 కోట్లు బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఈ ఏడాది నుండి పెద్ద ఎత్తున డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం ఊతం ఇచ్చే చర్యలు చేపట్టిందని ఇందులో భాగంగా టార్పాలిన్‌లు, స్ప్రేయర్లు, రైతులకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. ఇప్పటి వరకు 11 జిల్లాల్లో పర్యటించి రైతుల అభిప్రాయాలు, వినూత్న పంట సాగు విధానాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. రైతాంగానికి, వ్యవసాయానికి సంబంధించిన ఎన్నో విధానాలు కేంద్ర ప్రభుత్వంతో ముడిపడి వున్నాయన్నారు. స్థానికంగా సాగుకు వున్న అవకాశాలు, అవసరాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని నాగిరెడ్డి చెప్పారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో పథకాలు రైతులకు బాసటగా నిలిచాయన్నారు. జిల్లాలో ప్రతీ మూడవ వారం తప్పనిసరిగా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించి రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సలహా మండలి సభ్యులు ఎలిశెట్టి బాబ్జి మాట్లాడుతూ వైస్ఆర్ యంత్రసేవా పథకం వరికోత యంత్రాలు సబ్సిడీపై ఇవ్వడమే కాకుండా సుమారు 23 వేల కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా ఏ సీజన్‌లో అయితే పంట నష్టం జరిగిందో అదే సీజన్‌లో అందించడం హర్షణీయమన్నారు. వైఎస్ఆర్ జలకళ క్రింద బోర్లకు విద్యుతీకరణ పనులు చురుగ్గా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శాస్త్రవేత్త, ఏపి ఎస్ఎయం శాశ్వత ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎం.చంద్రశేఖరరెడ్డి, జిల్ల వ్యవసాయ శాఖాధికారి వై.రామకృష్ణ, ట్రాన్స్‌కో ఎస్ఇ బి.శ్యాంబాబు, పౌర సరఫరా సంస్థ జిల్లా మేనేజర్ మంజు భార్గవి, నీటి పారుదల శాఖ ఎస్ఇ కె.శ్రీనివాసరావు, పశు సంవర్ధక శాఖ జెడి నెహ్రుబాబు, ఉద్యానవన శాఖ డిడి పాండురంగ, ఎపియంఐపి పిడి రవికుమార్, ఎల్‌డిఎం వెంకటేశ్వరరావు, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ళ సతీష్ చౌదరి, మత్స్య, మార్కెటింగ్, వ్యవసాయ తదితర శాఖల అధికారఉలు, పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దెందులూరు, ఏలూరు, ద్వారకాతిరుమల మండలాలకు చెందిన పలువురు రైతులు తమ అభిప్రాయాలను మిషన్ ముందు వ్యక్త పరిచారు.

# చంద్రబాబును దేశ బహిష్కరణ చేయాలి

## మంత్రి గుడివాడ అమర్నాధ్

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారం కోసం ఎటువంటి అఘాయిత్యాలకైనా పాల్పడే విపక్షనేత చంద్రబాబు నాయుడిని దేశ బహిష్కరణ చేయాలని ఏపీ ఐటి.పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాధ్ వ్యాఖ్యా నించారు. సెప్టెంబరు1 తాను తొలిసారి ముఖ్యమంత్రి అయిన రోజని చంద్ర బాబు జనం ఎదుట డప్పాలు కొట్టుకుంటున్నారని ఆరోపించారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబరు1 ఏపీ చరిత్రలో చీకటి రోజన్నారు.ప్రజాబలంతో గెలిచిన ఎన్టీ రామారావును వెన్నుపోటు పొడిచి చంద్రబాబు సీఎం పదవి పొందిన దుర్దినమన్నారు.ఇప్పటికి అధికారం కోసం ఆయన అనేక కుట్ర రాజకీయాలు, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. రామారావును మోసం చేసిన తరహాలోనే ఆయన కుటుంబసభ్యులను ఉన్నత పదవుల్లోకి రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఉమ్మడి రాజధాని విడిచి పారిపోయిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.



# శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్నికల హంగామా! ముందస్తు ఎన్నికల ఊహాగానాలతో ఎవరికి వారే రంగం సిద్ధం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అప్పుడే ఎన్నికల వేడి చోటు చేసుకుంది.రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తాయనే ఊహాగానాలతో ఎవరికి వారు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.ఇటు అధికార పక్షం ఎప్పుడూ జనంలోనే ఉంటూ జనంతో మమేకమై కార్యక్రమాలు నిర్వహిస్తుండగా ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం నాయకుడు రంగంలో దిగి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇక బిజెపి పార్టీ నియోజకవర్గంలో ఏం జరుగుతుందో మౌనంగా వీక్షిస్తున్నారు.ఇక వామ పక్షాలు అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటే అందుకు అనుగుణంగా వ్యవహారించాలని వారు ఓ వైపు ఉద్యోగుల సమస్యలపై జరుగుతున్న ఆందోళనలకు మద్దతుగా నిలుస్తున్నారు. ఇక ప్రజా సమస్యలపై గళం విప్పుతున్నారు.రాజకీయంలో కొత్తగా రాచగున్నేరి మాజీ సర్పంచ్ విస్తృతంగా గ్రామాల్లో పర్యటిస్తున్నారు.ఈ సారి ఆయన ఇండిపెండెంటుగా అయినా పోటీ చేయాలనే ప్రణాళికలు రచించుకొని ముందుకు వెళుతున్నారు. ఇక గత ఎన్నికల్లో జనసేన తరపున పోటీ చేసిన అభ్యర్థి తన స్టైల్‌లో పార్టీ అధిష్టానం పిలుపు మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తూ జనంలో కనబడుతున్నారు.

విందు, శవరాజకీయాలు:

ఇటు విందు రాజకీయాలు, అటు శవ రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. గతంలో నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అధికార పార్టీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఇటు విందు రాజకీయం, అటు శవరాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. మైనారిటి ముస్లిం ఇళ్ళలో జరిగే పేద వారి పెళ్ళికి మేనమామ సాంగ్యం అంటూ కొత్త అంశాన్ని ప్రవేశ ఎపెట్టారు. నిరుపేద పెళ్ళి కుమార్తెకు సారెగా బీరువా,మంచం, ఇతర సామగ్రిని అందిస్తూ మైనారిటి ముస్లిం ఓటర్లను ఆకర్షిస్తున్నారు.ఇక నిరుపేద దళిత,గిరిజనులు ఎవరైనా మృతి చెందితే ఆ కుటుంబానికి శాసనసభ్యుడు, ఆయన తనయ, తనయుని ద్వారా ఖనన,దహన కార్యక్రమాలకు రూ.10వేలు అందించే మరో మహోన్నత సహాయాన్ని ప్రవేశ పెట్టారు.ఇలా అధికార పార్టీ కార్యక్రమాల్ని నిర్వహిస్తుండగా మరో వైపు ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం గత నెల రోజులుగా ప్రతివివాహానికి హాజరౌతున్నారు. ప్రజల్ని ఆకట్టుకొనుటకు పావులు కదుపుతున్నారు.అలాగే పట్టణంలోనూ,గ్రామాల్లో ఎవరైన మృతి చెందితే హాజరై తమ సంతాపాల్ని తెలుపుతున్నారు. ఆర్థిక సహాయం అందించటంలో కూడా చొరవ చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఇండిపెండెంటుగా పోటీ చేయటానికి అయినా సిద్ద పడుతున్న ఓ నాయకుడు విందు,శవ రాజకీయాల్లో తానేమి తక్కువ అని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇక రాజకీయం అంటే ముందడుగు వేయాలనే లక్ష్యంతో జనసేన నాయకులు పోటీ పడుతున్నారు.ఇలా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాజకీయ సందడి చోటు చేసుకుంది.

# రాష్ట్ర వ్యాప్తంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు -శ్రమదానంతో రహదారులకు మరమ్మతులు -ఆసుపత్రులు, అనాధాశ్రమాల్లో అన్నదానాలు -నా సేన కోసం.. నావంతు' నిర్వహణ

**అమరావతి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీశ్రేణులు, పవన్ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉదయం నుంచి సినీ, రాజకీయ రంగ ప్రముఖులతోపాటు వివిధ రంగాలకు చెందిన పలువురు పవన్‌కళ్యాణ్‌కు పుట్టినరోజు శుభకాంక్షలు తెలిపారు.. అధినేత పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు, పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు,వేడుకలు జరిపారు. ప్రధానంగా మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కేక్ కట్‌చేసి' నా సేన కోసం..నావంతు' కార్యక్రమాన్ని నిర్వహించారు.. పార్టీ చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు అమ్మిశెట్టి వాసు, బేతపూడి విజయ్ శేఖర్,పార్టీ నాయకులు మండలి రాజేస్‌తోపాటు మంగళగిరి నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు..

అనంతపురంలో అంబరాన్ని తాకిన సంబరాలు

అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు టిసి వరుణ్ ఆధ్వర్యంలో పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. తపోవనం సర్కిల్‌లో' నా సేన కోసం..నా వంతు' చేపట్టారు. 50 డివిజన్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వరుణ్ తెలిపారు. అనంతరం పార్టీ మహిళా విభాగం రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత మొదటి విడతగా రూ,1,00,116 చెక్కును వరుణ్‌కు అందించారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మడకశిర నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ జరిపారు.. రాజంపేట, రైల్వేకోడూరులో రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేశారు. కడప జిల్లాలో పార్టీశ్రేణులు సేవాకార్యక్రమాలు చేపట్టారు.. రాజంపేట పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులు రక్తదానం చేశారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు పెద్దఎత్తున నిర్వహించారు.పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లాలో అవయవదానానికి అంగీకార పత్రాలు

తిరుపతి ఎంఆర్ పల్లి సీతమ్మనగరలో అన్నదాన శిబిరం చేపట్టారు. పార్టీ ఉమ్మడి చిత్తూరుజిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పాల్గొన్నారు. నిరుపేదలకు ఉదయం నుంచి అన్నదానం నిర్వహించారు.. తిరుపతి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి కిరణ్ రాయల్, నగర అధ్యక్షుడు రాజరెడ్డి ఆధ్వర్యంలో తిరుచానూరు నవజీవన్ ఆశ్రమంలో దివ్యాంగుల మధ్య నిర్వహించిన వేడుకలు జరిపారు. అనంతరం మోహన్ ఫౌండేషన్-జనసేన సంయుక్తంగా అవయవదాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈసందర్భంగా 100 మంది జనసేన నాయకులు, కార్యకర్తలు అవయవదాన అంగీకార పత్రాలపై సంతకాలు చేశారు.

నెల్లూరు జిల్లాలో నిరుపేదలకు అండగా..

నెల్లూరుజిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నెల్లూరు నగర పరిధిలో ఎన్టీఆర్ కూడలిలో జరిగిన పవన్ బర్త్‌డే వేడుకల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి పాల్గొన్నారు.. కావలి నియోజకవర్గంలో పార్టీ ఇన్‌చార్జి అళహరిసుధాకర్ ఆధ్వర్యంలో ఏరియా వైద్యశాలలో నిరుపేదలకు అన్నదానం చేశారు.. అనంతరం కార్యకర్తలు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

ప్రకాశం జిల్లా ఒంగోలులో' నాసేన కోసం-నావంతు'

ఉమ్మడి ప్రకాశం జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేశారు.. నాసేన కోసం..నా వంతు కార్యక్రమం నిర్వహించారు. చీరాల నియోజకవర్గం కొత్తపేటలో జరిగిన కార్యక్రమంలో క్రౌడ్ ఫండింగ్ అవశ్యకతలను తెలియజేశారు..

గుంటూరుజిల్లా వ్యాప్తంగో' జనసేన' జెండా రెపరెపలు

గుంటూరుజిల్లా వ్యాప్తంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు జరిపారు.. పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి బోనబోయిన శ్రీనివాసయాదవ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు సయ్యద్ జిలాని, నయూబ్ కమాల్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు.. ఊరూరా జనసేన జెండాను పార్టీ కార్యకర్తలు రెపరెపలాడించారు. కృష్ణాజిల్లాలో పోలీసుల ఆటంకాలు. ఆగని కార్యక్రమాలు కృష్ణాజిల్లా వ్యాప్తంగా జన్మదిన వేడుకలు హోరెత్తాయి. అన్ని నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన జెండా దిమ్మెలను పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ, విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్, అమ్మిశెట్టి వాసులతో పాటు ఆయా నియోజకవర్గాల పార్టీ ఇన్‌చార్జిలు ఆవిష్కరించారు.. గుడివాడ, పామర్రు, నియోజకవర్గాల్లో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. పెడన నియోజకవర్గంలో ఎడ్లపల్లి రామ్ సుధీర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారిని పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రమదానం చేసి మరమ్మతులు చేపట్టారు. జిల్లాలో రెండు రోజులుగా పార్టీ కారక్రమాలకు పోలీసులు ఆటంకాలు కల్గించారని పార్టీశ్రేణులు ఆరోపించారు.. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో జెండా దిమ్మెల ఆవిష్కరణకు అనుమతి లేదంటూ పార్టీ నగర అధ్యక్షుడు పోతిన మహేష్‌తో పాటు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.. పెడనలో ప్రవైవేటు ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారని నేతలు వాపోయారు. చివరకు ఈ కార్యక్రమాన్ని మరోచోటకు మార్చుకోవాల్సి వచ్చిందన్నారు.

పశ్చిమలో పండుగలా..

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో జరిగినకార్యక్రమాల్లో భాగంగా ఏలూరులో రెడ్డి అప్పలనాయుడు, ఉండి నియోజకవర్గం కాళ్ల మండలంలో తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం హోప్ ట్రస్ట్‌కు 60మది జనసైనికులు రక్తదానం చేశారు. ఆచంటలో జరిగిన వేడుకల్లో పార్టీ పిఎసి సభ్యుడు చేగొండి సూర్యప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఆచంట ప్రభుత్వ పాఠశాలకు స్టేషనరీ, విద్యార్థులకు పుస్తకాలు అందించారు.

' తూర్పు'లో కోలాహలంగా...

తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి రూరల్ నియోజకవర్గం పరిధిలో గ్రామగ్రామాన వేడుకలు జరిపారు.పార్టీ జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ పాల్గొన్నారు. రాజమండ్రి శాటిలైట్ సిటి డి-బ్లాక్ , వేమగిరి, తదితర ప్రాంతాల్లో జెండా దిమ్మెలను ఆవిష్కరించారు. కడియపు సావరంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ఆధ్వర్యంలో శ్రమదానం చశారు.. రాజమండ్రి రూరల్, పొట్టిలంక ప్రంతాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు.. రాజానగరం నియోజకవర్గంలోని బత్తు బలరామకృష్ణ ఆధ్వర్యంలో పుణ్యక్షేత్ర గ్రామంలో అన్నసమారాధన నిర్వహించారు. అమలాపురం పార్టీ ఇన్‌చార్జి శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో పార్టీకి విరాళాలు అందించారు. అమలాపురం పట్టణంలో అనాథలు, దివ్యాంగులు, వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.



# పోలీసు ఆధ్వర్యంలో డాటా ఆధునీకరణ కేంద్రం

## గంజాయి రైతులను సాధారణ రైతులుగా మార్చాం

## రోడ్డుప్రమాదాల నివారణకు చర్యలు :డిజిపి రాజేంద్రనాధరెడ్డి

**తిరుపతిక్రైం,సెప్టెంబర్ 2ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో సైబర్‌నేరాలపై కానిస్టేబుల్ నుంచి ఎస్ఐ అధికారి వరకు శిక్షణ ఇస్తున్నామని, వీటిపై అవగాహన కల్పించి కట్టడిచేసే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర డిజిపి రాజేంద్రనాధరెడ్డి తెలిపారు. త్వరలో డాటా ఆధురనీకరణ కేంద్రాన్ని ఏర్పాటుచేస్తామన్నారు. తిరుమల శ్రీవారిని దర్శనం చేసుకుని శుక్రవారం మధ్యాహ్నం తిరుపతిలోని ఓ హోటల్‌లో తిరుపతి,చిత్తూరుజిల్లా పోలీసు అధికారులతో నేరాలనియంత్రణ, రోడ్డుప్రమాదాల అరికట్టడం వంటివాటిపై డిజిపి సమీక్షించారు. రాష్ట్రంలో వైజాగ్ ఏజెన్సీలో గంజాయిపంటలను ధ్వంసం చేసి అక్కడి రైతులను సాధారణ రైతులుగా మార్చే ప్రక్రియ చేపట్టామన్నారు. 90శాతం సబ్సిడీతో విత్తనాలు పంపిణీచేయడం జరిగిందన్నారు. ఇప్పటికే 250 ఎకరాల్లో మామూలు పంటలు సాగుచేస్తున్నారన్నారు. ప్రతినెలా నేరాలు నమోదు, పరిష్కారంపై జిల్లాలతో సమీక్షిస్తున్నామని డిజి తెలిపారు. రాష్ట్రంలో గత రెండునెలల్లో నేరాల శాతం తగ్గిందన్నారు. రోడ్డుప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఏఏ సమయంలో జరుగుతున్నాయని పరిశీలించిక అక్కడ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలీసులు తమ విధుల్లో అత్యుత్సాహం ప్రదర్శించుకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామాన్నరు. చిత్తూరుజిల్లా కుప్పంలో ఘటన శాంతిభద్రతలకు విఘాతం కలిగించేదికాదని, ఆ ఘటనలో అందరూ స్థానికులేనన్నారు. చంద్రబాబుకు భద్రత అంశం తమ పరిధిలో లేదన్నారు. ఎంపి గోరంట్ల మాధవ్ వీడియోపై ఎవరూ ఫిర్యాదు చేయాలేదన్నారు. ఆ వీడియో సిఐడి విచారణ జరుగుతోందన్నారు. ఈ సమీక్షలో అనంతపురం రేంజి డిఐజి రవిప్రకాష్, తిరుపతి ఎస్పి పరమేశ్వరరెడ్డి, చిత్తూరు ఎస్పి రిశాంత్‌రెడ్డి, అదనపు ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు పాల్గోన్నారు.

# ప్రతిమంగళవారం స్థానికులకు వెంకన్న దర్శనం కల్పించాలి

## టిటిడి ఉద్యోగులందరికీ ఇళ్లస్థలాలివ్వండి -మాజీ ఎంపి డాక్టర్ చింతామోహన్

**తిరుమల,సెప్టెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** గత కాంగ్రెస్‌ప్రభుత్వంలో ,టిటిడి పాలకమండలి తిరుపతి స్థానికులకు ప్రతిమంగళవారం ఉచిత దర్శనం కల్పించిందని, ఆ విధానాన్ని మళ్ళీ పునరుద్దరించాలని మాజీఎంపి డాక్టర్ చింతమోహన్ కోరారు. అలాగే టిటిడిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రతి ఒక్కరికీ ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు స్థలం మంజూరుచేసిందని తెలిసినా అందరికీ ఇంటిస్థలం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం ఉదయం వెంకన్న దర్శనార్థం తిరుమలకు వచ్చిన మాజీఎంపి డాక్టర్ చింతామోహన్ స్వామివారి దర్శనానంతరం మీడియాతో మాట్లాడారు.





## శ్రీ సంపత్ వినాయగర్ స్వామి మయూర గణపతిగా దర్శనం

అల్లిపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త

ఆశీలుమెట్ట వినాయగర్ దేవాలయంలో వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం శ్రీ స్వామివారికి మయూర గణపతిగా అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీస్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. అన్ని రకాల విఘ్నాలు తొలగిపోవాలని ఆ గణనాధుని భక్తులు కోరుకున్నారు.

## దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళి



అల్లిపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఇడుపుల పాయలో వైయస్సా ర్‌కి టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ఘన నివాళి అర్పించారు. ఈ నేపధ్యంలో ఆయనతో తనకు వున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. వైఎస్సా ర్ ప్రతిపాధించిన సంక్షేమ ఫలాలు ఇప్పటికీ ప్రజలకు అందుతున్నాయని వివరించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆయన అడుగుజాడలలో నడుస్తున్నారని తెలిపారు.

## నయవంచన చంద్రబాబు నిజస్వరూపం

### రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం



తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు పచ్చమీడియా 'విజనరీ' అన్న ట్యాగును తగిలించి ఎంతగా కవర్ చేయాలని చూసినా ఆయన సహజ లక్షణాలైన నయవంచన కర్కశత్వం, మోసం, దగా, కులపిచ్చి, వెన్నుపోటు వంటివి పదే పదే బయటడుతూనే ఉన్న రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా శుక్రవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. కులాల వారీగా సమాజాన్ని విడగొట్టి సొంత వర్గం మేలుకోసం మాత్రమే చంద్రబాబు పాటుపడ్డాడని అన్నారు. ఏ పార్టీ కూడా బాబును దగ్గరకు రావివ్వడం లేదంటే ఆయన విశ్వసనీయత ఏంటో అర్థం చేసుకోచ్చని అన్నారు. టీడీపీ ఎన్డీఏ లో చేరుతున్నట్టు ప్రచారం చేసిందీ, ముహూర్తాలు పెట్టిందీ పచ్చకుల ఛానెళ్ళు, పేపర్లేనని అయితే ఇదే విషయంపై చంద్రబాబును అడిగితే వాళ్ళనే అడగమని చెప్పడం విడ్డూరంగా ఉందని విజయసాయిరెడ్డి అన్నారు. పొతుత్త కోసం పాకులాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం వ్యక్తిగతంగా నష్టపోయానని ఏడిస్తే జనం ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. రాష్ట్రానికి కేంద్రం గ్రాంట్ ఇస్తే చంద్రబాబు అండ్ గ్యాంగ్ తట్టుకోలేరు. పరిశ్రమలు పెట్టడానికి ఎవరైనా వస్తే వ్యతిరేకంగా లేఖలు రాస్తారు, ధర్నాలు చేయిస్తారని విజయసాయిరెడ్డి చెప్పారు. చంద్రబాబు సీఎంగా ఉండగా కరెంట్ చార్జీలు పెంచారని ప్రశ్నిస్తే కాల్పులు, అంగన్వాడీలను గుర్రాలతో తొక్కించిన సంఘటనలు ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని, బాబు కర్కశత్వానికి ఇంది ఒక తార్కాణమని అన్నారు. రైతు బాంధవుడు, పేదల గుండె చప్పుడు, సంక్షేమ పాలనకు మారుపేరు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని ఆయన తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని విజయసాయిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆ మహానేత వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.

## చంద్రబాబు, యనమలను రాష్ట్రం నుంచి బహిష్కరించాలి



- 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్న బాబు రాష్ట్రానికి చేసిందేంటి? - కుట్ర రాజకీయాలు వల్లే ఆయనకు జనం పక్కన పెట్టారు. - అభివృద్ధిని అడ్డుకోవడంలో బాబుది అందవేసిన చేయి
- ప్రభుత్వంపై తిరగబడాలని పిలుపు ఇవ్వడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం
- రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరం కాదు : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టీకరణ

ప్రభాతవార్త, విశాఖపట్నం

ఎన్టీఆర్‌ని వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబును, అందుకు సహకరించిన యనమల రామకృష్ణుడుని రాష్ట్రం నుంచి, వీలైతే దేశం నుంచి బహిష్కరించాలని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమర్‌నాథ్ అభిప్రాయపడ్డారు. పిల్లనిచ్చిన మామ ఎన్టీఆర్‌ను చాంద్రబాబు వెన్నుపోటు పొడిస్తే, ఎన్టీఆర్ ఎంతగానో అభిమానించి క్యాబినెట్ పదవి ఇస్తే, ఆయన్నే పదవీచ్యుతుడిని చేసిన ఘనత వీరిద్దరిదీ అని ఆయన అన్నారు. ఎన్టీఆర్‌ను వెను న్నపోటు పొడవడమే కాకుండా, ఇప్పుడు రాష్ట్రాభివృద్ధికి వీరిద్దరూ కలిసి పొన్నుపోటు పొడుస్తున్నారని వీరిద్దరినీ దేశ బహిష్కరణ చేయాలని అమర్‌నాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి బల్క్‌డ్రగ్ పార్క్ ఇవ్వడానికి కేంద్ర అంగీకరిస్తే దాన్ని వద్దంటూ యనమల రామకృష్ణుడు రాసిన లేఖ అమర్నాథ్ తప్పుపట్టారు. పార్కు కోసం 15 రాష్ట్రాలు పోటీ పడ్డాయని, ఈతరుణంలో ఇది ఆంధ్రప్రదేశ్‌కు రావడం గర్వకారణమని ఆయన అన్నారు. ఈ పార్కు రావడం వల్ల పొల్యూషన్ పెరుగుతుందని యనమల రామకృష్ణుడు కేంద్రానికి నిస్సిగ్గుగా లేఖ రాయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇటువంటి పార్క్ ఏర్పాటు చేసేటప్పుడు కేంద్రం, ఎప్డీఐ కాలుష్య నియంత్రణ విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటుందన్న విషయం మీకు తెలియదా ? అని యనమలను ఆయన నిలదీశారు. పార్టీ నాయకులే కాదు, కార్యకర్తలు కూడా రామకృష్ణుడుని పూర్తిగా మర్చిపోయారని చంద్రబాబునాయుడు దగ్గర మార్కులు కొట్టేయడానికి ఆయన ఇటువంటి లేఖలు రాయడాన్ని మంత్రి అమర్నాథ్ తప్పు పట్టారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఫార్మా హబ్‌గా అవతరించబోతోంది అని మంత్రి స్పష్టం చేశారు. పర్యావరణం, ప్రజారోగ్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుందన్నారు. అమర్‌రాజా కంపెనీ నుంచి కాలుష్యం వెలువడుతోందని అధికారులు ఇచ్చిన నివేదిక మిగతా 11లో

## దామా సుబ్బారావు ఆధ్వర్యంలో దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు



అల్లిపురం సెప్టెంబరు 2, ప్రభాతవార్త

దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు ఆధ్వర్యంలో దువ్వాడ ఫ్లైఓవర్ బ్రిడ్జి నందు గల వైఎస్సా ర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సా ర్ పెట్టిన సంక్షేమ పథకాలు శుక్రవారం దేశానికి ఎంతో ఆదర్శమని వారిని ఆదర్శంగా తీసుకుని పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ మెడికల్ బాబు, చేగొండి శ్రీను, చిట్టి దేవుడు, రామచంద్రరాజు, పట్నాయక్, అల్లూరి శ్రీకర్, శ్రీనివాసరాజు, నిర్మలమ్మ, పెంటారావు, యోహాను, మెహన్, పరదేశి, బాల, దేవా, మేస్త్రి శ్రీను, ప్రసాదు, మూర్తి రెడ్డి, ఆర్మీరాజు, పండు, కాశీం, నజీం, లారా, మహిళలు, వార్డు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కేక్ కట్ చేయమంటే కుర్చీలు కోసేశారు

- పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజున అభిమానుల నిర్వాకం - రూ. 15 లక్షల వరకు ఆస్తి నష్టం అంచనా
- లబోదిబో అంటున్న థియేటర్ యాజమాన్యం

అల్లిపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



ఎవరైనా పుట్టిన రోజు వేడుకలకు బర్త్ డే కేకులు చేసి ఆనందం పంచుకుంటారు. కానీ విశాఖ పవన్‌కళ్యాణ్ అభిమానులు కేకులకు బదులుగా థియేటర్లోని కుర్చీలను, వెండితెరను కట్ చేసి విధ్వంసం సృష్టించారు. దీంతో సుమారు 15 లక్షల మేరకు ఆస్తి నష్టం జరగడంతో థియేటర్ యాజమాన్యం లబోదిబోమంటున్నారు. వివరాలిలా ఉన్నాయి. సినీ హీరో, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన సందర్భంగా స్థానిక లీలామహల్ థియేటర్లో జల్సా చిత్రాన్ని అభిమానుల కోసం ప్రత్యేకంగా గురువారం మొదటి ఆట, రెండో ఆట ప్రదర్శించారు. పోలీసుల నుంచి అనుమతి తీసుకున్నామని చెప్పి అభిమానులు ఎల్ఈడీ స్క్రీన్, డీజే బాక్స్‌ను తీసుకువచ్చి థియేటర్ ఆడిటోరియంలో పెట్టారు. దీంతో ఒక్కసారిగా అక్కడ అభిమానులకు పండుగ వాతావరనం ఏర్పడింది. ఇదిలాఉండగా మొదటి ఆట ప్రారంభం కాగానే పరిమితికి మించి అభిమానులు థియేటర్లలోకి ప్రవేశించి వీరంగం సృష్టించారు. థియేటర్ పరిమితి 715 సీట్లు కాగా సుమారు 1200 మంది థియేటర్‌లోకి చొరబడ్డారు. దీనిని గమనించి రెండో ఆట ప్రదర్శనకు మరింత గలాట జరిగే అవకాశం ఉందని భావించిన థియేటర్ యాజమాన్యం స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి పోలీసు బందోబస్తుగా వచ్చారు. సుమారు 1300 మంది పవన్ కళ్యాణ్ అభిమానులు థియేటర్‌లోకి చొరబడి రెండో ఆట ప్రదర్శిస్తుండగా పెద్దఎత్తున కాగితాలను చించేసి విసిరి, సీట్లు చించేసి ఫర్నిచర్ ధ్వంసం చేసి చివరికి భీరు బాటిల్‌తో వెండి తెర కోసి విధ్వంసం సృష్టించారు. కొంతమంది మద్యం సేవించి చిందులేయడంతో మద్యం బాటిళ్ల దర్శనం ఇవ్వడంతో పాటు సీట్లు ధ్వంసమై సీలింగ్ కూడా డ్యామేజ్ అయింది పెద్దఎత్తులో కాగితాలు, గాజు పెంకులతో థియేటర్ లోపల అస్తవ్యస్తంగా మారిపోయింది. పరిమితికి మించి అభిమానులు థియోటర్ లోకి చొరబడి విధ్వంసం సృష్టిస్తూ ఉంటే వారిని ఆపలేక బందోబస్తుకు వచ్చిన పోలీసులు చేతులెత్తేశారు. ఈ సంఘటనలో సుమారు రూ. 15లక్షల మేరకు ఆస్తి నష్టం జరిగినట్టు థియేటర్ యాజమాన్యం చెబుతోంది. ప్రస్తుతానికి థియేటర్ యాజమాన్యం ప్రదర్శనలు నిలిపివేసినట్టు పేర్కొంది. ఇదిలా ఉండగా ఈ సంఘటనపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని రెండో పట్టణ పోలీసులు అంటున్నారు.



## బెదిరించి డబ్బులు రోబరీ

- నిందితుడు అరెస్ట్
- చోరీ సొత్తు స్వాధీనం
- అబ్సెర్వేషన్ హోమ్‌కు ఇద్దరు జువైనల్స్

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని ద్వారక పోలీస్ స్టేషన్ పరిధిలో రోబరీకి పాల్పడిన నేరస్తులను అరెస్ట్ చేశారు. పోలీసులు సమాచారం మేరకు కాకి వెంకటరమణ గతనెల 31వ తేదీ ఉదయం 4.30 గంటల సమయంలో ద్వారకా బస్సు స్టాండ్ నుంచి తన పని ముగించుకొని తిరిగి మద్దిలపాలెం వెళ్తున్నారు. సరిగ్గా ద్వారక నగర్ మిగతా11లో

## దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాల్లో ముత్తంశెట్టి

భీమిలిపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా శుక్రవారం విశాఖ జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులైన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆద్వర్యంలో నియోజకవర్గంలో పలు చోట్ల స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా మొదటిగా ఆయన జీవీఎంసీ పియంపాలెం 6వ వార్డులో గల వైయస్సార్ విగ్రహంకి పూలమాలలు వేసి ఘన సుమాంజలి ఘటించి నివాళులు అర్పించగా రాజన్నను స్మరించుకుంటూ వైయస్సా ర్ అమర్‌రహే జొహార్ వైయస్సా ర్ అని వైసీపీ పార్టీ శ్రేణులు నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా 6వ వార్డులో వృద్ధులకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రాజన్న వర్ధంతి సందర్భంగా భీమిలి జోన్ మూడవ వార్డు వైసీపీ నాయకులు 2వేల మంది కి ఏర్పాటు చేసిన భారీ అన్నసంతర్పణా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమాన్ని



ఉదేశించి మాట్లాడుతూ రాజకీయ క్షేత్రంలో కొంతమంది నాయకులు కేవలం నాయకులు గానే మిగిలిపోతారని ప్రజల గుండె చప్పుడు నుంచి వచ్చిన రాజన్న లాంటి నాయకులు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని ఆయన ఆశాయాలకు తగిన విధంగా చూపిన మిగతా 11లో

## త్వరలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి ప్రకటన

### టీడీపీ రాష్ట్రస్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో చంద్రబాబు






విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉత్తరాంధ్ర నుంచి అభ్యర్థి త ్వరలోనే ప్రకటిస్తామని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయి సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి, జాతీయ అధ ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కారా ్యలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ స్థానానికి రాంగోపాల్ రెడ్డి, తూర్పు రాయలసీమ స్థానానికి కంచర్ల శ్రీకాంత్ అభ్యర్థిత్వాలను ప్రకటించారు. విశాఖపట్నం స్థానానికి త ్వరలోనే అభ్యర్థిని ప్రకటించనున్నట్టు ఆయన తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఇకపై ఏ ఎన్నిక జరిగినా మిగతా11లో



దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, నెడ్‌క్యాప్ చైర్మన్ కెకెరాజు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ తదితరులు (ప్రభాతవార్త, విశాఖపట్నం)





# పార్టీకోసం శ్రమిద్దాం.. పవన్‌ను ముఖ్యమంత్రిగా చూద్దాం

**జనసేన రాష్టకార్యదర్శి బోడపాటి శివదత్-ఎస్‌రాయవరంలో అట్టహాసంగా పవన్ వేడుకలు**

నక్కపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



జనసేనపార్టీని మరింత బలోపేతం చేసేందుకు జనసైనికులు అవిరామంగా శ్రమిస్తున్నారనిపార్టీని పటిష్టవంతం చేసే సత్తాఉన్న నాయకుడు కేతవరపు భానుమూర్తి జనసేన పార్టీ తీర్ధంపుచ్చుకోవడం ఆనందదాయకంగా జనసేనపార్టీ రాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్ అన్నారు. ఎస్‌రాయవరం మండ లం పెదగుమ్ములూరు గ్రామంలో శుకృవారం జనసేనఅధినేత పవన్‌కళ్యాణ్‌జన్మదిన వేడుకలను శివదత్ ఆధ్వర్యంలో జనసైనికులు అభిమానులు అట్టహాసంగా పండుగవాతావరణంతలపించేవిధంగా జరుపుకున్నారు. ఈసం ధర్బంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి బోడపాటశివదత్ మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ ఆశయాలు ఆదర్శాలపట్ల జనసేన పార్టీవైపమక్కువ చూతున్నారన్నారు. ముఖ్యంగా యువతలో జనసేనపార్టీ బలోపేతం చేసేందుకఉత్సాహం ఉరకలు వేస్తుందన్నారు. 2024 రాబోయే ఎన్నికల్లో పవన్‌కళ్యాణ్‌నముఖ్యమంత్రిగా చూడాలన్న ఆకాంక్ష తపన ఉందన్నారు. జనసేనసైనికులకఅండగా ఉంటాననన్నారు. పార్టీకోసం పనిచేద్దాం పవన్‌ను ముఖ్యమంత్రి చేద్దాఅంటూ శివదత్ తెలిపారు. అనంతరం అడ్డురోడుప్రాంతం వద్ద పులిహార మజ్జిగ పంపిణీచేసారు. కార్యక్రమంలో పెదగుమ్ములూరు జనసైనికులు కుమార్, సందీప్, తేజ, పవన్ అభిమానులు పాల్గొన్నారు.

# పెదతీనార్లలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

నక్కపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం పెదతీనార్లగ్రామంలో జనసేనఅధినేత జన్మదినకార్యక్రమంలో భాగం గాజన సేనసీనియర్ నాయకులు గెడ్డంబుజ్జి, రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ జనసేన పార్టీకార్యాల యంను ప్రారంభించారు. నియోజకవర్గంలో జనసేనపార్టీ మ రింత బలోపేతంగసంతరించు కుంటుందని గెడ్డం బుజ్జి తెలిపారు. జనసేనపార్టీప్రజలకోసం ఆవిర్భవించిపార్టీగా చెప్పారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీచేసారు. ఈకార్యక్రమంలో జనసైనికులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

పాయకరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని శుకృవారం పాయకరావుపేట పట్టణ మెయిన్‌రో డ్‌వద్దగల వైఎస్ఆర్ విగ్ర హానికి ఎమ్మెల్యే గొల్లబా బూరావు పార్టీనాయకులు కార్యకర్తల సమక్షంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పేదలకు దుప్పట్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల వ్యవసాయశాఖ అభివృద్ధి కమిటీ చైర్మన్ చిక్కాల రామారావు, జెడ్పీటిసి లంకసూరిబాబు, మార్కెట్ యార్డుకమిటీ ఉపాధ్యక్షులు గూటూరు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, పట్టణపార్టీఅధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, గారాప్రసాద్, జగతాశ్రీనివాస్, రాజేష్ ఖన్నా, ఇసరపు తాతారావు, కాదా రామకృష్ణ, చోడిపల్లిశ్రీను, ధనిశెట్టిబాబి, గంగిరెడ్ల వెంకటరమణ, కోడా కోటీశ్వరరావు, అన్నవరం, పక్కుర్తిలవకుమార్, అ ంబటిరాంబాబు, రామాలశ్రీను, ఆడారి నూకరాజు, తాటిపాకలోవరాజు, ముప్పినశ్రీను, దుర్గాప్రసాద్, సత్యనారాయణ, కేశనకుర్తి సత్యనారాయణ, శేషారత్నం, కెసుందరీలత, శ్రీదేవి, సీతారత్నం, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలు చిరస్మరణీయం

పాయకరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



దివంగతమాజీ ముఖ్యమంత్రి హయాంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమపథకాలు చిరస్మరణీయమని పాయకరావుపేట వైకాపా పట్టణ పార్టీ అధ్యక్షుడు దగ్గుపల్లిసాయిబాబాఅన్నారు. శుక్రవారం వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను వైఎస్ఆర్ పార్టీకార్యాలయంలో జరుపుకున్నారు. వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులఅర్పించారు. ఈ కార్యక్రమం పురస్కరించుకుని పేదలకు పండ్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో పంచాయితీ వార్డుసభ్యులు పిరాధిరాజు, అంబటి రాంబాబుఎన్‌సత్యనారాయణ పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ప్రభుత్వం పవన్‌ను చూసి భయపడుతోంది

పాయకరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



పవన్‌కళ్యాణ్ ఆశయాలు ఆదర్శాలు ఎంతో గొప్పవని వైఎస్ఆర్ ప్రభుత్వం పవన్‌కళ్యాణ్ విషయంలోభయపడుతుందని బీమ్లానాయక్ సినిమా టికెట్లతగ్గించడం పెక్సీలు పెట్టొద్దనడం ఇందుకు నిదర్శమనిజనసేనసీనియర్ నాయకులు జీసిఆర్ పౌండేషన్ అధ్యక్షులు గెడ్డంబుజ్జి తెలియచేసారు. శుక్రవారం పాయకరావుపేట జనసేన కార్యాలయం వద్ద పవన్ జన్మదిన వేడుకలను గెడ్డంబుజ్జి జనసైనికుల అభిమానులసమక్షంలో భర్తుడే కేక్ కటచేశారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో గెడ్డం బుజ్జి మాట్లాడుతూ జనసేనపెక్సీలు పెట్టకూడదని ఆంక్షలు విధించారని ఈ విషయంలో న్యాయస్థానంను ఆశ్రయిస్తామని అన్నారు. 2024లో పవన్ అధికారంలోనికి రావడం ఖాయమని గెడ్డంబుజ్జి తమ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గెడ్డంకన్నబాబు, గెడ్డంచైతన్య, జగ్గన్నదొర, పల్లిదుర్గారావు, నారపురెడ్డిపద్దు, రాజార మేష్, బిఎస్ఎన్. శివలింగనాగమల్లి, సిహెచ్.నాగేశ్వరరావు, అరుణ పాల్గొన్నారు.

# నేటి సమాజం ఆ దేవున్ని మరచిపోదు

**ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే బాబూరావు**





ఎస్.రాయవరం/నక్కపల్లి, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:

నేటి సమాజం పేదల పెన్నిధి అయిన దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డిని మరచిపోదని, ఈనాటికే కాదు ఏ నాటికైనా ఆయన స్మరణ ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. శుక్రవారం దివంగత ముఖ్యమంత్రి 13వ వర్ధంతి సందర్భంగా అడ్డురోడ్డు కూడలి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ అమరహోరా అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాజశేఖరరెడ్డిలాంటి వ్యక్తి ఈ భూమి మీద మళ్ళీపుట్టరని, ప్రతీ ఒక్క పేదవాడి ఇంటిలో దీపం వెలిగించిన వ్యక్తని అన్నారు. ఆనాడు ఆయన చూపించిన ఆదర్శాలబాటే ఈనాడు శాసన సభ్యుడిగా పేద ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం తన కుమారుడు ముఖ్యమంత్రిద్వారా కలిగిందని అన్నారు. జగన్ మోహనరెడ్డిలాంటి ముఖ్యమంత్రిని ఈ రాష్ట్ర ప్రజలకు ఆ మహోన్నత వ్యక్తి ఇచ్చిన బహుమానమేనని కొనియాడారు. ఉదయం లేస్తే పేదవాడికోసం ఆలోచించిన వ్యక్తి జగన్మోహనరెడ్డి అని, ఆయన స్పూర్తి ఈ నాడు ఈవిధంగా నడిపిస్తుందని అన్నారు. ఇదిలా ఉండగా నక్కపల్లి 50 పడకల ఆస్పత్రిలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా రోగులను పరామర్శించిన ఎమ్మెల్యే గొల్లబాబూరావు రోగులకు పాలు,రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఆస్పత్రిలో చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ చిక్కాల రామారావు, సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు జనపరెడ్డి శేషారత్నం, వైకాపా నాయకులు వీసం శ్రీరామచంద్రరావు, కీరం సత్యనారాయణ, మాజీ గురునాధరావు, గొర్ల బాబూరావు, అడ్డే బిల్ల సూరినాయుడు గుమ్మాలురు శ్రీను, మాజీ ఎంపిపి బొల్లం బాబ్జీ, లొడగల చంద్రరావు, సూరకాసుల గోవిందు, గొర్ల నాగప్పలరాజు, బచ్చల రాజు, వంగలపూడి రాము, సబ్బల రామకృష్ణ, యలమంచిలి తాతబాబు, గొర్ల సర్పంచ్ రామూర్తి తదితరులు ఉన్నారు.

# పాల సేకరణకు సహకరించండి

**ఎండిఓ దెందుకూరి సీతారామరాజు**

నక్కపల్లి, సెప్టెంబర్2,ప్రభాతవార్త:




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాడిరైతుల అభివృద్ధికోసం కృషిచేసేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన జగనన్న పాలవెల్లువ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు సూచించారు. శుక్రవారం మండలంలోని ఉపమాక శివారు గ్రామమైన మసతవానిపాలెం గ్రామంలో జగనన్న పాలవెల్లువ కార్యక్రమానికి పాడిరైతులు, ద్వారా మహిళలతో అవగాహన కార్యక్రమం కల్పించారు. పాడిరైతులు సహకరించాలని పాల సేకరణకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్అండ్ఆర్డి వెంకట నారాయణ, డాక్టర్ రూప, కార్యదర్శి పి.వి.పి. రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

# టీడీపీ రాష్ట్ర నాయకులు ముఖ్య సమావేశం

**పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్**

గాజువాక, సెప్టెంబర్2, ప్రభాతవార్త



టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగిన టీడీపీ రాష్ట్ర నాయకుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొన్నారు. మాజీ సీఎం, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాయకులు అందరు ఉండాలని భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారని జగన్ తెలిపారు.

# పేదల గుండెల్లో ఎన్నటికీ దేవుడే

**- చెంగల, వీసం, బొలిశెట్టి - ఘనంగా వైఎస్సార్ వర్ధంతి**





నక్కపల్లి, సెప్టెంబర్2,ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు, బడుగు బలహీన వర్గాలు ఎన్నటికీ మరచిపోరని మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు, రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందులు అన్నారు. 13వ వర్ధంతి సందర్భంగా కాంప్లెక్సు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు మాట్లాడుతూ, ఆ మహోన్నతి వ్యక్తిని ఎన్నటికీ మరచిపోలేమని, ఆయన అడుగు జాడల్లో రాష్ట్రాన్ని, ఈరాష్ట్రంలో ఉన్న పేదబడుగు బలహీన వర్గాలను ఆదుకునే విధంగా ముఖ్యమంత్రి జగనో మ్మోహన్‌రెడ్డి ముందడుగులు వేస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, అందరికీ అందుబాటులో ఉండాలని అన్నారు. పార్టీకోసం మీ అందరితోపాటు ఒక కార్యకర్తలా పనిచేస్తానని పిలుపునిచ్చారు. రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో రెండవ సారి ముఖ్యమంత్రిగా చేసేటట్టు నియోజకవర్గంలో ఎమ్మెల్యేను, ఎంపిని గెలిపించుకునే విధంగా వైఎస్సార్ స్ఫూర్తితో కృషిచేయాలని అన్నారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని, వీసం రామకృష్ణతోపాటు ఆ కుటుంబ సభ్యులందరూ అండగా ఉంటారని , మనందరం కలసికట్టుగా ఉంటే ఎవరూ మన దరిదాపునకు రారని అన్నారు. మండలంలో ఎవరికీ ఏకష్టం వచ్చినా మీకు స్ఫూర్తిగా ఉంటామని కొంతమంది వస్తుంటారు, పోతుంటారు, ఆ వచ్చిన వారితో మనకి పనిలేదని, మనం ఎవరిచేతిలో మోసపోవద్దని అన్నారు. జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవింద మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజలకు మనం అండగా ఉండాలని, ఎవరికి భయపడాల్సిన పనిలేదని గతంలో చీకటిలో ఉన్నామని, మనకి ధైర్యాన్ని కల్పించే ముఖ్యమంత్రి అండగా ఉంటుండగా భయపడాల్సిన పనిలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిచేయని వ్యక్తి ఊర్లోకివస్తే ప్రశ్నించండని అన్నారు. అనంతరం పట్టణంలో ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపిపిలు ఏనుగుపల్లి రత్నం, బొలిశెట్టి శారదాకుమారి, జెడ్పిటిసిలు కాకర దేవి, గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, మండలపార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, కొణతాల శ్రీను, పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, సురేష్ వర్మ, గొర్ల గోవిందు, భార్గవ్, చెందిన కొండలరావు, కాకర వెంకటరావు, రోకళ్ల శ్రీను, పెదపూడి శంకరరావు, కర్రి పద్మ, వీసం రాజు, తంగెళ్ళ కృష్ణ, అల్లాడ కొండబాబు, పొడగట్ల వెంకటేశ్వర్రావు, ముద్దా శ్రీను, పిక్కి పైడితల్లి, కర్రి బాబ్జీ, గంటా తిరుపతిరావు, తూము అప్పారావు, అయినంపూడి సురేష్ వర్మ, తుమ్మా కల్పన,ఎల్లేటి సత్యనారాయణ, గొడుగుల బంగార్రాజు, కొల్నాటి నానాజీ, కొప్పిశెట్టి హరిబాబు, కొల్నాటి పార్వతి, కొల్నాటి బుజ్జితో పాటు దేవవరపు శివలు ఉన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని పలు గ్రామాల్లో వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.



మండలంలోని దివంగత ముఖ్యమంత్రి 13వ వర్ధంతి సందర్భంగా ఎంపిపి బొలిశెట్టి శారదా కుమారి బొలిశెట్టి గోవిందు, కాకరదేవిల ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రైసైకిళ్ళను రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, చేతులమీదుగా పంపిణీ చేసిన దృశ్యం. ( ఎస్.రాయవరం - ప్రభాతవార్త )

# జనసేనలో పలువురు చేరిక

ఎస్.రాయవరం, సెప్టెంబర్2,ప్రభాతవార్త:



జనసేన పార్టీలో పలువురు రాష్ట్ర పార్టీ కార్యదర్శి బోడపాటి శివదత్తు ఆధ్వర్యంలో చేరారు. పెదగుమ్ములూరుకు చెందిన కేతవరపు భానుమూర్తి పార్టీపట్ల ఆకర్షితులు కావడంతో తనకు పార్టీ కండువా వేసి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి, ఎస్.రాయవరానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా వైఎస్సార్ 13వ వర్ధంతి

గాజువాక, సెప్టెంబర్2, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు వైసీపీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం జంక్షన్‌లో గల వైఎస్సార్ విగ్రహానికి 13వ వర్ధంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గ అభివృద్ధికి వైఎస్సార్ ఎంతో కృషి చేసారని ఉక్కు నిర్వాశితుల కాలనీలకు జెఎన్ఎంఆర్ నిధులు కేటాయించి కాలనీలను అభివృద్ధిపదంలో నడిపించి, గత ప్రభుత్వంలో దీర్ఘకాలిక పెండింగ్‌లో ఉన్న ఆర్‌నెంబర్ మార్పిడికి జీవో ఇచ్చి స్టీల్‌ప్లాంట్ ఆర్‌నెంబర్ మార్పిడితో సుమారు నాలుగు వేల మందికి ప్రత్యేక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు కల్పించిన ఘనత వైఎస్సార్‌ది అని నిర్వాశితుల గుండెల్లో స్థిరస్థాయిగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కోమటి శ్రీనివాసరావు, ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవింద్, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, ప్రగడ శ్రీనివాస్, మార్పు శేషు, కె.పరిపిల్లి, వడ్లపూడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

గాజువాక, సెప్టెంబర్2, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 87వ వార్డు పరిధిలో గల వడ్లపూడిలో అప్పికొండకాలనీలో శెట్టిబలిజవీధి-2, అప్పికొండ వెలమవీధి రెండవ విడత జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రతీ ఇంటిని ప్రతి లబ్దిదారుని కలుస్తూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ వచ్చే పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దవేన్‌రెడ్డి, నాయకులు కోమటి శ్రీనివాస్, ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవింద్, ఎన్నెటి రమణ, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజు, ప్రగడ శ్రీనివాస్, చిత్రాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పేదప్రజల గుండెల్లో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

**పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి- జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టె, పాలు పంపిణీ**

పాడేరు, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త



దివంతగత నేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి పాడేరు ఎమ్మెల్యే,అల్లూరి జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురష్కరించుకొని అల్లూరి జిల్లా పాడేరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న రోగులకు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు చేతుల మీదుగా రోగులకు పండ్లు, రొట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వార్డులో ఉన్న ప్రతీ రోగి వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. రోగులకు వైద్యులు అందిస్తున్న వైద్య సేవలపై ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆరా తీశారు. రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేయకుండా ఆస్పత్రికి వచ్చే రోగికి మెరుగైనవైద్యం అందిస్తూ రోగి వ్యాధి నయం అయి ఇంటికి వెళ్లాలని అందుకు వైద్యులు, సిబ్బంది మానవతాదృకృధంతో ఉండాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సూచించారు. ఆస్పత్రి వార్డులో ఉన్న రోగుల యోగ క్షేమాలను ఆరోగ్య పరిస్థితులను ఎమ్మెల్యే స్వయంగా ఎమ్మెల్యే వెళ్లి అడిగితెలుసుకున్నారు. ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు వార్డులో పలు సమస్యలపై వైద్యం పొందుతున్న వారి వద్దకు వెళ్లి వారి కేర్ షీట్ చూస్తూ వారితో మాట్లాడుతూ అందుతున్న వైద్య సేవలను అడిగితెలుసుకున్నారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వెంట ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు, ఎపి ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, సర్పంచులు సీదరి కాంబాబు, వంత రాంబాబు, బసవన్నదొదర, లకే పార్వతమ్మ, వంతాల సీత,వైస్ ఎంపిపి కుంతూరు కనకాలమ్మ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూడా సింహాచలం,మాజీ ఎంపిపి సీదరి మంగ్లన్నదొర,ఎంపిటిసి నరసింహామూర్తి, రామకృష్ణ పాత్రుడు, మీనా, మహిళా విభాగం నాయకురాలు కోడా సుశీల, బొంజుబాబు, మాజీ సర్పంచ్‌లు మినుములు కన్నా పాత్రుడు,తూటంగి సూరిబాబు, ధశమూర్తి, సీనియర్ నాయకులు పసుపుల సత్యనారయణ, కిముడు విశ్వ,డిపి రాంబాబు,సుర్ర చిట్టిబాబు, వైసిపి నాయకులు కొట్టగుళ్లి నాగేంద్ర, కొట్టగుళ్లి కొండాజీ,అల్లాడ నాగేష్,పిట్టా నవీన్, ఎం.ఆనంద్,ఆస్పత్రి వైద్యులు,వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాడేరులో కనివిని ఎరుగని రీతిలో జనసేనాని పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ఇన్‌చార్జి వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీ - పలు సేవా కార్యక్రమాలు**

పాడేరు, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త



జనసేన పార్టీ అధినేత,ప్రముఖ సినీహీరో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో పాడేరులో కనివిని ఎరుగని రీతిలో ఘనంగా జరిగాయి. జనసేన పార్టీ జపసేనాని పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా ఎస్పీ కార్యాలయం సమీపంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయం నుంచి వందలాది ద్విచక్రవాహనాలతో ఆటోలతో బ్యాండ్ వాయిద్యాలతో భారీ ర్యాలీ గంగులయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక మెయిన్ రోడ్డు, అంబేద్కర్ జంక్షన్ మీదుగా పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వరకూ నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు పవన్‌కథళ్యాన్ పేరిట గంగులయ్య పార్టీ శ్రేణులు నిర్వహించారు. అక్కడ నుంచి ర్యాలీగా బయలు దేరి జనసేన పార్టీ కార్యాలయం వరకూ వెళ్లారు. అక్కడ పవన్‌కళ్యాణ పరిట ఏర్పాటు చేసిన భారీ బర్త్‌డే కేకును పార్టీ ఇన్‌చార్జి గంగులయ్య పార్టీ శ్రేణులు మద్య కేక్‌కట్ చేశారు. పాడేరు, జి.మాడుగుల మండలాలకు చెందినపలువురు జనసేన పార్టీలో చేరడంతో వారికి గంగులయ్య పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం తలారిసింగి వద్ద ఉన్న బాలసధనం అనాధాశ్రమంలో ఉన్న పిల్లలతో పవన్‌కళ్యాన్ బర్త్‌డే కేకును కట్ చేసిఅక్కడ అందరికీ గంగులయ్య తినిపించారు. అనాధాశ్రమం విద్యార్ధులకు పుస్తకాలు,పెన్నులు,పెన్సిల్‌లను గంగులయ్య, పార్టీ నాయకులు పంపిణీ చేశారు. పాడేరులో తొలిసారిగా జపసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాడేరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు నందోలి మురళికృష్ణ, జి.మాడుగుల మండల పార్టీ అధ్యక్షులు ప్రశాంత్, కమల్,కిట్లంగి పద్మ,దివ్యలత,దుర్గ, కోటేశ్వరరావుపడాల్, భూపాల్, సురేష్,అశోక్, అనీల్, బాబురావు, మస్తాన్, మురళీకృష్ణ, సింహాచలం,టివి రమణ,త్రిమూర్తులు, పవన్ ,పార్వతి,మెగా ఫాన్స్ ప్రెసిడెంట్ డి.జగన్,వెంకట్,మధు,బాలు,ప్రతాప్,ప్రసాద్,మహేష్,నుర్మతి మాజీ ఎంపిటిసి సతక సత్యనారయణ జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మరణంలేని మహానేత వైఎస్సార్

గాజువాక, సెప్టెంబర్2, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం జీవీఎంసీ 72వ వార్డు వైసీపీ ఇంచార్జి సిరట్ల శ్రీని వాస్ ఆధ్వర్యంలో వైసీపీ కార్యాలయంలో జననేతకు ఘననివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి, పాలనా, సేవా రంగాలలో దివంగతనేత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చేసిన సేవలు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు మరువలేరన్నారు. కార్యక్రమంలో ఉరుకూటి అప్పారావు, రాజాన వెంకటరావు, వాసవినాయుడు, డేవిడ్, మధుసూధన్‌రెడ్డి, రాజానరాజు, శత్రుఘ్నుడు, నిర్మల, ధనలక్ష్మీ, శాంతి, కేశవరావు, కుమారసాయి, సత్యనారాయణ, రామచంద్రారెడ్డి, ఎస్‌కెఎంఎల్, జానకమ్మ, వరలక్ష్మి, దీప్తి, విజయ, ఆదిలక్ష్మి, నాగమణి, సాయి, వరలక్ష్మీ, వెంకట్, చెర్రి, రాము తదితరులు పాల్గొన్నారు.

# మరణంలేని మహనీయుడు రాజశేఖర్‌రెడ్డి

పెదగంట్యాడ, సెప్టెంబర్2, ప్రభాతవార్త



జీవీఎంసీ 76వ వార్డు నడుపూరులో పార్టీ సీనియర్ నాయకులు మంత్రి శంకర్‌నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలే వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిధిగా హాజరయిన మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజల కోసం పుట్టి ప్రజల పక్షాన అహర్నిశలు పాటుపడిన మహోన్నత వ్యక్తి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంకెఎన్ మూర్తి, జాగారపు రాంబాబు, కోడూరు దేముడు, చిన్నారావు, బెల్లాల నాగేశ్వరరావు, యండా అప్పారావు, మండా కృష్ణ, పల్లం గోపి, నడుపూరు సత్యానందం, ఎల్లాటి వెంకటరావు, రంగారావు, మంత్రి రాజా కామేష్, పీత వెంకటేశ్, పితాని పాత్రుడు, పల్లం అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వంశీరెడ్డి ఆధ్వర్యంలో జనహృదయ నేతకు ఘననివాళులు

పెదగంట్యాడ, సెప్టెంబర్2, ప్రభాతవార్త



జీవీఎంసీ 74వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో సిద్దేశ్వరం, దల్లివానిపాలెం, వైఎస్సార్ నగర ప్రాంతాలలో ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈసందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మనసున్న మారాజు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కితాబిచ్చారు. దేశం గర్వించదగ్గ నాయకుడు రాజశేఖర్‌రెడ్డి అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు శ్రమించేవారని అన్నారు. కార్యక్రమంలో 74వ వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గుడి కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు, యువత పాల్గొన్నారు.

# దివంగత నేత వైఎస్సార్‌కు ఘననివాళులు

గాజువాక, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



పాత గాజువాక జంక్షన్‌లో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో శుక్రవారం మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా పాత గాజువాకలో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులు అర్పించి, సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి ఆయన చేతుల మీదుగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహానేతను స్మరించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రాజాన వెంకటరావు, గంట్యాడ గురుమూర్తి,నక్కా వెంకటరావు, రెడ్డి జగన్నాధరావు, ఈశ్వర వెంకటఅప్పారావు, దాడి రామకృష్ణ, పల్లా పెంటారావు, చిత్రాడ అప్పారావు, అచ్చయ్యనాయుడు, రాజేస్, కనకరాజు, కామినాయుడు, పెట్ల నాగేశ్వరరావు, కిల్లారి సత్యనారాయణ, పెట్ల శ్రీనివాసరావు, త్రినాధ్, అన్నపూర్ణ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# చోడవరంలో ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు





చోడవరం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త

చోడవరం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు జనసైనికులు ఉత్సాహంగా నిర్వహించారు. చోడవరం పంచాయతీ రేవళ్ల గ్రామంలో ఘనంగా జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన సీనియర్ నాయకులు సిరిపురం రమేష్ కేక్ కట్ చేశారు. గ్రామంలో విద్యార్థిని, విద్యార్థులు నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాను సామన్యులకు సామాన్యుడును రాజకీయాలకు చేరువు చేసిన ఘనత పవన్ కల్యాణ్ సొంతమంది కొనియాడారు. రానున్న రోజుల్లో పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి కావడమే జనసైనికుల ధ్యేయమని అహర్నిశలు కష్టబడి ప్రజలకు వుంటామని తెలియజేశారు. చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలను పంపిణీ చేశారు. గోవాడ గ్రామంలో జన సైనికులు సీనియర్ నాయకులు సిరిపురపు రమేష్‌ను సాదరంగా ఆహ్వానించి వారి చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. చోడవరం పట్టణంలో ఆటో రిక్షా కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. చోడవరం ప్రేమ సమాజంలో వృద్ధులకు పిల్లలకు సిరిపురం రమేష్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చోడవరం మండలం కన్నంపాలెం గ్రామంలో జన సైనికులు సీనియర్ నాయకుడు సిరిపురపు రమేష్‌ను సాదరంగా ఆహ్వానించి వారి చేతుల మీదుగా బ్లడ్ డోనేషన్ క్యాంపు ప్రారంభించారు. బుచ్చియ్యపేట మండలం గున్నెంపూడి గ్రామంలో జన సైనికులు ఆధ్వర్యంలో పైడితల్లి అమ్మవారి ముఖద్వారాన్ని సిరిపురం రమేష్ ప్రారంభించారు. ఈ ఆలయానికి 35వేల రూపాయల విరాళం అందజేశారు. గ్రామంలో పెద్దలు జనసేవకులు సిరిపురం రమేష్‌ను ఆశీర్వదించారు. చోడవరం నియోజకవర్గం జనసైనికులు సీనియర్ నాయకులు సిరిపురపు రమేష్‌కు బ్రహ్మరథం పట్టారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నియోజకవర్గం పెద్దలు జనసైనికులు ప్రజలు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా బైకులతో భారీ ర్యాలీ

అనకాపల్లి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇంఛార్జి పరుచూరి భాస్కరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గం జనసైనికులు 1400 బైకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో జనసైనికుల సమక్షంలో కేక్ కట్ చేసిన అనంతరం విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుంచం గ్రామానికి చెందిన 50మంది జనసేన పార్టీలో చేరారు. వారికి భాస్కరరావు, బొలిశెట్టి సత్య, గడసాల అప్పారావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.







# 'గ్రేటర్' స్థాయీ సంఘంలో 14 అంశాలకు ఆమోదం



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన శుక్రవారం జీవీఎంసీ కార్యాలయంలో స్థాయి సంఘం సమావేశం జరిగింది. స్థాయి సంఘంలో మొత్తం 18 అంశాలను పొందు పరచగా, అందులో 14 అంశాలు ఆమోదం పొందాయని, నాలుగు అంశాలు వాయిదా పడినట్లు మేయర్ వివరించారు. ఈ సమావేశంలో స్థాయీ సంఘ సభ్యులతో పాటు అదనపు కమిషనర్ ఎవి రమణి, కార్యదర్శి నల్లనయ్య, చీఫ్ ఇంజనీర్ ఫణిరామ్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి, జోనల్ కమిషనర్లు శివప్రసాద్, కృష్ణ, ఈఈలు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ పార్కులో స్వర్గీయ వైఎస్సార్‌కు మహిళా నేతలు ఘన నివాళి

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



స్వర్గీయ సీఎం, మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని సెంట్రల్ పార్కులో వున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి వైఎస్సార్‌సీపీ మహిళా నేతలు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, సీసీఎస్‌ఐఆర్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం, వీఎంఆర్‌డీఏ చైర్మన్ పల్లా చినతల్లి, వైఎస్సార్‌సీపీ మహిళా నాయకులు యువశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన బంతులతో విశాఖను హరితవనం చేద్దామని పిలుపు



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

విత్తన బంతులతో విశాఖను హరితవనం చేద్దామని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పిలుపునిచ్చారు. గ్రీన్ క్లైమేట్ టీం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జీవీఎంసీ కార్యాలయం వద్ద తూర్పు కనుమల్లో లభించే విభిన్న వృక్షాల విత్తనాలను పేడ, మట్టితో కలిపి విత్తన బంతులను కమిషనర్ లక్ష్మీశతో కలిసి మేయర్ తయారు చేశారు. అనంతరం వారిరువురూ మాట్లాడుతూ శీతోష్ణస్థితి వేడెక్కుతున్న తరుణంలో ఉన్న మన విశాఖ నగరం కొండలతో పెద్ద పెద్ద వృక్షాలు పెరిగేలా చేయాలన్నారు. భూగోళంపైన ఆక్సిజన్ శాతం 21% చేరుకుందన్నారు. ఇది 23.5 శాతానికి పెరిగేలా మనం కృషిచేయాలన్నారు. కార్బన్ డయాక్సైడ్ పెరుగుతున్న నేపథ్యంలో దానిని తగ్గించేందుకు అవసరమైనంత అడవులను పెంచాలన్నారు. ఇందుకు అతితక్కువ ఖర్చుతో అయ్యే మార్గం విత్తన బంతులు అని పేర్కొన్నారు. విత్తన బంతులు అనేవి పది వేల సంవత్సరాల కిందట మానవులు పశువుల పేడ నుంచి వస్తున్న మొక్కలను చూసి నేర్చుకున్న వ్యవసాయ పద్ధతులను వివరించారు. ప్రతి జీవి వృక్ష సంపదను పెంచేందుకు కృషి చేస్తోందన్నారు. ఉడతలు తాము తినే ప్రతి పండు తాలూకా విత్తనాలను బుగ్గల్లో ఉంచుకొని తేమ ఉన్న ప్రాంతాల్లో పాతి పెడుతుందన్నారు. తద్వారా అడవులు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీఓ జేవీ రత్నం, ఎస్ఆర్‌యు-జీవీఎంసీ ప్రోగ్రాం డైరెక్టర్ శ్రీనివాస్ రాజమణి తదితరులు పాల్గొన్నారు.


# రూపాకుల సుబ్రహ్మణ్యం సమరయోధులు

## తామరపత్ర గ్రహీత శతజయంతి వేడుకలు

అల్లిపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



రుపాకుల సుబ్రహ్మణ్యం సమరయోధులు తామరగ్రత గ్రహీత శతజయంతి వేడుకలులో భాగంగా పేద విద్యార్థులకు నోట్ పుస్తకములు. పలకలు, పెన్సిల్లు పంపిణీ చేశారు. కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం బర్లపేట, కురపల్లిదరి పద్మనాభం మండలం శ్రీ గాయిత్రీ వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమి ఏపీ సిజిహెచ్ ఎస్‌సి లబ్ధిదారుల సంక్షేమ సంఘం, విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్, ప్రకృతి చికిత్సలయం విశాఖ వారి సంయుక్త నిర్వహణలో ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా శ్రీ త్రిదండి దేవనాధ రామానుజజీయర్‌స్వామి విచ్చేసి ముందుగా సమరయోధులను విగ్రహాలను పూలమాలలు వేసి వీరి జ్ఞాపకార్థం కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి స్వతంత్రం ఉద్యమం భారతీయులకు ఘన కీర్తిని పెంపొందించినది అన్నారు. సమరయోధులను మననం చేసుకుంటున్నాం అని అన్నారు. భావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని అన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులుకు దేశభక్తి నేర్పాలి అని అన్నారు. ఈ సందర్భంగా 625 మంది విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, స్వామిజీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్ లక్ష్మీనారాయణ, ఎస్ శ్రీలక్ష్మీ, గుడా మైధిలి, ఎస్ మహేష్, క్షీరాభిదుతి, జయంతి ఫణికాత్య జెఎస్ఎ మౌనిక, రక్షిత్, గేదెల శ్రీహరి, సిజిహెచ ఎస్ ప్రతినిధులు, ఏఎస్ రామం, ఆంజనేయరెడ్డి, హుస్సేన్ హిమబిందు, డి పుల్లారావు, ప్రొఫెసర్ శేషగిరిరావు, రెడ్డిపల్లి శ్రీనివాసరావు, మహంతి రమణ, పల్ల జై భారత్‌కుమార్, మంజుల, కొండమ్మ, ఏ రమణ, బంగారమ్మ, కార్యక్రమ నిర్వహాకులు రాజీవ్ గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, పద్మ నాభం పాండ్రంగి గ్రామల విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆర్‌కెబీచ్ రోడ్డులో మాజీ ఏపీ టెక్నాలజీ చైర్మన్ కొయ్యా ప్రసాద్‌రెడ్డి నివాళులర్పిస్తున్న దృశ్యం

# టిడ్కో గృహాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేయాలి



## జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

టిడ్కో హౌసింగ్ లబ్ధిదారుల వివరాలు, అర్హత ఉండి గృహాలు తీసుకొనేందుకు నిరాకరించిన వారి వివరాలు తెలియజేయాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ యూసీడీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో జీవీఎంసీ యూసీడీ పీడీ పాపునాయుడు, ఇతర యుసీడీ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫేజ్-1లో నిర్మించిన టిడ్కో హౌసింగ్ లబ్ధిదారుల వివరాలు వారి రిజిస్ట్రేషన్ ప్రక్రియ, బ్యాంకు రుణం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటికే పూర్తయిన గృహాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. అర్హత ఉండి గృహాలు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ముందుకు రాని లబ్ధిదారుల వివరాలు వెంటనే తెలియజేయాలన్నారు. ఏఏ పరిస్థితుల్లో వారు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ముందుకు రాలేదని కమిషనర్ ఆరా తీశారు. ఎందుకు ముందుకు రావడం లేదో.. రాతపూర్వకంగా తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో యూసీడీ పీడీ పాపునాయుడు, డీపీఓలు సత్యనారాయణ, ప్రసాదరావు, భాస్కరరావు, టీపీఆర్వో రజిని కుమారి, ఏపీడీలు, డీఎంసీలు తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

ఆరిలోవ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా శుక్రవారం ఉపకార ట్రస్ట్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సహాకారంతో ఆరిలోవ ఆఖరి బస్టాండ్ వద్ద ఉన్న కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఉపకార ట్రస్ట్ వ్యవస్థాపకులు కంచర్ల అచ్చుతరావు హాజరై రక్తదాన శిబిరాన్ని ఆయన చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజున సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి తమ ట్రస్ట్ ప్రాతినిద్యం వహించడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా సేవలు చేయడం తమ ట్రస్ట్ ప్రత్యేకత అన్నారు. ఇప్పటికే ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేశామని, భవిష్యత్తులో మరింతగా సేవలకు అంకితమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి పవన్ అభిమానులు అధిక సంఖ్యలో రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

# పేదలకు కూరగాయలు పంపిణీ



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధి 35వ వార్డులో శుక్రవారం ఉదయం దివంగత సీఎం, మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. 35వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు అలుపున కనకరెడ్డి ఆధ్వర్యంలో వార్డు పరిధిలోని పాత సత్యనారాయణ థియేటర్ సమీపంలో వున్న వైఎస్సార్‌సీపీ వార్డు కార్యాలయంలో స్వర్గీయ వైఎస్సార్ చిత్రపటానికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 500 మంది పేదలకు కూరగాయలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మూర్తి, బత్తుల రాము, కాపుశెట్టి శంకర్, రవి, రమణమ్మ, పుష్ప, గండిబోయిన రమణ, జీరు సూర్య నారాయణ, నాగేష్, వినోద్, అసిరినాయుడు, పరపతి కనకరెడ్డి, మునకాల చిన్నారెడ్డి, చండీ పాల్గొన్నారు.


# కృష్ణా కళాశాలలో మెగా జాబ్ డ్రైవ్‌కి 955 మంది హాజరు

అల్లిపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



డా.వి.ఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి చెందిన జవహర్‌నెలెడ్జ్ సెంటర్ నందు శుక్రవారం మోగా జాబ్ డ్రైవ్‌లో 955 మంది రిజిస్టర్ అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ.విజయబాబు తెలిపారు. ఈ మెగా జాబ్ డ్రైవ్‌లో ప్రముఖ యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్, డెక్కన్ ఫైన్ కెమికల్స్, చందు సాఫ్ట్ టెక్నాలజీస్, రోవర్ ఐటీ టెక్నాలజీస్, వరుణ్ మోటార్స్ మేధా సర్వో డ్రైవ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు టెక్స్ విసన్ సాఫ్ట్ వేర్ కంపెనీల వారు పాల్గొన్నారని జవహర్ నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ డా.జి.రాజశేఖర్ తెలిపారు. ఈ మెగా జాబ్ డ్రైవ్ జైకేసి ఏపీఎస్ ఎస్‌డిసి సంయుక్తంగా నిర్వహించారు. ఇందులో 234 మంది ఎంపిక ఆయ్యారని 79 మంది షార్ట్ లిస్ట అయ్యారని జెకేసి కోఆర్డినేటర్ డా.రాజశేఖర్ తెలిపారు. కళాశాలకు చెందిన డా.పి ఉమామహేశ్వరరావు, డా.సిహెచ విష్ణుమూర్తి, డా.సిహెచ్ లలిత, డా.వి సుధీర్, డా.రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌లో గీతం జట్టు విజయం



రుషికొండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఎఐసీటిఇ) జాతీయ ఇన్నోవేషన్ సెల్ సంయుక్తంగా చెన్నైలోని బిఎస్ అబ్దుర్ రహమాన్ క్రిసెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పోటీలలో డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి బృందం ప్రథమ స్థానంలో నిలిచింది. నీటి సంరక్షణ పై నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి నిర్వహించిన ఈ పోటీలలో గీతం ఇంజనీరింగ్ విద్యార్థులు అంకిత్ పాంజా, పృధ్వి త్రిపాఠీ, ఆర్ సాయిశశికాంత్, జస్విన్, శివాని, రుషాలి మిశ్ర చెన్నైలో కొద్ది సంవత్సరాలు కిందట ఏర్పడ్డ తాగునీటి సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యర్థ జాలలను తిరిగి శుద్ధి చేసి ఉపయోగించడం, నీటి నుంచి బయోగ్యాస్ ఉత్పత్తి పై సాంకేతిక నమూనాను రూపొందించారు. హైడ్రో గ్రావిట్రిసిటీ పేరిట స్టార్టప్ కంపెనీ ఏర్పాటు చేసే క్రమంలో ఉన్న గీతం విద్యార్థి బృందం తమ నమూనాతో చెన్నై పోటీలలో పాల్గొని విజేతగా నిలిచి లక్ష రూపాయల నగదు బహుమతిని సహితం అందుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, ప్రొ-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ గీతం వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజా పి పప్పు అభినందించారు.

# లోరో బోర్డుపై గీతం వర్క్‌షాప్



రుషికొండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

లోరో బోర్డు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా విద్యార్థులు సొంతంగా వైర్‌లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని ప్రకృతి విపత్తుల సమయంలో ప్రభుత్వాలకు, ప్రజలకు సహాయ పడవచ్చునని ఐఇఇఇ విశాఖ శాఖ వైస్ చైర్మన్ ప్రొ.వి వి ఎస్.ఎస్ చక్రవర్తి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ విద్యార్థి విభాగం, సిగ్నల్ ప్రాసెసింగ్ సొసైటీ సంయుక్తంగా శుక్రవారం లోరో బోర్డుపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. లోరో బోర్డుల సహాయంతో ఆకర్షణీయ నగరాలు, గృహలు, పరిశ్రమలు, పర్యావరణ హిత ప్రాంగణాలను అభివృద్ధి చేసుకోవచ్చునని తెలిపారు. విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో గీతం ఐఐసిఇ విభాగం అధిపతి డా.జె బి సెవెన్‌లైన్, డాక్టర్ టి ఎస్ ఎన్ మూర్తి , మహ్మద్ కె ఎమ్ చిస్టి, విద్యార్థి విభాగం కోఆర్డినేటర్ లు డా. టి గౌరి, పవన్ విగ్నేష్, పి రూపశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళులు



ఆరిలోవ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త


దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక 12వవార్డులో వార్డు కార్పొరేటర్, జీవీయంసీ విప్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విఎంఆర్డీఏ చైర్‌పర్సన్, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. అనంతరం ఆమె చేతుల మీదుగా నేత్ర శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయనిర్మల మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ అతని ఆలోచనలు, పరిపాలన విధానం జగన్మోహాన్‌రెడ్డి రూపంలో మన మద్యఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో 20వ కార్పొరేటర్ ముప్వల లక్ష్మీసురేష్, వార్డు అధ్యక్షులు కన్నెటి సుబ్బారెడ్డి, సత్తి మందారెడ్డి, సుజాత, అర్జున్, మోహాన్, సంతోష్ రాజులమ్మ, రొంగళి శ్రీను, నక్కా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అన్ అకాడమీ నేషనల్ స్కాలర్‌షిప్ అడ్మిషన్ టెస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

అల్లిపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

అతి పెద్ద లెర్నింగ్ ప్లాట్ఫామ్ అన్‌అకాడమి నేషనల్ స్కాలర్‌షిప్ అడ్మిషన్ టెస్ట యూఎన్ఎస్ఏటిను నిర్వహించబోతోందని ఆసంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ స్కాలర్‌షిప్ టెస్ట్ ఆక్టోబర్ ఎనిమిది నుంచి 15వ తేదీల్లో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోన్నామన్నారు. దేశంలోని 64 ప్రాంతాల్లో ఈ టెస్ట్‌ను నిర్వహించనున్నామని అన్ అకాడమీ ఈ టెస్ట్ నీట్ యూజీ జేఈఈ ఫౌండేషన్ 9 నుంచి 12 తరగతులు వారికి ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. ఆల్ ఇండియా ర్యాంకర్లకు మార్గ దర్శకత్వం వహించే అగ్రశ్రేణి అధ్యాపకులతో రూపొందించిన స్పెషల్ గ్రూప్‌తో పాటు అనాకాడెమీ స్పెషల్ ర్యాంకర్స్ గ్రూపునకు వారు అర్హత పొందుతారన్నారు. ఆన్‌లైన్‌లో పరీక్ష రాయలని అనుకున్నవారు ఇంటి నుంచే రాయవచ్చునని ఆఫ్‌లైన్ ఆప్షన్ ఎంచుకునే అవకాశం కూడా ఉందన్నారు.

# ఇడుపుల పాయలో వైఎస్ఆర్‌కు ఐ.హెచ్.ఫారూఖీ ఘన నివాళులు





అల్లిపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త

ఇడుపుల పాయలో వై.ఎస్.ఆర్‌కు శుక్రవారం ఉదయం ఇడుపుల పాయలో వైయస్ రాజశేఖర్‌రెడ్డికి రాష్ట్ర మైనార్టీ శాఖ ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్.ఫారూఖీ ఘన నివాళులు అర్పించారు. దివంగత నేత ప్రియతమ నాయకులు ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీర్తి శేషులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా ఇడుపుల పాయల వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఘన నివాళులు అర్పించారు. ముందుగా ఆయన సమాధికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.

# విశాఖలో అసుస్ ప్రత్యేక స్టోర్ ప్రారంభం



అల్లిపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

దేశవ్యాపంగా బ్రాండ్ వాణిజ్య కార్యకలాపాలను మరింత విస్తరించడంలో భాగంగా తైవనీస సాంకేతిక సంస్థ అసుస్ ఇండియా నేడు ప్రత్యేకమైన బ్రాండ్ స్టోర్‌ను విశాఖలో ప్రారంభించినట్టు తెలిపారు. ఈ స్టోర్‌లో కంపెనీ మొత్తం ఎలకాట్రానిక్స్, కంప్యూటర్ హార్డ్‌వేర్ లభ్యమవుతుంది. వీటిలో అసుస్ ప్రతిష్టాత్మకమైన ఉత్పత్తులు అయిన వివోబుక్, జెన్‌బుక్, జెన్‌ప్లిప్, డెస్క్‌టాప్‌లు, రిపబ్లిక్ ఆఫ్ గేమర్స్ ల్యాప్‌టాప్‌లు కూడా ఉన్నాయి. ఈ విస్తరణ గురించి అర్నాల్డ్ సూ, బిజినెస్ హెడ్ కన్స్యూమర్ అండ్ గేమింగ్ పీసీ, సిస్టమ్ బిజినెస్ గ్రూప్, అసుస్ ఇండియా మాట్లాడుతూ భారతదేశంలో వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తున్నామని వెల్లడిస్తుండటం పట్ల చాలా సంతోషంగా ఉన్నామన్నారు. తమకు అతి ముఖ్యమైన మార్కెట్‌లలో ఏపీ ఒకటని, ఈ నూతన బ్రాండ్ స్టోర్‌ను విశాఖపట్నంలో ప్రారంభించడమన్నది దేశ వ్యాప్తంగా విభిన్న ప్రాంతాల్లో మా తాజా ఆవిష్కరణలతో అనుభవాలను అందించడం ద్వారా వినియోగదారులకు తగినశక్తిని అందించాలనే ప్రయత్నాలలో కీలకమైన ముందడుగుగా నిలుస్తుందన్నారు.

# 39వ వార్డులో స్వర్గీయ వైఎస్సార్‌కు ఘన నివాళి

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధి 39వ వార్డులో శుక్రవారం దివంగత సీఎం, మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఛైర్మన్, 39వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్, ఉత్తరాంధ్ర జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ చేతులమీదుగా స్వర్గీయ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా స్వర్గీయ వైఎస్సార్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం సీతంరాజు సుధాకర్, కొల్లి సింహాచలం, మాజీ కార్పొరేటర్ కదిరి అప్పారావు చేతులమీదుగా పేద మహిళలకు చీరలు, పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నా జానకిరామ్, ఉరికిటి నారాయణరావు, మాజీ కార్పొరేటర్ పచ్చరపల్లి రాము, వైఎస్సార్‌సీపీ ముఖ్యనాయకులు తిత్తి కృష్ణ, నల్లబాబు, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ నాగమణి, కోరుకొండ సూర్యప్రసాద్, నరసింహారెడ్డి, వాసు, డేవిడ్‌రాజ్, యర్రబిల్లి ప్రభాకర్, విజయ్, ఇబ్రహీం, మైలపల్లి ఆదినారాయణ, సలీమ్, సతీష్, బత్తిన నవీన్‌కుమార్, బంగారమ్మ, అనిల్, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



అల్లిపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత, సినీనటుడు పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు శుక్రవారం సాయంత్రం ఉడాచిల్డ్రన్స్ థియేటర్ ఏరినా జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కంచర్ల అచ్యుతరావు నేతృత్వంలో అత్యంత ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంచర్ల సినిమా యూనిట్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో డైరెక్టర్ యాదకుమార్, హీరోయిన్ మినాక్షి, హీరో ఉపేంద్ర పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి పలు ప్రాంతాలలో బ్లడ్ డోనేషన్ క్యాప్‌లో పాల్గొన్న వారికి మెమెంటోలు అందజేశారు. కంచర్ల సినిమా ప్రోడ్యూషర్ కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ ఈ రోజు పవన్‌కళ్యాణ్ జన్మదిని సందర్భంగా పలు ప్రాంతాలలో రక్తదాన శిబిరాలను నిర్వహించామని తెలిపారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో అతి త్వరలో 10 రూపాయలకు అన్నప్రసాదం లభ్యమయ్యేటట్లు చేస్తున్నామని వాటిని మరెన్ని ప్రదేశాలలో విస్తరించే ఆలోచనలలో వున్నామన్నారు. తూర్పు నియోజకవర్గంలో పలు సమస్యలు వున్నాయని పార్టీలకు అతీతంగా వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఉపకార చారిటబుల్ సంస్థ ఆధ్వర్యంలో మరెన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. అనంతరం రెండు వేల కుటుంబాలకు 5కేజీల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఎస్ఎస్ఎల్ ఎస్ క్రియేషన్స్, ఉపకార చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఆర్‌కేబీచ్ నుంచి సిరిపురం వరకు శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. పవన్‌కళ్యాణ్ ఆశయాలను ఆచరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెప్షల్ ఏట్రాక్షన్‌గా జూనియర్ పవన్‌కళ్యాణ్ నిలిచారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.

# ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఆదర్శమూర్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

## నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

ఆరిలోవ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



దివంగతనేత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. ఈమేరకు శుక్రవారం ఆరిలోవ 11వ వార్డు టిఐసి పాయింట్ వద్ద వైఎస్సా ఆర్‌సీపీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నారని, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగంగా నిలిచాయని, ఆయన ప్రవేశ పెట్టిన పథకాలు భారతదేశం మొత్తం ఆదర్శంగా నిలిచారని, ప్రతి పేదవాడికి గూడు గుడ్డ తిండి కల్పనే ప్రధాన ధ్యేయంగా తన పరిపాలన సాగించారన్నారు. అంతేకాకుండా ఎన్నో నూతన సంస్కరణలు ప్రవేశపెట్టి నిరుపేద విద్యార్థులకు చదువు కొరకు ఫీజు రాయితీ, యువతకు ఉద్యోగ అవకాశాలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు, పరిశ్రమల స్థాపన, వ్యవసాయ రంగానికి సాగునీరు ప్రాజెక్టులు, పింఛన్లు ఆరోగ్యశ్రీ లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని ప్రపంచపటంలో నిలిపి దేశములో ముఖ్యమంత్రిలో అత్యంత పేరుగాంచిన ముఖ్యమ మంత్రిగా చిరస్థాయిగా నిలిచిన ఆదర్శమూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నిదురు సత్యనారాయణ, వార్డు బి.సి. సెల్ అధ్యక్షులు బోని శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు పద్మ, షకీలా బేగం, జహంగీర్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

ప్రభాత వార్త
కంప్యూటర్ ఆపరేటర్ కావలెను
కంప్యూటర్ ఆపరేటర్‌కు కావలసిన అర్హతలు
— 35 ఏళ్ళ లోపు వయస్సు — స్థానికంగా నివాసం — డిగ్రీ
కంప్యూటర్ ఆపరేటర్ కావలెను
రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 07-09-2022 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.
'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్లు 9848306312

## ఘనంగా దివంగత సీఎం వైఎస్సార్ వర్ధంతి



**నర్సీపట్నం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

నర్సీపట్నం మున్సిపాలిటీ అబిద్ సెంటర్లో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర గణేష్ మున్సిపాలిటీ చైర్మన్ గుడబండి ఆదిలక్ష్మి, వైసీపీ చింతకాయల సన్యాసి పాత్రుడు, పార్టీ అధ్యక్షుడు ఏకాశివ, మున్సిపాలిటీ వైస్‌చైర్మన్లు గొలుసు నరసింహమూర్తి, తమనార అప్పలనాయుడు, పలువురు కౌన్సిలర్లు కోనేటి రామకృష్ణ, నాని, వీరమాచినేని జగదీశ్వరీ, బేతిరెడ్డి విజయ్ దుర్గా మల్లేశ్వరి స్వామి ఆలయం కమిటీ చైర్మన్ చెరుకూరి సత్యనారాయణ, కో-ఆప్షన్ సభ్యులు స్వామి, మిసాల సత్యనారాయణ యూత్ అధ్యక్షుడు ధనిమిరెడ్డి ప్రసాద్ పలువురు మహిళ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**నర్సీపట్నం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను శుక్రవారం జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సీపట్నంలో జన సైనికులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. సూర్యచంద్ర మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వారోత్సవాలను నర్సీపట్నం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించామన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన విజయానికి అందరూ కృషి చేయాలన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్యంతో పాటు నియోజకవర్గంలోని మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీకేవీధిలో మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి

**గూడెం కొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో దివంగత మహానేత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి వైఎస్సార్సీపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలో గల ఆసుపత్రిలో రోగులకు పాలు రొట్టెలు, పళ్ళు, పంపిణీ చేశారు. వైసీపీ నాయకులు గూడెం కొత్త వీధి ఎంపీపీ బోయిన కుమారి, గూడెం కొత్తవీధి మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ మహానేత రాజశేఖర్ రెడ్డి భౌతికంగా దగ్గర లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా, చెరగని ముద్రగా కొలివై ఉన్నారని, స్వర్గీయ రాజశేఖర్ రెడ్డికి ప్రజలకు ఉన్నటువంటి అనుబంధాలు ఎప్పటికీ మరువలేనివని గుర్తు చేశారు. సర్పంచులు కొర్ర సుభద్ర, వంశీకృష్ణ, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్ లోత దేముడు, వైయస్ సర్పంచ్ కొర్ర రాంబాబు ఎంపిటీసీలు పసుపులేటి నాగమణి, రాజులమ్మ, కృష్ణమూర్తి, లోవాలక్ష్మి, రాజేశ్వరి, చైర్మన్ వసుపరి ప్రసాద్, కో ఆప్షన్ షేక్ దావూద్ మండల నాయకులు వంతల అరుణ్ కుమార్, వైఎస్సార్సీపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయండి : అఖిలపక్ష నాయకులు

**గూడెం కొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలంలో పెదవలస, జీకే వీధి సచివాలయ కేంద్రాలలో గాలికొండ ఎంపిటిసి అంపురంగి బుజ్జిబాబు, కొర్ర బాలయ్య ఆధ్వర్యంలో ఆర్వోఎఫ్ఆర్ పట్టాల దరఖాస్తులు సచివాలయ సిబ్బందికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ప్రతి ఆదివాసి కుటుంబానికి 10 ఎకరాలు తక్కువ లేకుండా పట్టాలు ఇవ్వవలసి ఉన్నప్పటికీ ఇంతవరకు ఏ ఒక్క ఆదివాసికి ఇచ్చిన సందర్భం కనిపించడం లేదని, ఐదు ఎకరాల పట్టాలు ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పట్టాలు ఇచ్చేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజానాయకుడు దివంగత నేత డా.వైఎస్.రాజశేఖరరెడ్డి

**చింతపల్లి (నర్సీపట్నం) సెప్టెంబరు 2 ప్రభాతవార్త**



పేద వాళ్ళ గుండె చప్పుళ్ళు తెలిసిన ప్రజానాయకుడు డా.వైఎస్.రాజశేఖరరెడ్డి అని చింతపల్లి సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలు దురియా పుష్పలత అన్నారు. శుక్రవారం రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మండలకేంద్రములో ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖరరెడ్డి ప్రవేశ పెట్టిన అనేక పథకాలు ఎందరికో ఉపయోగపడ్డాయని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆయన్ని ఆదర్శంగా తీసుకొని పేదలకు మరిన్ని మంచి పథకాలను రూపకల్పన చేసి వాటిని ప్రజలకు పారదర్శకంగా అందచేస్తున్నారని అని తెలిపారు. చింతపల్లి జెడ్పీటిసి పోతురాజు బాలయ్య, మండల అధ్యక్షులు మోరి రవి, డీసీసీబి డైరెక్టర్ సీతారామ్, మండల మైనారిటీ అధ్యక్షులు పెదనాజర్, కోప్షన్ మెంబరు నాజర్ వల్లి, ఎంపిటిసిలు దాసరి పద్మ, అనూషదేవి వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారిగా కెపిఎస్ కిశోర్ బాధ్యతలు స్వీకరణ

**చింతపల్లి (నర్సీపట్నం) సెప్టెంబరు 2 ప్రభాతవార్త**



చింతపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారిగా కెపిఎస్ కిశోర్ బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ శిక్షణ పూర్తయిన తర్వాత అసల్ట్ (గ్రేహౌండ్) కమాండెంట్‌గా పనిచేసిన తరువాత చింతపల్లి సబ్ డివిజన్ పోలీస్(ఏఎస్పి) అధికారిగా వచ్చానని కె ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. ఈ ప్రాంతం చాలా సమస్యాత్మకమని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమని పర్యాటక పరంగా అనేక సమస్యలున్నాయని సబ్ డివిజన్ పరిధిలోని తన సిబ్బందితో చర్చించి ఒక నెలలో పూర్తి అవగాహనకు వస్తానని జిల్లా ఎస్పీ సూచనల మేరకు పనిచేస్తానని మీ దృష్టికి వచ్చిన సమస్యలు నా దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా శాయశక్తుల ప్రయత్నిస్తామని తెలిపారు.

## కోనవానిపాలెంలో ఇంటింట కూరగాయల పంపిణీ

**ఎస్.రాయవరం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



మండలంలోని పేజరు తిమ్మాపురం పంచాయితీ శివారు కోనవానిపాలెం గ్రామంలో ఇంటింట కూరగాయలు పంపిణీ చేపట్టినట్లు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కోన దుర్గా ప్రసాద్ జన సైనికులు తెలిపారు. జన సేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని జనసైనికులు గ్రామంలో ప్రతి ఇంటికి కాయగూరలు పంపిణీ చేపట్టారు. జనసైనికులు వైబోయిన కొండబాబు, పెక్కుర్తి దుర్గ బాబు, గొర్ల అప్పలరాజు, పవన్, సంతోష్ గొర్ల దుర్గాప్రసాద్ ఈశరపు శీను, మామిడి వాసు, వైబోయిన నాగేష్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

**ఎస్.రాయవరం. సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్ళ పంపిణీ చేపట్టారు. శుక్రవారం ఉదయం మండల కేంద్రమైన రాయవరంలో వైఎస్ విగ్రహానికి వైసిపి విశాఖ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. మండలంలోని వికలాంగులకు 60 ట్రై సైకిళ్ళు, హ్యాండ్ స్టిక్ లు 25, చెవిటి మిషన్లు 50 పంపిణీ చేశారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ జెడ్పిటిసి కాకర దేవి, మండల పార్టీ అధ్యక్షులు కొణతాల శ్రీను, వైస్ ఎంపిపి లు, సర్పంచ్ లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు చేయాలని నిరసన

**అరకులోయ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



సిపిఎస్ రద్దు చేయాలని అదే విధంగా పేసియల్ అలవెన్స్ లు ప్రభుత్వమే చెల్లించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యూటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లో శుక్రవారం నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అందులో భాగంగా అరకు వ్యాలీ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు యూటీఎఫ్ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం మండల రెవెన్యూ అధికారికి మెమోరాండం సమర్పించడం జరిగిందని తెలిపారు. జిల్లా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు టి.చిట్టిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేష్, జిల్లా కార్యదర్శి కె.రామునాథ్ మండల అధ్యక్ష కార్యదర్శులు పి.చంద్రశేఖర్ ఎస్.కన్నయ్య, పి.దేముడు, ఎస్.నారాయణ గంగరాజు పాల్గొన్నారు.

## దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు శ్లాఘనీయం

**పిఎం పాలెం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



పి.ఎం.పాలెం దివంగత మహానేత పూర్వ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు శ్లాఘనీయం అని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం ఆయన వర్ధంతి సందర్భంగా చంద్రం పాలెం వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో, పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు ఆధ్వర్యంలో వైఎస్సా ర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వక్తలు మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన తండ్రి బాటలో నడుస్తున్నారని అదేవిధంగా భీమిలి నియోజకవర్గంలో మాజీ మంత్రి వర్యులు, భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారనీ కొనియాడారు. ముఖ్య అతిధిగా 7వ వార్డు వైసీపీ అధ్యక్షులు పోతిన శ్రీనివాస రావు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పిల్లా సూరిబాబు, పి.వి.జి.అప్పారావు, కుడితి రామారావు, పిల్లా అప్పన్న, జగుపిల్లి అప్పారావు, పిల్లా పోతరాజు, జగుపిల్లి నరేష్, అల్లాడ లింగేశ్వరరావు, సి.హెచ్. రజని, యన్.బాబ్జి, బి.పాపారావు, బంగారు ప్రకాష్, పి.అప్పన్న, పిల్లా లక్ష్మణ పాత్రుడు, పిల్లా సురేష్, పీస రామారావు, కర్రి రామారావు, టి. ఆశా స్వరూప్, కరీం, షరీఫ్, ఆశా జ్యోతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో శుక్రవారం పూజలు

**పి.ఎం.పాలెం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు మీద కొలువైవున్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయలో శుక్రవారం శుభకృత్ నామ సంవత్సరం వర్ష ఋతువు భాద్రపద మాసం శుక్ల పక్షం షష్ఠి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి నిత్యార్చనతో పూజలు ప్రారంభించి, ప్రత్యేక కుంకుమార్చన, పుష్పార్చన, మొదలగు పూజ కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరిప్రసాద్ శర్మ, మూర్తి శర్మ, హరి చరణ్ జరిపించారు. సాయంత్రం అమ్మవారికి పంచామృత సుగంధ జలాభిషేకం జరిపించి, ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. మధురవాడ కొమ్మాది వాస్తవ్యులు అప్పలరాజు కృష్ణవేణి దంపతులు ఆర్థిక సహాయంతో పులిహోర ప్రసాదాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిల్లా మోహన్ శివ కృష్ణ, కేశనకుర్తి అప్పారావు ముఖ్య సభ్యులు పిల్లా అప్పన్న, పి.రాజు, పిల్లా లక్ష్మణ పాత్రుడు, ఎస్.రమేష్, పి.తమ్మునాయుడు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు - కేసులు నమోదు



**మాధవధార, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

పాఠశాల, కళాశాల బస్సులలో మరో రోజు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది. శుక్రవారం ఎన్ ఏడి గంభీరం, మద్దిల పాలెం, గాజువాకలో డ్రైవ్‌లు నిర్వహించడం జరిగిందని ఈ తనిఖీల్లో పర్మిట్ లేకుండా, పన్ను చెల్లించకుండా తిరుగుతున్న వివిధ అపరాధములకు 18 కేసులు నమోదు చేయడం జరిగిందని మొత్తం రెండు రోజుల్లో 38 కేసులు, 2 బస్సులను సీజు చేయడం జరిగిందని ఈ తనిఖీల్లో ఎంవిఐలు బాలాజీరావు, కె.శ్రీనివాసరావు, రామ్ కుమార్, కె.ప్రవీణ్ కుమార్, ఎం. బుచ్చిరాజు, ఎ.ఎం.వి.ఐలు, శిరీష దేవి, శ్రీనివాసయాదవ్, లలిత, శిరీష డ్రైవ్‌లలో పాల్గొన్నారు. స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## నేడు మాధవధారలో భారీ అన్నదానం

**మాధవధార, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



వినాయక చవితి పంచవరాత్రుల్లో మహోత్సవంలో భాగంగా శ్రీ కనకమహాలక్ష్మి కమిటీ ఆధ్వర్యంలో 50 సం.లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం మధ్యాహ్నం భారీ అన్నదానం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. సుమంగళీ జ్యువెలర్స్ అధినేత మూల గోవిందరావు ఆర్థిక సహాయంతో భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సభ్యులు పేర్కొన్నారు. సుమారు 2000 మంది ఈ మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. ఆదివారం సాయంత్రం మాధవధార పురవీధుల గుండగా ఆర్కే బీచ్‌కి తీసుకువెళ్లి నిమజ్జనం చేస్తామని తెలియజేశారు. కమిటీ సభ్యులు కున చంద్రరావు, కున త్రినాధ, సనపల సన్యాసిరావు, సిపాన ప్రసాద్, మూల గోవిందరావు, కంచరాన ప్రసాద్, అన్నిపు వరబాబు, అన్నిపు అనంత పాల్గొన్నారు.



## ఘనంగా రైతాంగ డిమాండ్స్ డే

**గొలుగొండ, సెప్టెంబర్2 ప్రభాతవార్త**

గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని రైతాంగ డిమాండ్స్ డేను నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ మేకా సత్యనారాయణ జెండా ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నం పెట్టే రైతన్నను కాపాడుకోలేని పరిస్థితి ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని చిన్నచూపు చూసి ఆత్మహత్యలు చేసుకునే విధంగా పరిస్థితి ఉందని ఇప్పటికైనా అన్నం పెట్టే రైతన్నను కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శివలంక కొండలరావు, సామాజిక హక్కుల వేదిక మాకిరెడ్డి రామునాయుడు, జి.గురుబాబు, జి.రాధాకృష్ణ పాల్గొన్నారు.

## అక్కరమాని రామునాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్‌కి నివాళి

**భీమునిపట్నం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం 1వ వార్డు వైసిపి పార్టీ శ్రేణులు తగరపువలసలో ఉన్న వైఎస్సార్ విగ్రహంకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డా.బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహంకి పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, వార్డు ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్, కొప్పల రమేష్, అక్కరమాని కిరణ్, ప్రదాన కార్యదర్శులు ఉప్పాడ నాగేశ్వరరావు, వెంపాడ రమణ, మహిళ అధ్యక్షురాలు జీరు సుజాత, జీవి రమణ, పందిరి విజయ్, ప్రచార కమిటీ అధ్యక్షులు తమ్మిన అశోక్, మార్కెటింగ్ కమిటి డైరెక్టర్ భాగం స్వాతి సుధాకర్, ఎస్.సి.సెల్ అధ్యక్షులు సిమ్మల ప్రసన్న, రఘు, జీరు శ్రీను, గంట్రెడ్డి ఈశ్వరరావు, చింతగుంటి శివ, కొప్పల కృష్ణ, నీలాపు రామిరెడ్డి, కుమిలి సూర్యనారాయణ, తమ్మిన కూర్మారావు, వెంకట అప్పారావు, ఎర్ర ప్రకాష్, గిడుతూరి మురళి, పూర్ణ, లంక రమేష్, ఆర్.పిలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల గుండెల్లో మహానేతకు సుస్థిర స్థానం: ఎమ్మెల్యే



**పాడేరు, సెప్టెంబర్2, ప్రభాతవార్త**

దివంగత ముఖ్యమంత్రి డా.రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షు రాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఆంధ్ర రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్. తమర్బ నరసింగారావు స్థానిక నియోజకవర్గ వైఎస్సార్ పార్టీ శ్రేణులతో కలిసి పాడేరు నియోజకవర్గం కేంద్రం, గురుపల్లి, ఇసుక గరువు, లింగాపుట్టు గ్రామాల్లో పర్యటించి వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి ఘనంగా నివళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ దివంగత మహానేత వైఎస్ఆర్ భౌతికంగా దూరం అయినను ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచి ఉన్నారన్నారు. ఏపీ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, మాజీ మంత్రి మత్యరాస బాలరాజు, జెడ్పీటీసీలు ఎమ్.వెంకటలక్ష్మి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు సరస్వతి, వెంకటరత్నం, ఎంపీపీ సొనారి రత్నకుమారి, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, పార్టీ మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, మాజీ ఎంపీపీలు మంగ్గన్న దొర, రమణమూర్తి, ఎంపిటిసిలు నరసింహమూర్తి, రామకృష్ణ పాత్రుడు, సన్యాసిరావు, మీనా సర్పంచులు జి.చిట్టిబాబు, వి.బసవన్నదొర, వి.రాంబాబు, ఎల్.పార్వతమ్మ, ఎమ్.మీనా, వి.సీతమ్మ, వి.బొంజుబాబు మాజీ సర్పంచులు కన్నా పాత్రుడు, సింహాచలం, సూరిబాబు, దశమూర్తి, సీనియర్ నాయకులు సత్యనారాయణ, విశ్వ, లింగమూర్తి, సూరిబాబు, డిపి రాంబాబు, సుర చిట్టిబాబు, యువ నాయకులు కొండా జి.నగేష్, నవీన్, ఎం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జి.అగ్రహారం వద్ద ఇసుక ట్రాక్టర్ల సీజ్

**మాడుగుల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

మాడుగుల మండలం గొట్టివాడ అగ్రహారం వద్ద ఏటి నుంచి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్టు మాడుగుల ఎస్సై దామోదర్ నాయుడు తెలిపారు. ఒక్కొక్క ట్రాక్టర్‌కి రూ.10000 చొప్పున జరిగిన ఆయన అన్నారు. ఎవరైనా సరే అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రాజన్నకు ఘన నివాళులు

**వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర**

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు డా.వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆ మహా నేత కు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఘనంగా నివాళులర్పించారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ఉన్న స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలు మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. అనంతరం సుభద్ర మాట్లాడుతూ నేడు మనల్ని ఆ మహానేత వదలివెళ్లిన రోజు అని ప్రతి ఒక్కరి హృదయాల్లోనూ వైఎస్ఆర్ బ్రతికే ఉంటారని ఆమె పేర్కొన్నారు. దివంగత ముఖ్య మంత్రి రాజన్న బాటలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నడుస్తున్నారని జెడ్పీ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు.

**ఫీజు రియాంబర్స్‌మెంట్‌తోనే చదువుకున్నా..**

మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశ పెట్టిన ఫీజు రీయాంబర్స్‌మెంట్ పథకం ద్వారానే తనూ చదువుకున్నానని జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. మనలాంటి పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఫీజురీయింబర్స్ మెంట్ అనేది ఓ గొప్ప పథకం అని నేడు అదే పథకాన్ని సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాఠశాల విద్యార్థులకు అమ్మ ఒడిగానూ, కాలేజీ విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన కింద అందిస్తున్నారని తెలిపారు. ఈ పథకంలో గిరిజన బిడ్డలెందరో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని సుభద్ర పేర్కొన్నారు.

**రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ**

డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ముంచంగిపుట్టు ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్రగారు అందజేశారు. మార్కెటింగ్ డైరెక్టర్స్ గంపరాయి రామ్మూర్తి, సులేమాన్, ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ శిరగం భాగ్యవతి, మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున, సర్పంచుల ఫోరం అధ్యక్షులు, వెంగడ రమేష్, సర్పంచ్‌లు నీలకంఠం, వెంగడ రమేష్, సర్పంచ్‌లు నీలకంఠం, నరసింహారావు, భాగ్యవతి, బోరగం, ఎంపిటిసీలు, మజ్జి సబ్బలక్ష్మిగారు, బాబుసల ఎంపిటీసీ బాజంగి కమల, సోయిత, సీనియర్ నాయకులు కూడా వచ్చేలింగం, గాసిరాం, జగబందు, జెవివిఎన్ మూర్తి, పిత్‌బాస్, సుందరరావు, మోహన్‌రావ్, మాష్టర్ మణి, తిరుపతి, సోనియా తిరుపతి పాపారావు, జగన్నాధం, అర్జున్, బంగాపుట్, జగన్నాథం, బాలరాజు, కొండలరావు, రాంప్రసాద్, దామోధరం, అర్జున్, సన్యాసిరావు, రఘునాథ్, సాధన్, యువనాయకులు దేవ, పద్మరెడ్డి, పులిరాజు, వెంకట్, పెదబాబు, హనమంతరావు, సురేష్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలకు పరిష్కార చర్యలు : కలెక్టర్

**పాడేరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



అరకు వ్యాలీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ విద్యార్థులకు స్పష్టం చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ, ఆదివాసి జెఎసి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ, కళాశాలలో విద్యార్థుల సౌకర్యాలను త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం తదితర మౌలిక సదుపాయాల కల్పనకు వెంటనే రూ.17 లక్షలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థినుల రక్షణ కొరకు కాలేజీ ఆవరణ చుట్టూ నాడు నేడు క్రింద 25 లక్షల రూపాయలతో రక్షిత గోడను నిర్మిస్తామన్నారు. ఉపాధ్యాయుల నియామకం గురించి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని, అంతటితో ఆగకుండా ఫాలోఅప్ చేస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులతో మాట్లాడి రాజమండ్రి, ఇతర ప్రాంతాల నుండి ఉపాధ్యాయులను డెప్యుటేషన్‌పై నియమిస్తామన్నారు. నియామక విషయమై సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో, ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మాత్యులు స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి శాస్వత నియామకానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు, రాష్ట్ర ఆదివాసి జేఏసీ ప్రతినిధులు రామారావు దొర, ఎం. రాంబాబు, ఎస్. గంగరాజు, బి మాధవరావు, మహేశ్వర రావు, ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు ప్రభుదాస్, ధనలక్ష్మి, కిన్నెరి, జ్యోతి, జెడ్‌పిటిసి డి.గంగరాజు పాల్గొన్నారు.

## మహానేత దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి : కర్రి శివ



**యలమంచిలి, సెప్టెంబర్2 ప్రభాతవార్త**

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో సోమలింగపాలెం గ్రామంలో ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని స్వర్గీయ వైఎస్ ఆర్ విగ్రహానికి కర్రి శివ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన పరిపాలన చాతుర్యంతో ప్రజారంజక పాలన సాగించారని ఆయన సేవలను కొనియాడారు. వైయస్సార్ ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచేలా ఉన్నాయంటే ఆయన అభివృద్ధి సంక్షేమానికి అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయన్నారు. వైఎస్సార్ ఆశయ సాధనతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కన్నబాబు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండేలా తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నేతలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో విద్యార్థినులకు ఎవరెస్ట్ ప్రోగ్రాం నిర్వహించి బాగా చదువుకోవాలని, ఏ విధంగా చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అనే విషయాన్ని అలాగే తల్లిదండ్రుల ఆశయాలు కొనసాగించాలని చట్టాల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. (అరకులోయ, ప్రభాతవార్త)



నక్కపల్లి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణతో కలిసి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు ఉన్న దృశ్యం (ప్రభాతవార్త, నక్కపల్లి)



నక్కపల్లిలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైకాపా నేత వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు ఆయనతోపాటు పార్టీ జిల్లా నాయకులు బొలిశెట్టి గోవిందు అయినంపూడి మనిరాజు పొడగట్ల పాపారావు కొణతాల శ్రీను వీసం నానాజీ తదితరులు ఉన్న దృశ్యం (ప్రభాతవార్త, నక్కపల్లి)

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత నేత స్వర్గీయ వైఎస్సార్

### ఎమ్మెల్యే - చెట్టి ఫాల్గుణ



అరకులోయ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాల ఆశాదీపం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిన మహానేత వైఎస్సార్ అని అరకులోయ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. అరకులోయలో శుక్రవారం దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 13వ వర్ధంతి వేడుక ఘనంగా జరిగింది. దీనిలో బాగంగా స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ వైసీపీ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు సీఎంగా వైఎస్ రాజశేఖర్రెడ్డి పనిచేసింది కేవలం ఐదేళ్ళ మూడు నెలలే అయినా ఆ కొద్ది కాలంలోనే తెలుగునేల ఆయన్ని కలకాలం గుర్తుచుకునేలా సుపరిపాలన అందించారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కోట్లాది మందికి వైద్యం అందించిన ఘనత వైఎస్సార్కే దక్కుతుందని చెప్పారు. జలయజ్ఞం ద్వారా నీటి పారుదల ప్రాజెక్టులకు అంకురారప్పణ చేసిన ఘనత కూడా స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందన్నారు. వైయస్సార్ ఎవ్వరూ ఊహించని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలియజేసారు. వైయస్సార్ వర్ధంతి సందర్భంగా సుమారు మూడు వందల మందికి పైగా వృద్ధులకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ వస్త్రదానం చేశారు. మార్కెట్ యార్డు, ఏడవ వార్డులో వార్డు సభ్యులు కడలి శివ, వైసీసీ నాయకులతో కలిసి పిచికారీ స్ప్రేయింగ్ చేపట్టి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, మండల ఎంపిపి రంజపల్లి ఉషారాణి, వైస్ ఎంపిపిలు కిల్లో రామన్న, కొర్రా సుమాంజలి, పార్టీ మండల అధ్యక్షుడు కొర్రా గాసీ, సమర్ధి రఘునాథ్, వైసీపీ సోషల్ మీడియా నాయకులు మొస్యా రంజిత్ కుమార్, దేవదాసు, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధర స్వామీ, నాయకులు బూర్జ హస్తిన కుమార్, ఎల్బీ కిరణ్ కుమార్, ఎల్బీ భీమరాజు, దురియా బాస్కరరావు, పెట్టెలి సుష్మిత, మాజీ ఎంపిపి కార్తికో అరుణ కుమారి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజా రమేష్, వర్తక సంఘం అధ్యక్షులు కాపుగంటి కృష్ణారావు, మహిళా నాయకులు మండి లక్ష్మి, సమర్ధి గులాభి, పాంగి సుమిత్ర, దివ్య, ముఖీ సాంబయ్య, సుందరావు, పంచాడి తిరుపతి రావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ రహంతుల్లా, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరి రైతుల సంక్షేమం కోసమే 90 శాతం సబ్సిడీపై రాజ్మా విత్తనాల పంపిణీ



అరకులోయ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: గిరిజన రైతుల సంక్షేమం కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ పై రాజ్మా చిక్కుళ్ళ విత్తనాలు అందజేస్తున్నట్లు అరకులోయ శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏడిప శ్రీధర్ రావు ఆధ్వర్యంలో సబ్సిడీ విత్తనాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ పాల్గొని గిరిజన రైతులకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ పై అందజేసిన రాజ్మా విత్తనాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని చెప్పారు. దీనిలో బాగంగానే గిరిజన రైతులు ఆర్ధికంగా లబ్ధి పొందాలన్న ఉద్దేశ్యంతో 90 శాతం సబ్సిడీ పై రాజ్మా విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇతర విత్తనాలను కూడా సబ్సిడీ పై గిరి రైతులకు అందజేస్తున్నట్లు చెప్పారు. వీటిని గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతన్నకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్ద పీఠ వేస్తున్నారని తెలియజేసారు. భవిష్యత్ లో కూడా గిరిజన రైతుల కొరకు ప్రభుత్వం ప్రత్యేకంగా విత్తనాలను పంపిణీ చేస్తుందని తెలిపారు. ఇదిలా ఉండగా అరకులోయ వ్యవసాయ శాఖ పరిదిలో ప్రస్తుతం మొదటి విడత కింద 12 టన్నుల రాజ్మా విత్తనాలను పంచాయతీల వారీగా 90 శాతం సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు ఏడిప శ్రీధర్ రావు తెలిపారు. త్వరలోనే మరో 12 టన్నుల రాజ్మా విత్తనాలు రానున్నట్లు ఆయన చెప్పారు. కేజీ రాజ్మా నూట నలబై ఎనిమి రూపాయిల ఎబై పైసలని, వీటిని సబ్సిడీపి కేవలం కేజీ రాజ్మా విత్తనాలను రైతులకు 14 రూపాయిల ఎనబై పైసలకు అందిస్తున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పి.చిన్నయ్య దొర, ఎంపిఈఓ జయకళ, సురేష్ నాయుడు, విఏఏ జీనబందు, సిబ్బంది ఎం రవికుమార్, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, వైకాపా నాయకులు, గిరి రైతులు పాల్గొన్నారు.

## పెదలబుడు పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

### కలెక్టర్ సుమిత్ కుమార్ను కోరిన సర్పంచ్ దాసుబాబు



అరకులోయ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: అరకులోయ మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని, అలాగే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకులను నియమించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం అరకులోయకు విచ్చేసిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ను పెదలబుడు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు కోరారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సందర్శనకు విచ్చేసిన కలెక్టర్ సుమిత్ కుమార్ ను సర్పంచ్ దాసుబాబు ప్రత్యేకంగా కలుసుకుని పలు సమస్యలను విన్నవిం చుకున్నారు. ప్రధానంగా మహిళా డిగ్రీ కళాశాల సమస్య లను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెదలబుడు పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ పరిదిలో ఉన్న వాటి నుంచి వచ్చే ఆదాయంలో 30 శాతం పంచాయతీకి చెల్లించేలా చర్యలు తీసుకుని పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మ్యూజియం పార్కింగ్ స్థలంను పంచాయతీకి అప్పగిస్తే ఆ వచ్చిన డబ్బులతో గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సమస్యలపై కలెక్టర్ సుమిత్ కుమార్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారని, కళాశాల సమస్యపై ప్రిన్సిపాల్ ను క్షుణ్ణంగా మాట్లాడడం జరిగిందని, పంచాయతీ అభివృద్ధిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు విలేకరులకు తెలిపారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన కలెక్టర్ సుమిత్ కుమార్





అరకులోయ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, డిగ్రీ కళాశాలను శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణతో కలిసి సందర్శించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలపై కళాశాలకు చెందిన విద్యార్థినిలు గత ఏడు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న సంగతి విదితమే. ఈ సంగతి తెలుసుకున్న కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణతో కలిసి కళాశాలలను చేరుకుని సమస్యలపై కళాశాల ప్రిన్సిపాల్తో మాట్లాడారు. అనంతరం కళాశాలలను, తరగతి గదులను పరిశీలించి, విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళా డిగ్రీ కళాశాల, డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగనవాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

పరవాడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: ఐసిడియస్ సబ్బవరం, పరవాడ మండలాల్లో ఖాళీగా ఉన్న అంగనవాడి కార్యకర్త, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సబ్బవరం ఐసిడియస్ ప్రాజెక్టు సిడిపిఓ వి.లలిత కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరవాడ మండలంలోని వాడచీపురుపల్లి శివారు (గ్రామాల ఈటనిడిపాలెం, పెదవరినిపాలెం, దళాయిపాలెం, కలపాక, జివియంసి 56వ వార్డు (దేవాడ), జివియంసి 55వ వార్డు (దేశపాత్రుని పాలెం-2), సబ్బవరం మండలంలోని సబ్బవరం యస్సీ బిసి కాలనీ, వంగలి, తవ్వవానిపాలెం-2, అమృతపురం-2, అమృతపురం శివారు సూరెడ్డిపాలెం, చెల్లిపాలెం, జివియంసి57వ వార్డు వెదుళ్ల నరవ తదితర గ్రామాల్లో అంగనవాడి కార్యకర్త పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. సబ్బవరం మండలంలోగల మొగలిపురం గ్రామంలో గల 2వ సెంటర్లో అంగనవాడి కార్యకర్త పోస్టు, 57వార్డు లింకవానిపాలెంలో మిని అంగనవాడి కార్యకర్త పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆయా పోస్టులకు ప్రభుత్వ నిబంధనలు మేరకు రిజర్వేషన్లు, విద్యార్హత వివరాలు ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాలకు సబ్బవరం ఐసిడియస్ కార్యాలయాన్ని సంప్రదించాలని అన్నారు. దరఖాస్తులు ఈనెల 2వ తేదీ నుండి 12వ తేదీ వరకు మాత్రమే స్వీకరించబడునన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ ధరఖాస్తులను స్వయంగా కానీ, రిజిస్టర్డ్ పోస్టు ద్వారా కాని సబ్బవరం ఐసిడియస్ కార్యాలయంనకు 12వ తేదీ సాయంత్రం 5 గంటలు లోపుగా అందజేయాలని అన్నారు. కార్యకర్త, ఆయా పోస్టులకు ... అర్హులైన వారికి కాల్ లెటర్లు ...

## పేదల పెన్నిధి వైఎస్సార్



గాజువాక, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: ప్రజాహృదయమే పరమావధి, పాలకులకు మార్గనిర్దేశుడు, పేదల పాలిట పెన్నిధి, మానవతామూర్తి మహనేత వైఎస్ రాజశేఖర్రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా 68వ వార్డులో పార్టీ నాయకులు, అభిమానులతో, కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, వార్డు ఇంచార్జ్ గుడివాడ లతీష్ పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంచారు. అనంతరం బెల్ గుర్తింపు యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు.

## చంద్రబాబు, యనమలను రాష్ట్రం నుంచి బహిష్కరించాలి

7వ పేజీ తరువాయి

ప్రకారం దానిపై చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఆ కంపెనీ కాలుష్యం మీద చంద్రబాబు నాయుడు ఎందుకు మాట్లాడలేదు ? అని ప్రశ్నించారు. వాళ్ళ పార్టీకి చెందిన వ్యక్తికి చెందిన ఫ్యాక్టరీ కాబట్టి బాబు మాట్లాడలేదని విమర్శించారు. రాజశేఖరెడ్డి వర్ధంతిని రాష్ట్ర ప్రజలందరూ కూడా ఘనంగా నిర్వహించుకుంటున్న ఈ తరుణంలో దానిని పక్కదారి పట్టించేందుకు చంద్రబాబు నాయుడు కుట్ర పూరిత రాజకీయాలు చేస్తున్నారని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడు గురించి ప్రజలు మాట్లాడుకోవడానికి ఏమీ లేదని ఐదేళ్ళ మూడు నెలల పాటు ముఖ్యమంత్రిగా పని చేసిన రాజశేఖర్రెడ్డి గురించి జనం నిరంతరం మాట్లాడుకుంటుంటే కడుపు మండి చంద్రబాబు ఇటువంటి చర్యలకు దిగుతున్నారని అమర్నాథ్ విమర్శించారు. కాకిలా కలకాలం బతికే కన్నా హంసలా కొంతకాలం బతికితే చాలన్న చందంగా రాజశేఖర్రెడ్డి జీవితాన్ని చూసి చంద్రబాబు నేర్చుకోవాలని అమర్నాథ్ హితవు పలికారు. రాజశేఖర్రెడ్డి జీవితాన్ని చూసి చంద్రబాబు నేర్చుకోవాలని ఆయన హితవుపలికారు. ప్రభుత్వంపై తిరగబడి, జైలుకు వెళ్ళిన వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సుదీర్ఘకాలం పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదన్న ఇంగిత జ్ఞానం లేదా ? అని ప్రశ్నించారు. ప్రజలు అడగకుండానే అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న జగన్మోహన్రెడ్డి ప్రభుత్వంపై ఎందుకు తిరగబడాలో చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాలు గెలుచుకోవడానికి వైసీపీ సిద్ధంగా ఉందని, ఈ ఎన్నికల్లో ఎక్కడనుంచి పోటీ చేయాలో తెలియక తండ్రీకొడుకులు నియోజకవర్గాలు వెతుక్కుంటున్నారని అమర్నాథ్ ఎద్దేవా చేశారు. ఏ నియోజకవర్గం దొరక్క, చివరికి హిందూపూర్ నుంచి పోటీ చేయడానికి కూడా దిగజారి పోయారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా, వైసీపీ ఒంటరిగానే పోటీ చేసి 175 స్థానాలు కైవసం చేసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. జూనియర్ ఎన్టీఆర్ అమిత్షా కలయిక రాష్ట్ర రాజకీయాలపై ఎటువంటి ప్రభావం చూపదని అమర్నాథ్ ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు. వీరిద్దరి కలయిక వల్ల చంద్రబాబు లోకేష్లకు రాజకీయ గండం ఉందన్నది స్పష్టమవుతోందని అమర్నాథ్ వ్యాఖ్యానించారు.

## బెదిరించి డబ్బులు రోబరీ

7వ పేజీ తరువాయి

ఓల్డ్ ఏఎస్ఆర్ షాపింగ్ మాల్ దగ్గరకు వచ్చేసరికి వెనక నుంచి ముగ్గురు వ్యక్తులు ఒక నలుపు రంగు అప్రిల్లా స్కూటీపై వచ్చి కాకి వెంకటరమణను డబ్బులు ఇవ్వమని బెదిరించారు. దీంతో తన వద్ద డబ్బులు లేవని చెప్పడంతో స్కూటీపై వచ్చిన వ్యక్తుల్లో వెనక కూర్చున్న ఇద్దరు వెంకటరమణ చేతులు వెనుకకు లాగి పట్టుకోగా స్కూటీ నడిపిన వ్యక్తి ఫిర్యాది ఫ్యాంట్ జేబులో వున్నా రూ. 8400లు బలవంతంగా లాక్కొని బెదిరించారు. తర్వాత వెంకట రమణతో వున్న అతని స్నేహితులని నెట్టి వారి స్కూటీపై అక్కడినుంచి వెళ్లి పోయారు. బాధితుడు గతనెల 31వ తేదీన ద్వారకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం క్రైమ్ డీసీపీ నాగన్న ఆదేశాల మేరకు ఏడిసిపి గంగాధరం, సీపీఎస్ ఏడిసిపి సూర్య శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మేరకు విశ్వసనీయ సమాచారం మేరకు గతనెల 31 వ తేది సాయంత్రం నేరస్తుడు ఏవిఎన్ కళాశాల డౌన్ ప్రాంతానికి చెందిన వాసుపల్లి రాము (19)ను అరెస్ట్ చేశారు. మిగిలిన ఇద్దరు జువైనల్స్ను అబ్సెర్వేషన్కు తరిలించారు. వారి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

## దివంగత నేత వైఎస్ రాజశేఖర్రెడ్డి వర్ధంతి కార్యక్రమాల్లో ముత్తంశెట్టి

7వపేజీ తరువాయి



బాటలో ఆయన కుమారుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి కూడా ప్రజా సంక్షేమపాలన అందించి ఆయన వారసుడుగా నిలిచారని అన్నారు. వైయస్ఆర్ 12వ వర్ధంతి సందర్భంగా నా పిలుపుమేరకు వైసీపీ శ్రేణులు చేసిన ఈ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు ఎనలేనివని ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గంలో కార్పొరేటర్ వార్డు ప్రెసిడెంట్లు, మూడు మండలాల ఎంపిపిలు, వైస్ యంపిపిలు,జెడ్పిటీసీలు, యంపిటిసిలు, సర్పంచ్లు, ఆయా ఆయా పదవుల్లో ఉన్నవారు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి ప్రకటన

7వ పేజీ తరువాయి

టీడీపీ పోటీ అనివార్యమన్నారు. గెలుపే ధ్యేయంగా పోరాటం సాగించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా వైఎస్ఆర్సీపీ దొంగ ఓట్లను చేరుస్తారన్నారు. సమన్వయ కమిటీ సమావేశానికి విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు పీవీజీ ఆర్ నాయుడు, శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, దక్షిణ నియోజకవర్గ ఇన్ఛార్జిలు గండి బాబ్జీ , భీమిలి ఇన్ఛార్జి కోరాడ రాజుబాబు గీతం యూనివర్శిటీ చైర్మన్ ఎం.శ్రీభరత్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర పార్టీ నాయకులు, ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్, పీలా శ్రీనివాసరావు, కోళ్ల రాం ప్రసాద్, కొరారి దొరబాబు, ఒమ్మి సన్యాసిరావు, విఎస్ఎన్ మూర్తి, లొడగల కృష్ణ, గంట నూకరాజు, బొండా జగన్, విజయకుమార్, అరేటి మహేష్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు యువి ప్రణవ్ గోపాల్, చిక్కాల విజయ్ బాబు తదితర్లు పాల్గొన్నారు.

## మన పవన్ రావాలి.. మన'పాలన' మారాలి

### మండలంలో ఆర్భాటంగా జనసేనాని జన్మదిన వేడుకలు



కొయ్యూరు, సెప్టెంబర్2, ప్రభాతవార్త: 'మన పవన్ రావాలి, మన పాలన మారాలి' జనసైనికుల నినాదాలతో శుక్రవారం మండలకేంద్రం వేడెక్కిపోయింది. జనసేన అధినేత పవన్కళ్యాణ్ జన్మదినవేడుకలను శుక్రవారం మండలకేంద్రంలో మండలజనసైనికులు సాగినబుజ్జిబాబు, గూడెం లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజేంద్రపాలెం నుండి కొయ్యూరు వరకు భారీర్యాలీ నిర్వహించిన జనసైనికులు అటుపై రాజేంద్రపాలెంలో పవన్కళ్యాణ్ బర్త్డేకేక్ను కట్చేసి వృద్దులకు చీరలు పంపిణీచేసారు. ఈ సందర్భంగా జనసైనికులు మాట్లాడుతూ–నా సేవకోసం, నావంతు సాయం' కార్యక్రమంలో భాగంగా పార్టీకి స ఒచ్ఛంధ విరాళాలను సేకరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పవన్తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో పవన్కళ్యాణ్ సిఎం అయ్యేలా ప్రతీఒక్క కార్యకర్త, అభిమాని అవిరళకృషి చేయాలని దిశానిర్దేశం చేసుకున్నారు. జనసేన అధికారంలోనికి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరించారు. పవన్ కళ్యాన్కు, పార్టీకి అనుకూలంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో సెగ్గిభావన సాయిజయంతి, సూర్యప్రకాష్, వాసాసాయి, సిహెచ్సిద్దూ, కె.జ్యోతిస్వరూప్, దుచ్చరి రమేష్, గోకిరిశ్రీను పాల్గొన్నారు.

## పార్కింగ్ చేసిన బైకులే వాళ్ళు టార్గెట్

### క్రైం డిసిపి గంధం నాగన్న



ఆరిలోవ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: ఇంటి ముందు పార్కింగ్ చేసిన బైకులే టార్గెట్గా చేసుకొని పక్కా ప్లాన్తో బైకులను దొంగలిస్తూ చివరికి క్రైం పోలీసులకు చిక్కిన వైనం ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈమేరకు గురువారం ఆరిలోవ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో క్రైం డిసిపి గంధం నాగన్న మాట్లాడుతూ ఇంటి ముందు పార్కింగ్ చేసిన బైకులను దొంగలిస్తూ ఇద్దరు పట్టుబడ్డారన్నారు. దున్నరాజు అనే వ్యక్తి గత నెల 24వ తేదిన ఆదర్శనగర్ తన ఇంటి వద్ద హోండా యాక్టివా బైకును పార్కింగ్ చేశారు. మరుసటి రోజు ఉదయం ఇంటి ముందు పార్కు చేసిన తన బైకు కనబడకపోవడంతో ఆరిలోవలో పోలీసులకు పిర్యాధి చేశాడు. దీంతో క్రైం పోలీసులు రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టారు. జామి నవీన్ అనే వ్యక్తి తన స్నేహితుడితో కలిసి అదే బైక్పై చెక్కర్లు కొడతుండగా క్రైం పోలీసులు ఆ ఇద్దరు వ్యక్తులను అపి అనుమానం కలిగి అదుపులో తీసుకొని విచారణ చేపట్టగా వీరి వద్ద నుండి ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలో - 4, ఎంవీపీ స్టేషన్ పరిధిలో - 2, పరవాడ స్టేషన్ పరిధిలో - 1 బైకును మొత్తం దొంగలించిన 7 బైకులను దొంగలించినట్లు నిర్ధారణ అయినట్లు డిసిపి తెలిపారు. దీంతో నిందితుల వద్ద నుండి ఏడు బైకులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు జామి నవీన్ అదుపులో తీసుకొని ఆరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఈ కేసులో కీలక పాత్ర పోషించి చాకచక్యంగా నిందితులను పట్టుకున్న ద్వారకా జోన్ క్రైం సీ.ఐ. ఎస్. విజయకుమార్, ఎస్.ఐ. రుకమాంగదరావు, హెడ్ కానిస్టేబుల్ సి.హెచ్. రామ్చంద్రరెడ్డి, కానిస్టేబుల్ జె. మల్లేశ్వర్ మల్లిక్, గణేష్ను డిసిపి గంధం నాగన్న ప్రత్యేకంగా అభినంధించారు.

### బెదిరించి బలవంతంగా డబ్బులు లాక్కున్నారు...

కాకి వెంకటరమణ అనే వ్యక్తి ఆగస్టు 31వ తేదిన ఉదయం 4.30 గంటలకు ద్వారకా బస్సు స్టాండ్ నుంచి తన పని ముగించుకొని తిరిగి మద్దిలపాలెం వెళ్ళుతుండగా ద్వారకా నగర్ ఓల్డ్ ఎఎస్ఆర్ షాపింగ్ మాల్ దగ్గరకు వచ్చేసరికి వెనుక నుంచి ముగ్గురు వ్యక్తులు నలుపురంగు స్కూటీపై వచ్చి వెంకటరమణను అపి డబ్బులు ఇవ్వమని బెదిరించగా తన వద్ద డబ్బులు లేవని చెప్పడంతో స్కూటీపై వచ్చిన వ్యక్తుల్లో ఇద్దరు వ్యక్తులు వెంకటరమణ చేతులు పట్టుకొని అతన్ని బెదిరించి వానపల్లి రాము జేబులో నుంచి బలవంతంగా 8,400 రూపాయులు లాక్కొని వెళ్ళిపోయారు. దీంతో వెంకటరమణ ద్వారకా పోలీసులను ఆశ్రయించడంతో క్రైం డిసిపి గంధం నాగన్న ఆదేశాలు మేరకు ఎడిసిపి (క్రైం) డి. గంగాధరం, ఎడిసిపి (సిసిఎస్) డి. సూర్య శ్రావణ్ కుమార్ వారి ఆధ్వర్యంలో ద్వారకా క్రైం సీ.ఐ. ఎస్. విజయ్కుమార్, క్రైం ఎస్.ఐ.లు రుకమాంగదరావు, నిహార్ తన సిబ్బందితో రంగంలోకి దిగి దోపిడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను ఎవిఎన్ కాలేజ్ దగ్గరలో పట్టుకొని అదుపులో తీసుకున్నారు. అనంతరం వారి వద్ద నుండి 8,400 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు వాసుపల్లి రామును ఆరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. మరో ఇద్దరును జూవనల్ హోమ్కు తరలించినట్లు డిసిపి గంధం నాగన్న తెలిపారు.

## కుంకుమ అలంకరణలో గణపతి



చోడవరం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త: గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 3వ రోజు హరిద్రా గణపతి కుంకుమ అలంకరణలో కార్యసిద్ధి గణపతి స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి నిర్వహించారు.

## చోడవరంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



చోడవరం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త: చోడవరంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధి ప్రధాత అపర భగీరథుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించి జోహార్ వైఎస్సార్ అమర్ రహే వైఎస్సార్ అని చోడవరం కొత్తూరు సెంటర్లో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏడువాక సత్యారావు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా 108, ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైఎస్ దేనని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసులమ్మ, మాజీ జెడ్పీటీసీ ప్రస్తుత కోఆపరేటివ్ ప్రెసిడెంట్ బొడ్డేడ సూర్యనారాయణ, బీసీ సంఘం నాయకులు పినబోయిన అప్పారావు యాదవ్, మండల ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ పంచాయతీ మెంబర్ ఓరుగంటి నాగమణి నెహ్రూ బాబు పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, హారిక రామకృష్ణ యాదవ సంఘ అధ్యక్షుడు వాకాడ చిన్నారావు, వైవీశ్రీనివాస్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారే విచారణ అధికారులా?

### డీఆర్డీఏలో రూ.కోట్ల స్వాహా విచారణలో ఇదెక్కడి ప్రజాస్వామ్యం : ఇదెక్కడ చోద్యమంటున్న ఆర్టీఐ జిల్లా కన్వీనర్ ప్రసాద్



చోడవరం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త: ఉమ్మడి విశాఖ జిల్లా డీఆర్డీఏలో కోట్ల రూపాయల స్వాహాపై విచారణ జరిపించాలంటూ గత కొంతకాలంగా ఇటు ఆర్టీఐతో పాటు పలు ప్రజా సంఘాలు గొంతు చించుకుని అరుస్తున్నా నిధులు బొక్కేసిన ఉన్నతాధికారులు అవినీతి అధికారులను కొమ్ముకాస్తూ వస్తున్నారని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులనే విచారణ అధికారులుగా నియమించడమే ఇందుకు నిదర్శనమని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యదేవిక (ఆర్టీఐ) అల్లూరి సీతారామరాజు జిల్లా కన్వీనర్ దొండా ప్రసాద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీఆర్డీఏలో పలు అవినీతి అక్రమాలకు పాల్పడి కోట్లాది రూపాయలు ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేశారని పూర్తి ఆధారాలతో సీఈవో విజయవాడ వారికి ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. దీనిపై సీఈవో స్పందించి విశాఖ డీఆర్డీఏ పీడిని విచారణకు ఆదేశిస్తూ ఆర్సీ నెంబరు 91-20/బీ/ఎస్ఈఆర్పీ డీటీ 16.8.22గా పేర్కొన్నారు. కానీ పీడీ విచారణ చేయకుండా ఇంతకాలం డీఆర్డీఏలో అక్రమాలకు పాల్పడి కోట్ల రూపయాలు కాజేసిన వారినే విచారణ అధికారులుగా నియమిస్తూ విచారణ చేయాలని ఆదేశించడం శోచనీయమని ఇదెక్కడి ప్రజాస్వామ్యమంటూ ప్రసాద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారినే విచారణ అధికారులుగా నియమించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. అసలు డీఆర్డీఏలో ప్రజాస్వామ్యం వుందా అని ప్రసాద్ ప్రశ్నించారు. అవినీతిని పక్కదారి పట్టించేందుకే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిచే విచారణ చేయిస్తున్నారన్నారు. దీంతో దర్జాగా ఎంత అవినీతి చేసినా ఏమీ కాదన్న దీమాతో అధికారులు వున్నారన్నారు. ఈ విషయమై అన్ని ఆధారాలతో సీఎం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. థర్డ్ పార్టీచే విచారణ జరిపి డీఆర్డీఏలో జరిగిన ఇంకా అనేక రకాల అవినీతి అక్రమాలు వెలుగులోకి వచ్చి కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాలోకి చేరుతాయన్నారు. ఇప్పటికే వీపిపై ఐటీడీఏ పీవో, విశాఖ కలెక్టర్ వద్ద సమాచారం వుందని హెచ్ఆర్సీలో కూడా ఫిర్యాదులు చేశారని దొండా ప్రసాద్ వివరించారు. వెంటనే డీఆర్డీఏ పీడీ స్పందించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న విచారణ అధికారులను తప్పించి థర్డ్ పార్టీచే విచారణ జరిపించాలని లేనియెడల తీవ్రస్థాయిలో ఆందోళన తప్పదని స్వాహా చేసిన నిధులు కక్కించే వరకు వెనుకాడబోమని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక అల్లూరి జిల్లా కన్వీనర్ ప్రసాద్ హెచ్చరించారు.

## సంక్షేమానికి కేర్ ఆఫ్ అడ్రస్.. వైఎస్ఆర్



కొయ్యూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలోనేకాక దేశంలోనే సంక్షేమపథకాల అమలకు కేర్ ఆఫ్ అడ్రస్గా దివంగతముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచారని ఎంపిపి బడుగు రమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, మండల వైసిపి అధ్యక్షులు జల్లిబాబులు అభివర్ణించారు. శుక్రవారం మండలంలోని మండలంలోని నల్లగొండలో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి 13వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. గ్రామంలోని వైఎస్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్రప్రజల సంక్షేమమే తన సంక్షేమంగా భావించి వినూత్నరీతిలో సంక్షేమ పథకాలు అమలుచేసిన ఘనత వైఎస్దేనన్నారు. తండ్రి ఆశయాలను పుణికిపుచ్చుకున్న అతని తనయుడు ప్రస్తుత సిఎం జగన్ కూడా తండ్రిబాటలో నడుస్తూ మరిన్ని సంక్షేమ పథకాలు అమలుచేస్తూ తండ్రిని మించిన తనయుడుగా మారారని, మరలా జగన్నే సిఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో మహిళాధ్యక్షురాలు కొప్పురాజులమ్మ, స్థానికసర్పంచ్ జంపా రాజకుమారి, సీనియర్నేత గాడి సత్యనారాయణ, వైస్ఎంపిపి అంబటి నూకాలమ్మ, డౌనూరు ఎంపిటిసి బిడిజాన అప్పారావు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, చీడిపాలెం సర్పంచ్ సోమన్నదొర, ధోనిబాబ్జీ, పొట్టికపోతురాజు, సావిత్రి, శేఖర్, సుధాకర్, ప్రసాద్, రాజుబాబు, రీమెలగంగాధర్, నర్సింగమూర్తి, నర్సికృష్ణ పాల్గొన్నారు.

## మహిళా పోలీసుల సహకారంతో సారా పులుపును ధ్వంసం చేసిన డ్వాక్రా మహిళలు



కొయ్యూరు, సెప్టెంబర్2, ప్రభాతవార్త: మహిళాపోలీసుల సహకారంతో నాటుసారాపై దండెత్తిన డ్వాక్రామహిళలు పెద్దఎత్తున నాటుసారా పులుపును ధ్వంసంచేసిన సంఘటనిది. మండలంలోని చింతలపూడి పంచాయితీ పరిధిలోని గింజర్తి, సింగరాళ్లపాడు గ్రామాల్లో శుక్రవారం డ్వాక్రామహిళలు చైతన్యవంతమై నాటుసారా తయారీకేంద్రాలపై దాడులు నిర్వహించారు. 1200 లీటర్ల నాటుసారా పులుపును ధ్వంసంచేసారు. గింజర్తి, సింగరాళ్లపాడు గ్రామాల మహిళల మాదిరిగానే మిగతా గ్రామాల మహిళలు చైలతన్యవంతమై తమతమ గ్రామాలను నాటుసారారహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని పోలీసులు కోరుతున్నారు.

## అమ్మవారి ఆలయంలో జనసేన పార్టీ అధిపతి పవన్కల్యాణ్ పేరిట డా.గంగులయ్య పూజలు



పాడేరు,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త: జనసేన పార్టీ అధినేత, ప్రముఖ సినీహీరో పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా మన్య ప్రజల ఇలవేల్పు, పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఆలయంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జి డా.వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పార్టీ ఇన్చార్జి వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం నుంచి భారీఎత్తున ద్విచక్రవాహనాలతో, ఆటోలతో ర్యాలీగా పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వద్దకు వచ్చారు. అనంతరం అమ్మవారి ఆలయంలోకి పార్టీ ఇన్చార్జి గంగులయ్య ,పార్టీ శ్రేణులు కలిసి అమ్మవారి గర్భగుడిలోకి వెళ్లి పార్టీ అధినేత పవన్కళ్యాణ్ పేరిట ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను ఆలయప్రధాన అర్చకులు సుబ్రమణ్యశాస్త్రి అందజేసారు. కార్యక్రమంలో ఇన్చార్జి వంపూరు గంగులయ్యతో పాటు నందోలి మురళికృష్ణ,ప్రశాంత్,కమల్,కిట్లంగి పద్మ,దివ్యలత,దుర్గ, కోటేశ్వ రరావు పడాల్, భూపాల్, సురేష్, అశోక్,అనీల్, బాబురావు, మస్తాన్,మురళీకృష్ణ, సింహాచలం,టివి రమణ, త్రిమూర్తులు, పవన్, పార్వతి,మెగా ఫాన్స్ ప్రెసిడెంట్ డి.జగన్,వెంకట్, మధు, బాలు, ప్రతాప్, ప్రసాద్, మహేష్, నుర్మతి మాజీ ఎంపిటిసి సతక సత్యానారయణ జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజనరైతులకు పోడు భూములకు పట్టాలివ్వాలి




కొయ్యూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడుభూములను సాగుచేసుకుంటున్న గిరిజనరైతులకు విధిగా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సరుమూర్తి సూరిబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకై రైతులు ర్యాలీ, ధర్నా చేపట్టారు. అనంతరం డిటికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ 2006 అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలని, ప్రతీరైతుకు 10 ఎకరాలకు పట్టాలు మంజూరు చేయాలని, ఆర్ఓఎఫ్ఆర్పట్టాలకు బ్యాంకురుణాలు మంజూరు చేయాలని, పోడుసాగుచేస్తున్న రైతులపై అటవీశాఖ అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సిఐటియునేత వై.అప్పల నాయుడు, మల్లేశ్వరరావు, అమరావతి, ప్రభాకర్, గెమ్మెలి కొండలరావు, రమేష్, రంగారావు, రామారావు, పలువురు గిరిజనరైతులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**అరకులోయ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

గవర్నమెంటు డిగ్రీ కాలేజీ అరకు, గవర్నమెంటు మహిళా డిగ్రీ కాలేజీ అరకువేలి నందు ప్రవేశాల కొరకు ఇంటర్మీడియట్, తత్సమాన అర్హత కలిగిన విద్యార్థిని, విద్యార్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ప్రభుత్వం వారు సెప్టెంబర్ 10న గడువును పెంచియున్నారు. అర్హత గల వారు ప్రవేశముల కొరకు దరఖాస్తు చేసుకొనుటకు కళాశాల యందు సంప్రదించవలసిందిగా ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్‌నాయక్, డా.సిహెచ్.రామకృష్ణలు తెలిపారు.

## కాఫీ రైతుల బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

**అరకులోయ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



1 సెప్టెంబర్ 2018 నుండి శుక్రవారం వరకు కాఫీ రైతులకు రావలసిన బకాయి తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అరకు వెల్లి మండలం సుంకర మెట్ట పంచాయితీ రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది. గిరిజన కాఫీ రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గెమ్మెలి చిన్నబాబు మాట్లాడుతూ కాఫీ రైతులకు 2018 నుండి 2022 వరకు చెల్లించవలసిన బకాయి నేటి వరకు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. సుంకరమెట్ట పంచాయితీ కాఫీ రైతు సంఘం పంచాయితీ సెక్రటరీ సిహెచ్. గురుమూర్తి, సహాయ కార్య దర్శులు సి.రాజు, చిట్టిబాబు, కెస్సో, మహదేవ్, అధ్యక్షులు బి.మనస్వయ్యరావు, ఉపాధ్యాయులు కె.పోతురాజు, కె.రాజకిరణ్, జి.రామస్వామి, కె.ప్రసాద్, కాఫీ రైతులకు పాల్గొన్నారు.

## దివంగత నేత వైఎస్సార్‌కు వాడవాడల ఘన నివాళి

**గొలుగొండ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



దివంగత నేత స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు వాడవాడల ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. జోగింపేట కూడలిలో మండలం వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిహెచ్ నాగపురంలో సర్పంచ్ యలమంచిలి రఘు రామచంద్రరావుఅధ్యర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాతకృష్ణదేవిపేట సర్పంచ్ పండిరి సత్యం నాయుడు ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎఎల్ పురం సర్పంచ్ లోచుల సుజాత అధ్యక్షతన నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన ప్రజలకు చేసిన సేవలు గుర్తు చేశారు. ప్రజలు గుండెల్లో శాశ్వతంగా స్థానం సంపా దించుకున్న ఏకైక వ్యక్తి వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. చోద్యంలో రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ బొండల రాజు మండల వైస్ ఎంపీపీ సుర్ల అవినారాయణ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొత్తమల్లంపేట సర్పంచ్ పాలిరెడ్డి రాజబాబు అధ్యక్షతన వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యకర్తలు వార్డ్ మెంబర్‌లు పాల్గొన్నారు. గొలుగొండ సర్పంచ్ కసిపల్లి అప్పారావు (బుజ్జి) మాజీ ఎంపీటీసీ గడెం ఈశ్వరరావుతో కలిసి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. జోగింపేట జంక్షన్‌లో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ మండల వైఎస్సీ యువజన అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

**భీమునిపట్నం, సెప్టెంబర్2 ప్రభాతవార్త**



శుక్రవారం నాడు భీమిలి 3వ వార్డులో పండిట్ నెహ్రూ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులకు తన సొంత నిధులతో పుస్తకాలు పెన్నులు పెన్సిల్‌లు క్రాప్స్ బాక్సులు స్కేళ్లు స్టడీ మెటీరియల్స్ 3వ వార్డు ఇన్‌చార్జ్ మైలపల్లి షణ్ముఖరావు, స్కూల్ కమిటీ చైర్మన్ రాంభుక్త దేవి చేతులు మీదుగా విద్యార్థులకు అందించడం జరిగింది. పాఠశాల హెచ్‌ఎం సంతోష్ కుమార్, 3వ వార్డు అధ్యక్షులు అల్లిపల్లి నర్సింగ్‌రావు, సీనియర్ నాయకులు బింగి హరి కిరణ్ రెడ్డి, వాసు పల్లి కొండబాబు, కదిరి ఎల్లాజీ, వాసుపల్లి ఎల్లాజీ రావు, కొండ్రు రాముసూర్యుడు, అవనర్తి సూర్య ప్రకాష్, బాకీ రమణ రెడ్డి, కర్రూరి నాగేంద్ర, చెల్లూరి గౌరి నాయుడు, జి.నరేంద్ర కుమార్, కంఠభుక్త ముత్యాలరావు, బోని సంజీవరావు, ఎచ్చెర్ల హరి, భాగం స్వాతి సుధాకర్, వి.జగ్గారావు, ప్రగడ చంటి, బోని శ్రీను ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎల్‌పి సెట్ హిందీ ఎంట్రన్స్ వారికి కౌన్సెలింగ్ తేదీ ఎప్పుడు?

**భీమునిపట్నం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

2021-22 ఆర్థిక సంవత్సరంలో ఎల్.పిసెట్ హిందీ ఎంట్రన్స్ 2021 జూన్‌లో నిర్వహించి, ఫలితాలు కూడా వెల్లడించి, ర్యాంకులు కూడా ప్రకటించి, కౌన్సెలింగ్ తేదీలు కూడా ఇచ్చి మరల వాయిదా వేసారని అయితే ఇంతవరకు జాయినింగ్ నిర్వహించలేదని ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్ కృష్ణారావు తెలిపారు. ఈ పాటికి వారికి ట్రైనింగ్ కూడా పూర్తి కాలసియున్నదని అన్నారు. రాష్ట్రంలో చాలా మంది అర్హత సాధించి ఇప్పటికే నిరాశతో ఉన్నారని చెప్పారు. హిందీ భాష అభివృద్ధి చెందాలంటే కౌన్సెలింగ్ ప్రకటించాలని ఆయన కోరారు.

## మాదకద్రవ్యాల సేవించడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన

**భీమునిపట్నం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



కమిషనర్ ఆఫ్ పోలీస్ వైజాగ్, జాయింట్ డైరెక్టర్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విశాఖ పట్నం వారి ఆదేశాల ననుసరించి తగరపువలస కృష్ణ డిగ్రీ కాలేజ్‌లో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే అనర్ధాలపై, వాటిని కలిగి ఉంటే పడే శిక్షలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. అంతేకాకుండా ఎస్.ఇ బి ఇన్‌స్పెక్టర్ వి.రామకృష్ణ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు సంబంధించి ఎలాంటి సమాచారం అయినా టోల్ ఫ్రీ నంబర్ 14500 తెలియజేయాలని, ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఎస్‌ఇబి స్టేషన్ ఎస్ఐ డి.పద్మావతి, సిబ్బంది వీరభద్రరావు, కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్, అధ్యాపకులు, సంతపేట సచివాలయం మహిళా పోలీస్, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర దంపతులకు ఘన సన్మానం

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



తమ కాలనీకి సీసీ రోడ్డు నిర్మించినందుకు గానూ ముంచంగిపుట్టులోని జెడ్పీ అతిథి భవనానికి ఆనుకొని ఉన్న అంబేద్కర్ కాలనీకి చెందిన వారు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులను ఘనంగా శుక్రవారం సన్మానించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు గానూ కాలనీ వాసులంతా జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రని ఆమె స్వగృహంలో ప్రత్యేకంగా సన్మానించారు. తమ కాలనీకి రూ.5లక్షల జిల్లా పరిషత్ నిధులతో రహదారి నిర్మించినందుకు గానూ కృతజ్ఞతలు తెలిపారు. సీసీ రోడ్డు లేక ఇప్పటి వరకూ చాలా ఇబ్బందులు పడ్డామని తమ అభ్యర్థనను మన్నించి రహదారిని నిర్మించినందుకు కాలనీవాసులందరి తరఫున ధన్యవాదాలు తెలిపారు. మాలయ్య, రాజేష్‌పాల్, బోడురాజు, సత్యారావు, కామేష్, దమయంతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**పీఎంపాలెం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ కౌన్సిల్ చైర్మన్ సిరాజుద్దీన్ జన్మదినం సందర్భంగా లీనా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మద్దిలపాలెం జీవీఎంసీ ప్రైమరీ హై స్కూల్ విద్యార్థులకు సుమారు 300 విద్యార్థులకు బుక్స్ స్టేషనరీ కిట్లు అందజేశారు. చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పాడి కృష్ణవేణి మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చాలా ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులకు పుస్తకాలు బట్టలు, పేదలకు చీరలు, ఆహార పంపిణీ కార్యక్రమాలు చేస్తున్నామని ఆమె తెలియజేశారు. ట్రస్ట్ మెంబర్ తోట శ్రీనివాస్, స్కూల్ హెచ్‌ఎం కే అరుణ కుమారి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ పుట్టినరోజున పలు సేవా కార్యక్రమాలు

**మాడుగుల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



జనసేన అధినేత సినీ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మాడుగుల్లో శుక్రవారం జన సైనికులు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. మాడుగుల జనసైనికులు రొబ్బా మహేష్ ఆధ్వర్యంలో అందులో భాగంగా మాడుగుల బస్ స్టాండ్ ఆవరణలో కేక్ కటింగ్, పేదలకు చీరలు పంపిణీ, వృద్ధాశ్రమంలో వృద్ధులకు చీరలు, పండ్లు, రొట్టెలు పంపిణీ, మాడుగుల గెడ్డబడి, గదబురులో చదువుతున్న పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ పంపిణీ, మాడుగుల 30పడకల ప్రభుత్వ హాస్పటల్‌లో రోగులకు మంచాల దగ్గర కూర్చోడానికి పీటలు 10బెంచీలు, రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. వై సీతారాం, దాసరి అచ్యుతా రావు,అప్పల నాయుడు, పీస సురేష్, దయ్య యాదవ్, కల్లాపు రమేష్, గళ్ల గణేష్, మంచాల శివ, రొక్కొట్టి నూకరాజు, లోకేష్, అప్పి, అచ్యుతా రావు, కోర్ల చిన్నా, సంతో నూకరాజు పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రతపై అవగాహన



**పీఎంపాలెం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

విశాఖపట్నం జోన్ 3 డివిజన్‌లో విద్యుత్ భద్రతపై అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం 5గం.లకు చిలుకూరి లే అవుట్ భీమిలిలో జరిగింది. ఈ అవగాహన సదస్సుకు జోన్ 3 డివిజనల్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాస్‌రావు అధ్యక్షత వహించారు. పోలాకి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది ఫీల్డ్ లో మరమత్తులు చేస్తున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలి పారు. భీమిలి ఎడియి రమేష్ మాట్లాడుతూ ఫీల్డ్‌లో సిబ్బంది పనిచేస్తున్నప్పుడు డబుల్ ఫీడింగ్స్ లేకుండా చూసుకొని పనిచేయాలని సూచించారు. సత్యనారాయణ పెందుర్తి ఎడియి సదస్సు కు వచ్చిన సిబ్బందిని ఉత్తేజం కలిగిస్తు సిబ్బంది 33 కెవి/11 కెవి/ఎల్‌టి లైన్ల మధ్య తగు దూరం పాటిస్తూ పనిచేయాలని సూచించారు. ఆనందపురం ఎడియి కిరణ్ కుమార్ మాట్లా డుతూ ఫీల్డ్‌లో కండక్టర్ లూజ్ స్పేన్ లేకుండా చూసుకోవాలని తదనుగుణంగా ప్రమాదాలు ఎలా నివారించవచ్చో తెలియచేశారు. గోపాలపట్నం ఎడియి ఆర్.రామునాయుడు మాట్లా డుతూ సబ్ స్టేషన్ ఆపరేటర్స్ సిబ్బందికి లైన్ క్లియర్ ఇచ్చినప్పుడు ఫీల్డ్ సిబ్బంది తీసుకోవల సిన జాగ్రత్తలు తెలియచేశారు. డివిజనల్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాస్‌రావు సిబ్బంది అందరిచేత భద్రతపై ప్రమాణం చేయించారు. ఈ అవగాహన సదస్సులో జోన్ 3 డివిజన్‌లో వున్న అసిస్టెంట్ ఇంజనీర్స్, జూనియర్ ఇంజనీర్స్, లైన్ ఇన్‌స్పెక్టర్స్, లైన్‌మెన్‌లు, గ్రేడ్2 జెఎల్‌ఎంలు, సబ్ స్టేషన్ ఆపరేటర్స్ సిబ్బంది సుమారు 300 మంది హాజరు అయ్యారు.

## రాజ్మా విత్తనాల పంపిణీ

**జి.మాడుగుల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



ఎంపిడీవో ఆర్.ఎల్.సింగార్భ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయితీ నందు రాజ్మా విత్తనములు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిటీసీ, సర్పంచ్ గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొరపల్లిలో స్కూలును ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## మహానేతకు ఘన నివాళి

**జి.మాడుగుల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆ మహానేతకు మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజు, వైఎస్ ఆర్‌సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డా.మత్స్యరాస వెంకటలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు కార్యకర్తలతో కలసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జి.మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, పాల ప్యాకెట్లను అందజేశారు. వెంకటలక్ష్మి మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో ఎప్పటికీ జీవించే ఉండే నాయకుడు డా.వైఎస్ రాజశేఖర రెడ్డిని తెలిపారు. జి.మాడుగుల మాజీ ఎంపిపి వెంకటగంగరాజు, మాజీ ఎంపిటీసీ బాలయ్య దొర, రెడ్డి బాబు, వైయస్ ఆర్ సిపి పాడేరు, జి.మాడుగుల మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జి.మాడుగుల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



ఏఈ వెంకటరమణ, ఎల్ఐ మహమ్మద్ షాజహాన్ పర్యవేక్షణలో శనివారం 3న జి.మాడుగుల మండలంలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందని పాడేరు కన్‌స్ట్రక్షన్, ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.మల్లికార్జునరావు తెలిపారు. పాడేరు నుండి జి.మాడుగుల వస్తున్నటువంటి 33 కెవి లైన్‌లో పాడైపోయి ఉన్నటువంటి విద్యుత్ స్తం భాలు మార్పు చేయుటకు, లైన్ మధ్యలో పోల్స్ వేయుటకు, లైన్ మీద వాలిన చెట్లు కొమ్మలు తొలగించుటకు, ఇతర నిర్వహణ పనుల నిమిత్తం ఉదయం 9 గం.ల నుండి మధ్యా హ్నం 3 గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుంది. జి.మాడు గుల మండలంలోని విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతున్నామని తెలిపారు.

## పసువిజ్ఞాన బడి కార్యక్రమం



**జి.మాడుగుల, సెప్టెంబర్2 ప్రభాతవార్త**

పసువిజ్ఞాన బడి సందర్భంగా 20 మంది రైతులకు లంపీ స్కిన్ డిసీజ్‌పై అవగాహన కార్యక్రమం చెయ్యడం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధి డా.రాజా రవికుమార్ హాజరు అయ్యారు. డా.సృజన కుమారి స్థానిక డాక్టర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## స్కిల్ హబ్‌లలో ఉచిత ఉపాధి శిక్షణలు : డా.రోహిణి

**పాడేరు,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, రంప చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో స్కిల్ హబ్‌లు ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ జిల్లా అధికారి డా.పి.రోహిణి తెలిపారు. ఈ స్కిల్ హబ్‌ల ఏర్పాటులో భాగంగా పాడేరు స్కిల్ హబ్‌లో 30 మంది నిరుద్యోగ యువతకు డాటా ఎంట్రీ ఆపరేటర్ (కంప్యూటర్) కోర్సులో, రంప చోడవరం స్కిల్ హబ్‌లో 30 మంది యువతకు జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. కంప్యూటర్ కోర్సులో శిక్షణకు డిగ్రీ పాసై, 18 నుండి 35 సం.ల వయసు కలిగిన యువతీ యువకులు, జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సులో శిక్షణకు పది, ఇంటర్మీడియేట్ ఉత్తీర్ణులైన యువతీ, యువకులు అర్హులని తెలిపారు. ఈ నెల 12 నుండి ప్రారంభం కానున్న ఈ శిక్షణకు ఆసక్తి, అర్హతలు గల యువతీ యువకులు ఈ నెల ఐదవ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సులో శిక్షణ పొందగోరు వారు ఈ నెల ఐదవ తేదీ లోగా 81796-13081, 83318-90681 నంబర్ల లో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, కంప్యూటర్ కోర్సులో శిక్షణ పొందగోరు వారు ఈ నెల ఐదవ తేదీ లోగా 90147-67230, 63026-36174 నంబర్లలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని డా.రోహిణి వివవరించారు. ఈ శిక్షణ హబ్‌లలో శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆమె స్పష్టం చేశారు.

## గురుపల్లిలో అన్నసమారాధన

**పాడేరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



శ్రీ వినాయక చవితి సందర్భంగా గురుపల్లి కోలనీ వద్ద కాడేలి వైస్ సర్పంచ్ పసుపుల బుల్లేశ్వరి తన భర్త (వైసీపీ మండల పార్టీ ఉపాధ్యక్షుడు) పసుపుల సత్యనారాయణ ఆర్ధిక సహాయంతో గురువారం అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించారు. కాడేలి సర్పంచు వనుగు బసవన్నదొర, లగిశపల్లి సర్పంచు లకే.పార్వతమ్మ, కాడేలి ఎంపిటీసీ లకే రామకృష్ణ పాత్రుడు, గ్రామస్తులు వి.ఆనందు, పి.కాంతారావు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**పాడేరు, సెప్టెంబర్2, ప్రభాతవార్త**

సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహా నాయకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా హుకుంపేట పంచాయితీ ఆఫీసులో ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమీషన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ సురేష్ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అండ్ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ విద్యార్థి విభాగం అధ్యక్షులు, హుకుంపేట సర్పంచు పూర్ణిమ, సచివాలయం సిబ్బంది, మహానేత వై.ఎస్ రాజశేఖర రెడ్డిని స్మరిస్తూ నివాళులు అర్పించారు. సురేష్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సురేష్ కుమార్ సచివాలయం సిబ్బందికి నేత బ్యాగ్‌లను సరఫరా చేశారు.

## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం పాడేరు మండల శాఖ అధ్యక్షులుగా బాకూరు

**పాడేరు, సెప్టెంబర్2, ప్రభాతవార్త**



గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం పాడేరు మండల శాఖ ఎన్నికలు నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షులుగా బాకూరు సోమరాజు ప్రధాన కార్యదర్శిగా సభడ చంద్రబాబు, అధ్యక్షులుగా తాంగుల రంగారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా టి.దామోదరం ఎం.సత్యం పడాల్, జి.ఈశ్వరరావు, కే.దిలీప్ కుమార్, జాయిన్ జాయింట్ సెక్రటరీగా ఎన్.నలిని, ఎస్.ఎస్.ఆర్.పడాల్, బి.కొండబాబు, ఎస్.హరి, రామారావు, మహిళ కార్యదర్శులుగా సిహెచ్.ఎస్తేరురాణి, ఎస్.కృష్ణవేణి, కోశాధికారిగా వి.వరప్రసాద్, మహిళా ప్రతినిధులుగా కే.శారద, కె.ఈశ్వరి, ఎస్.దేవుడమ్మ, సిహెచ్.కుమారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఎన్.ఈశ్వరి, వి.భాగ్య, ఆర్.కావ్య, ఎన్నికయ్యారు.

## జన సైనికుల భారీ బైక్ ర్యాలీ

**మాడుగుల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

జనసేన అధినేత సినీనటుడు పవన్ కళ్యాణ జన్మదిన పుష్కరించుకుని మాడుగుల నియోజవర్గంలో పెద్ద ఎత్తున శుక్రవారం బైకు కార్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలో గల నాలుగు మండలాలను కలుపుతూ భారీ బైక్, కార్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో అత్యధికంగా జనసైనికులు పాల్గొన్నారు. ఈసారి ఎలాగైనా సరే మాడుగులు నియోజకవర్గంలో జనసేన జెండా తప్పనిసరిగా ఎగరవేసి నియోజకవర్గ విజయాన్ని పవన్ కళ్యాణ్‌కి బహుమతిగా ఇస్తామని జనసైనికులు తెలియజేశారు. నియోజకవర్గంలో బైక్, కార్ ర్యాలీతోపాటు ప్రతి మండల హెడ్ క్వార్టర్‌లో కేక్ కటింగ్ అత్యధికంగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో నాలుగు మండలాల్లో ఉన్న జనసైనికులు అందరూ పాల్గొన్నారు.

## అపర భగీరథుడా అందుకో మా నివాళి

### దేశానికే గర్వకారణం జగన్మోహన్ రెడ్డి పాలన -వైఎస్ఆర్ కుటుంబంతో ప్రయాణం చేయడం అదృష్టం -ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు



**మాడుగుల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

ఉమ్మడి రాష్ట్రంలో అపర భగీరధునిగా పేరు పొందిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన సువర్ణ అధ్యాయమని, అటువంటి కుటుంబంతో కలిసి పని చేయడం పూర్వజన్మ సుకృతం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. శుక్రవారం దేవరపల్లి మండలం కొత్తపేటలో జరిగిన వైఎస్సార్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని ఆ మహా నాయకునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహా వ్యక్తి తన యుడుగా పాలన సాగిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన దేశానికి ఆదర్శమన్నారు అటు వంటి కుటుంబంతో కలిసి పనిచేయడం అదృష్టమని చెప్పారు. ముందుగా ఆయన శ్రీ పైడితల్లి అమ్మవారి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశాఖ జిల్లా పరిషత్ స్త్రీ శిశుసంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, మాడుగుల నియోజకవర్గం ఇన్‌చార్జి, కె.కోటపాడు మం డల జెడ్పీటీసీ ఈర్లే అనురాధ, దేవరాపల్లి మండల పరిషత్ అధ్యక్షులు, కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రి సత్యం, గ్రామ సర్పంచ్ రోంగలి వెంకటరావు, కొత్త పెంట ఎంపీటీసీ మజ్జి దేవిరాజు ములకలాపల్లి గ్రామ సర్పంచ్ గొర్లే అన్నపూర్ణ రామకొండల రావు, గ్రామ సర్పంచ్ గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలతో కలసి గ్రామంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవి ష్కరణ చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయంభవనం, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్ర, గ్రామీణ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, అంగ న్వాడీ భవనం, నాడు-నేడు కార్యక్రమంలో పాఠశాల భవనాలు ఆధునీకరణ చేసిన పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షులు యర్రా అప్పారావు, దేవరాపల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కిలపర్తి భాస్కర రావు, జిల్లా కేంద్రం సహకార బ్యాంకు డైరెక్టర్ చల్లా సత్యనారాయణ, మాడుగుల నియోజక వర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సేనాపతి కొండలరావు, కె.కోటపాడు మండల పరిషత్ అధ్యక్షులు రెడ్డి జగన్ మోహన్, మాడుగుల మండల పరిషత్ అధ్యక్షులు వేమవరపు రామ దర్మజా (పెదబాబు), చీడికాడ మండల పరిషత్ అధ్యక్షులు కురచా జయమ్మ నారా యణ మూర్తి, మాడుగుల జెడ్పీటీసీ కిముడు రమణమ్మ చీడికాడ మండల జెడ్పీటీసీ లాలం శారదాదేవి జానకీరాం, దేవరాపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉగ్రోకుల గంగా భవాని అప్పారావు, దేవరాపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షులు చింతల బుల్లి లక్ష్మి సత్య వెంకట రమణ, మాడుగుల మండల పరిషత్ ఉపాధ్యక్షులు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు తాలపురెడ్డి రాజారామ్, మాడుగుల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస రావు, చీడికాడ మండల పరిషత్ ఉపాధ్యక్షులు దరిమిశెట్టి స్వాతి కొండబాబు, చీడికాడ మం డల పరిషత్ ఉపాధ్యక్షులు కీముడు దేముడమ్మ కె.కోటపాడు మండల పరిషత్ ఉపాధ్యక్షులు లెక్కల నాగ విజయలక్ష్మిగా కె.కోటపాడు మండల పరిషత్ ఉపాధ్యక్షులు రోంగలి సూర్యనారా యణ, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు వరదపురెడ్డి సింహాచలం నాయుడు, దాడి జగన్, అదిరెడ్డి వెంకటరావు, కోట్ల శ్రీనివాసరావు దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, చీడికాడ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోల్లవిల్లి రాజబాబు, దేవరా పల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కర్రి సూరి నాయుడు, చీడికాడ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు గొల్లవిల్లి స్వామినా యుడు, కె.కోటపాడు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు గొర్రె పోటు వెంకట రావు, దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షు రాలు రోంగలి నారాయణమ్మ, కె.కోటపాడు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభా గం అధ్యక్షురాలు పైలా అమ్మాజీ, చీడికాడ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు కురచా కుమారి తదితరులతోపాటు అన్ని మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, కోపరేటివ్ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి హెూమం

**చోడవరం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

స్థానిక స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న గణపతి నవరాత్రి మహెూత్సవంలో భాగంగా మూడో రోజున శుక్రవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన లక్ష్మిగణతో హెూమం ఘనంగా జరిగింది. ఎం.వి సాగర్ దంపతులచే నిర్వహించిన ఈ హెూమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో జరిగింది. కాగా గణపతి ఉత్స వాల్లో శుక్రవారం స్వామివారు కుంకుమ వర్ణంలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణ భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదల స్వీకరించారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**యలమంచిలి, సెప్టెంబర్2 ప్రభాతవార్త**



వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో మెయిన్ రోడ్ ఆర్టీసీ కూడలిలో వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు మాజీ డిసిసిబి చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్ రమణ కుమారి ఎంపీపీ బోధకు గోవింద్ నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ మహా నేత జన హృదయం గల నేత వైయస్ రాజశేఖర్ రెడ్డిని పేదల పాలిటీ ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని తీసుకొచ్చిన మహానుభావుడని అలాంటి నేతను కోల్పోవడం మన దురదృష్టకరమని ఎప్పటికీ అందరి గుండెల్లో నిలిచిపోయే వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు గుప్త వైసీపీ పట్టణ అధ్యక్షులు దొర మండల అధ్యక్షుడు త్రినాధ్ కొండబాబు శేఖర్ పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాకు అంతరాయం

**యలమంచిలి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన మంచినీటి వనరులైన సుందరపల్లి హెడ్ వాటర్స్ వర్క్స్ నుండి మంచినీటి సరఫరా చేయు మోటారు మరమ్మత్తులు గుర్రై, పురుషోత్తం లైన్ కొత్తూరు గ్రామ సమీపంలో పంపిణీ పైప్‌లైన్ పగిలిన కారణంగా యలమంచిలి పురపాలక సంఘ పరిధిలో నాలుగు నుండి 19 వార్డు, 25వ వార్డు పాత వీధి తులసీ నగర్ ఓరుగంటి వారి వీధి రంగ వారి వీధి ఉలకపేట ఎస్సీ కాలనీ కాగ్వాన్ వీధి ధర్మవరం కోర్టు పేట గాంధీ నగరం కొత్తపేట యాదాద్రి కాలనీ నెహ్రూ నగర్ ద్వారకా నగర్ ఫైర్ ఆఫీస్ కాలనీ ఎన్టీఆర్ కాలనీ రామ్‌నగర్, ఎస్ఆర్ కాలనీ మంచినీరు సరఫరా 3 నుండి 8వతేదీ వరకు నీటి సరఫరా జరగదని, పైన తెలిపిన వార్డులకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయబడుతుందని మున్సిపల్ అధికారులు తెలియజేశారు.

## డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌గా జె.లక్ష్మణ్ రావు



**యలమంచిలి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

యలమంచిలి డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీ సర్‌గా జె.లక్ష్మణ్ రావు శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన విశాఖ పట్నం జిల్లా విద్యా శాఖ అధికారి వారి కార్యాలయంలో అసిస్టెంట్ డైరె క్టర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై యలమంచిలి డిప్యూటీ డీఈవోగా నియమితులయ్యారు. ఈ కార్యక్రమం లో పిఆర్పియూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల విశ్వేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ పెద్ద నాయుడు, ప్రధానోపాధ్యాయులు సంఘం అధ్యక్షులు జంపపాలెం ప్రధానోపాధ్యాయులు ఏవి.హెచ్.శాస్త్రి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పదవి బాధ్యతలు స్వీకారానికి హాజరయ్యారు.

## పరారైన గంజాయి నిందితుని అరెస్ట్

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

గంజాయి రవాణాలో గతంలో పరారైన గంజాయి నిందితుడును ముంచంగిపుట్టు పోలీసులు పట్టుకున్నారు. అందుకు సంబంధించి స్థానిక ఎస్ఐ రవీంద్ర విలేకర్లకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం మండల కేంద్రం నుంచి జోలాపుట్టు వెళ్లే మార్గంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తూ ఉండగా ఆ సమయంలో కించాయిపుట్టు నుంచి మండల కేంద్రానికి కాలినడకన వస్తున్న యువకుడు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నిం చాడు. దీనిని గమనించిన పోలీసులు అతనిని పట్టుకుని పారిపోవడానికి గల కారణాలను విచారించగా 2022 సం. జూన్ నెల 3న మండలంలో గల బంగారు మెట్ట పంచాయితీ కేంద్రం సమీపంలో 120 కిలోల గంజాయి రవాణా కేసులో ఉండి పరారైన సునేంద్రగా గుర్తించారు. అప్పటిలో గంజాయి అక్రమ రవాణాలో ఎనిమిది మంది అరెస్ట్ అవగా సునేంద్ర ఒక్కడే పరారి అయ్యాడు. దీంతో అరెస్టు చేసి గురువారం కోర్టుకు తరలించడం జరిగిందని ఎస్ఐ రవీంద్ర తెలిపారు.

## స్కోడా అత్యధిక వృద్ధి

**విశాఖపట్నం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

స్కోడా ఆటో దేశంలో అత్యధిక ఉత్పాదక వృద్ధి పొందిందని స్కోడా ఆటో ఇండియా డైరెక్టర్ జాక్ హెూలిస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచంలో స్కోడా ఆటోకు ఇది ఒక మైలురాయి వంటిదని ఈ విజయాన్ని సాధించిన ఘనత బృందాలకు మా భాగస్వాములకు ఈ బ్రాండ్‌పై ఉన్న నమ్మకమే ఈ ఘనత సాధించేలా చేసిందన్నారు. ఇండియా టు జిరో అనేది మేడ్ ఫర్ ఇండియా ఎంక్యూబి ఎఓ ఇన్ ఫ్లాట్‌ఫాంలో ఉందన్నారు. స్కోడా ఇండియా దేశంలో 2.0 కస్టమర్ సంతృప్తి మార్గంలో కొనసాగుతుందన్నారు. ఆగస్టు 2022 నాటికి సంస్థ 4.222 కార్లను అమ్మకాలు చేసిందన్నారు.

## తిప్పనపుట్టుగలో కబడ్డీ టోర్నమెంట్

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



ఈదుపురం పంచాయతీ తిప్పనపుట్టుగ గ్రామంలో మండలస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. వినాయక నవ రాత్రుల 54వ వార్షికోత్సవం సంద ర్భంగా ఈ టోర్నమెంట్‌ను సిఐ డి.వి.వి. సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్తు ప్రసాద్, వైస్ ఎంపిపి దువ్వు వివేకానందరెడ్డి, నర్తు ప్రేమ్‌కుమార్, తిప్పన దాలయ్యరెడ్డి, చిట్టిబాబు, రత్నాల తారకేశ్వరరావు, జగ్గారావు, కామేష్‌రెడ్డి, దేవ్ మజ్జి, కొయ్యగోపాల్, బోర కుమార్, రాజేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ 51వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసైనికులు, నియోజకవర్గ నాయకులు దాసరి రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి, బైపల్లి ఈశ్వరరావు, నాగుల హరిబెహరా, తదితరుల ఆధ్వర్యంలో గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఇచ్ఛాపురం, కంచిలి, సోంపేట, కవిటిమీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. లొద్దపుట్టిలో తిప్పన సురేష్‌రెడ్డి ఏర్పాటుచేసిన స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే అక్కడే రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద జనసేన స్థూపం జెండా ఆవిష్కరించారు. కేశుపురం గ్రామంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన శిబిరాన్ని తిప్పన నీలవేణిరెడ్డి ప్రారంభించారు. 211 మందికి బిపి, షుగర్, ఇసిజి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## వైఎస్సార్ ఆశయాలను కొనసాగిద్దాం



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. రాజశేఖర్‌రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా బస్టాండ్‌లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హాస్పిటల్‌లో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ కార్పోరేషన్ చైర్మన్, నర్తు రామారావు, సీడ్ ఏపీ చైర్మన్ సాడిశ్యాంప్రసాద్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ చల్ల సుగుణ, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపిపి బోర పుష్ప, పట్టణ పార్టీ అధ్యక్షులు కాళ్ల దేవరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, స్వచ్ఛభారత్ కార్పోరేషన్ డైరెక్టర్ కృష్ణరౌళో, చాట్ల తులసీదాస్‌రెడ్డి, బార్ల నాగభూషణం, గుజ్జు తారకేష్‌రెడ్డి, బలివాడ ప్రకాష్ పట్నాయక్, రెయ్యి నారాయణ, ఉప్పాడ చిన్నబాబురెడ్డి, పిలక యాదవరెడ్డి, దక్కత లోకనాధరెడ్డి, ప్రత్తి అన్వేష్, కరుణకుమార్, ధర్మతేజ, ఉప్పాడ చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, నౌపడా గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్సార్ 13వ వర్ధంతి సందర్భంగా వైసిపి శ్రేణులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిస్తూ వైఎస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం జెడ్పీటిసి పాల వసంతరెడ్డి ఆధ్వర్యంలో హెచ్‌ఎన్‌పేట వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి వైకాపా నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. బోరుభద్రలో వైఎస్సార్ వర్ధంతి వేడుకల్లో భాగంగా ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, ఎంపిటిసి ప్రతినిధి చింతాడ చిన్నారావు, వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ప్రతినిధులు నక్క భీమారావు, పొంద రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోత సతీష్, సర్పంచ్‌లు బుడ్డా మోహన్‌రెడ్డి, పిలక రవికుమార్‌రెడ్డి, పాల మహేష్‌రెడ్డి, రెయ్యి రామిరెడ్డి, ఎన్ని మన్మథరావు, తైనారాయణ, ముదిలి సంజీవరావు, లోపింటి రాములు, చింతాడ చిన్నారావు, వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల పరిధిలో వరి సాగు చేస్తున్న రైతులందరూ తమ పంట పొలాల్లో ఈక్రాప్‌ను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీలక్ష్మి తెలిపారు. సంతబొమ్మాళి రైతు భరోసా కేంద్రంలో గ్రామ స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల్లో ఈక్రాప్ నమోదు చేసుకోవడం వలన పంటను అమ్ముకోవచ్చని అన్నారు. ఈక్రాప్ నమోదు చేసుకోవడానికి ఈనెల 10వ తేదీతో గడువు ముగుస్తుందని తెలిపారు. అలాగే రైతులు, కౌలు రైతులు ఈకెవైసి చేయించుకోవాలన్నారు. అలా ఈకెవైసి చేయించుకోవడం వలన రైతు భరోసా, పిఎం కిసాన్ లాంటి ప్రభుత్వ పథకాలు రైతులకు వర్తిస్తాయని తెలిపారు. మండలంలో రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుమందులను ఎంతెంత అవసరమో గుర్తించి వారి అవసరానికి మేరకు పూర్తిస్థాయిలో అందజేస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో గ్రామసర్పంచ్ ప్రతినిధి కళింగపట్టం పాపారావు, వ్యవసాయశాఖ అధికారులు సాయిరాజ్, సాయి కిశోర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న ఎంఎల్సి, నాయకులు జనహృదయ నేతకు నివాళ్లర్పించిన వైసిపి క్యాడర్

పాలకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



ప్రజాపక్షపాతి, పేదల పాలిట పెన్నిధి జనహృదయ నేత మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ఇక్కడి వైసిపి క్యాడర్ ఘన నివాళ్లర్పించింది. శుక్రవారం పాలకొండలో వైఎస్ఆర్ 13 వర్ధంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కర్నిల్ పాయింట్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎంఎల్సి పాలవలస విక్రాంత్, మున్సిపల్ చైర్మన్ యందవ రాధాకుమారిలతో పాటు పట్టణంలోని పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు వైఎస్ఆర్ అమరహే అంటూ నినాదాలు పలుకుతూ వర్ధంతి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఎంఎల్సి పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ పేద, ధనిక, కుల, మత, వర్గ విభేదాలు లేకుండా అందరికి సమానంగా పాలన అందించిన మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి అని, ఆయన సేవలు మరవలేనివని వ్యాఖ్యానించారు. పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను నేరుగా గుర్తించి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రౌతు హనుమంతరావు, పట్టణ వైసిపి అధ్యక్షులు వెలమల మన్మధరావు, కౌన్సిలర్లు దుప్పాడ పాపినాయుడు, కిల్లారి మోహనరావు, కొండాల అరుణ, పల్లా భాను, కడగల వెంకటరమణ, కర్ణేటు లక్ష్మి, సీలాపు శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి వి.అనిల్, సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, వైసిపి నాయకులు, వాటపాగు సర్పంచ్ వావిలపల్లి రాజారావు, బత్తిన మోహనరావు, ముద్దాడ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ స్థలాన్ని వినియోగంలోకి తేవాలి



పాలకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

పాలకొండ నగరపంచాయతీ పరిధిలో గారమ్మ కాలనీ కమ్యూనిటీ స్థలం ప్రజలకు ఉపయోగపడేలా మార్చాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. శుక్రవారం సిఐటియు జిల్లా కార్యదర్శి దావాల రమణారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ నిరసన సందర్భంగా మాట్లాడుతూ గారమ్మ కాలనీలో కమ్యూనిటీ స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందని, జీవీఎం ఈ స్థలాన్ని దాదాపు 15 మందికి పట్టాల రూపేన మంజూరు చేసినట్లు ఆరోపణలు వినవస్తున్నాయని, వెంటనే సదరు స్థలాన్ని కమ్యూనిటీ స్థలంగా వుంచి ప్రజలకు వినియోగపడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని ఎంఎల్ఏ, ఎంఎల్సీలు కమ్యూనిటీ స్థలం ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కాద రాము, కాలనీ వాసులు పాల్గొన్నారు

## సామాజిక సేవాతత్పరుడు అంధవరపు వరం

శ్రీకాకుళం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



సిక్కోలు అభివృద్ధికి పాటుపడడమే కాకుండా సమాజ శ్రేయస్సుకు ఎన్నో సేవాకార్యక్రమాలు చేపట్టిన సామాజిక సేవాతత్పరుడు పేరొందిన అంధవరపు వరహాలనరసింహం(వరం) చిరస్మరణీయుడని యువనేత ధర్మాన రామ్ మనోహర్‌నాయుడు అన్నారు. శుక్రవారం కళింగ వైశ్య కళ్యాణమండపంలో వరం రెండో వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా వరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా రామ్ మనోహర్‌నాయుడు మాట్లాడుతూ వరం పేరిట ఛారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఆయన కుటుంబీకులను కొనియాడారు. తండ్రి ఆశయాలను కుమారులు కృషిచేస్తున్న పైడిశెట్టి జయంతి, అంధవరపు ప్రసాద్, సంతోష్‌లు మరింత ముందడుగు వేసి తండ్రికి తగ్గ తనయులుగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

వంగర, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



వంగర మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఉన్న వైఎస్ విగ్రహానికి స్థానిక సర్పంచ్, ఎంపిటిసి ప్రతినిధి కనగల పారినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో ఎంపిపి ఉత్తరవెల్లి సురేష్ ముఖర్జీ పాల్గొని దివంగత మహానేత వైఎస్ రాజశేఖ ర్‌రెడ్డికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వికలాంగులకు, వృద్ధులకు పండ్లను ఎంపిపి సురేష్ ముఖర్జీ, సర్పంచ్, ఎంపిటిసి ప్రతినిధి కనగల పారినాయుడు, గ్రామపెద్దలు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.ఐజాక్, ఎంపిడిఓ బి.హెచ్ శంకరరావు, ఎంఇఓ వై.దుర్గారావు, డిటీ సుందరరావు, ఎంపిడిఓ సూపరిం టెండెంట్ ఎల్.త్రినాధరావు, సీనియర్ అసిస్టెంట్ సత్యన్నారాయణ, జూనియర్ అసిస్టెంట్ కిషోర్, ఎన్ఆర్ఈజీఎస్ ఆపరేటర్ ప్రసాద్, సర్పంచ్ ఎంపిటిసి ప్రతినిధి కనగల పారినాయుడు, మగ్గురు సర్పంచ్ పోలిరెడ్డి, రమేష్, వైస్ ప్రెసిడెంట్ పైడయ్య, గ్రామ కమిటీ మెంబర్లు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహానేత ఆశయాలను ఆదర్శంగా తీసుకుంటూ ముందుకెళ్లాలి



కొత్తూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మహానేత దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను ఆదర్శంగా తీసుకుంటూ ముందుకెళ్లాలని కొత్తూరు వైకాపా నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వైకాపా నేతలు డాక్టర్ వైఎస్సార్ 13వ వర్ధంతి సందర్భంగా కొత్తూరు రెల్లివీధిలో వైఎస్సార్ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పలువురు వైకాపా నాయకులు మాట్లాడుతూ మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుంటూ అతని ఆశయాల సాధనకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని స్పష్టం చేశారు. ఆనాడు వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే తలమానికమని గుర్తు చేశారు. పేదల అభివృద్ధి కోసం అశేష కృషి చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా ఆయన నిలిచిపోయారని కొనియాడుతూ వైఎస్సార్ అమర్‌రహే జోహార్ వైఎస్సార్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సిహెచ్ సూర్యనారాయణ, కొత్తూరు వైకాపా అధ్యక్షులు ఎస్.ప్రసాదరావు, హిరమండలం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి జి.వరప్రసాద్ నాయుడు, సర్పంచ్ ప్రతినిధి పి.లక్ష్మణరావు, కొత్తూరు ఎంపిటిసి ప్రతినిధి జి.ఆనందరావు, మెట్టూరు సర్పంచ్ ప్రతినిధి ఎం.చక్రపాణి, రామకృష్ణ, వై.ధర్మారావు, ఎస్.లక్ష్మణరావు, మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు

## కొత్తూరులో డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

కొత్తూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



స్వర్గీయ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి వేడుకలు కొత్తూరులో స్థానిక ఎంపిపి ఎస్.సావిత్రి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు మాటాడుతూ మహానేత ప్రజల హృదయాల్లో ఎప్పుడూ నిలిచి ఉంటారని తన మాటల ద్వారా తన చేతల ద్వారా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర ఆయన వేసుకున్నారని కొనియాడారు. అనంతరం కొత్తూరు సామాజిక ఆరోగ్యం కేంద్రంలోని పలువురు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రేగేటి కన్నయ్య, స్వామి కొయిలాపుసంజీవరావు, కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, పి.మధు, ఎస్.ఉదయ్, టి.వెంకటరావులతో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



కంచిలి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

కంచిలి మండలం కేశరపడ గ్రామంలో వర్ధంతి వేడుకలను జెడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు ఘనంగా నిర్వహించారు. ఆయన ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిస్తూ పేద ప్రజలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల గుండెల్లో మహానాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇప్పిలి కృష్ణారావు, సర్పంచ్ పప్పల యుగంధర్, ఎంపిటిసి ప్రతినిధి మెండ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పేద, బడుగ వర్గాల పెన్నిది రాజన్న: మాజీ ఎమ్మెల్యే సాయిరాజు

కవిటి, సెప్టెంబరు 2ప్రభాతవార్త:



పేద,బడుగు బలహీన వర్గాల పెన్నిది మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి అంటూ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజు అన్నారు.ఈమేరకు శుక్రవారంనాడు రాజ శేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భముగా కవిటి పాతబస్టాం డ్‌నందు విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు.అ నంతరం ఆయన మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన అనేక పథకాలు ఈరోజు పేదల గుండెల్లో ముఖ్యముగా రోగుల గుండెల్లో నిలిచిపోయాయని ఆయన అడుగుజాడల్లో పయనించి పేదల సంక్షేమానికి మనమంతా పాడుపడాలని అన్నారు.ఈ కార్యక్రమములో గ్రీన్ అండ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ నర్తు రామారావు,పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజుసాహు,ఎంపిపి కడియాల పద్మ,పార్టీ అధ్యకులు కడియాల ప్రకాష్,స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు,సర్పంచ్‌లు బద్రి ప్రకాష్,వైస్‌ఎంపిపిలు పూడి నేతాజి,కర్రి గోపయ్య,మండలకోప్షన్ పాండవ చంద్రశేఖర్,సర్పంచ్ దుగాన బద్రాచలం,ఎంపిటిసిలు పూడి నీలాచలం,బడ్డాయి మురళీ,దుద్ది దర్మారావు,నేతలు బర్ల నాగభూషణం,బెందాళం రమణమూర్తి,బతకల బాస్కరరావు,జల్లు యుగందర్,మెగులిపురి సీతాలు,నాగేశ్వరరావు,పిన్నింటి జైరామ్,స్వచ్ఛబారత్ డైరెక్టరు క్రిష్ణరౌళోలతోపాటు పలువురు నేతలు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



## కిడ్నీ రోగులకు అండగా జనసేన

కవిటి,సెప్టెంబరు2ప్రభాతవార్త:

కిడ్నీ రోగులకు అండగా నిలుస్తుందని జనసేనపార్టీయేనని జనసేననేత లోళ్ళ రాజేష్ అన్నారు.ఈమేరకు శుక్రవారంనాడు జనసేననేత పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భముగా కవిటి సిహెచ్ఎన్‌సిలో ఉన్న కిడ్నీ రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేసే కార్యక్రమము చేపట్టారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కిడ్నీ రోగులపట్ల ముందుగా స్పందించింది జనసేననేత పవన్‌కళ్యాణ్ అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమములో పలువురు జనసేన సైనికులు పాల్గొన్నారు.

## పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి వైఎస్సార్

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. ఆయన 12వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ఎంఇఓ కార్యాలయం పక్కన ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేడు ఆయన కుమారుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పారదర్శకమైన పాలన అందిస్తున్నారని ఆమె అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, వైసిపి సీనియర్ నాయకులు సంపతిరావు హేమసుందరరాజు, అన్నెపు రామారావు, కాళ్ల గణపతిరావు, వినోద్, తదితరులు పాల్గొన్నారు. అలాగే వైసిపి సీనియర్ నాయకులు నూక సత్యరాజ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కవిటి రామరాజు, బలగ సూర్యం, బోయిన కృష్ణారావు, దండాసి సింహాచలం, డాక్టర్ జనార్ధనరావు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## పజల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించిన మహానేత వైఎస్సార్

మెళియాపుట్టి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి నేపథ్యంలో మెళియాపుట్టి మండల కేంద్రంలోని స్థానిక పాత ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి రాణా ఈశ్వరమ్మ, ఉదయ్, జెడ్పీటిసి గూడ ఎండయ్య ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం గజమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన అధినేత పవన్ జన్మదిన వేడుకలు



మెళియాపుట్టి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

సామాన్యుని సేవలో జనసేన పార్టీ ఎప్పుడు ముందుంటుందని మండలంలోని పలువురు జనసైనికులు అన్నారు. శుక్రవారం సినీనటుడు, జనసేన అధినేత పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మండలంలోని పలు చోట్ల జనసైనికులు ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మండల కేంద్రంలోని శివాలయంలో ఆయన పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సవాలపురం చంటి, దుక్క బాలరాజు, పిట్ట హరికృష్ణ, ప్రశాంత్, కిరణ్, రామ్మూర్తి, పత్రి మణికంఠ, శోభన్‌బాబు, ఈశ్వర్, శ్యామ్, కిషోర్, క్రాంతి తదితర జనసైనికులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## వైఎస్సార్ విగ్రహానికి పూలమాల : ధర్మన కృష్ణదాసు

జలుమూరు, సెప్టెంబర్2 ప్రభాతవార్త



మండలంలోని గంగాధరవాణిపేట, కొమనాపల్లి గ్రామాలలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో గంగాధరవాణిపేటలో వైఎస్సార్ విగ్రహానికి మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాసు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా కోమనాపల్లి జంక్షన్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి యువ నాయకులు పోలాకి జెడ్పీటిసి ధర్మాన కృష్ణచైతన్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వానగోపి ప్రత్యేక సలహాదారు పైడి విఠల్‌రావు, సర్పంచ్‌లు దామ మన్మధరావు, జుత్తు నేతాజీ, పిఎసిఎస్ చల్లవానిపేట అధ్యక్షులు పాగోజి రాజప్పలనాయుడు, అల్లాడ పిఎసిఎస్ అధ్యక్షులు ముసలినాయుడు, ఎంపిటిసి ప్రతినిధులు పి.విజయకుమార్, మెండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పశువులు అక్రమ రవాణా చేస్తే సహించేది లేదు



కంచిలి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

పశువులను అక్రమ రవాణా చేస్తే సహించేది లేదని ఆంధ్రప్రదేశ్ గోసంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జీవబంధు లోగిష రామకృష్ణ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ హైమావతి అధ్యక్షతన మండల జంతు సంక్షేమ మరియు మండల శాంతి మోనటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ కంచిలి కేంద్రంగా అంపురం గ్రామం వద్ద పశువుల సంతలో ప్రతిరోజూ ఎక్కువ సంఖ్యలో పశువులను అక్రమంగా తరలిస్తున్నారని జీఓ నెంబరు 23 ప్రకారం ఎటువంటి సదుపాయాలు కల్పించకుండా, ఎటువంటి అనుమతులు, లైసెన్సులు లేకుండా వందలాది పశువులను మినీ వ్యాన్‌లో, కంటైనర్‌లలో నిబంధనలకు విరుద్ధంగా ఒకదానిపై మరో పశువును పెట్టి హింసాత్మకంగా అక్రమ రవాణా చేస్తున్నా ఏ అధికారి పట్టించుకోవడం లేదని ఎటువంటి కేసులు నమోదు చేయడం లేదని అన్నారు. అంతే కాక గ్రామాల్లో కోళ్ళ, గొర్రెల పందెలు జరగకుండా దండోరా వేయించాలని అన్నారు. కోడి, మేక మాంసం దుఖాణాలు అనుమతులు, లైసెన్స్‌లు లేకుండా ఏర్పాటవుతున్నాయని అలా చేస్తే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి శ్రీనివాస్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జయరాజ్, అసిస్టెంట్ డైరెక్టర్ కె.అప్పలస్వామి, టి.శిరీష, పంచాయతీ ఇన్‌చార్జ్ ఇఓపిఆర్‌డి పి.విజయలక్ష్మి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ టి.హరిప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహానేత వైఎస్సార్‌కు ఘననివాళి

వీరఘట్టం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



దివంగత మహానేత వైఎస్సార్ భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో కొలివై ఉన్నారని వైకాపా నేతలు అన్నారు. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అంబేద్కర్ సెంటర్‌లోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయన ఊపిరి ఉన్నంత వరకు పేద ప్రజల అభ్యున్నతికి పాటు పడ్డారనీ, అందువలనే ఆ మహానేత ప్రజల హృదయాల్లో ఎప్పుడు నిలిచి ఉంటారని అన్నారు. రాజశేఖర్‌రెడ్డి మరణాన్ని జీర్ణించుకోలేక 1200 మంది చనిపోయాని వారు గుర్తు చేశారు. ఆయన ఆశయాలను సిఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, జెడ్పీటిసి జంపు కన్నతల్లి, యువనేత చిదిమి సర్పంచ్ దమలపాటి వెంకటరమణనాయుడు, పట్టణశాఖ అధ్యక్షులు దిబ్బ లలితకుమారి, వైకాపా నాయకులు భోగి మోహనరావు, పిన్నింటి శ్రీనివాసరావు, తదితరులుపాల్గొన్నారు.

## సిపిఎస్‌ను అంతం చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలి



వీరఘట్టం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

సిపిఎస్‌ను అంతం చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని కోరుతూ ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఆర్‌సి వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసనకు ఎస్‌సి, ఎస్టీ యూనియన్ మండల శాఖ మద్ధతు తెలిపి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.మురళి, ధనుంజయనాయుడు, మహిళా కార్యదర్శి వి.ముద్దులమ్మ, ఎస్‌సి, ఎస్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.సూర్యనారాయణ, అన్ను ప్రసాదరావు, జిల్లా అధ్యక్షులు అన్ను వెంకటరావు, సభ్యులు శ్రీనివాసరావు, ఎం.గౌరీశ్వరరావు, బి.రామారావు, ఎం.నరహరి, తదితరులు పాల్గొన్నారు.

## హాజరు కోసం ఉపాధ్యాయులు తిప్పలు

సంతకవిటి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



మండలంలో గల ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు హాజరు కోసం పడుతున్న తిప్పలు ఫేస్ రికగ్నైజ్ యాప్ సరిగా పని చేయకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారు. ఈ యాప్ అమలుకు సంబంధిత ప్రభుత్వానికి, ఉపాధ్యాయ సంఘాలకుమధ్య వివాదం ఉంది. గురువారం విద్యాశాఖామంత్రి బొత్స సత్యన్నారాయణ, ఉపాధ్యాయ సంఘాల మధ్య ఒప్పందం జరిగింది. ఈ మేరకు శుక్రవారం నుంచి యాప్‌లో ఉపాధ్యాయుల హాజరు నమోదు చేసుకుంటున్నట్టు ఇందులో భాగంగానే శుక్రవారం మండలంలోని పలు పాఠశాలలో యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఫేస్ హాజరును నమోదు చేసుకొనేందుకు నానా తిప్పలు పడ్డారు. కొంతమందికి ఎంత ప్రయత్నం చేసినా హాజరు నమోదు కాలేదు. ఈ విషయంపై పలువురు ఉపాధ్యాయులను ప్రభాతవార్త ప్రశ్నించగా ప్రభుత్వం తమపై కక్ష సాధిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పాఠశాల స్థలంలో అక్రమ కట్టడాలపై ఆర్డీఓకు ఫిర్యాదు




సంతబొమ్మాళి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం బోరుభద్ర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న కొంత స్థలాన్ని కబ్జా చేసి దానిపై అక్రమ కట్టడాలుచేస్తున్నారని టెక్కలి ఆర్‌డిఓజయరాంకు స్థానిక వైసిపి నాయకులు ముద్దపు రమణ శుక్రవారం ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొంత మంది ఆక్రమించుకుని భవన నిర్మాణ పనులు చేసుకుంటున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలోఈ స్థలం పాఠశాలకు సంబంధించిన స్థలమని రెవెన్యూ అధికారులు ధృవీకరించడంతో అప్పట్లోపనులు ఆపేసిన కబ్జాదారులు మళ్లీ పనులు మొదలు పెట్టారని ఆర్డీఓకు వివరించారు. రెవెన్యూ అధికారులువద్దని చెప్పినా ఆక్రమణదారులు నిర్మాణం పనులు మళ్లీ ప్రారంభించారని దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గతంలో ఆపేసిన పనులు మళ్లీ ప్రారంభం అయిన స్థానిక రెవెన్యూ, సచివాలయం సిబ్బంది పట్టించుకోకపోవడంతో శుక్రవారం టెక్కలి ఆర్డీఓ హనుమంతు జయరాంకు, స్థానిక డిప్యూటీ తహశీల్దార్‌కిరణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశానని ముద్దపు రమణమూర్తి అన్నారు. ఇప్పటికైనా కబ్జాదారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టెక్కలి ఆర్‌డిఓకు ఆయన కోరారు.

## ఘనంగా మహానేతకు 13వ వర్ధంతి

జలుమూరు/నరసన్నపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



నరసన్నపేట మండలంలోని ఉర్లాంలో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమం అధ్యక్షులు, సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి పురస్కరించుకుని శుక్రవారం స్థానిక బ్యాంక్ కూడలి వద్ద వైఎస్ విగ్రహానికి మాజీ డిప్యూటీ సిఎం, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాసు ఆవిష్కరించారు. ముందుగా పార్టీ జెండాను ఆయన ఎగురవేశారు. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బాంధవుడు, బడుగు, బలహీన వర్గాల పక్షపాతి, హరితాంధ్రప్రదేశ్ సృష్టికర్త వైఎస్ రాజశేఖర్‌రెడ్డిఅని కొనియాడారు. డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ఆరంగి మురళీధర్, ఎంపిటిసి ప్రతినిధి నడిమింటి శాంతారావు,జెడ్పీటిసి చింతు అన్నపూర్ణ రామారావు మాట్లాడుతూ మహానేతలు ప్రజల హృదయాల్లో ఎప్పుడూ నిలిచే ఉంటారని, అందుకు మంచి ఉదాహరణ దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నడిమింటి లక్ష్మ, మాజీ డిసిసిబి చైర్మన్ దోల జగన్, భవాజీనాయుడు, రాజాపు అప్పన్న, చీపురు రాణికృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు పాగోటి ప్రభాకరరావు, బొబ్బాది ఈశ్వరరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, వైఎస్సార్ నాయకులు లుకలాపు రవి, వాకముల్లు చక్రధరరావు, లక్ష్మనాయుడు, పోలాకి రమణయ్య, రామినాయుడు, పండే కృష్ణారావు, తాడేల కృష్ణారావు, ఉర్లాం పార్వతీశ్వరరావు, సచివాలయం సెక్రటరీ సాయిరాం, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



# సురేందర్‌రెడ్డితో కొత్త ప్రాజెక్టు

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నిర్మాత రామ్ తాళ్లూరి తన ప్రాజెక్టును ప్రకటించి రెండేళ్లు అయినా ఎలాంటి అప్‌డేట్ రాలేదు.తాజాగా శుక్రవారం రామ్ తాళ్లూరి ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా కొనసాగుతున్నట్టు ధృవీకరించారు.. ఈ ప్రాజెక్టు తప్పకుండా ఉంటుందని, ఆయన ట్విట్టర్‌లో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.. ఈచిత్రానికి సురేందర్‌రెడ్డి దర్శకత్వం వహిస్తారని, కగా సురేందర్‌రెడ్డి అక్కినేని అఖిల్ ఏజెంట్ మూవీ చేసిన తర్వాత ఇది ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ వార్త పవన్ అభిమానుల్లో సంతోషం నింపింది..కాగా ఈచిత్రానికి ప్రముఖ రచయిత వక్కంతం వంశీ స్క్రిప్టును అందించబోతున్నారు.. ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈచిత్రానికి సంబంధించిన మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో ప్రకటించబోతున్నారు.

## పవన్‌కు సూపర్‌స్టార్ బర్త్‌డే విషెస్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ బర్త్‌డే సందర్భంగా శుక్రవారం సూపర్ స్టార్ మహేష్‌బాబు తెలిపిన విషెస్ అభిమానులకు ఒక సూపర్ పవర్



విషెస్‌లా మారాయి.. పవన్‌కు జన్మ దిన శుభాకాంక్షలు తెలియ జేస్తూ,, పవన్‌ఎపుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుం టున్నానని తెలిపారు.దీంతో మహేష్ పెట్టిన ట్వీట్ సోషల్ మీడియాలో సెన్సేషనల్ రెస్పాన్స్‌తో వైరల్‌గా మారింది.. ఇద్దరు హీరోల అభిమానులుఆనందం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో భారీషెడ్యూల్ స్టార్ట్



మెగాస్టార్ చిరంజీవి, టాలెంటెడ్ దర్శకుడు బాబీ (కెస్ రవీంద్ర), మోస్ట్ హ్యాపెనింగ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ క్రేజీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటునన మోస్ట్ అవైటెడ్ మూవీ మెగా 154.. మాస్ మహారాజా రవితేజ ఈచిత్రంలో పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించిన కీలక భారీ షెడ్యూల్ షూటింగ్ శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. టీం మొత్తం కొత్త షూటింగ్ షెడ్యూల్‌లో పాల్గొన్నారు. కీలకమైన సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నారు. మెగా 154 ప్రతిష్టాత్మకం గా రూపుదిద్దుకుంటోంది.. తన అరాధ్యదైవం మెగాస్టార్ చిరంజీవిని డైరెక్టు చేయటంతో దర్శకుడు బాబీ కల నిజమైనట్టయ్యింది.. మెగాస్టార్ చిరంజీవి వీరాభిమాని బాబీ మునుపెన్నడూ చూడని మాస్ అప్పీలింగ్, పవర్ ప్యాక్డ్ పాత్రలో మెగాస్టార్‌ను చూపించబోతున్నారు. అన్ని కమర్షియల్ హంగులతో కూడిన మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రంలో చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా, జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మెగా 154కోసం ప్రముఖ నటులు, అత్యున్నతస్థాయి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. సుష్మిత కొణిదెల కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు.. 2023 సంక్రాంతి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..



# హరనాథ్ జీవితచరిత్ర 'అందాల నటుడు' ఆవిష్కరణ

పాతసినిమా కాలంలో అప్పటి అమ్మయిల కలల రాకుమారుడుగా పేరుతెచ్చుకున్న తెలుగు హీరో బుద్ధరాజు హరనాథ్‌రాజు . 1936 సెప్టెంబర్ 2న తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం మండలంలోని రాపర్తి గ్రామంలో జన్మించారు.. చెన్నైలో పాఠశాల విద్యనుపూర్తిచేసి కాకినాడలో సిఆర్ కళాశాలలో బిఎ డిగ్రీ పూర్తిచేశారు.. ఆయన తన కెరీర్‌లో తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, బెంగాలీ, భాషల్లో కలిసి సుమారు 167 చిత్రాల్లో నటించారు. హరనాథ్ 1989 నవంబర్1 కన్ను మూశారు. కాగా హరనాథ్ జీవిత చరిత్రను 'అందాల నటుడు' పేరుతో ఆయన వీరాభిమాని, అరాధకుడు డాక్టర్ కంపల్లి రవిచంద్రన్ రచించారు. అరుదైన ఫొటోలు, ఎవరికీ అంతగా తెలియని ఆసక్తికరమైన విషయాలతో ఈ పుస్తకాన్ని అందంగా తీర్చిదిద్దారు.. హర నాథ్ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం హరనాథ్ కుమార్తె జి.పద్మజ,అల్లుడు జివిజి రాజు (చిత్ర నిర్మాత తొలి ప్రేమ, గోదావరి) , మనుమలు శ్రీనాథరాజు, శ్రీరామ్‌రాజు సమక్షంలో నటశేఖర, సూపర్‌స్టార్ కృష్ణ ఆయన నివాసంలో విడుదల చేశారు. హరనాథ్ కుమారుడు, గోకులంలో సీత, రాఘవేంద్ర చిత్రాల నిర్మాత బి.శ్రీనివాస్ రాజు, కోడలు మాధురి, మనుమరాండ్రు శ్రీలేఖ, శ్రీహరి చెన్నైలో నివాసం ఉంటున్నారు. పుస్తకం విడుదల సందర్భం గా సూపర్‌కృష్ణ తన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తాను, హరనాథ్ కలిసి పలు చిత్రాల్లో నటిం చామని తెలిపారు. ఆయన నిజమైన అందాల నటుడని, అలాగే మంచి మనసున్న వ్యక్తి అని కొనియాడారు. అంతేకాకుండా తాను హీరోగా హరనాథ్ మా ఇంటి దేవత అనే చిత్రాన్ని కూడ నిర్మించారని తెలిపారు. ఇదిలా ఉండగా నటరత్న ఎన్టీఆర్ దర్శకత్వం వహించిన 'సీతారామ కల్యాణం' చిత్రంలో.. శ్రీ సీతారాముల కల్యాణం చూదము రారండి.. అనే పాటలో హరనాథ్ శ్రీరాముడిగా కన్పించిన రూపం తెలుగు ప్రేక్షకుల జ్ఞాపకాల్లో చిరస్థాయిలో నిలిచిపోతున్న సంగతి తెలిసిందే.

# మీసం తిప్పి బరిలోకి...

పవన్‌కల్యాణ్ హీరోగా, క్రిష్ జాగర్లమూడి రూపొందిస్తున్న చిత్రం హరిహర వీరమల్లు.. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత ఎంఎం రత్నం సమర్పణలో ఈచిత్రం రూపొందుతోంది..నిర్మాత దయాకర్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 2 పవన్‌కల్యాణ్ పుట్టినరోజు కానుకగా పవర్ గ్లాన్స్ పేరుతో ఓ పవర్‌ఫుల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. తాజాగా విడుదలైన పవర్ గ్లాన్స్ ఈచిత్రంపై అంచనాలను ఎన్నో రెట్లు




పెంచేలా ఉంది.. 17వ శతాబ్దపు నాటి మొఘలాయిలు, కుతుబ్‌షాహీల శకం నేపథ్యంలో జరిగే కథతో, అద్భుతమైన విజువల్ ఫీస్ట్‌గా ఈ చిత్రం రూపొందుతోంది.. ఈ ప్రచార చిత్రంలో వీరమల్లుగా పవన్ స్క్రీన్ ప్రెజెనన్స అత్యున్నత స్థాయిలో ఉంది. మీసం తిప్పి , కథన రంగంలో అడుగుపెట్టి, మల్లయోధులను మట్టి కరిపిస్తూ శక్తివంతమైన యోధుడుగా దర్శనమిచ్చారాయన.. ఇక ఆయన తొడగొట్టే షాట్ అయితే అభిమానులకు పూనకాలు తెప్పించేలా ఉంది. ఎంఎం కీరవాణి అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్‌తో ఎప్పటిలాగే ప్రశంసనీయంగా ఉంది..

# ఇంకొన్ని గొప్ప కథలు ప్లాన్...



అభిషేక్‌అగర్వాల్ ఆర్ట్స్, దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి కలిసి ఈ ఏడాది 'కాశ్మీర్ ఫైల్స్' బ్లాక్ బస్టర్ ను అందించారు.. ఈ విజయం ఇచ్చిన ఉత్సాహంతో అభిషేక్ అగర్వాల్, వివేక్ రంజన్ అగ్నిహోత్రి ఇపుడు ఇంకొన్ని గొప్ప కథలను చెప్పటానికి ప్లాన్ చేస్తున్నారు.. వినాయక చవితి సందర్భంగా ఈ విజయవంతమైన కాంబినేషన్‌లో తదుపరి చిత్రాలను సమర్పించనున్న అభిషేక్ తండ్రి తేజ్‌నారాయణ్ అగర్వాల్ సమక్షంలో ఇరు నిర్మాణ సంస్థలు అగ్రిమెంట చేసుకున్నారు. వారి మునుపటి సినిమాలమాదిరిగానే బ్యానర్‌లో వచ్చే తదుపరి చిత్రాలు కూడ భారతదేశంలోమూలాల్లో నిజమైన ,నిజాయితీ, మానవత్వంకు సంబంధించిన కథల ఆధారంగా ఉండబోతున్నాయి..ఈ సందర్భంగా మన అందమైన దేశంలోని ప్రజలకు మన మాతృభూమి గురించి కథలు చెప్పటానికి ఐయామ్ బుద్ద, వివేక్ అగ్నిహోత్రి, పల్లవి జోషితో కలిసి మరో ఉత్తేజకరమైన ప్రయాణానిన ప్రారంభించాం..జైహింద్ అంటూ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ తెలిపింది..

# 'ప్రిన్స్' ఫస్ట్ సింగిల్ ....

శివకార్తికేయన్ హీరోగా టాలెంటెడ్ దర్శకుడు అనుదీప్ కెవి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కుతున్న చిత్రం ప్రిన్స్.. కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. మారియా ర్యాబో షప్క హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం ఇండియాలోని పాండిచ్చేరి, లండన్ నేపథ్యంలో తెరకెక్కుతోంది.. ఈచిత్రం మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ఫస్ట్‌సింగిల్ బింబిలిక్కి పిలాపి డ్యానన్స



నెంబర్‌తో గ్రాండ్‌గా ప్రారంభించింది యూనిట్.. సంగీత సంచలనం తమన్ ఈ పాటను తనదైన స్టైయిల్‌లో మాస్ బీట్స్ డ్యాన్స్ నెంబర్‌గా కంపోజ్ చేయగా, శివకార్తికేయన్ ఈ పాటకు చేసిన డ్యాన్స్‌మూమెంట్స్ నెక్ట్స్ లెవల్‌లో ఉన్నాయి.. ఈ పాటను చూస్తుంటే థియేటర్‌లో ఫ్యాన్స్ విజిల్స్ వేయటం ఖాయం అన్పిస్తోంది..మారియా తన సూపర్‌లుక్స్, స్టైలిష్ డ్యానన్స్‌తో ఆకట్టుకుంది.. నారాయణ్‌దాస్ నారంగ్ ఆశీస్సులతో సునీల్‌నారంగ్, డి.సురేష్‌బాబు, పుస్కుర్ రామ్మోహన్‌రావు సంయుక్తంగా శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, సురేష్ ప్రొడక్షన్స్,శాంతి టాకీస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.సోనాలి నారంగ్ సమర్పిస్తున్నారు. అరుణ్ విశ్వ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# 'ఒకే ఒక జీవితం' ట్రైలర్



ప్రామిసింగ్ హీరో శర్వానంద్ డిఫరెంట్ జోనర్స్ సినిమాలు చేయటంలో తన వైవిధ్యాన్ని చాటుతున్నారు. ఆయన కెరీర్‌లో 30వ చిత్రంగా తెరకెక్కిన వైవిధ్యమైన చిత్రం ఒకే ఒక జీవితం... సైన్స్‌ఫిక్షన్ నేపథ్యంతో డిఫరెంట్‌కాన్సెప్ట్, స్క్రీన్‌ప్లే, మరీ ముఖ్యంగా తల్లీ కొడుకుల బంధం పరంగా ఒకే ఒక జీవితం విలక్షణమైన చిత్రంగా రాబోతోంది.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు... ఆ ద్విభాషా చిత్రం ట్రైలర్‌ను తెలుగు, తమిళ, రెండు భాషల్లో విడుదల చేశారు.. ట్రైలర్ కథాంశాన్ని భావోద్వేగ సంఘర్షణను, విజువల్స్‌ను ఉన్నత సాంకేతిక నైపుణ్యం చూపుతోంది.. ఈ కథ పెద్ద కలలు కనే యంగ్ మ్యూజీషియన్‌కు సంబంధించినది.. అతని జీవితంలో జరిగిన ఒక వ్యక్తిగత నష్టం అతన్ని కృంగదీస్తుంది.. తనకు మద్దతుగా గర్ల్‌ఫ్రెండ్ రీతూవర్మ ఉన్నప్పటికీ, అతను ఒంటరి, వెలితిని భావిస్తాడు.. టైం మిషన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త (నాజర్) రూపంలో జీవితం అతనికి మరొక అవకాశాన్ని ఇస్తుంది. గతం చాలా ఉద్వేగభరితమైనది.. అదే సమయంలో విషాదకరమైనది ..అతను రెండో అవకాశాన్ని ఎలా ఉపయోగించుకున్నాడు అనేది కథలో కీలకంగా ఉండనుంది.. ఈ పాత్రను శర్వా చాలా అద్భుంతంగా పోషించారు.. శర్వానంద్ తల్లిగా ప్రముఖ నటి అమల అక్కినేని కన్పించబోతున్నారు.. రీతూవర్మ కూల్‌గా కన్పించగా, వెన్నెల కిశోర్, ప్రియదర్శి మరో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. శ్రీకార్తీక్ తన రచయిత, దర్శకుడిగా మంచి మార్కులు తెచ్చుకున్నారు. కథ,కథనం అద్భుతంగా ఉన్నాయి.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాతలు ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు ఈచిత్రాన్ని భారీగా నిర్మించారు. ఈనెల 9న ఈచిత్రం థియేటర్లలో విడుదలకానుంది..తమిళంలో కణం పేరుతో ఏకకాలంలో విడుదల కానుంది..

# ఆర్ఆర్ఆర్ జపాన్ స్పెషల్ పోస్టర్



పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ ఆర్ఆర్ఆర్ చిత్రం ఎంతటి సంచలనం సృష్టించిందో తెలిసిందే.. రామ్‌చరణ్, ఎన్టీఆర్‌లతో ఎస్ఎస్ రాజమౌళి ఈచిత్రాన్ని మల్టీస్టారర్ మూవీగా తెరకెక్కించిన విషయం తెలిసిందే.. ఈచిత్రం భారీగా రిలీజై ఘన విజయం సాధించింది.. కాగా ఈసినిమా జపాన్ వెర్షన్‌పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. తాజాగా అక్కడి ఫేమస్ గేమ్‌డిజైనర్‌కొజిమ హిడియో ఆర్ఆర్ ఆర్‌పై డిజైన్ చేసిన ఓ స్టన్నింగ్ పోస్టర్ ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. హీరోలు చాలా డిఫరెంట్ లుక్‌లో కన్పిస్తున్నారు.. కాగా జపాన్‌లో అక్టోబర్21న గ్రాండ్‌గా ఈచిత్రం విడుదల కాబోతోంది..



న్యూ ఫొటోలుక్
శ్రద్ధాదాస్

# 'రామ్ మోహన్ కంచుకొమ్మల'



ముకుంద మూవీస్ పతాకంపై సి.కల్పన నిర్మిస్తున్న వైవిధ్యభరిత మహిళా చిత్రం 'రామ్ మోహన్ కంచుకొమ్మల'. సెన్సార్ సహా అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రంతో రామ్‌మోహన్ కంచుకొమ్మల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఆయనే ముఖ్యపాత్రధారి.. దివ్యకీర్తి, గరిమాసింగ్, నైనిక, వరాల బాబు, సంతోష్, సతీష్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈనెల 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. దర్శకుడు, ముఖ్య పాత్రధారి రామ్‌మోహన్ కంచుకొమ్మల మాట్లాడుతూ, అమ్మాయిలపై జరిగే అఘాయిత్యాల నేపథయంలో వారిలో స్ఫూర్తి నింపేలా ఈ చిత్రాన్ని రూపొందించామని తెలిపారు. సింగిల్ కట్ చెప్పకుండా ఎ సర్టిఫికెట్‌తో సెన్సార్ పూర్తయిందన్నారు. ఈనెల 16న సుమారు 100 థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.. దేవిప్రియ,రిషిత, మైత్రి మహేశ్వరి, ఆపిల్ బాబు, త్రిమూర్తులు నటిస్తున్నారు..

# దీపావళికి 'ధమ్కీ' ఫస్ట్‌లుక్



విశ్వక్‌సేన్ హీరోగా మాత్రమే కాకుండా దర్శకత్వం కూడ వహించిన సంగతి తెలిసిందే.. ఫలక్‌నుమా దాస్‌తో అది నిరూపితమైంది.. అది ఎంత పెద్దహిట్ అయ్యిందో తెలిసిందే. ఇపుడాయన తన తదుపరి చిత్రం దాస్ కా ధమ్కికి దర్శకత్వం వహిస్తున్నారు.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్సేన్స్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ కథ, మాటలు అందించారు. ఈచిత్రంలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. దాస్‌కా ధమ్కీ రోమ్ కామ్ , యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది.. ఇది తెలుగు ప్రేక్షఖులకు కొత్త అనుభూతిని ఇస్తుందని తెలుస్తోంది. ఇందులో చాలా కొత్త రకమైన థ్రిల్స్ ఉన్నట్టు తెలిసింది. 95 శాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. బ్యాలెన్స్‌పార్ట్‌లో ఈ వారంలో ముగించనున్నారని తెలిసింది.. ప్రస్తుతం సారథి స్టూడియోస్‌లో వేసినభారీ సెట్‌లో షూటింగ్‌జరుగుతోంది.. దీపావళికి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసి ప్రమోషన్స్‌ను ప్రారంభించనున్నారు.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈచిత్రంలో రావు రమేష్, హైపర్ ఆది, రోహిణి, పృధ్వీరాజ్‌లు కీలకపాత్రల్లో కన్పించనున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

బొండపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



మండల కేంద్రమైన బొండపల్లిలో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి 12వ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ మేరకు బొండపల్లి బజారు సముదాయంలో ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపిపి చల్లచలం నాయుడు, జడ్పీటీసీ సభ్యుడు రాపాక సూర్యప్రకాశరావు పిఏసిఎస్ అద్యక్షులు బుద్ధరాజు వెంకట ప్రభూజీ, మండల వైసిపి కన్వీనర్ ఈదుబిల్లి కృష్ణలతో పాటు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గొండేల ఈశ్వరరావు, పిఏసిఎస్ అద్యక్షులు మహంతిరమణ, గొల్లు సతీష్ కుమార్, మండల వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ తాళ్లపూడి కృష్ణ, సర్పంచ్‌లు బి.ఈశ్వరరావు, ఎస్.ఆదినారాయణ, ఎం.పైడపునాయుడు, ఎంపిటిసి సభ్యులు బండారు శ్రీనివాసరావు, తాళ్లపూడి అప్పలనాయుడు, ఉప సర్పంచ్ వెంకటరమణ, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సృష్టి కర్త వైఎస్

శృంగవరపుకోట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



సంక్షేమ పథకాల సృష్టికర్త దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజులు తెలిపారు. శుక్రవారం మహానేత వైఎస్ వర్ధంతి వేడుకలు సందర్భంగా ఎస్.కోటలోని దేవిబొమ్మ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో వైఎస్ స్థిరస్థాయిగా మిగిలిపోయారన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెదఖండేపల్లి గ్రామంలో వైఎస్ విగ్రహానికి అలాగే రాజకీయ దురందురుడు స్వర్గీయ ఐ.వి.ఎన్.రాజు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన విగ్రహానికి ఎమ్మెల్సీ రఘురాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభాహైమావతి రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన నెక్కలనాయుడు బాబు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, వైసిపి నేతలు వాకాడ రాంబాబు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎంపిపి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి సుధారాజు, సర్పంచ్ సంతోషికుమారి, రెహమాన్, జగదీష్, పోతనాపల్లి సర్పంచ్ వెంకటరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పరిశీలన

బాడంగి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



స్థానిక ఎత్తుకానా సమీపంలో గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ రైతుల జట్టు ఎఫ్‌పిఒను క్షేత్రస్థాయిలో నాబార్డు డిడిఎం నాగార్జున శుక్రవారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం సిబ్బంది మాట్లాడుతూ రైతుకలు వారు పండించినటువంటి పంటలకు మార్కెట్ విదానంలో రైతులకు పలు లబ్ది చేకూరే విధంగా రైతులు జట్టు, అక్షయ ఎఫ్‌పిఒలు పనిచేయాలని ఆయన సూచించారు. రైతుల జట్టు ఎఫ్ఇఒ చేస్తున్న పలు పంటల ఉత్పత్తులను మార్కెటింగ్ విదానాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న పలు కార్యక్రమాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నాబార్డ్ డిడిఎం నాగార్జున ఎఫ్‌పిఒ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఆయనతో పాటు డిఇ కె.ఎన్.రెడ్డి సిబ్బంది సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఆయనతో పాటు దీక్షా సిబ్బంది శ్రీరామమూర్తి, ఎఫ్‌పిఒ అక్షయ సిఇఒ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వరిసాగుపై రైతులకు అవగాహన



పాచిపెంట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

కోస్టవలస గ్రామంలో వరి పంటసాగుపై రైతులకు వ్యవసాయ అధికారి కె.తిరుపతి రావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు శుక్రవారం ఏర్పాటు చేశారు. వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ చెల్లూరి వీరయ్య అధ్యక్షతన గ్రామస్థాయి వ్యవసాయ సలహమండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట 35రోజులు వయసు స్లో ఉందని పోటాష్ ఎరువు అవసరమని రైతుభరోసా కేంద్రాల ద్వారా అందించాలని రైతులకు కోరారు. రైతుభరోసా కేంద్రం సేవల కేవలం ఎరువులతోనే సరిపెట్టకుండా పురుగు మందులను కూడా సరఫరా చేయాలని వ్యవసాయ అధికారిని రైతులు కోరారు. ఈ సమావేశానికి గిరిజన రైతులు ప్రకృతి సేద్యం దిశగా మల్లాలని ఖర్చులు తగ్గించుకుని దిగుబడులు పెంచుకునే విధంగా ఆలోచనలు చేయాలని దానికోసమే వ్యవసాయ సలహమండలి గ్రామస్థాయిలో ఏర్పాటు చేయబడిందని తెలిపారు. రాబోయే రోజులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి సేద్యం ద్వారా పండించే చిరుధాన్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నాయని రైతులు ఏకపంట విధానాన్ని వీడి చిరుధాన్యాల సాగుకు క్రమంగా పెంచాలని కోరారు. రైతుభరోసా కేంద్రానికి రైతులు వచ్చే విధంగా వారానికి ఒకరోజు ఒక్కో గ్రామం నుంచి కనీసం ఐదుగురు రైతులు రైతుభరోసా కేంద్రాన్ని సందర్శించి డివిజనల్ లైబ్రరీ దృశ్య శ్రావణ యంత్రాలు కియోస్క్ పనితీరు వంటి వాటిని పరిశీలించేటట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వినోద్ సలహ మండలి సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షపాతిగా పని చేయాలి




మెరకముడిదాం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

అధికారుల పంక్షంగా కాకుండా ప్రజాప్రతినిధులు ప్రజల సమస్య లను పరిష్కరిస్తూ ప్రజల పక్షపాతిగా పని చేయాల్సిందిగా సర్పం చ్‌లను, ఎంపిటిసిలను జిల్లా పరి షత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయంలో మండల అద్యక్షురాలు తాడి కృష్ణవేణి ఆద్యక్షతన జరిగిన మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. జగనన్న ఇల్లులు కట్టడంలో జాప్యంపై గృహ నిర్మాణ అధికారులపై ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లపై మండి పడ్డారు. తక్షణమే ప్రారంభించకపోతే కట్టని వారికి నోటీసులు అందజేయాల్సిందిగా సూచించారు. అదేవిధంగా ఇల్లు కావాల్సిన వారికి మంజూరు చేయాల్సిందిగా అదికారులకు సూచించారు వై.ఎస్.ఆర్ ఇళ్లు 785 ఉన్నట్లు అధికారులు తెలపడంపై వాటికి బిల్లులు వేగవంతం అయ్యేటట్లు చూడాలన్నారు. ఇ-క్రాపింగ్ వ్యవసాయ సిబ్బంది పొలాల్లోకి వెళ్ళాలని సూచించారు. పులిగుమ్మిలో తాగునీటి సమస్య తక్షణమే పరిష్కారం అయ్యేందుకు జె.ఇ, డి.ఇ ఆ గ్రామానికి వెళ్ళాలని సూచించారు. వ్యవసాయశాఖ ఎడిఇ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బిందుసేద్యం తుంపర్ల పద్దతిలో వ్యవసాయంతో కరెంటు, కాలం ఆదా అవ్వడమే కాకుండా సాగు విస్తీర్ణం పెరిగి రైతుకు లాభసాటిగా ఉంటుందని తెలిపారు. ఉద్యానశాఖ అధికారి సి.హెచ్.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్.సి మహిళలకు కూరగాయల పెంపకానికి షెడ్ నెట్‌లు కింద అందజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని ఊటపల్లి, ఇప్పలవలస, గాదెలమర్రివలస గ్రామాలలో లోవోల్టేజి సమస్యతో విద్యుత్ కోతలు విదిస్తున్నారని సర్పంచ్‌లు దేవదాసు, రామలింగేశ్వరరావు, సుంకరి రమేష్ ధ్వజమెత్తారు. ఈ విషయమై ఎం.డితో ఫోన్‌లో ఛైర్మన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తలచుట్ల హరిబాబు, జడ్పీఉప సిఇఒ కె.రాజ్‌కుమార్ జిల్లా పంచాయతీ అధికారి ఇందిరమణి, తహశీల్దార్ రత్నకుమార్, ఎంపిడిఒ రామకృష్ణ, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలకుడు స్వర్గీయ రాజశేఖర రెడ్డి : ఎంఎల్ఏ బడ్డుకొండ

### నెల్లిమర్లలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

నెల్లిమర్ల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి , దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ససంక్షేమ పాలకుడు అని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పల నాయుడు అన్నారు. రాజశేఖ రెడ్డి 13వ వర్ధంతి కార్యక్రమం నెల్లిమర్లలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక రామతీర్థం జంక్షన్‌లోని వైఎస్ఆర్ నిలువెత్తు విగ్రహానికి ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడుతో పాటు ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నగర పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ సంక్షేమ పథకాల రూపకల్పనలో వైఎస్ఆర్ ప్రత్యేక గుర్తింపు ను సాధించారని అన్నారు. ఆయన అమలు చేసిన పథకాలు ప్రతి తెలుగు వాడి గుండెల్లో ముద్ర పడి ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), వైసిపి నియోజక వర్గ పరిశీలకుడు డాక్టర్ డివిజి శంకరరావు, చిక్కాల సాంబశివరావు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్‌చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల స న్యాసినాయుడు, నగర పంచాయితీ ఛైర్‌పర్సన్ బంగారు సరోజిని , వైస్ ఛైర్మన్‌లు సముద్రపు రామారావు , కారుకొండ వెంకట కృష్ణారావు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, ఆర్అండ్‌బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు,పార్టీ నాయకులు మైపాడ ప్రసాద్,బూర సుజాత, తుమ్మలపేట పిఎసిఎస్ ఛైర్మన్ కోట్ల పైడినాయుడు, జూట్ మిల్లు శ్రామిక సంఘం అధ్యక్షుడు పతివాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### మినీ ట్యాంకు ప్రారంభం

నగర పంచాయితీ పరిధిలోని 7వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ సుమారు లక్ష రూపాయిల స్వంత సొమ్ముతో నిర్మించిన మినీ వాటర్ ట్యాంకును, కుళాయిలను ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌ను అభినందించారు.

## వైఎస్సార్‌కి ఘన నివాళి

కురుపాం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



వైఎస్సార్ 13వ వర్ధంతి సందర్భంగా కురుపాం నియోజకవర్గంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. కురుపాం మండల కేంద్రంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, కురుపాం సర్పంచ్ గార సుజాతలు వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ పేదల పాలిట పెన్నిదని ఎంపిపి పద్మావతి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అందవరపు కోటీశ్వరరావు, వైఎస్సార్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, వెస్సార్ పార్టీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో నాడు రాజన్న... నేడు జగనన్న



సాలూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో ఎప్పుడూ ఉంటారని ఎందుకంటే ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా సిఎం అవ్వకముందు రూపాయి ఫీజు తీసుకుని డాక్టర్‌గా ప్రజలకు ఆరోగ్యం అందించే మనసున్న మంచి మనిషిగా గుర్తుండిపోయారని డిప్యుటీ సిఎం పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా పట్టణ బోసుబొమ్మ సెంటర్లో వైకాపా సర్వేలతో కలిసి రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం డిప్యుటీ సిఎం మాట్లాడుతూ భారతదేశంలోనే ఏ ముఖ్యమంత్రి ప్రజలకు అందించలేని సంక్షేమ పథకాలు అబివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. గతంలో యాభై రూపాయలు ఉండే పింఛన్‌ను 200 రూఆయలు చేసిన ఘనత ఆయనదేనన్నారు. అదే కాకుండా ఉచిత కరెంటు విద్యార్థులకు ఫీజు రీయాంబర్స్‌మెంటు అందించి పేదలను ఎందరినో ఆదుకున్నారని ఇప్పుడు తండి బాటలో నడిచి జగనన్న ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. వైకాపా నాయకులు జరజాపు ఈశ్వరరావు, సూరిబాబు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వంగపండు అప్పలనాయుడు, రాపాక మాదవరావు, గిరి రఘు,గొర్లె జగన్, వెంకటరమణ, చొక్కాపు గోపి మహిళా అద్యక్షురాలు రాంబాబు, వైకాపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఇరువురు అధికారులు





బొబ్బిలి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

బొబ్బిలి డిప్యుటీ డిఇఒగా డాక్టర్ నల్ల తిరుపతినాయుడును అదనపు బాద్యతలు తీసుకున్నారు. గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న ఈ పోస్టు దీంతో భర్తీ అయ్యింది. తిరుపతినాయుడు విజయనగరం జిల్లా డైట్ ప్రిన్సిపాల్‌గా పూర్తి బాధ్యతలు చేస్తూ ప్రభుత్వం బొబ్బిలి డిప్యుటీ డిఇఒగా అదనపు బాద్యతలు ఉత్తర్వులు అందజేశారు. ఈ మేరకు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తిరుపతినాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మీ విధులు సక్రమంగా చేసుకుని న వరకు సమస్య వస్తే పరిష్కరిస్తానని ఉపాధ్యాయ ప్రతినిధులకు తెలిపారు. అయితే నేను బొబ్బిలిలో చదువుకున్నానని అందరూ సుపరిచితులేనన్నారు. పలువురు ఉపాధ్యాయ సంఘాల నేలు అబినందనలు తెలియజేశారు. బొబ్బిలి స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ ఎన్.వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం తమ కార్యాలయంలో పదవీ బాద్యతలు స్వీకరించారు. ఈయన గతంలో విజయనగరం మన్సాస్ ట్రస్టు అధికారిగా పని చేశారు. పదోన్నతిపై ఆయన ప్రత్యేక ఉప కలెక్టర్‌గా బొబ్బిలి వచ్చారు. భూ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని అన్నారు.

## పేదల పెన్నిధి వైఎస్సార్

గరివిడి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. విజయనగరం ఎం.పి బెల్లాన చంద్రశేఖర్, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, వై.ఎస్ విగ్రహానికి పుష్పాంజలి సమర్పించారు. వై.ఎస్ పేదల పాలిట పెన్నిదని బెల్లాన, మజ్జి అన్నారు. ఎందరో అభాగ్యుల జీవితాల్లో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి అని, విద్యార్థుల భవిష్యత్‌కి దిశ దశ చూపిన గొప్ప వ్యక్తి అన్నారు. రోగుల బతుకుల్లో జీవం పోసిన మానవతా మూర్తి ఆదర్శ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి అని అబివర్ణించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మీసాల విశ్వేశ్వరరావు, కొణిశి కృష్ణంనాయుడు, బమ్మిడి అప్పలస్వామి, వలిరెడ్డి లక్ష్మణ, ముల్లు రాంబాబు, పి.ప్రమీల, పి.కుమార్, పిళ్ళా ఆదినారాయణ, బమ్మిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. జోహర్ వై.ఎస్సార్ అంటూ వైకాపా శ్రేణులు ఈ సందర్భంగా నివాళులు అర్పించారు.



విజయనగరం వార్త

## ఘనంగా వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి



పార్వతీపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఘన నివాళులు అర్పించారు. పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో ఎమ్మెల్యే అద్యక్షతన వైసిపి శ్రేణులతో కలిసి మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలిసి ఆర్టీసీ కూడలి వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. అనంతరం అందరూ కలిసి జోహార్ వైఎస్సార్ అని నినాదాలు చేసి అశ్రు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి మన మధ్య లేకపోయినా ఆయన పరిపాలించిన రామరాజ్యపాలన, ప్రవేశపెట్టి అనేక సంక్షేమ పథకాలు ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే రీతిలో పాలించారని ఆయన ఆశయ సాదనకు ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తండ్రికి మించిన తనయుడిగా మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఈ మూడేళ్ళ కాలంలోనే వాటిని అన్నింటినీ అమలు చేసే ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్న ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. అలానే మహానేత వర్ధంతి సందర్భంగా విగ్రహం కూడలి వద మహా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే చేతులు మీదుగా అన్నదాన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్లు, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు, వైసిపి సీనియర్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు తదితరు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఆశయ సాధనకై కృషి చేద్దాం



విజయనగరం (ప్రభాత వార్త)

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గొప్ప దార్శనికుడని విజయనగరం నియోజకవర్గ శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం నియోజకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ వైఎస్ఆర్ 13వ వర్ధంతి సందర్భంగా నగరంలోని నాయుడు ఫంక్షన్ హాల్ వద్ద డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జోహార్ వైఎస్ఆర్ అంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోలగట్ల మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోరుతూ తన శక్తినంతా ధారబోసిన ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఒక్కరేనని అన్నారు. ప్రజలందరికీ ప్రాణ రక్షణగా ఆరోగ్యశ్రీ పథకాన్ని తెచ్చారన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం ప్రవేశపెట్టి విద్యార్థినీ, విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐదు సంవత్సరాల పాటు తాను శాసనసభ్యునిగా ఆయనతో కలిసి పనిచేయడం మరువలేనిదన్నారు. తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీని గుర్తించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విజయనగరం జిల్లా కేంద్రానికి జూనియన్ కాలేజీ మంజూరు చేశారని గుర్తు చేశారు. తిరిగి ఆయన తనయునిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లా కేంద్రానికి డిగ్రీ కాలేజీ మంజూరు చేస్తారన్నారు. తండ్రి బాటలో రెట్టింపు ఉత్సాహంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన సాగిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళల అభివృద్ధి కోసం తన పాలనలో ఎన్నో మార్పులు తీసుకువచ్చారన్నారు. రాజన్న పథకాలకు జగనన్న రక్షణ కవచమై నిలిచారన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఎమ్మెల్యే కోలగట్ల పిలుపునిచ్చారు. రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని అన్నప్రసాద వితరణ నిమిత్తం తెరిసా క్లబ్‌కు లక్ష రూపాయలు, సుద్ద వీధి రామాలయ నిర్మాణానికి లక్ష రూపాయలు, పెద్దపల్లి వీధిలో రామాలయ నిర్మాణానికి లక్ష రూపాయలు, దాసన్నపేట కాపు వీధిలో శివాలయం నిర్మాణానికి 50 వేల రూపాయలు ఆర్థిక వితరణను ఆయా సంస్థల నిర్వాహకులకు ఎమ్మెల్యే కోలగట్ల చేతుల మీదుగా అందజేశారు. దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతిదేవి, నగర పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ సంఘంరెడ్డి బంగారునాయుడు, జోనల్‌ఇన్‌ఛార్జిలు డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, ముద్దాడ మధు, ముచ్చు శ్రీను, బొద్దా అప్పారావు, విజయ్ శంకర్ దుబే, అల్లు చాణిక్య, కాళ్ల సూరిబాబు, రెడ్డి గురుమూర్తి, బోడసింగి ఈశ్వరరావు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, ఆయా పార్టీవిభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా పేదలకు చీరల పంపిణీ

విజయనగరం (ప్రభాత వార్త)



దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి తెలుగు ప్రజల కోసం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేశారని గిరిజన సహకార సంస్థ ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి కొనియాడారు. మహానేత వర్ధంతి సందర్భంగా విజయనగరం మండలం గొల్లలపేట పంచాయతీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వైఎస్ఆర్ అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్రను వేశాయని మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి తెలిపారు. వైఎస్ఆర్ భౌతికంగా లేకపోయినా, సంక్షేమ పథకాల రూపంలో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.

## ఘనంగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు




విజయనగరం (ప్రభాత వార్త)

జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు విజయనగరం పట్టణంలో జనసేన పార్టీ, మెగా సోల్జర్స్ ఆధ్వర్యంలో విజయనగరం పట్టణంలో ఉన్న చెవిటి, మూగ పిల్లల పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు గురాన అయ్యలు, గురనా రాదిక హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా ముందుగా కేక్‌కట్ చేసి అనంతరం అక్కడ ఉన్న 150 మంది చెవిటి, మూగ పిల్లలకు పుస్తకాలు, పెన్స్, బిస్కెట్స్, చాక్లెట్స్ పంచిపెట్టారు. ముఖ్య అతిథి రాదిక మాట్లాడుతూ జనసేన అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. సమాజంలో పవన్ కళ్యాన్ లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని, అతను సమాజం కోసం ఎన్నో మంచి పనులు చేస్తున్నారన్నారు. నిరంతరం ప్రజల మంచి కోసం ఆలోచించే వ్యక్తి అని పేర్కొన్నారు. పవన్ కళ్యాన్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని, ప్రజల కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సేవచేసే భాగ్యం పవన్‌కళ్యాణ్‌కి త్వరలోనే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎంటి రాజేష్, నాని, అభిలాష్, పవన్ కుమార్, సాయి, కులదీప్, జనసేన కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

3-9Pg10:Layout 1 9/3/22 12:23 AM Page 1



# యుఎస్ ఓపెన్‌లో రఫేల్‌నాదల్ జోరు!



**న్యూయార్క్:** యుఎస్‌ఓపెన్2022లో భాగంగా నాలుగోరోజు పెద్దగా ఎలాంటి సంచలనాలు నమోదుకాలేదు. స్పెయిన్ బుల్ రాఫెల్ నాదల్ ప్రీక్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకున్నాడు. శుక్రవారం తెల్లవారుఝామున జరిగిన రెండోరౌండ్ మ్యాచ్‌లో నాదల్ ఇటలీకి చెందిన ఫాబియో ఫోగ్నినీని 2:6, 6:4, 6:2, 6:1 తేడాతో చిత్తుచేసి మూడో రౌండ్‌కు చేరాడు. తొలిగేమ్ ఓడిన అనంతరం నాదల్ రాకెట్ ఆతనిముక్కును చీల్చడంతో రక్తం కారింది. అయితే ఏమాత్రం లెక్కచేయని నాదల్ తర్వాత తనజోరును చూపించాడు. పవర్‌ఫుల్‌షాట్లతో విరుచుకుపడిన నాదల్ ప్రత్యర్థి ఫోగ్నినీని వరుస సెట్లలో ఖంగు తినిపించాడు. ఇక 23వ గ్రాండ్‌స్లామ్ అందుకునేందుకు నాదల్ మరింత చేరువగా ఉన్నాడు. పురుషుల వరల్డ్ నంబర్3 కార్లోస్ అల్కరాజ్‌కూడా యుఎస్ ఓపెన్‌లో మూడో రౌండ్‌లోకి వచ్చాడు. అర్జంటీనాకు చెందిన రొరియాను 6:2, 6:2, 7:5తో ఓడించి ప్రీక్వార్టర్స్‌కు చేరాడు. ఇక ఈసీజన్‌లో అల్కరాజ్‌కు ఇది 46వ విజయం. ఈక్రమంలోనే సిట్సిపాస్‌రికార్డును అధిగమించిన అల్కరాజ్ తొలిస్థానంలో నిలిచాడు. అక్కరాజ్ కేవలం తొమ్మిది మ్యాచ్‌ల్లోమాత్రమే ఓటమి చెందాడు. ఈసీజన్‌లో సిట్సిపాస్ 17 సార్లు ఓటమి చెందడం అల్కరాజ్‌కు కలిసొచ్చింది. ఇక మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్‌వన్‌గా ఉన్న ఇగా స్వియాటెక్ తనజోరు చూపించింది. రెండోరౌండ్‌లో అమెరికాకు చెందిన స్టీఫెన్స్‌ను స్వియాటెక్ 6:3, 6:2తో ఓడించి మూడోరౌండ్‌లోకి వచ్చింది. కాగా 2020, 2022లోస్వియాటెక్‌ఫ్రెంచ్‌ఓపెన్ విజేతగా నిలిచింది. మహిళలడబుల్స్‌విభాగంలో విలియమ్స్ సిస్టర్స్ సెరెనా, వీనస్ విలియమ్స్ పోరాటం తొలి రౌండ్‌లోనే ముగిసింది. ముందురోజు రాత్రిజరిగిన తొలిరౌండ్‌లో చెక్‌రిపబ్లిక్‌ద్వయం లూసీ హ్రాడెకా, లిండానోస్కోవాచేతిలో 7:6, 6:4తో విలియమ్స్ సిస్టర్స్ ఓటమి పాలయ్యారు. అయితే సింగిల్స్ మాత్రంసెరెనా దుమ్మురేపింది. బుధవారం రాత్రి జరిగిన రెండోరౌండ్‌లో ప్రపంచ నంబర్2 అనెట్ కొంటావిట్‌నుచిత్తుచేసి ప్రీక్వార్టర్స్‌కు చేరింది.



## ఆసియా కప్‌లో బంగ్లాజట్టుకు షాక్!

**దుబాయి:** ఆసియాకప్ 2022నుంచి బ్యాటింగ్ బౌలింగ్ వైఫల్యంతో నిష్క్రమించిన బంగ్లాదేశ్ జట్టుకి మరోపంచ్‌కూడా పడింది. శ్రీలంకతోజరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్ల తేడాతో చివరి ఓవర్‌లో బంగ్లాదేశ్ ఓటమి పాలయింది. ఈమ్యాచ్‌లో శ్రీలంక విజయానికి చివరి ఆరుబంతుల్లో ఎనిమిదిపరుగులు అవసరం అయితే స్పిన్నర్ మెహదీ హసన్‌చేతికి కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ బంతినిచ్చాడు. మెహదీ హసన్ ఓవరుకు సిద్ధం అవుతుంటే ఫీల్డ్ అంపైర్ అనిల్‌కుమార్‌చదరి ఆతడిని ఆపాడు. బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్ హసన్‌ని పిలిచి 30 యార్డ్ సర్కిల్ వెలుపల ఉన్న ఐదుగురు ఫీల్డర్లలో ఒకరిని సర్కిల్‌లోపల ఫీలనఇడంగ్‌కి ఉంచాలని సూచించాడు. దాంతో తొలుత వాదించిన షకీబ్ తర్వాత విషయం అర్థమై కవర్స్‌లోని ఫీల్డర్‌ని సర్కిల్‌లోపలికి పిలిచాడు.

చివరి ఓవర్‌లో మెహదీ ఒత్తిడికి లోనయి శ్రీలంక మూడుబంతుల్లోనే విజయాన్ని సాధించింది. ఒకటి నోబాల్ ఉన్నప్పటికీ విజయం సాధించింది. 30 యార్డ్ సర్కిల్ వెలుపల ఎందుకు ఒక ఫీల్డర్‌ని అంపైర్ తగ్గించాడంటే బంగ్లాదేశ్ టీమ్ స్లోఓవర్ తప్పిదానికి పాల్పడిందని భావిస్తారు. 20వ ఓవర్‌ని స్టార్ట్‌చేసే సమయానికి రెండు ఓవర్లకి పట్టే మ్యాచ్‌సమయం వేస్ట్ అయింది. రెండు ఓవర్ల స్లోరేట్ తప్పిందం కింద 30 యార్డ్ సర్కిల్ వెలుపల పీల్డర్ల సంఖ్యని ఐదునుంచి నాలుగుకి అంపైర్‌కుదించాడు. జట్టుకి మ్యాచ్‌ఫీజులో 40శాతం జరిమానా విధిస్తూ మ్యాచ్‌రిఫరీ 24 గంటల్లోనే నిర్ణయం ప్రకటించే అవకాశం లేకపోలేదని క్రికెట్ ఫాన్స్ చెపుతున్నారు.

## దుబాయ్ బీచ్‌లో కోహ్లీ టాప్‌లెస్ హాల్‌చల్!



**షార్జా:** దుబాయి గడ్డపై భారత్‌క్రికెట్‌జట్టు చెలరేగుతోంది. యుఎఇలో సాగుతున్న ఆసియాకప్ 2022 టోర్నీపై పూర్తి పట్టుసాధించింది. గ్రూప్‌ఎలో భాగంగా ఇప్పటివరకూ ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ విజయఢంకా మోగించింది. రెండోరౌండ్‌కు అర్హతసాధించింది.

సూపర్4లో క్వాలిఫై అయిన జట్టును ఢీకొట్టాల్సి ఉంది. సూపర్‌ఫోర్ రౌండ్ ఆడే ముందు టీమిండియా బిగ్‌బ్రేక్ తీసుకుంది. దుబాయ్‌బీచ్‌లో సందడిచేస్తోంది. హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్, కెప్టెన్ రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ,యుజ్వేంద్ర చాహల్, కెఎల్‌రాహుల్, సూర్యకుమార్ యాదవ్, అర్ష్‌దీప్‌సింగ్, కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, రవిబిష్ణోయ్, హార్ధిక్ పాండ్యా ఇలా జట్టు మొత్తం దుబాయ్ బీచ్‌లో ఒకేచోట కనిపించింది. కొందరు ప్లేయర్లు బీచ్‌బాలిబాల్ ఆడారు. రోహిత్‌శర్మ కయాకింగ్‌చేస్తూ కనిపించాడు. విరాట్‌కోహ్లీ టాప్‌లెస్‌లో కనిపించాడు. ఇందుకు సంబంధించిన విడియో క్లిప్పింగ్స్‌ను భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు తన అధికారిక మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌లో పోస్టు చేసింది. ఈ రిలాక్స్‌తో టీమిండియా మరింత జోష్‌లోకి వస్తుందని ఫాన్స్‌సోషల్‌మీడియాలో పోస్టులతో హోరెత్తిస్తున్నారు. ఈనెల 4వ తేదీ పాకిస్థాన్ లేదా హాంకాంగ్, ఆరున శ్రీలంక, ఎనిమిదవ తేదీ ఆఫ్ఘనిస్తాన్‌లతో ఆడాల్సి ఉంది. 4వ తేదీ భారత్‌తో తలపడే జట్టు ఏదనేది స్పష్టం కావాలిస ఉంది. పాకిస్థాన్ హాంకాంగ్‌జట్లలో గెలిచిన జట్టు భారత్‌తో ఆడాల్సి ఉంటుంది.

## ఇవేలంలో నీరజ్ జావెలిన్‌కు భారీ ధర

### రూ.1.5కోట్లతో కొనుగోలుచేసిన బిసిసిఐ



**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ అథ్లెట్ నీరజ్‌చోప్రా టోక్యో ఒలింపిక్స్‌లో జావెలన్‌త్రో విభాగంలో స్వర్ణపతకం సాధించిన సంగతి తెలిసిందే. ఒలింపిక్స్‌లో అథ్లెట్ విభాగంలో తొలిపతకం వ్యక్తిగత విభాగంలో స్వర్ణం సాధించిన రెండో అథ్లెట్‌గా నిరజ్‌చోప్రా చరిత్ర సృష్టించాడు. తాజాగా ఆతడు టోక్యో ఒలింపిక్స్‌లో వాడిన జావెలిలన్‌ను ఈవేలంలో బిసిసిఐ భారీ ధరకు దక్కించుకుంది. నీరజ్‌జావెలిన్‌ను దాదాపు రూ.1.5 కోట్లు బిడ్‌తో బిసిసిఐ కొనుగోలుచేసింది. టోక్యో ఒలింపిక్స్ ముగిసిన అనంతరం భారత్ ప్రధాని టోక్యో ఒలింపిక్స్‌లోపతకాలుసాధించి తన నివాసానికి మర్యాదపూర్వకంగా ఆహ్వానించి అథ్లెట్లను ఘనంగా సత్కరించారు. ఈనేపథ్యంలోనే నీరజ్‌చోప్రా ప్రధానిమోడీకి ఒక జావెలిన్‌ను అందచేసాడు. దీనితోపాటు మరికొందరు అథ్లెట్లుకూడా తమ వస్తువులను ప్రధానిమోడీకి కానుకగా ఇచ్చాడు. పతకాలతో దేశప్రతిష్టను పెంచిన క్రీడాకారుల వస్తువులు వేలం వేయాలని ప్రధానినిర్ణయించారు. వేలంద్వారా వచ్చిన సొమ్మును నమామిగంగే కార్యక్రమానికి ఉపయోగించాలని ప్రధాని తీర్మానించారు.కాగా కోవిడ్ 19 తొలిదశలో బిసిసిఐ పిఎం కేర్‌ఫండ్స్‌కు రూ.50 కోట్లు విరాళం ఇచ్చి తన పెద్దమనసును చాటుకుంది. గత ఏడాది సెప్టెంబరు అక్టోబరులో నీరజ్ చోప్రా జావెలిన్‌తోపాటు మరికొందరు ఆటగాళ్లతకు చెందిన వస్తువులకు ఈవేలం నిర్వహించారు. చోప్రా జావెలిన్‌కు బిసిసిఐ 1.5 కోట్లు బిడ్‌వేసి దక్కించుకుంది. భవానిదేవి వాడినకరవాలానికి రూ.1.25 కోట్లుధర పలికింది. పారాలింపియన్‌సమిత్ అంటిల్‌జావెలిన్‌ను రూ.1.002 కోట్లకు మరొకసంస్థ దక్కించుకుంది.ఒలింపిక్స్ కాంస్యపతక విజేత లవ్లీనా బొర్గోహైన్ బాక్సింగ్ గ్లోవ్‌లను రూ.91 లక్షలకు కొనుగోలుచేసారు. మొత్తం ఈవేలానికి 8600 బిడ్లు వచ్చాయి. ఇటీవలే నీరజ్‌చోప్రా తాను స్వర్ణం గెలిచిన జావెలిన్‌ను లుసానే ఒలింపిక్ మ్యూజియానికి విరాళంగా ఇచ్చాడు. లుసానే ఒలింపిక్‌మ్యూజియం నిర్వాహకులు తమ ట్విట్టర్‌లో అధికారికంగాప్రకటించారు.

## ఆసియాకప్‌నుంచి

## జడేజా ఔట్, అక్షర్‌పటేల్ ఇన్!




**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2022లో భారత్ జట్టుకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ ఆల్ రౌండర్ రవీంద్రజడేజా గాయం కారణంగా టోర్నీకి దూరం అయ్యాడు. శుక్రవారం ఈ సమాచారం అధికారికంగా ప్రకటించిన భారత సెలెక్టర్లు ఆతని స్థానంలో ఆల్‌రౌండర్ అక్సర్‌పటేల్‌ను జట్టులోకి తెచ్చారు. ఆసియా కప్ 2022 కోసం జులైలో ప్రకటించిన జట్టులోకి స్టాండ్‌బై ప్లేయర్‌గా అక్సర్ పటేల్ ఎంపికైన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌తో గత ఆదివారం జరిగిన ఆసియాకప్ మ్యాచ్‌లో రవీంద్ర జడేజా బాధ్యతాయుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఈ మ్యాచ్‌లో రెండు ఓవర్లు వేసి 11 పరుగులే ఇచ్చిన జడేజా బ్యాటింగ్‌లో నంబర్ 4 స్థానంలోక్రీజులోకి వెళ్లి 29బంతుల్లో 35 పరుగులుచేసాడు. కెప్టెన్ రోహిత్‌సూచనలమేరకు ఆ మ్యాచ్‌లో చివరివరకూ క్రీజులో ఉన్న రవీంద్రజడేజా మిడిల్ ఓవర్లలో కోహ్లీతో స్లాగ్ ఓవర్లలో హార్ధిక్ పాండ్యాతోకలిసి కీలక భాగస్వామ్యాలుచేసాడు. పక్కావ్యూహంతో జడేజాని చివరివరకూ క్రీజులో ఉంచి పాకిస్థాన్‌పై భారత్ విజయం సాధించింది. అయితే హాంకాంగ్‌తోజరిగిన మ్యాచ్‌లో రవీంద్రజడేజాకి బ్యాటింగ్ అవకాశం రాలేదు. బౌలింగ్‌లోమాత్రం రవీంద్రజడేజా నాలుగు ఓవర్లువేసి కేవలం 15 పరుగులే ఇచ్చాడు. అలాగే ఒక వికెట్‌కూడా తీసాడు. భారత్ జట్టు ఆదివారం సూపర్4లో తలపడనున్నది. ఈ మ్యాచ్‌కి భారత్ ప్రత్యర్థిగా పాకిస్థాన్‌లేదా హాంకాంగ్ వచ్చే అవకాశం ఉంది. కానీ జడేజా మోకాలికి గాయమైందని అందుకే ఆతడు జట్టుని వీడుతున్నట్లు భారత సెలెక్టర్లుప్రకటించారు.

# కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, సెప్టెంబరు 2:** బంగారం ప్రియులకు గుడ్‌న్యూస్. వరుసగా రెండు రోజులుగా బంగారం ధర తగ్గుతూ వస్తోంది. గురువారం తులం బంగారం ధర రూ.270 తగ్గగా, శుక్రవారం ఏకంగా రూ.540 వరకు తగ్గడం గమనార్హం. ఈ రెండు రోజుల్లో ఏకంగా సుమారు రూ.800 తగ్గింది. పెళ్లిళ్ల లేకపోవడం, ఇప్పట్లో శుభకార్యాలు కూడా ఉండకపోవడమే బంగారం ధర తగ్గడానికి కారణాలుగా తెలుస్తున్నాయి. అయితే ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగుతుందా లేదా అని చూడాలి. ఇక వెండి ధరలోనూ తగ్గుదల కనిపించింది. శుక్రవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.46,700గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,950గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.46,500లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,730గా ఉంది. తమిళనాడు రాజధాని చెన్నైలో 10 గ్రాములు 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.47,100, 24 క్యారెట్ల పసిడి ధర రూ.51,380గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,500గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,780గా ఉంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,500గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.50,730గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.46,500గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,730గా ఉంది. వెండి ధర కూడా బంగారం దారిలోనే కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో కిలో వెండి ధర రూ.58వేలుగా కొనసాగుతోంది.



## 24 లక్షల అకౌంట్లకు వాట్సాప్ షాక్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** సోషల్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్ జులైలో భారత దేశంలో 23.87 లక్షల కుపైగా ఖాతాలను నిషేధించింది. ఈ ఖాతాలపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ముందుగా ఈ చర్య తీసుకుంది. ఇదే యేడాది జూన్‌లో 22 లక్షల కుపైగా ఖాతాలను, మేలో 19 లక్షల ఖాతాలు బ్యాన్ చేసింది. మార్గదర్శకాలు, నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈ ఖాతాలను బ్యాన్ చేసినట్లు ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫాం వాట్సాప్ వెల్లడించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్-2021 నిబంధనల కింద తాజా నివేదికలో వాట్సాప్ ఈ వివరాలను అందించింది. అలాగే యూజర్ల ఫిర్యాదులు దానిపై తాము తీసుకున్న చర్యల వివరాలు కూడా పొందుపరి చామని వాట్సాప్ తెలిపింది. జులైలో అందిన 574 ఫిర్యాదుల నివేదికల్లో 392 నివేదికలు 'బ్యాన్ అప్పీల్'గాను, మిగిలినవి ఖాతా, ప్రొడక్ట్స్, భద్రత లాంటివి వచ్చాయని చెప్పింది. జులై 1, 2022, జులై 31, 2022 మధ్య, 23,87,000 వాట్సాప్ ఖాతాలు నిషేధించామని, వీటిలో 14,16,000 ఖాతాలు బ్యాన్‌చేశామని నెలవారీ నివేదికపేర్కొంది. అంతకుముందు జూన్‌లో వాట్సాప్‌కు 632 ఫిర్యాదుల నివేదికలు అందగా, మెసేజింగ్ ప్లాట్‌ఫాం వాటిలో 64పై చర్య తీసుకున్న విషయం విదితమే.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 95 |
| డ్రెస్సుడ్ | (Dressed) | 117 |
| విత్ స్కిన్ | (with skin) | 170 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 193 |

## 'స్టార్ బక్స్' కొత్త సిఇఓగా భారతీయుడు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రపంచంలో అత్యధిక కాఫీ షాపులు కలిగి ఉన్న అమెరికా దిగ్గజం స్టార్ బక్స్ సంస్థ కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా భారత్‌కు చెందిన లక్ష్మణ్ నరసింహన్ ఎంపికయ్యారు. లక్ష్మణ్ నరసింహన్ ఇప్పటివరకూ రెకిట్ సంస్థకు సిఇఓగా పనిచేశారు. గతంలో పెప్సికోలో గ్లోబల్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్‌గా పనిచేసిన 55 యేళ్ల లక్ష్మణ్, హోవార్డ్ షుల్ట్జ స్థానంలో స్టార్ బక్స్ సిఇఓ పదవి చేపట్టబోతున్నారు. అక్టోబర్ 1న లక్ష్మణ్ నరసింహన్ కంపెనీలో చేరతారని, అయితే 2023 ఏప్రిల్‌లోనే అధికారం చేపడతారని స్టార్‌బక్స్ తెలిపింది. అప్పటి వరకు తాత్కాలిక సిఇఓ హోవార్డ్ షుల్ట్జ కంపెనీకి నాయకత్వం వహిస్తారు. లక్ష్మణ్ నరసింహన్ ఏప్రిల్ 1 వరకు హోవార్డ్ షుల్ట్జతో కలిసి పనిచేస్తారు. వినియోగదారుల కోసం శక్తిమంతమైన బ్రాండ్లను నిర్మించడంలో లోతైన అనుభవం ఉన్న నాయకుడు అని నరసింహన్‌ను స్వాగతిస్తూ ఉద్యోగులకు రాసిన లేఖలో షుల్ట్జ పేర్కొన్నారు. పుణె విశ్వవిద్యాలయ గ్రాడ్యుయేట్ అయిన లక్ష్మణ్ నరసింహన్ పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలోని లాడర్ ఇనిస్టిట్యూట్ నుంచి జర్మన్, ఇంటర్నేషనల్ స్టడీస్ మాస్టర్స్ డిగ్రీని పూర్తిచేశారు. అలాగే పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయానికి వార్టన్ స్కూల్ నుంచి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీలో మాస్టర్స్ కూడా చేశారు. 2019 సెప్టెంబర్‌లో రెకిట్‌లో చేరిన నరసింహన్ కరోనా మహమ్మారి సమయంలో కంపెనీకి మార్గనిర్దేశం చేయడంతో కంపెనీకి చెందిన ఆరోగ్యం, పరిశుభ్రత ఉత్పత్తుల అమ్మకాలు పెరిగాయి. అలాగే ఆయన పెప్సికోలో గ్లోబల్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్‌గా కూడా పనిచేశారు. లాటిన్ అమెరికా, యూరప్ మరియు సబ్-సహారా ఆఫ్రికాలో కార్యకలాపాలను చూసేవారు. నరసింహన్ ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ మెకిన్సే కంపెనీలో సీనియర్ భాగస్వామిగా కూడా పనిచేశారు. అక్కడ ఆయన అమెరికా, ఆసియా, భారతదేశంలోని వినియోగదారు, రిటైల్, సాంకేతిక పద్ధతులపై దృష్టిసారించారు. కాగా లక్ష్మణ్ నరసింహన్ తమ సిఇఓ పదవి నుంచి వైదొలుగుతారని రెకిట్ ప్రకటించింది.

# ఎక్కడి సూచీలు అక్కడే..

## వాణిజ్యం

**ముంబై, సెప్టెంబరు 2:** బెంచ్‌మార్క్ మార్కెట్ సూచీలు నిలకడగా ముగిసాయి. నిఫ్టీ 17,550 పాయింట్ల వద్ద స్థిరపడితే బిఎస్ఇ సెన్సెక్స్ 36.74 పాయింట్లు పెరిగి 58,799.09 పాయింట్ల వద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ 3.35 పాయింట్లు నష్టపోయింది. ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్ సూచి 0.35శాతం నష్టపోతే స్మాల్‌క్యాప్ సూచి 0.04శాతం పెరిగింది. మొత్తంగాచూస్తే సూచీలన్నీ అంతో ఇంతో సానుకూలంగానే ముగిసాయి. బిఎస్ఇలో 1779 షేర్లు పెరిగాయి. 1645 షేర్లు దిగజారితే మరో 143 కంపెనీల షేర్లు స్థిరంగా ఉన్నాయి. నిఫ్టీ ఆర్థికసేవల సూచి 0.50శాతం పెరిగి 18,145కి చేరింది. ఒకదశలో ఈ సూచి 0.98శాతం క్షీణించింది. కంపెనీలపరంగా చూస్తే ఆర్థిక సేవల్లో హౌసింగ్ జంట సంస్థలు 1.62శాతం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.89శాతం, యాక్సిస్ బ్యాంకు 0.85శాతం, కోటక్ మహీంద్ర 0.65శాతం, ఎస్‌బిఐ 0.47శాతం, చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ 0.4శాతం, ఎస్‌బిఐ కార్డ్స్ అండ్ పేమెంట్ సర్వీసెస్ 0.36శాతం, బజాజ్ ఫైనాన్స్ 0.18శాతం, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ 0.13శాతం చొప్పున పెరిగాయి. ఇక శ్రీరాం ట్రాన్స్‌పోర్టుఫైనాన్స్ 1.64శాతం, ముత్తూట్ ఫైనాన్స్ 1.45శాతం, పవర్ ఫైనాన్స్ కంపెనీ 1.32శాతం చొప్పున క్షీణించాయి. అదానీ షేర్లు 3.89శాతం పెరిగాయి. శ్రీసిమెంట్ 2.17 క్షీణించింది.




ఆదాని సెజ్ 1.70శాతం పెరిగింది. ఐషర్ మోటార్స్ 0.14శాతంలాభపడింది. హీరోమోటోకార్ప్ 1.80శాతం క్షీణించినట్లు వెల్లడించింది. బిర్లా కార్పొరేషన్ 0.83శాతం, ఇండస్‌ఇండ్‌బ్యాంకు 0.93శాతం, అరబిందో ఫార్మా 0.77శాతం క్షీణించాయి. ఇక అంతర్జాతీయ మార్కెట్ల పరంగా యూరోప్‌లో కొంతమేర లాభాల్లో ముగిస్తే ఆసియా మార్కెట్లు శుక్రవారం నష్టాల్లోనే ముగిసాయి. డౌజోన్స్ ఇండస్ట్రియల్ సగటు, ఎస్‌అండ్‌పి 500లు కూడా మందగమనంతోనే ఉన్నాయి. అమెరికా ఉత్పత్తిరంగసూచి స్థిరంగా లాభ పడింది. మొత్తంగాచూస్తే దేశీయ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు రెండూ స్వల్పనష్టాల్లోనే ముగిసాయి.

## మార్కెట్‌కు ఇన్నోవా క్రిస్టా పెట్రో వెర్షన్

**ముంబై, సెప్టెంబరు 2:** భారత్‌లో అత్యంత ఆదరణ పొందిన ప్రముఖ కార్లలో ఒకటైన ఇన్నోవా క్రిస్టా జిఎక్స్ పెట్రోల్ వెర్షన్‌లో తాజాగా టయోటా పరిమిత ఎడిషన్‌ను విడుదల చేసింది. అయితే క్రిస్టా పెట్రోల్ వేరియంట్ కార్ల విక్రయాలను పెంచడానికే ఈ లిమిటెడ్ ఎడిషన్‌ను తీసుకొచ్చినట్లు కంపెనీవెల్లడించింది. టైర్లలో ఒత్తిడి నియంత్రణా వ్యవస్థ, వైర్‌లెస్ ఛార్జర్, హెడ్-అప్ డిస్‌ప్లే వంటి పరికరాలను డీలర్లు అమర్చి ఇస్తారు. ఈ మూడు పరికరాలను విడిగా తీసుకుంటే రూ.55వేలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం టయోటా ఇన్నోవా క్రిస్టా డీజిల్ వేరి యంట్ బుకింగ్‌లను నిలిపివేశారు. ఇప్పటికే బుక్ చేసుకున్నవారు కారు డెలివరీ కోసం వేచి చూస్తున్నారు. బుక్ చేసుకొని కారు కేటాయింపు ప్రక్రియ పూర్తయిన వినియోగదారులకు డీజిల్ వేరియంట్‌ను అందిస్తామని కంపెనీ తెలిపింది. మిగిలినవారు పెట్రోల్ వేరియంట్‌కు మారే అవకాశం ఉంటే పరిశీలించాలని సూచించింది. పెట్రోల్ కారు డెలివరీకి 30-45 రోజుల నిరీక్షణ సమయం ఉన్నట్లు తెలిపింది. ఇప్పుడు కొత్తగా తీసుకొస్తున్న ఇన్నోవా హైక్రాస్‌ను నవంబరులో విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.పెట్రోల్- హైబ్రిడ్ వేరియంట్లలోదీన్ని తీసుకు రానున్నారు.



## మెరుగుపడుతున్న ఉత్పత్తి రంగం !

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** డిమాండ్ మెరుగుపడడం, ఇన్‌పుట్ ఖర్చులు నెమ్మదించడం వంటి పరిణామాలతో దేశీయ వ్యాపార విశ్వాసం పుంజుకుందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండెక్స్ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుత యేడాది ఆగస్టులో భారత తయారీ కార్యకలాపాలు బలంగా నమోదయ్యాయని, అయితే సమీక్షించిన నెలలో పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ జులైలో 56.4 పాయింట్ల నుంచి 56.2 పాయింట్లకు తగ్గిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ సర్వే తెలిపింది. కానీ స్వల్పంగా తగ్గినప్పటికీ వరుసగా 14వ నెలలో తయారీ పిఎంఐ వృద్ధిని సూచించే 50 పాయింట్ల కంటే ఎక్కువగా నమోదవడం విశేషం. పిఎంఐ సూచి 50 పాయింట్లకు పైగా ఉంటే వృద్ధి చెందుతున్నట్లు గానూ, 50 పాయింట్ల దిగువన నమోదైతే క్షీణతగా భావిస్తారు. ఇన్‌పుట్ ఖర్చులు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో తయారీ కార్యకలాపాల పనితీరు బలంగా ఉందని, అమ్మకాలు పెరుగుతుండడంతో పరిశ్రమలు కూడా ఉత్పత్తిని పెంచుతున్నాయని ఎస్‌అండ్‌పి గ్లోబల్ తెలిపింది. అల్యూమినియం, స్టీల్ వంటి కొన్ని వస్తువుల ధరలు దిగి రావడంతో ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు తగ్గాయని కూడా వెల్లడించింది.

## ఇండియన్ బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రభుత్వ రంగ ఇండియన్ బ్యాంకు తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు (ఎంసిఎల్ఆర్)ను 10 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ పెంపుతో వినియోగదారులకు గృహ, వ్యక్తిగత, వాహన రుణాలపై ఇఎంఐ భారం మరింత పెరగనుంది. పెంచిన వడ్డీరేట్లు శనివారం నుంచి అమల్లోకి వస్తాయని బ్యాంకు వెల్లడించింది. వివిధ కాలవ్యవధులపై ఎంసిఎల్ఆర్ రేటును 0.10 శాతం పెంచుతున్నట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ముఖ్యంగా వినియోగదారుల రుణాలపై ప్రభావం చూపే యేడాది కాలపరిమితి ఎంసిఎల్ఆర్ రేటు 7.65శాతం నుంచి 7.75శాతానికి పెరిగింది. ఓవర్‌నైట్ నుంచి ఆరు నెలల కాలవ్యవధులపై బ్యాంకు 0.10శాతం చొప్పున వడ్డీరేట్లను సవరించింది. అంతేకాకుండా వివిధ కాలవ్యవధులపై ట్రెజరీ బిల్ బెంచ్‌మార్క్ లింక్డ్ లెండింగ్ రేట్లను 5.55 శాతం నుంచి 6.20 శాతం వరకు సవరించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.